రెడ్కో తెలిపింది.

# 'డీమ్డ్ వర్సిటీల'పై ఫలించిన ప్రభుత్వ పోరాటం

## రాష్ట్ర సమ్మతి తప్పనిసరి చేస్తూ యూజీసీ గెజిట్ జారీ

**ఈనాడు, హైదరాబాద్:** డీమ్డ్ విశ్వవిద్యాలయాలను తమ అనుమతి లేకుండా ఎలా మంజూరు చేస్తారని.. ఏమైనా సమస్య ఏర్పడితే బాధ్యత తీసుకునేది రాష్ట్ర ప్రభుత్వమే కదా? అలాంటప్పుడు కనీసం తమ నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం(ఎన్ఓసీ) అడగాలి కదా? అని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కేంద్ర ప్రభుత్వంపై చేసిన పోరాటం ఫలించింది. రాష్ట్ర సర్కారును సంప్రదించకుండానే.. ప్రభుత్వ ఎన్ఓసీతో సంబంధం లేకుండా కొందరు డీమ్డ్ వర్సిటీల ఏర్పాటుకు అనుమతులు తెచ్చుకున్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని గత ఏడాది ప్రశ్నించిన సంగతి తెలిసిందే. దాంతో విద్యాశాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి, యూజీసీకి లేఖలు రాశారు. హైకోర్టులో ప్రభుత్వం న్యాయపోరాటం కూడా చేసింది. ఈ క్రమంలో ఈనెల 21న యూజీసీ డీమ్డ్ వర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్ఓసీ తప్పనిసరని గెజిట్ జారీ చేసింది. గతంలో నిబంధనలను సవరించి కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అంతేకాకుండా ఇప్పటివరకు వరుసగా మూడుసార్లు న్యాక్ గుర్తింపు ఉంటేనే డీమ్డ్ వర్సిటీకి దరఖాస్తు చేసేందుకు అర్హత ఉండగా.. ఇక నుంచి కొత్తగా వచ్చే న్యాక్‌తో కలిపి మూడుసార్లు ఆ గుర్తింపు ఉంటే చాలని మార్పు చేసింది. అంటే వరుసగా మూడుసార్లు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు. యూజీసీ తాజా నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్వాగతించింది.

# యూజీసీ కొత్త నిబంధనలపై మండలి హర్షం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలోని డీమ్డ్ యూనివర్సిటీల స్థాపన, నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాలపట్టు పెరగనుంది. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వంతో నిమిత్తం లేకుండానే డీమ్డ్ హోదా పొందడం, ఇష్టానుసారంగా కోర్సులు, సీట్లు పెంచుకోవడం వంటి ధోరణులకు అడ్డుకట్ట పడనుంది. ఈ మేరకు యూజీసీ తీసుకువచ్చిన సవరణ నిబంధనలు 2026ను తెలంగాణ ఉన్నత విద్యామండలి స్వాగతించింది. విద్యా వ్యవస్థలో రాష్ట్రాల హక్కులను కాపాడుతూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల ప్రయోజనాలకు రక్షణగా నిలుస్తుందని మండలి అభిప్రాయపడింది.

ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఏదైనా సంస్థ డీమ్డ్ యూనివర్సిటీగా మారాలన్నా లేదా కొత్తగా ఆఫ్ క్యాంపస్ సెంటర్లను తెరవాలన్నా ఇకపై సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందడం తప్పనిసరి అని యూజీసీ పేర్కొంది. దీనివల్ల రాష్ట్ర విద్యా విధానానికి అనుగుణంగానే ఈ సంస్థల ఏర్పాటు జరుగుతుంది. ప్రభుత్వ నిధులు పొందే డీమ్డ్ యూనివర్సిటీల్లో ఛాన్సలర్ల నియామకం, వైస్ ఛాన్సలర్ల ఎంపిక కోసం ఏర్పాటు చేసే కమిటీల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించారు.

# డీమ్డ్ హోదాకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఓసీ ఉండాల్సిందే

- యూజీసీ సంచలన నిర్ణయం
- రిజర్వేషన్లు, అడ్మిషన్ల పర్యవేక్షణలోనూ రాష్ట్ర భాగస్వామ్యముండాలని రూల్
- ఫలించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డీమ్డ్ యూనివర్సిటీల వ్యవహారాల్లో ఇకపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో కీలక అధికారాలు లభించనున్నాయి. డీమ్డ్ వర్సిటీల ఏర్పాటు, నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను పెంచుతూ 'సవరణ నిబంధనలు 2026'ను యూజీసీ నోటిఫై చేసింది. ఈ కొత్త రూల్స్ ప్రకారం.. ఏదైనా విద్యా సంస్థ డీమ్డ్ హోదా పొందాలన్నా లేదా కొత్త ఆఫ్‌క్యాంపస్ సెంటర్లను ప్రారంభించాలన్నా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్వోసీ)' తీసుకోవడం ఇప్పుడు తప్పనిసరి అయ్యింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సంబంధం లేకుండానే నేరుగా యూజీసీ నుంచి డీమ్డ్ హోదా తెచ్చుకునే వెసులుబాటు ఉండేది. దీనివల్ల వర్సిటీలు తమ ఇష్టానుసారంగా కోర్సులు, సీట్లను పెంచుకునేవి. ఫలితంగా అడ్మిషన్లు, రిజర్వేషన్ల అమలులో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. తాజా నిబంధనలతో ఈ ధోరణికి అడ్డుకట్ట పడనుంది. ప్రభుత్వ నిధులు పొందే డీమ్డ్ వర్సిటీల్లో ఛాన్సలర్లు, వైస్‌ఛాన్సలర్ల నియామక ప్రక్రియలో (సెర్చ్ కమిటీల్లో) రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలని యూజీసీ స్పష్టం చేసింది.

**ఫలించిన సీఎం రేవంత్ దౌత్యం..**

ఈ మార్పుల వెనుక సీఎం రేవంత్ రెడ్డి చేసిన చర్చలు కీలక పాత్ర పోషించాయి. విద్యాసంస్థలకు మౌలిక వసతులు కల్పించి, శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వాటిపై నియంత్రణ ఉండాలని ఏడాది క్రితం ఆయన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు లేఖ రాశారు. దీనిపై రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు కూడా ఢిల్లీకి వెళ్లి యూజీసీ ప్రతినిధులతో నిరంతరం చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రాలకు అధికారాలు కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకోవడంపై టీజీసీహెచ్ఈ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల డీమ్డ్ వర్సిటీల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నియామకాల్లోనూ పారదర్శకత..

ప్రభుత్వ నిధులు పొందే డీమ్డ్ వర్సిటీల్లో ఛాన్సలర్లు, వైస్-ఛాన్సలర్ల నియామక ప్రక్రియలో (సెర్చ్ కమిటీల్లో) రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు చోటు కల్పించాలని యూజీసీ స్పష్టం చేసింది. అలాగే, ఏ సంస్థకైనా నేరుగా గుర్తింపు ఇవ్వకుండా మొదట 'లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ)' జారీ చేస్తారు. నిర్ణీత గడువులోగా సదరు సంస్థ అన్ని మౌలిక వసతులు, నిబంధనలు పాటిస్తేనే పూర్తిస్థాయి డీమ్డ్ హోదా కల్పిస్తారు. విద్య అనేది ఉమ్మడి జాబితాలోని అంశం కావడంతో రాష్ట్రాల భాగస్వామ్యం అవసరమని యూజీసీ ఈ మార్పులు చేసింది.

V6 వెలుగు
Sat, 25 April 2026
https://epaper.v6velugu.com/c/79714949

# TGCHE hails UGC's new rules on deemed-to-be-varsities

The UGC (Institutions Deemed to be Universities) Amendment Regulations 2026, notified on April 21, marked a shift towards restoring the role of governments in governance and oversight of deemed-to-be universities, said TGCHE. "It appreciates the UGC for considering the concerns raised by the State government for incorporating provisions that restore institutional balance and accountability," it said on Friday.

# TGCHE welcomes UGC's 2026 deemed varsity reforms

## New rules boost state's role, tighten oversight in higher education

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education has welcomed the University Grants Commission's newly notified Institutions Deemed to be Universities Amendment Regulations 2026, describing them as a landmark step in reinforcing the role of state governments in higher education governance.

TGCHE Chairman Balakista Reddy said on Friday that the amendments, notified on April 21, are a constructive move to strengthen cooperative federalism and safeguard the academic interests of students. For several years, the Telangana Government and the council had raised concerns about regulatory gaps in the functioning and expansion of deemed universities. These concerns included institutions being established without adequate consultation with the state, unregulated expansion of programmes, and deviations from prescribed norms concerning admissions and reservations. The council noted that the new amendments directly address these issues and restore balance in oversight.

The regulations now make it mandatory for institutions to obtain a No Objection Certificate from the State Government before being declared as deemed universities or off-campus centres. They also require formal denotification, reinforcing the state's regulatory authority and ensuring alignment with regional priorities. The amendments further enhance the role of constitutional authorities in governance, recognising state participation in the appointment of key functionaries, such as Chancellors and Vice-Chancellors at institutions receiving substantial funding. Another significant change is the introduction of a Letter of Intent process with defined timelines, replacing direct declarations to improve transparency. The amendments also provide a structured framework for institutions sponsored by philanthropic organisations with clear financial accountability benchmarks.

TGCHE emphasised that these changes align with the spirit of the Constitution, which treats education as a subject under the Concurrent List. The provisions also uphold the principles of Article 371-D, ensuring equitable access and regional balance in opportunities. The council reiterated that active state involvement is essential to align institutional expansion with socio-economic and employment needs while maintaining academic standards. Expressing appreciation to the UGC for incorporating the concerns raised by Telangana, the council assured it will continue to work closely with the state and the commission to ensure effective implementation. This reform is expected to bring much-needed accountability to the private higher education sector while protecting the rights of the local student community.

# Vice-Chancellors' meet focuses on reforms in higher education sector

**The Hindu Bureau**
HYDERABAD

A Vice-Chancellors' meet was organised by the Telangana Council of Higher Education, chaired by the Governor and Chancellor, to discuss teaching leadership, skill development and research innovation in the State's higher education sector.

During the event, the Governor released a report titled, *From Vision to Impact: TGCHE's Recent Higher Education Reforms*, in the presence of Vice-Chancellors from universities across Telangana. He highlighted efforts in academic restructuring, institutional capacity building, skill development and international collaboration, with an emphasis on improving employability. Vice-Chancellors from across Telangana's universities made individual presentations, outlining their institutions' strengths, achievements, challenges, and future plans. TGCHE Chairman V. Balakista Reddy welcomed the participants and presented an overview of recent initiatives in the higher education sector.



TGCHE Chairman V. Balakista Reddy and others with Governor Shiv Pratap Shukla in Hyderabad on Thursday.

He said the Council has been implementing outcome-oriented programmes aimed at strengthening the academic ecosystem, with a focus on academic excellence, inclusivity and global competitiveness.

Mr. Balakista Reddy expressed appreciation to the Governor and all Vice-Chancellors for their participation and commitment in advancing higher education in Telangana.

# Varsities must focus on skill devpt, says guv

TIMES NEWS NETWORK

**Hyderabad:** Universities must go beyond being mere degree-awarding centres and focus on skill development, employability and research-driven growth, said Telangana governor **Shiv Pratap Shukla** on Thursday.



Speaking at the vice-chancellors' (VCs) meet organised by the Telangana Council of Higher Education (TGCHE) at Lok Bhavan in the city, Shukla, who is also the chancellor of state universities, advised VCs to actively engage in teaching by taking classes.

"Reinforce academic leadership and quality just like Dr Sarvepalli Radhakrishnan, who exemplified excellence both as a scholar and as a teacher," he said.

The governor noted that Telangana has achieved a Gross Enrolment Ratio (GER) of around 40%, which he said is significantly higher than the national average. Stressing on strengthening research, he said that specialised research centres in agriculture, horticulture and organic seeds would be set up, while also addressing global competitiveness, talent migration and positioning Telangana and India as leaders in knowledge and higher education.

TGCHE chairman V Balakista Reddy outlined major initiatives, including the introduction of multidisciplinary and emerging programmes, strengthening of frameworks such as National Institutional Ranking Framework, promotion of skill-based certifications and expansion of digital platforms to improve student access. He also emphasised efforts towards inclusivity, transparency and governance.

During the meeting, the Agriculture University emphasised the use of advanced technologies to support farmers, while the Horticulture University outlined its vision for the development of the horticulture sector in the state. The governor also released the TGCHE report titled "From vision to impact: TGCHE's recent higher education reforms", highlighting recent initiatives in the sector.

# వర్సిటీలు డిగ్రీలు ఇచ్చే కేంద్రాలు కావొద్దు

- స్టూడెంట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తగ్గట్లు తీర్చిదిద్దాలి
- వీసీలు కూడా పాఠాలు చెప్పి ఆదర్శంగా నిలవాలి
- వీసీల మీటింగ్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**హైదరాబాద్, వెలుగు:** యూనివర్సిటీలు డిగ్రీలు ప్రదానం చేసే సంస్థలుగా మాత్రమే మిగిలిపోకూడదని, స్టూడెంట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే నైపుణ్య కేంద్రాలుగా మారాలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. వైస్ చాన్సలర్లు అడ్మినిస్ట్రేటర్లుగానే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును మార్చే దార్శనిక నాయకులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వీసీలు కూడా పిల్లలకు పాఠాలు చెప్పాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో రాష్ట్రంలోని వర్సిటీల వీసీలు, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అధికారులతో గవర్నర్ సమావేశమయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాల పెంపుదల, నిరంతర అభివృద్ధిపై వర్సిటీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఫారిన్ యూనివర్సిటీలు మన కన్నా గొప్పవేమీ కావని స్పష్టం చేశారు. మన దేశంలోని యూనివర్సిటీల్లో చదివిన ఇంజినీర్లు, డాక్టర్లు తమ ట్యాలెంట్‌తో ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానాల్లో ఉంటూ దేశానికి గుర్తింపు తెస్తున్నారని గుర్తుచేశారు. యువతను స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడానికి నూతన విద్యా విధానం అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**పరిశ్రమలతో దోస్తీ.. ఆవిష్కరణలకు ఊతం**

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, జేఎన్‌టీయూ వంటి వర్సిటీల కృషిని గవర్నర్ అభినందించారు. దేశంలోని బెస్ట్ వర్సిటీ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ వర్సిటీలు టాప్‌లో నిలవాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యలో తీసుకొచ్చిన సంస్కరణలపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపొందించిన ఫ్రమ్ విజన్ టు ఇంపాక్ట్ పుస్తకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు.

**సంస్కరణలను వివరించిన బాలకిష్టారెడ్డి**

అంతకుముందు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... గత ఏడాది కాలంలో అకాడమిక్ పునర్వ్యవస్థీకరణ, నైపుణ్యాభివృద్ధిలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశ పెట్టామని, అంతర్జాతీయ విద్యా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిశోర్, టీజీసీహెచ్ఈ వైస్ చైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్‌తో పాటు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# Gov. tells VCs to take a direct role in teaching

**DC CORRESPONDENT**
**HYDERABAD, APRIL 23**

Governor Shiv Pratap Shukla, the Chancellor of state universities, said Vice Chancellors must to step back into classrooms and take a more direct role in teaching. "Universities must go beyond being mere degree-awarding centres," the Governor said.

The Governor cited Dr Sarvepalli Radhakrishnan as an example of academic leadership rooted in the classroom. He called for stronger attention to skill development and research-led growth during a meeting with Vice Chancellors at Lok Bhavan. He pointed to Telangana's gross enrolment ratio of around 40 per cent, higher than the national average, was a sign of expanded access to higher education.

Discussions moved to coordination with the government on funding, curriculum and national programmes such as Skill India, Start-up India and Digital India. The need for specialised research centres in agriculture, horticulture and organic seeds also came up, alongside concerns over global competitiveness and talent migration.

TGCHE chairman Prof. V. Balakista Reddy spoke about recent initiatives, including multidisciplinary programmes, skill-based certifications and digital platforms for students. Vice Chancellors presented updates from their universities, and the Governor released a report on higher education reforms before the meeting concluded.

Those present included vice chancellors from the Osmania, Kakatiya, Telangana, Mahatma Gandhi, Palamuru and Satavahana universities, along with heads of specialised institutions including JNTU, JNAFAU, Dr B.R. Ambedkar Open University, agricultural, horticultural, veterinary and health universities. Vice chancellor (in-charge) of Veera Nari Chakali Ilamma Women's University and a representative from RGUKT Basar also attended the meeting.



Governor Shiv Pratap Shukla in discussion with vice-chancellors from various universities and heads of specialised institutions on Thursday. — *BY ARRANGEMENT*

हिन्दी मिलाप



लोकभवन में आयोजित कुलपतियों की बैठक के दौरान राज्यपाल का स्वागत करते प्रो. वी. बालकिस्ता रेड्डी।

Hindi Milap Edition
Apr 24, 2026 Page No. 13
Powered by: erelego.com

ఈనాడు
epaper.eenadu.net



ఉన్నత విద్యామండలి రూపొందించిన నివేదికను వీసీలతో కలిసి విడుదల చేస్తున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా

# నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించండి

## • వీసీల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్

ఈనాడు, హైదరాబాద్: వర్సిటీలు డిగ్రీలు అందించే కేంద్రాలుగా పరిమితం కాకూడదని.. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో గురువారం రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల(వీసీల) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..‘వీసీలు స్వయంగా తరగతులను బోధిస్తూ ఆదర్శంగా ఉండాలి. నిధుల సమీకరణ, కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల అమలులో విద్యాశాఖతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలి’ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో ఇటీవల చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం వీసీలు తమ వర్సిటీల ప్రత్యేకతలు, విజయాలు, భవిష్యత్తు కార్యాచరణపై ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి ‘ఉన్నత విద్యా సంస్కరణల’పై రూపొందించిన నివేదికను గవర్నర్ విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు పురుషోత్తం, ఎస్.కె.మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్, వీసీలు కుమార్ మొలుగారం, కిషన్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, యాదగిరిరావు, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, జి.ఎన్.శ్రీనివాస్, ఉమేశ్‌కుమార్, సూర్యధనంజయ్, నిత్యానందరావు, గంగాధర్, ఘంటా చక్రపాణి, అల్దాస్ జానయ్య, వి.జ్ఞానప్రకాశ్, రాజిరెడ్డి, రమేశ్‌రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

Date : 24/04/2026 EditionName : GREATER HYDERABAD PageNo : 16

हिन्दी मिलाप

## कुलपतियों की बैठक में राज्यपाल ने दी सलाह

# विश्वविद्यालयों में हो कौशल विकास तथा शैक्षणिक सुधारों पर जोर

**हैदराबाद, 23 अप्रैल-(मिलाप ब्यूरो)** राज्यपाल शिव प्रताप शुक्ला ने आज छात्रों के कौशल विकास और निरंतर शैक्षणिक सुधार पर विशेष बल दिया। उन्होंने कहा कि विश्वविद्यालयों का उद्देश्य केवल डिग्री प्रदान करना नहीं होना चाहिए, बल्कि उन्हें ऐसे केंद्रों के रूप में उभरना चाहिए, जो छात्रों की रोजगार क्षमता को बढ़ाएँ और वैश्विक मानकों के अनुरूप शिक्षा प्रदान करें।

तेलंगाना उच्च शिक्षा परिषद द्वारा आज राज्यपाल तथा कुलाधिपति शिव प्रताप शुक्ला की अध्यक्षता में राज्य के विश्वविद्यालयों के कुलपतियों की उच्च स्तरीय बैठक आयोजित की गई, जिसमें उच्च शिक्षा के भविष्य से जुड़े विभिन्न पहलुओं पर चर्चा की गई। राज्यपाल ने गुणवत्तापूर्ण संकाय की नियुक्ति और निरंतर प्रशिक्षण की आवश्यकता को उच्च शिक्षा संवर्धन के लिए अनिवार्य बताया। राज्यपाल ने उच्च शिक्षा में तेलंगाना के उत्कृष्ट प्रदर्शन की सराहना करते हुए कहा कि राज्य ने चालीस प्रतिशत का सकल नामांकन अनुपात हासिल किया है, जो राष्ट्रीय औसत से काफी अधिक है। उन्होंने कुलपतियों को सुझाव दिया कि विश्वविद्यालय केवल डिग्री बाँटने वाले केंद्र न बनें, बल्कि कौशल विकास, रोजगार और नवाचार पर विशेष ध्यान दें। उन्होंने डॉ. सर्वपल्ली राधाकृष्णन का उदाहरण देते हुए कुलपतियों को शैक्षणिक नेतृत्व को मजबूत करने के लिए प्रेरित किया।

राज्यपाल ने उस्मानिया विश्वविद्यालय, काकतीया विश्वविद्यालय तथा जेएनटीयू के प्रयासों की सराहना करते हुए कहा कि राज्य के शिक्षण संस्थानों को राष्ट्रीय रैंकिंग में शीर्ष स्थान प्राप्त करने के लिए निरंतर प्रयास करने चाहिए। राज्यपाल ने राष्ट्रीय शिक्षा नीति के कार्यान्वयन और युवाओं को आत्मनिर्भर बनाने वाली योजनाओं को प्राथमिकता देने का आह्वान किया। उन्होंने उद्योग जगत और अकादमिक क्षेत्र के बीच बेहतर समन्वय पर बल दिया, ताकि शोध और नवाचार के माध्यम से व्यावहारिक समाधान निकल सके। केंद्र सरकार की स्टार्टअप इंडिया, स्किल इंडिया और डिजिटल इंडिया जैसी पहलों का उल्लेख करते हुए उन्होंने कहा कि यह योजनाएँ युवाओं के सशक्तिकरण का आधार बन रही हैं। उन्होंने विज़न टू इम्पैक्ट नामक पुस्तक का विमोचन किया, जो राज्य में हुए हालिया उच्च शिक्षा सुधारों पर केंद्रित है।

तेलंगाना उच्च शिक्षा परिषद के अध्यक्ष प्रो. वी. बालकिस्ता रेड्डी ने राज्यपाल को पिछले एक वर्ष में हुए प्रमुख सुधारों जैसे नए पाठ्यक्रमों की शुरुआत और अनुसंधान को बढ़ावा देने वाली पहलों से अवगत कराया। अकादमिक उत्कृष्टता और समावेशी विकास के दृष्टिकोण से प्रेरित होकर परिषद ने पाठ्यक्रमों के पुनर्गठन और संस्थागत क्षमता के निर्माण पर सक्रियता से कार्य किया है। वैश्विक स्तर पर प्रतिस्पर्धी बनाए रखने के लिए अंतरराष्ट्रीय सहयोग और कौशल विकास को प्राथमिकता दी गई, ताकि शिक्षा को सीधे रोजगार के अवसरों से जोड़ा जा सके। यह पहल न केवल छात्रों के शैक्षणिक अनुभव को समृद्ध करेगी, बल्कि उन्हें आधुनिक उद्योगों की चुनौतियों के लिए तैयार करेगी। इन प्रयासों के माध्यम से हमारा लक्ष्य तेलंगाना को उच्च शिक्षा के क्षेत्र में अग्रणी राज्य के रूप में स्थापित करना है। विभिन्न विश्वविद्यालयों के कुलपतियों ने संस्थानों में लागू किए जा रहे नवाचारी कार्यक्रमों और प्रवेश प्रक्रिया में पारदर्शिता सुनिश्चित करने के लिए किए जा रहे प्रयासों तथा भविष्य की योजनाओं को साझा किया।

# డీమ్డ్ వర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

## ▸▸ కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం

హైదరాబాద్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): డీమ్డ్ వర్సిటీలకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కానుంది. ఈ మేరకు యుజిసి-2023 నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ విద్యాసంస్థలు కూడా డీమ్డ్ వర్సిటీలుగా మారేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అధికారికంగా ప్రకటించే వరకు ఆయా విద్యాసంస్థలు విద్యార్థుల ప్రవేశాలకు అనుమతి ఉండదు. మూడేళ్ల కాలవ్యవధికి అనుమతి పత్రం జారీ చేస్తారు. ఉపకులపతుల ఎంపికలోనూ మార్పులు చేశారు. ప్రభుత్వ నియంత్రణలో లేదా ప్రభుత్వం నుంచి 50శాతానికి పైగా నిధులు పొందుతున్న విద్యాసంస్థల్లో ఎంపిక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మార్పులతో డీమ్డ్ వర్సిటీల్లో పారదర్శకత, నాణ్యత పెరుగుతుందని కేంద్రం తెలిపింది. తాజా నిబంధనలతో డీమ్డ్ వర్సిటీలకు దరఖాస్తు చేసుకున్న కాలేజీ యాజమాన్యాల్లో నిరాశ నెలకొందని సమాచారం. తమకు డీమ్డ్ వర్సిటీ హోదా ఇవ్వాలంటూ రాష్ట్రం నుంచి 10 ఇంజినీరింగ్ కాలేజీలు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి. తమ అనుమతి లేకుండా డీమ్డ్ వర్సిటీలకు అనుమతులు ఎలా ఇస్తారంటూ ఇప్పటికే తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలు కేంద్రానికి అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో తాజా సవరణలు చేసింది.

BIZZ BUZZ

# Governor calls for focus on skill development in universities

Bizz Buzz Bureau
Hyderabad

**Says universities should not remain institutions merely to confer degrees, but evolve into centres to enhance employability with global standard education**

GOVERNOR Shiv Pratap Shukla on Thursday urged Vice-Chancellors of universities in the State to accord special emphasis to skill development of students and continuous academic improvement.

The Governor chaired a meeting with Vice-Chancellors of State universities and higher education officials at Lok Bhavan. During the meeting, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Prof. V. Balakista Reddy, briefed the Governor on the reforms implemented in higher education over the past year, including introduction of new courses, promotion of research, and initiatives aimed at skill development.

Vice-Chancellors, in turn, outlined the innovative programmes being implemented



in their respective universities, measures taken to ensure transparency in admissions, reforms undertaken, and the challenges being faced.

Addressing the Vice-Chancellors, the Governor appreciated the efforts of universities such as Osmania University, Kakatiya University, and JNTU. He said universities should not remain institutions that merely confer degrees, but evolve into centres that enhance employability and offer education aligned with global standards. He stressed the need for appointing quality faculty, strengthening training, and ensuring continuous academic development. The Governor also called for closer coordination with industry to promote, research, innovation, and practical solutions.

Emphasising skill development and employment-oriented education, he urged universities to prioritise implementation of the National Education Policy and initiatives aimed at making youth self-reliant. He expressed the hope that universities in Telangana would perform well and secure top positions in national rankings. Shiv Pratap Shukla noted that initiatives such as 'Startup India', 'Skill India', and 'Digital India' launched by Prime Minister Narendra Modi were contributing to youth empowerment.

He also observed that schemes such as the Rashtriya Uchchatar Shiksha Abhiyan and the Prime Minister's Research Fellowship were providing fresh impetus to higher education. The Governor remarked that Indian universities were on par with foreign institutions, pointing out that engineers and doctors educated in the country had earned global recognition.

The Hans India

# Governor calls for transforming universities into skill, research hubs

HANS NEWS SERVICE
HYDERABAD

## Vice-Chancellors' meet focuses on employability, innovation, and global standards



Telangana Council of Higher Education organised a Vice-Chancellors' meet with the Governor and Chancellor Shiv Pratap Shukla at Lok Bhavan in Hyderabad on Thursday

THE Telangana Council of Higher Education organised a Vice-Chancellors' meet with the Governor and Chancellor Shiv Pratap Shukla at Lok Bhavan on Thursday to deliberate on strengthening higher education through teaching leadership, skill development, and research innovation. In his keynote address, the Governor appreciated the contributions of Telangana universities in shaping generations of students. He noted that the state has achieved a Gross Enrolment Ratio of nearly 40 per cent, which is significantly higher than the national average. He emphasised that universities must evolve beyond being degree-awarding institutions to become centres of employability, skill-building, and research-driven growth. He urged Vice-Chancellors to engage in teaching actively, citing Sarvepalli Radhakrishnan as a model of academic excellence and leadership. The Governor stressed the importance of stronger coordination with the government and the Education Department on funding, curriculum development, and the implementation of national initiatives such as Skill India, Startup India, and Digital India. He also called for the establishment of specialised research centres in agriculture, horticulture, and organic seeds to enhance global competitiveness and reduce talent migration.

TGCHE Chairman V Balakista Reddy presented an overview of recent reforms, including multidisciplinary programmes, skill-based certifications, digital learning platforms, and international collaborations. He highlighted efforts to strengthen inclusivity, transparency, and governance, positioning Telangana as an emerging hub for higher education and research. Vice-Chancellors of state universities presented their achievements, challenges, and plans. The Agriculture University emphasised advanced technologies for farmers, while the Horticulture University outlined its vision for sectoral growth.

Discussions focused on improving academic quality, strengthening research ecosystems, and aligning institutional strategies with national and global priorities.

ఆంధ్రప్రభ



# భారత్ ఆధునిక దేశంగా ఎదుగుతోంది

## ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి

**నయీంనగర్, ఏప్రిల్ 22 (ఆంధ్రప్రభ) :** హనుమకొండ నయీమ్ నగర్ లోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ (అటానమస్) కళాశాలలో ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ఛాలెంజెస్ ఇన్ ది కాంటెంపరరీ బిజినెస్ వరల్డ్ స్ట్రాటజీస్ ఫర్ సక్సెస్ పేరిట రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ బుధవారం కళాశాల సెమినార్ హాల్ లో ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి బాలకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాపార రంగంలో వస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ ఎరాకి సంబంధించిన చాలెంజెస్ -యువత పాత్ర మరియు యువత దేశానికి ఏ విధంగా తోడ్పడగలదో వివరించారు. రానున్న సమయంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక అదునాతన దేశంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రానున్న కాలానికి తగినట్లుగా ఎంప్లాయిబిలిటీ పెంపొందించే విధంగా కొత్త కోర్సులను ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కి నోట్ స్పీకర్ గా వ్యవహరించిన డాక్టర్ వి.బర్లా వివిధ రకాల కేస్ స్టడీస్‌లను విశ్లేషిస్తూ ప్రస్తుత వ్యాపార రంగానికి వాటిని అనువదించారు. సెమినార్ కు అధ్యక్షత వహించిన ఆచార్య పాడిచెట్టి కృష్ణమాచారి మాట్లాడుతూ సెమినార్ల విశిష్టతను మేనేజ్మెంట్ రంగంలో వచ్చే వివిధ రకాల సవాళ్ళను ఎదుర్కోవడానికి ఈ విధమైన సెమినార్లు దోహదపడతాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీలు, కళాశాలల నుండి విచ్చేసిన అధ్యాపకులు రీసర్చ్ స్కాలర్స్ 60 కి పైగా వారి పరిశోధనా పత్రాలు సమర్పించనున్నట్లు సెమినార్ డైరెక్టర్, డాక్టర్ ఎస్.మహేందర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వాగ్దేవి కళాశాలల ఫౌండర్ డాక్టర్ సి.హెచ్. దేవేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ వాహిని దేవి, విభ సీఈవో విశ్వంభర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ శేషాచలం పాల్గొన్నారు.

# India poised to emerge as leading advanced nation globally: TGCHE Chairman Prof Balakista Reddy




**Warangal, April 22 (KCN):** "In the near future, India is poised to emerge as the leading advanced nation globally," stated Chairman of the Telangana Council of Higher Education (TGCHE) Prof. V. Balakista Reddy. Participating as the chief guest at the two-day National Conference on "Emerging Challenges in the Contemporary Business World, Strategies for Success," hosted by the MBA Department of Vaagdevi Degree and PG (Autonomous) College in Nayeem Nagar, Hanmakonda, Prof. Balakista Reddy addressed the impact of artificial intelligence and the digital era on business and emphasized the essential role of the youth in navigating these challenges. Speaking on the occasion, Vice Chancellor of Kakatiya University, Prof. K. Pratap Reddy advocated for the introduction of new courses aimed at boosting employability in the future, while also stressing the significance of MBA education in today's business landscape. In his keynote address, Prof and Advisor of Industrial and International Collaborations (IIC), CBIT, Hyderabad Dr. V. Barla examined various case studies and their implications for the contemporary business sector. Presiding over the inaugural of the conference, Prof. P. Krishnamachari noted that such seminars are vital for tackling the numerous challenges faced in the field of management. According to the Director of the conference Dr. S. Mahender Kumar, faculty members and 60 research scholars from various institutions are set to present their research papers. Vaagdevi Colleges Founder Dr. Ch. Devender Reddy, Academic Director (Academics) Dr. Ch. Vahini Devi, VIBA CEO Ch. Vishwambhar Reddy, College Principal Dr. A. Seshachalam along with MBA Senior Faculty members Prof. K. Raji Reddy and Prof. Kunati Raji Reddy, as well as Seminar Convener Dr. Ch. Srikant Varma, Co-Convenor Dr. B. Chandrakala Naik, and several other teachers and contributors participated.

# రాష్ట్ర ప్రభుత్వ చొరవతో ప్రవేశ పరీక్షల ఆలస్యాన్ని తగ్గించేందుకే విద్యార్థులకు అందు బాటులోకి వివిధ రకాల విద్యా సదు పాయాలు

## - ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణా రెడ్డి

విజన్ ఆంధ్ర(22) హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఈవిద్యా సంవత్సరం నుంచి, తొలిసారిగా ఐదు సంవత్సరాల సమగ్ర ఇంటిగ్రేటెడ్ కోర్సుల ప్రవేశాలను, డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్. తెలంగాణ (దోస్తె నశీర్) ద్వారా నిర్వహించ బోతున్నామని ప్రకటించింది, ఇప్పటి వరకు ఐదు సంవత్సరాల సమగ్ర కోర్సులలో ప్రవేశాలు కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష ద్వారా నిర్వహించ బడుతుయి. అయితే ప్రవేశ ప్రక్రియలో ఆలస్యాన్ని నివారించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మరియు రాష్ట్ర విశ్వ విద్యాలయాల వైస్ చాన్సలర్లు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు అని, దీనివల్ల రాష్ట్ర విశ్వ విద్యాలయాలు మరియు అనుబంధ కళాశాలలు అందించే వివిధ ఐదు సంవత్సరాల సమగ్ర అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు ఇకపై (డిఓ ఎస్ టి) ప్లాట్ ఫారమ్ ద్వారా జరుగుతూ, రాష్ట్రంలోని వివిధ విశ్వ విద్యాలయాలు మరియు సంస్థలలో బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ, అప్లైడ్ ఎకనామిక్స్, మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో మొత్తం 370సీట్లు అందు బాటులో ఉన్నాయని,



ఈఅవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించు కోవాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణారెడ్డి కోరారు, ఈకోర్సులను కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాల నుండి, మరియు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసి డెన్షియల్ డిగ్రీ కళాశాలలతో పురుషులు, మహిళలకు అందిస్తున్నామని, ఇంటర్మీడియట్ లేదా సమాన అర్హత కలిగిన విద్యార్థులు ఈ ఐదు సంవత్సరాల సమగ్ర కోర్సులకు దరఖాస్తు చేసు కోవడానికి అర్హులుగా, కోర్సుల ద్వారా విద్యార్థులు ఒకే నిరవధిక ఐదు సంవత్సరాల విద్యా వ్యవధిలో, అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను పూర్తి చేసుకునే అవకాశం పొందుతారని తెలిపారు, విద్యార్థులు మరియు తల్లి దండ్రులు ఈ ముఖ్యమైన మార్పును గమనించి, ప్రవేశాలకు సంబంధించిన ప్రకటనలు, షెడ్యూల్‌లు మరియు మార్గ దర్శకాలను అధికారిక దోస్త్ వెబ్ సైట్‌లో పరిశీలించాలని, ఎమ్మెస్సీ బయో టెక్నాలజీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ రసాయన శాస్త్రం, ఎంఏ అప్లైడ్ ఎకనామిక్స్, ఇంటి గ్రేటెడ్లు ఐదు సంవత్సరాలు వర్తిస్తాయని, బాల కృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు

# ఇక దోస్త్ ద్వారానే ఇంటిగ్రేటెడ్ కోర్సులు

- డిగ్రీతో పాటే పీజీ ఐదేండ్ల కోర్సులకు అడ్మిషన్లు
- అడ్మిషన్ల ఆలస్యాన్ని తగ్గించేందుకు టీజీసీహెచ్ఈ నిర్ణయం

**హైదరాబాద్, వెలుగు:** కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీగెట్) ద్వారా జరుగుతున్న ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల అడ్మిషన్లు ఇకపై 'డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ' (దోస్త్) ద్వారా నిర్వహించనున్నారు. వచ్చే విద్యాసంవత్సరం 2026-27 నుంచి ఇది అమలు చేయాలని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ తెలిపారు.

**ఒకే దరఖాస్తుతో డిగ్రీ, పీజీ..**

ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా పీజీ పట్టా పుచ్చుకునేలా రూపొందించిన ఈ ఇంటిగ్రేటెడ్ కోర్సులకు క్రేజ్ పెరుగుతోంది. ఐదేండ్ల పాటు సాగే ఈ విద్యా ప్రయాణంలో యూజీతో పాటు పీజీ డిగ్రీని కూడా ఒకేసారి పూర్తి చేయవచ్చు. గతంలో పీజీఎంట్రన్స్ ద్వారా ఈ సీట్లను భర్తీ చేయడం వల్ల అడ్మిషన్లు ఆలస్యమవుతున్నాయని విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చేవి. దీనిని దృష్టిలో ఉంచుకుని, కౌన్సిల్ అధికారులతో పాటు వివిధ వర్సిటీల వైస్ ఛాన్సలర్లు సమావేశమై ఇకపై దోస్త్ పోర్టల్ ద్వారానే అడ్మిషన్లు నిర్వహించాలని నిర్ణయించారు.

**మొత్తం 370 సీట్లు..**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్సిటీల క్యాంపస్‌లు, అనుబంధ కాలేజీల్లో మొత్తం 370 సీట్లు ఉన్నాయి. ఎంఎస్సీ బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎంఏ అప్లైడ్ ఎకనామిక్స్, ఎంబీఏ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.




# India poised to emerge as leading advanced nation globally: TGCHE Chairman Prof Balakista Reddy

**Dr Srinivas Vooradi**

**WARANGAL**


"In the near future, India is poised to emerge as the leading advanced nation globally," stated Chairman of the Telangana Council of Higher Education (TGCHE) Prof. V. Balakista Reddy. Participating as the chief guest at the two-day National Conference on "Emerging Challenges in the Contemporary Business World, Strategies for Success," hosted by the MBA Department of Vaagdevi Degree and PG (Autonomous) College in Nayeem Nagar, Hanmakonda, Prof. Balakista Reddy addressed the impact of artificial intelligence and the digital era on business and emphasized the essential role of the youth in navigating these challenges. Speaking on the occasion, Vice Chancellor of Kakatiya University, Prof. K. Pratap Reddy advocated for the introduction of new courses aimed at boosting employability in the future, while also stressing the significance of MBA education in today's business landscape. In his keynote address, Prof and Advisor of Industrial and International Collaborations (IIC), CBIT, Hyderabad Dr. V. Barla examined various case studies and their implications for the contemporary business sector.

Presiding over the inaugural of the conference, Prof. P. Krishnamachari noted that such seminars are vital for tackling the numerous challenges faced in the field of management. According to the Director of the conference Dr. S. Mahender Kumar, faculty members and 60 research scholars from various institutions are set to present their research papers. Vaagdevi Colleges Founder Dr. Ch. Devender Reddy, Academic Director (Academics) Dr. Ch. Vahini Devi, VIBA CEO Ch. Vishwambhar Reddy, College Principal Dr. A. Seshachalam along with MBA Senior Faculty members Prof. K. Raji Reddy and Prof. Kunati Raji Reddy, as well as Seminar Convener Dr. Ch. Srikant Varma, Co-Convenor Dr. B. Chandrakala Naik, and several other teachers and contributors participated.

ఈనాడు
epaper.eenadu.net
Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore

# వచ్చేది సంస్కరణల విద్యా నామ సంవత్సరం!

- కొత్తగా కోర్సులు.. పథకాలు..
- పేద విద్యార్థులే కేంద్ర బిందువుగా సౌకర్యాలు
- త్వరలో తెలంగాణ విద్యావిధానం..




రాష్ట్రంలో విద్యార్థుల పురోభివృద్ధే లక్ష్యంగా.. ప్రీప్రైమరీ నుంచి పీజీ వరకు.. వచ్చే విద్యాసంవత్సరం(2026-27)లో వినూత్న సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. త్వరలో తెలంగాణ విద్యావిధానాన్ని ఖరారు చేయనుంది. ఫలితంగా జూన్-జులై నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో ఎన్నో మార్పులు, చేర్పులు జరగనున్నాయి. పాఠశాల, ఇంటర్, కళాశాల, సాంకేతిక విద్యాశాఖలతోపాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి గతంలో ఎన్నడూలేనంతగా సంస్కరణల అమలుకు పోటీపడుతున్నాయి. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉండటం.. పలుమార్లు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపట్టాలని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచిస్తుండటంతో అధికారులు సైతం ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్న ఆశాభావంతో సర్కారు ఉంది. రాష్ట్ర విద్యార్థులకు ఇది నవ శకమని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాల కిష్టారెడ్డి వ్యాఖ్యానించారు.

## సౌకర్యాలెన్నెన్నో..

పాఠశాల విద్యార్థులకు అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్), పాలు అందిస్తామని.. 3వేల ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీని అందుబాటులోకి తీసుకొస్తామని బడ్జెట్‌లోనే ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా విద్యార్థులకు బూట్లు, సాక్సులు, టైలు ఇచ్చేందుకు పచ్చజెండా ఊపింది. జూన్ నాటికి 9 వేల పాఠశాలలకు అంతర్జాల సౌకర్యం కల్పించనున్నారు.

- 'క్యూర్' పరిధిలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించేలా త్వరలోనే 28 చోట్ల శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం ప్రకటించిన కొద్దిరోజుల్లోనే గజ్వేల్ నియోజకవర్గంలో ఒకదానికి సీఎం శంకుస్థాపన చేశారు.

## 'ఎక్సలెన్స్'గా పాలిటెక్నిక్..

పాలిటెక్నిక్ సిలబస్‌ను రెండేళ్లకే ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేస్తున్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సెమీ కండక్టర్స్, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ లాంటి పది కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా ఉన్నతీకరించేందుకు ప్రభుత్వం టీసీఎస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

## ఉన్నత విద్యలో..

డిగ్రీలో సిలబస్‌ను సమగ్రంగా మార్చేందుకు కసరత్తు దాదాపు పూర్తయింది. 20కిపైగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నారు. డిగ్రీ విద్యలోనూ ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయనున్నారు. పనిచేస్తూ విద్యనేర్చుకునే అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏఈడీపీ)లు పెద్దఎత్తున అందుబాటులోకి తెస్తున్నారు.


- యూజీ, పీజీ విద్యలో జాతీయ నూతన విద్యావిధానం ప్రకారం ఎగ్జిట్-ఎంట్రీ విధానం అమలు కానుంది. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు త్వరలో ఏఐపై శిక్షణ ఇవ్వడమేకాకుండా.. అన్ని కోర్సులకు ఏఐని అనుసంధానం చేయడంపై ప్రభుత్వస్థాయిలో సమాలోచనలు జరుగుతున్నాయి.

## నెలాఖరు నాటికి..

తెలంగాణ విద్యావిధానం-2026 రూపకల్పనకు ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఛైర్మన్‌గా గత సెప్టెంబరులో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ నెలాఖరుకు విద్యావిధానాన్ని ఖరారు చేయనున్నారు. దీంతో మరిన్ని సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్‌బోర్డు విలీనం, ఇంటర్ విద్యను పాఠశాల విద్య కిందకు తీసుకురావడం లాంటివి ఇప్పటికే ఖరారయ్యాయి.

## 12 ఏళ్ల తర్వాత..

ఇంటర్మీడియట్ సైన్స్ సిలబస్‌ను 12 ఏళ్ల తర్వాత మార్చనున్నారు. 20-30 శాతం సిలబస్ భారం తగ్గనుంది. ఎకౌంటెన్సీ ప్రధాన సబ్జెక్టుగా ఎకనామిక్స్, కామర్స్‌తో 'ఏఈసీ' అనే కొత్తకోర్సు అందుబాటులోకి రానుంది. ఫస్టియర్ విద్యార్థులకూ ప్రాక్టికల్స్ అమలవుతాయి. ఇక అల్పాహారం, మధ్యాహ్నభోజనం కూడా అందనున్నాయి.



- ఈనాడు, హైదరాబాద్

The Hans India

# National seminar on business challenges begins at Vagdevi College

HANS NEWS SERVICE
WARANGAL



A two-day national seminar on "Emerging Challenges in the Contemporary Business World – Strategies for Success" commenced at Vagdevi Degree & PG (Autonomous) College in Naimnagar, Warangal, under the MBA Department on Wednesday. Academicians, students, and scholars participated in the programme.

Chief guest Prof. V. Balakrishna Reddy spoke on the challenges posed by artificial intelligence and the digital era, stressing the role of youth in shaping India's global future. K. Pratap Reddy, Vice-Chancellor of Kakatiya University, emphasised the importance of employability-oriented courses and the growing relevance of MBA education. Keynote speaker V. Barla presented case studies on modern business practices, while Seminar Director S. Mahender Kumar said over 60 research papers would be presented. College management, faculty, and students took part in the event.

# కొత్త సిలబస్‌తో ఉన్నత విద్యలో కీలక మార్పులు

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి, వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి) : నూతన సిలబస్‌తో ఉన్నత విద్యలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలక్రిష్ణారెడ్డి వెల్లడించారు. బుధవారం కేయూ పరిపా లన భవనంలో వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం నేతృత్వంలో వర్సిటీ అధ్యాపకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలక్రిష్ణారెడ్డి మాట్లాడారు. ఏఐ యుగంలో ఎప్పటికప్పుడు అధ్యాపకులు అప్‌గ్రేడ్ కావాలని సూచించారు. వర్సిటీలలో నూతన సిలబస్ మేర కు సిద్ధంగా ఉండాలని, త్వరలోనే కామన్ అకడమిక్ క్యాలెండర్‌ను అమ లు చేస్తామని అన్నారు. ఎన్ఈసీకి అనుగుణంగా మార్పులు చేపడుతామని వెల్లడించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగిన కోర్సులను ప్రోత్సహించి ఏవి యేషన్ రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. జూన్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది సీపీసెట్ నిర్వహణ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సెట్ పరీక్షలు నిర్వహించేం దుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచం ద్రం మాట్లాడుతూ.. సెమినార్లకు నిధులిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఓఎస్డీ ప్రొఫెసర్ భైరు వెంకట్రామిరెడ్డి, పాలక మండలి సభ్యులు ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, డాక్టర్ నిమ్మ సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, డీన్లు హనుమంతు, వరలక్ష్మి, ఎం.శ్రీనివాస్, కె.రాజేందర్, ప్రిన్సిపాల్స్ తాళ్లపల్లి మనోహర్, సుంకరి జ్యోతి, నరసింహచారి, హెడ్స్ మేఘనరావు, సవితాజ్యోత్స్న, శ్రీలత, మల్లికార్జున్‌రెడ్డి, మంజుల, రాధికారెడ్డి, కె.సుమలత తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా బాలక్రిష్ణారెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.

# India poised to emerge as leading advanced nation globally: TGCHE Chairman Prof Balakista Reddy



Dr Srinivas Vooradi Bharat Samachar Warangal, April 22: "In the near future, India is poised to emerge as the leading advanced nation globally," stated Chairman of the Telangana Council of Higher Education (TGCHE) Prof. V. Balakista Reddy. Participating as the chief guest at the two-day National Seminar on "Emerging Challenges in the Contemporary Business World, Strategies for Success," hosted by the MBA Department of Vaagdevi Degree and PG (Autonomous) College in Nayeem Nagar, Hanmakonda, Prof. Balakista Reddy addressed the impact of artificial intelligence and the digital era on business and emphasized the essential role of the youth in navigating these challenges. Speaking on the occasion, Vice Chancellor of Kakatiya University, Prof. K. Pratap Reddy advocated for the introduction of new courses aimed at boosting employability in the future, while also stressing the significance of MBA education in today's business landscape. Delivering the keynote address, Prof and Advisor of Industrial and International Collaborations (IIC), CBIT, Hyderabad Dr. V. Barla examined various case studies and their implications for the contemporary business sector. Presiding over the inaugural of the Seminar, Prof. P. Krishnamachari noted that such seminars are vital for tackling the numerous challenges faced in the field of management. According to the Director of the Seminar

Dr. S. Mahender Kumar, faculty members and 60 research scholars from various institutions are set to present their research papers. Vaagdevi Colleges Founder Dr. Ch. Devender Reddy, Academic Director (Academics) Dr. Ch. Vahini Devi, VIBA CEO Ch. Vishwambhar Reddy, College Principal Dr. A. Seshachalam along with MBA Senior Faculty members Prof. K. Raji Reddy and Prof. Kunati Raji Reddy, as well as Seminar Convener Dr. Ch. Srikant Varma, Co-Convenor Dr. B. Chandrakala Naik, and several other teachers and contributors participated.

# Newcastle team visits Hyderabad

CITY BUREAU
Hyderabad

A team from Newcastle University met TGCHE Chairman Prof V Balakista Reddy to explore possible collaboration in AI and data science, innovation and entrepreneurship, sustainable and resilient cities, allied healthcare programs, agro business, and management programmes.

The team comprised Prof Stewart Robinson, Dean, Operational Research, Dr Aditya Narain Sharma, Global Special Advisor (India), and Barry Hodgson, Dy Director, National Innovation Centre for Data.

# UK university explores TG ties in key sectors

ENS @Hyderabad

A team from Newcastle University, United Kingdom, on Wednesday met Prof V Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education (TGCHE), to explore possible collaborations in AI and data science, innovation and entrepreneurship, sustainable and resilient cities, allied healthcare programmes, and agribusiness and management.


During the meeting, the Newcastle team informed the chairman that the university has two off-campus centres in Singapore and Malaysia, and is evaluating various Indian cities to establish another campus.

సాక్షి

# డిగ్రీకి పోకుండా మేనేజ్ చేద్దాం!

## డిగ్రీలో కొత్త కోర్సులపై విద్యార్థుల ఆసక్తి

- తక్కువ వ్యయంతో ఏఐ, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల పూర్తికి చాన్స్
- ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీపై యాజమాన్యాల ఆందోళన
- రంగంలోకి ఏజెంట్లు, కన్సల్టెన్సీలు.. విద్యార్థులకు ఫోన్లు
- డిగ్రీ కోర్సుల్లో నాణ్యత ఉండదంటూ ప్రచారం!




**ఈ** ఏడాది ఇంజనీరింగ్ సెట్‌కు దరఖాస్తులు కూడా భారీగా తగ్గడం ప్రైవేటు యాజమాన్యాలను కలవర పెడుతోంది. మేనేజ్‌మెంట్ సీట్ల బేరానికి డిగ్రీ ఎమర్జింగ్ కోర్సులు అడ్డంకిగా మారే పరిస్థితి కన్పిస్తోంది. దీంతో ఎప్‌సెట్ కన్నా ముందే మేనేజ్‌మెంట్ సీట్ల అమ్మకాలపై ప్రైవేటు కాలేజీలు దృష్టి పెట్టాయి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులే లక్ష్యంగా ప్రచారం ఉధృతం చేస్తున్నాయి. ఏజెంట్లను, కన్సల్టెన్సీలను రంగంలోకి దించడంతో పాటు కాలేజీల్లో పనిచేసే సిబ్బందికీ ప్రవేశాల టార్గెట్లు పెడుతున్నట్టు విద్యార్థి సంఘాల సమాచారం. మరోవైపు డిగ్రీ ఎమర్జింగ్ కోర్సుల్లో నాణ్యత ఉండదంటూ కొన్ని కాలేజీలు ప్రచారం చేస్తున్నట్టు తెలిసింది.

**- సాక్షి, హైదరాబాద్**

### సీట్లు నిండేనా..?

**రా**ష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో అన్ని బ్రాంచీలకు కలిపి 1.16 లక్షల సీట్లున్నాయి. ఇందులో 80 వేల సీట్ల వరకూ కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లోనే ఉన్నాయి. మొత్తం సీట్లల్లో 70 శాతం ర్యాంకు ప్రకారం కన్వీనర్ కోటా ద్వారా భర్తీ అవుతాయి. మిగిలిన 30 శాతం సీట్లు యాజమాన్యాలు భర్తీ చేస్తాయి. పేరున్న 50 కాలేజీల్లో ఈ సీట్లకు డిమాండ్ ఉంటోంది. అయితే గత ఏడాది ఇంజనీరింగ్ సెట్ రాసిన విద్యార్థులు 2.20 లక్షల మంది కాగా ఈ సంవత్సరం ఆ సంఖ్య 1.80 లక్షలకు పడిపోయింది. ఏపీ విద్యార్థులకు ఈసారి కన్వీనర్ సీట్లు పొందే అవకాశం లేకపోవడం ఇందుకు ఒక కారణం. ఇంకోవైపు డిగ్రీ కోర్సుల్లోనూ ఇంజనీరింగ్ తరహా ఎమర్జింగ్ కోర్సుల రూపకల్పన ఇంజనీరింగ్ సీట్లకు ప్రధానంగా డిమాండ్ తగ్గిస్తోంది.

**ఇం**జనీరింగ్‌లో ఎమర్జింగ్ కోర్సులో సీటు కాలేజీని బట్టి రూ.8 లక్షల నుంచి రూ.19 లక్షల వరకూ పలుకుతోంది. అయితే డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులను వేల రూపాయల వ్యయంతోనే

### తక్కువ వ్యయం.. నైపుణ్య శిక్షణ

పూర్తి చేసే వీలుంది. సీట్లు కూడా ఎక్కువ. దీంతో విద్యార్థులు డిగ్రీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. ఈ కోర్సుల్లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని పెంచాలని ఉన్నత విద్యా మండలి కచ్చితమైన నిబంధన పెట్టడం, డిగ్రీలోనే నైపుణ్య శిక్షణ కూడా లభించే వీలుండటం ఆకర్షణీయంగా మారిందని అంటున్నారు. రాష్ట్రంలో 900కు పైగా డిగ్రీ కాలేజీల్లో 4.6 లక్షల సీట్లున్నాయి. కానీ ఏటా 2.20 లక్షల సీట్లే భర్తీ అవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈసారి సీట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే 200కు పైగా ప్రైవేటు కాలేజీలు కొత్త ఎమర్జింగ్ కోర్సులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. దీనివల్ల ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్లకు గండి పడుతుందని యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఏజెంట్లను, కన్సల్టెన్సీలను పెట్టి సీట్ల అమ్మకాలకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఏజెంట్లు విద్యార్థులకు ఫోన్లు చేస్తున్నారు. తమ కాలేజీలో చేరాలని అడగడంతో పాటు డిగ్రీ ఎమర్జింగ్ కోర్సులు ఇంజనీరింగ్‌కు సమానం కాదనే రీతిలో తల్లిదండ్రులకు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎప్‌సెట్ ఫలితాల వెల్లడికి ముందే సీటు రిజర్వు చేసుకుంటే ఫీజులో రాయితీ ఇప్పిస్తామని ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం.

### ఈసారి డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులు



ఈ ఏడాది నుంచి డిగ్రీ స్వరూపం మారబోతోంది. ఉపాధి అవకాశాలు పెంచే ఎమర్జింగ్ కోర్సులు అందుబాటులోకి తెస్తున్నాం. కాలేజీలు కూడా ఆయా కోర్సులు ప్రవేశపెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకొస్తున్నాయి. ఇంజనీరింగ్ చేసిన విద్యార్థి స్థాయిలో డిగ్రీ విద్యార్థికి స్కిల్ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. రూ.లక్షలు ఖర్చు పెట్టి ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం లేదనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించాలి.

**– ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి (ఉన్నత విద్యా మండలి చైర్మన్)**

# రేపటి నుంచి 'దోస్త్' రిజిస్ట్రేషన్లు

>> మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్లు పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, కళాశాల విద్య అకడమిక్ గైడెన్స్ అధికారి బాల భాస్కర్‌తోపాటు దోస్త్ కోఆర్డినేటర్స్ విజయారెడ్డి, వసుంధర పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్‌ను జారీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నెల 15(రేపటి) నుంచి విద్యార్థులు రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు తెలిపారు. రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొన్ని కోర్సులను ప్రవేశ పెడుతున్నామన్నారు. కొత్త కోర్సుల వివరాలను దోస్త్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ నెల 30 నుంచి వెబ్ ఆప్షన్లు ఉన్న నేపథ్యంలో ఆ లోపుగా యూనివర్సిటీలు అనుబంధ గుర్తింపును పూర్తి చేసేలా చూడాలని సూచించామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా కొత్త కోర్సుల ప్రవేశాలపై 30లోపుగా నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 969 కాలేజీల్లో 4,40,107 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాన్ దోస్త్ కాలేజీలు 60 ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాలుగా అడ్మిషన్లు జరగని కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వకుండా ఉండే నిబంధనలను అమలు చేసేలా చూడాలని యూనివర్సిటీలకు సూచిస్తామన్నారు. రాష్ట్రంలో గత ఏడాది జీరో అడ్మిషన్ పొందిన కాలేజీలు 54 ఉండగా.. వాటిలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా ఉంది. ఫేజ్-1 రిజిస్ట్రేషన్లను ఈ నెల 15 నుంచి మే 7వరకు కొనసాగించనున్నారు.

అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 14న తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం మే 15 నుంచి 23 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15 నుంచి మే 25 వరకు కొనసాగనుంది. మే 15 నుంచి మే 26 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. మే 30న సెకండ్ ఫేజ్ సీట్లు కేటాయిస్తారు. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌ను మే 31 నుంచి జూన్ 5 వరకు చేయాల్సి ఉంటుంది. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31 నుంచి జూన్ 15 వరకు జరగనుంది. మే 31 నుంచి జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జూన్ 20న మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి జూన్ 20 నుంచి జూన్ 25 వరకు ఉంటుంది.

అన్ని విడతల్లోనూ సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27 మధ్యలో హాజరై అడ్మిషన్ తీసుకోవల్సి ఉంటుంది. జూన్ 29, 30 తేదీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. రెండో విడత నుంచి రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది.




దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు

# రేపటి నుంచి 'దోస్త్' రిజిస్ట్రేషన్లు

## మూడు విడతలుగా డిగ్రీ అడ్మిషన్లు

## జులై 1 నుంచి క్లాసులు ప్రారంభం

## 869 కాలేజీలు 4.40 లక్షల సీట్లు

## ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. రిజిస్ట్రేషన్లను రేపటి (బుధవారం) నుంచి ప్రారంభించనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. మొత్తం మూడు దశల్లో డిగ్రీ అడ్మిషన్లను చేపట్టనున్నట్టు చెప్పారు. జులై 1 నుంచి క్లాసులను ప్రారంభించేలా షెడ్యూల్‌ను రూపొందించినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆయన సోమవారం

>>2

మరో అడుగు
సామాజిక, రాజకీయ చైతన్య వార్త పత్రిక

# ఘనంగా జరిగిన ఎడ్యుకేషన్ కాంక్లేవ్.







మరో అడుగు, కొంపల్లి:::శివ శివాని విధ్యా సంస్థలో నేడు "విద్యా నాయకత్వ సాధికారత" అనే అంశంపై ప్రత్యేక ఎడ్యుకేషన్ కాన్క్లేవ్ ఘనంగా జరిగింది. ఉన్నత విద్య భవిష్యత్తును పునర్ నిర్వచించడానికి ఆవిష్కరణ, వ్యూహాత్మక దృష్టి మరియు పరస్పర సహకారం వంటి అంశాలపై ఈ సమావేశం చర్చించారు. కాన్క్లేవ్‌కు ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు మరియు విభాగాధిపతులు పాల్గొన్నారు. విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు, ఉత్తమ పద్ధతులు మరియు భవిష్యత్ అవకాశాలపై ప్రముఖ అకాడమిక్ నాయకులు తమ ఆలోచనలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బాలకిస్తా రెడ్డి, చైర్మన్ – తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హాజరై ప్రసంగిచారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్య ఆధారిత విద్య ( స్కిల్ బేసిడ్ ఎడ్యుకేషన్ ) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సంప్రదాయ సిద్ధాంతాత్మక బోధనకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అవసరమని ఆయన తెలిపారు. అలాగే, ఎవియేషన్ మేనేజ్‌మెంట్ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు విభిన్నమైన ఉ ద్యోగావకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్నాయని వివరించారు. విద్యాసంస్థలు ప్రాక్టికల్ లెర్నింగ్, ఇండస్ట్రీ అలైన్‌మెంట్ మరియు సామాజిక బాధ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేసారు. అంతే కాకుండావిద్యాసంస్థల నిర్మాణం, నిర్వహణలో ఎదురయ్యే సవాళు ్లు మరియు మార్గదర్శకాలపై ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్న ప్యానెల్ చర్చ విజయవంతంగా నిర్వహించబడింది. డాక్టర్, జి ఎస్ వి ఆర్ కె చౌదరి -- ప్రిన్సిపాల్ , బద్రుక కాలేజీ డాక్టర్ నీతూ -- ప్రిన్సిపాల్ , ఎల్బీ నగర్ బ్రాంచ్ (అవినాష్ కాలేజీ అఫ్ కామర్స్ ) డాక్టర్ బి మోహన్ కుమార్ -- ప్రిన్సిపాల్ , బద్రుక కాలేజీ అఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ ( బీసీసీఎ), హైదరాబాద్ డాక్టర్ రాధికా హరినార్తిని -- ప్రిన్సిపాల్ , తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటిల్ డిగ్రీ కాలేజీ ఫర్ విమెన్ , ఇబ్రహీంపట్నం పనేలిస్టులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ అభిరామ కృష్ణ (డైరెక్టర్ జనరల్, బద్రుకా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హైదరాబాద్) మోడరేటర్‌గా వ్యవహరించారు. ప్యానెల్ చర్చలో విద్యాసంస్థల నిర్మాణంలో ఉన్న సవాళ్లు, నాణ్యమైన విద్య అందించడంలో ఎదురయ్యే సమస్యలు, విద్యార్థుల నాణ్యత మరియు వారి దృష్టి కేంద్రీకరణ స్థాయి వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థుల దృష్టి మరల్చే అంశాలు పెరుగుతున్న నేపథ్యంలో, వారి దృష్టి స్థాయి తగ్గిపోతున్నదని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సరికొత్త బోధనా విధానాలు, అనుభవాత్మక అభ్యాస పద్ధతులు మరియు సాంకేతికత వినియోగం అవసరమని నిపుణులు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ . రవి దాసరి, ప్రెసిడెంట్ – హెచ్ ఆర్ , జాస్పర్ ఇండస్ట్రీస్, వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్, శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డాక్టర్ . ఎ స్ . వి . రమణా రావు, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# విద్యతోపాటు నైపుణ్యాభివృద్ధి అవసరం



మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్య ఆధారిత విద్యకు మాత్రమే ప్రాధాన్యత ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. కొంపల్లిలోని శివశివానీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో శనివారం విద్యానాయకత్వ సాధికారత అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏవియేషన్ మేనేజ్‌మెంట్ వంటి కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు భిన్నమైన ఉద్యోగాలు వచ్చే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు. విద్యాసంస్థలు కూడా ప్రాక్టికల్ లెర్నింగ్, సామాజిక బాధ్యతపై దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో భద్రుకా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కే.చౌదరి, అవంతి కళాశాల ఎల్.బి.నగర్ ప్రిన్సిపల్ డాక్టర్ సీతు, విద్యా సంస్థల వైస్‌ఛైర్మన్ డాక్టర్ శైలేష్ సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డాక్టర్ ఎస్వీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

Date : 12/04/2026 EditionName : TELANGANA ( HYDERABAD ) PageNo :

www.ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

## శివ శివాని విధ్యా సంస్థ ఆధ్వర్యంలో

# ఘనంగా ఎడ్యుకేషన్ కాంక్లేవ్

ప్రయోగాత్మక విద్యా విధానం ప్రవేశపెట్టాలి.

ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (నినాదం) :** శివ శివాని విద్యా సంస్థలో నేడు "విద్యా నాయకత్వ సాధికారత" అనే అంశంపై ప్రత్యేక ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్ ఘనంగా నిర్వహించారు. ఉన్నత విద్యా భవిష్యత్తును పునర్ నిర్వహించడానికి ఆవిష్కరణ, వ్యూహాత్మక దృష్టి, పరస్పర సహకారం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. కాన్‌క్లేవ్‌కు ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు ( హెచ్ ఓ డి) లు పాల్గొన్నారు. విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి అవసంమైన నాయకత్వ లక్షణాలు, ఉత్తమ పద్ధతులు, భవిష్యత్ అవకాశాలపై ప్రముఖ అకాడమిక్ నాయకులు తమ ఆలోచనలు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రొఫెసర్ బాలకిస్టా రెడ్డి, చైర్మన్ - తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ హాజరై ప్రసంగిచారు. నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్య ఆధారిత విద్య (స్కిల్ బేస్డ్ ఎడ్యుకేషన్) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సాంప్రదాయ సిద్ధాంతాత్మక బోధనకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో (ప్రాక్టికల్) ప్రయోగాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అవసరమని ఆయన తెలిపారు. అలాగే, ఏవియేషన్ మేనేజ్‌మెంట్ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు విభిన్నమైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కోర్సులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపు దిద్దుకుంటున్నాయని వివరించారు. విద్యాసంస్థలు (ప్రాక్టికల్ లెర్నింగ్) ప్రయోగాత్మకంగా నేర్చుకుంటేనే ఇండస్ట్రీ అలైన్‌మెంట్, సామాజిక బాధ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేసారు. అంతే కాకుండా విద్యాసంస్థల నిర్మాణం, నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, మార్గదర్శకాలపై ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్న ప్యానెల్ చర్చ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కాంక్లేవ్ కార్యక్రమంలో డాక్టర్ జి ఎస్ వి ఆర్ కె చౌదరి ప్రిన్సిపాల్ బద్రుక కాలేజ్, డాక్టర్ నీతూ ప్రిన్సిపాల్ ఎల్బీనగర్ బ్రాంచ్ (అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్), డాక్టర్ బి మోహన్ కుమార్ ప్రిన్సిపల్ బద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ (బిసిసిఏ) హైదరాబాద్, డాక్టర్ రాధిక హరినాథిని ప్రిన్సిపల్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్ (టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ ) ఇబ్రహీంపట్నం పనేలిస్టులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ అభిరామ కృష్ణ (డైరెక్టర్ జనరల్, బద్రుకా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హైదరాబాద్) మోడరేటర్‌గా వ్యవహరించారు. ప్యానెల్ చర్చలో విద్యాసంస్థల నిర్మాణంలో ఉన్న సవాళ్లు, నాణ్యమైన విద్య అందించడంలో ఎదురయ్యే సమస్యలు, విద్యార్థుల నాణ్యత, వారి దృష్టి కేంద్రీకరణ స్థాయి వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థుల దృష్టి మరల్చే అంశాలు పెరుగుతున్న నేపథ్యంలో, వారి దృష్టి స్థాయి తగ్గిపోతున్నదని అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సరికొత్త బోధనా విధానాలు, అనుభవాత్మక అభ్యాస పద్ధతులు, సాంకేతికత వినియోగం అవసరమని నిపుణులు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి దాసరి, ప్రెసిడెంట్ - హెచ్ ఆర్, జాస్పర్ ఇండస్ట్రీస్, వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డాక్టర్. ఎస్ వి. రమణా రావు, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు తదితరులు పాల్గొన్నారు.

Hans India

# Inclusive reforms and constitutional principles essential for societal progress

HANS NEWS SERVICE
HYDERABAD




PROF V Balakista Reddy, Chairman of the Telangana Council for Higher Education, emphasised that inclusive reforms are vital for societal progress, with educational institutions playing a pivotal role. Addressing as the chief guest at the valedictory of the two-day National Seminar on Economic Reforms and the Indian Constitution, which concluded on Friday at Dr BR Ambedkar Open University, he noted that ignorance of constitutional principles hampers effective development.

The event was organised in collaboration with the Department of Economics and Government Degree College, Chanchalguda, as part of Social Empowerment Week. Highlighting global history, he stressed that policy updates must align with the Constitution, including curriculum reforms that encourage technological integration and multidisciplinary learning.

Prof E Revathi, Director of CESS, observed that economic inequalities persist despite constitutional guarantees, citing gender disparities and the lack of a minimum wage as key concerns. Presiding over the programme, Prof Chandra Mukherjee stressed the importance of social justice, urging that reforms ensure accountability and equity for marginalised groups. Guest of Honour Prof Pallavi Kabde remarked that poverty alleviation often fails due to unequal access, placing the responsibility on educational institutions to bridge these gaps.

Seminar Director Prof Patta Venkateswarlu reiterated that the purpose of the gathering was public benefit beyond political divisions. In a technical session, Akukuri Murali, Chairperson of the Telangana Education Commission, underscored that quality healthcare and education are essential for equity. He urged that education should foster deep thinking shaped by culture and leadership. This national seminar highlighted the urgent need for reforms that integrate constitutional principles to build a just and equitable society through persistent academic and policy-driven interventions across the state.

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

# ఏఐ కోర్సులకే డిమాండ్

- డిగ్రీలో కొత్త కోర్సులకోసం 140 కళాశాలల దరఖాస్తు
- ఏఐ ఎంఎల్ కోర్సుల కోసం 59 కాలేజీల వినతి
- ఇంటర్‌లో ఏ కోర్సు చేసినా కొత్త కోర్సులవైపే విద్యార్థుల మొగ్గు
- వసతులు పరిశీలించాకే అనుమతులు
- స్పష్టం చేసిన ఉన్నత విద్యామండలి






**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీలు కృత్రిమ మేధ(ఏఐ) కోర్సులకే అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాయి. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా ఇంజనీరింగ్ తరహాలోనే డిగ్రీలోనూ కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు యాజమాన్యాలు మొగ్గు చూపుతున్నాయి. 2026-27 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో 19, పీజీలో 11 కొత్త కోర్సులను ఉన్నత విద్యా మండలి అందుబాటులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో, ఇప్పటి వరకు అందిన దరఖాస్తుల్లో మెజారిటీ కళాశాలలు ఏఐ ఎంఎల్ కోర్సులకే దరఖాస్తు చేసుకోవడం విశేషం. శుక్రవారంతో దరఖాస్తుల గడువు ముగిసింది.

## ఏఐ ఎంఎల్ రేసులో ఉస్మానియా టాప్

కొత్త కోర్సుల కోసం ఇప్పటివరకు 140కి పైగా కళాశాల లు దరఖాస్తు చేసుకోగా, అందులో 59 కాలేజీలు కేవలం ఏఐ ఎంఎల్ కోర్సుల కోసమే దరఖాస్తు చేసుకున్నాయి. ఆ తర్వాతి స్థానంలో డిఫెన్స్, ఏవియేషన్ కోర్సులు నిలిచాయి. యూనివర్సిటీల వారీగా చూస్తే.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉండే కాలేజీల నుండే ఏఐ ఎంఎల్ కోర్సులకు 35కు పైగా కాలేజీలు దరఖాస్తు చేశాయి. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో 9, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 7కు పైగా కాలేజీలు ఈ కోర్సుల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. వీటితో పాటు బీఎస్సీ సైబర్ సెక్యూరిటీ కోసం 31 కాలేజీలు, బీకామ్ డిజిటల్ మార్కెటింగ్ కోసం 26 కాలేజీలు మొగ్గు చూపాయి. పాత కోర్సుల్లో మార్పుల కోసం మరో 60 కాలేజీలు టీజీసీహెచ్ఈ కి దరఖాస్తు చేసుకున్నాయి.

## ఇంటర్ విద్యార్థులందరికీ అవకాశం

ఈ కొత్త కోర్సుల మరో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీతో పాటు ఏ గ్రూపు చేసిన విద్యార్థి అయినా డిగ్రీలో ఈ కొత్త కోర్సుల్లో చేరే అవకాశం ఉంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వెసులుబాటు కల్పించారు. మరోవైపు పీజీలోనూ కొత్త కోర్సుల కోసం కొన్ని కాలేజీలు ఉత్సాహం చూపుతున్నా యి. ఇప్పటికే ఈ కొత్త కోర్సులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సైతం 60 శాతానికి పైగా ఉన్నత విద్యా మండలి సిద్ధం చేసినట్లు తెలిసింది. కొత్త అకడమిక్ ఇయర్ వచ్చేలోగా పూర్తి సిలబస్‌ను తయారు చేసేందుకు ఉన్నత విద్యా మండలి శరవేగంగా అడుగులు వేస్తోంది.

## ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

కొత్త కోర్సులను ప్రవేశపెట్టే కాలేజీలు కేవలం బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ఉపాధి కల్పించేలా కచ్చితమైన నిబంధనలు పాటించాలని ఉన్నత విద్యా మండలి పేర్కొంది. కొత్త కోర్సులను ప్రారంభించే కళాశాలలు ముందుగా సంబంధిత పరిశ్రమలు లేదా సంస్థలతో ఎంవోయూ కుదుర్చుకోవాలి. కొత్త కోర్సుల నేపథ్యంలో కొన్ని కాలేజీల్లో తలెత్తే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఉన్నత విద్యా మండలి సహకారం అందించేందుకు చర్యలు చేపడుతోంది. కోర్సులో చేరిన విద్యార్థులకు కచ్చితంగా ఇంటర్న్‌షిప్ సౌకర్యం కల్పించాలనీ, చదువు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ కల్పించడంలో కళాశాలలే బాధ్యత వహించాలనీ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేశారు. అంతేగాకుండా దరఖాస్తు చేసుకున్న కళాశాలల్లో మౌలికక సదుపాయాలు పరిశీలించిన తరువాతే కోర్సులకు అనుమతివ్వాలని భావిస్తున్నారు. డిగ్రీ, పీజీలో కలిపి 30కి పైగా కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తున్నప్పటికీ, కొన్ని ప్రత్యేక విభాగాలకు తక్కువ స్పందన కనిపిస్తోంది. బీబీఏ ఎయిర్ పోర్ట్, ఎయిర్ లైన్, ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్, బీబీఏ మారిటైమ్ టెక్నాలజీ, కామర్స్ అండ్ మేనేజ్ మెంట్, బీబీఏ ట్రావెల్ అండ్ టూరిజం, బీఏ ల్యాండ్ అండ్ అగ్రికల్చర్ డెవలప్ మెంట్ వంటి కోర్సులకు కేవలం ఒక్కో కాలేజీ మాత్రమే దరఖాస్తు చేసుకున్నాయి.

## ఏఐ ప్రభావం ఎక్కువే

ప్రపంచం ఎంతో వేగంగా మారుతోంది. ప్రస్తుత కాలంలో ఏఐ ప్రభావం ఎక్కువై విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సముద్ర గర్భం నుంచి ఆకాశం వరకు అపరిమితమైన అవకాశాలున్నాయి. వాటిని అందిపుచ్చుకోవాలంటే విద్యావ్యవస్థ అందుకనుగుణంగా ఉండాలనేదే మా ఉద్దేశం. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి విద్యార్థులు కొత్త అవకాశాలు చేజిక్కించుకోవాలి. అందుకోసమే కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నాం.

\- ఉన్నత విద్యా మండలి చైర్మన్
ప్రొ. బాలకిష్టారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి

# ఉపాధికి ఉన్నత బాట

- తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభం

**దిశ, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలో విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) కీలక అడుగు వేసింది. ఉన్నత విద్యాపాలన, విధాన రూపకల్పనపై విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు రూపొందించిన తొలి తరహా 'స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్' కార్యక్రమాన్ని విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ఇంటర్న్‌షిప్‌లు కేవలం అదనపు అర్హత మాత్రమే కాదని, ఉద్యోగ సాధనలో కీలక ముందస్తు అవసరమని పేర్కొన్నారు. నాణ్యమైన ఇంటర్న్‌షిప్‌లు చేయడం వల్ల ప్రముఖ సంస్థల నుంచి ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్లు (పీపీఓ) వచ్చే అవకాశం పెరుగుతుందన్నారు. తరగతి గది బోధనకు, వాస్తవ ప్రపంచ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఈ ప్రోగ్రాం తొలగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటర్న్‌షిప్‌లో చేరిన విద్యార్థులు అనుభవజ్ఞులైన మెంటర్ల పర్యవేక్షణలో పనిచేస్తారన్నారు. విద్యార్థుల పనితీరును కేవలం హాజరుకే పరిమితం చేయకుండా పని నాణ్యత, సమయపాలన, వృత్తిపరమైన ప్రవర్తన, సృజనాత్మకత వంటి ప్రమాణాల ఆధారంగా నిరంతరం మూల్యాంకనం చేయడం జరుగుతుందన్నారు.

## తొలి బ్యాచ్‌లో వీళ్లే..

ఈ వినూత్న కార్యక్రమం కోసం తొలి విడతగా ఆంధ్ర మహిళా సభ లా కాలేజీ నుంచి 15 మంది విద్యార్థినులను ఎంపిక చేసినట్లు చైర్మన్ వెల్లడించారు. వీరు ఉన్నత విద్యామండలిలో పనిచేస్తూ అకడమిక్ అడ్మినిస్ట్రేషన్, పాలసీ మేకింగ్‌లో ప్రత్యక్ష అనుభవాన్ని గడించనున్నారు. మొత్తంగా ఈ కార్యక్రమం ద్వారా విద్యాబోధనను పాలన, విధాన రూపకల్పన ప్రక్రియలతో అనుసంధానం చేసి విద్యార్థులు నాయకత్వ బాధ్యతలు చేపట్టేలా సిద్ధం చేయనున్నారు.

## 'ఫతి' సమావేశం వాయిదా..

తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల అసోసియేషన్ల సమాఖ్య (ఫతి) తన జనరల్ బాడీ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన విడుదల చేశారు. తొలుత సమావేశాన్ని ఈనెల 11న నిర్వహించాలని నిర్ణయించారు. అనివార్య కారణాల వల్ల 14వ తేదీకి మార్పు చేస్తున్నట్లు ప్రకటించారు.

Hans India

# TGCHE launches first-of-its-kind structured internship programme

HANS NEWS SERVICE
HYDERABAD




TO strengthen student employability and professional readiness, the Telangana State Council of Higher Education (TGCHE) has launched its first-of-its-kind structured internship programme on Tuesday. The programme is designed to enhance students' career prospects, build professional skills, and provide exposure to higher education governance and policy-making. Announcing the launch, Prof. Reddy revealed that 15 students from Andhra Mahila Sabha College of Law for Women have been selected as the first batch of interns. He emphasised that internships have now become a critical prerequisite for employment opportunities, offering industry exposure, practical knowledge, and even pre-placement offers (PPOs) from leading organisations. He noted that the initiative would help bridge the gap between classroom learning and workplace realities. The internship programme is designed to give students a comprehensive understanding of higher education administration, policy formulation, and institutional functioning. Interns will work under the guidance of experienced mentors and will be continuously evaluated based on work quality, time management, professional conduct, and creativity. Prof. Reddy explained that the initiative is part of TGCHE's broader vision to systematically nurture talented youth in research, policy design, and educational leadership. He added that the programme would encourage innovation and multidisciplinary collaboration, and would prepare students to take on leadership roles in the education sector in the future.

By connecting academic learning with governance and policy, the internship program is a significant step in preparing the next generation of education leaders in Telangana.

It equips students with practical skills and gives them a chance to contribute to the state's higher education transformation.

Hans India

# TGCHE launches first-of-its-kind structured internship programme

HANS NEWS SERVICE
HYDERABAD




TO strengthen student employability and professional readiness, the Telangana State Council of Higher Education (TGCHE) has launched its first-of-its-kind structured internship programme on Tuesday. The programme is designed to enhance students' career prospects, build professional skills, and provide exposure to higher education governance and policy-making. Announcing the launch, Prof. Reddy revealed that 15 students from Andhra Mahila Sabha College of Law for Women have been selected as the first batch of interns. He emphasised that internships have now become a critical prerequisite for employment opportunities, offering industry exposure, practical knowledge, and even pre-placement offers (PPOs) from leading organisations. He noted that the initiative would help bridge the gap between classroom learning and workplace realities. The internship programme is designed to give students a comprehensive understanding of higher education administration, policy formulation, and institutional functioning. Interns will work under the guidance of experienced mentors and will be continuously evaluated based on work quality, time management, professional conduct, and creativity. Prof. Reddy explained that the initiative is part of TGCHE's broader vision to systematically nurture talented youth in research, policy design, and educational leadership. He added that the programme would encourage innovation and multidisciplinary collaboration, and would prepare students to take on leadership roles in the education sector in the future.

By connecting academic learning with governance and policy, the internship program is a significant step in preparing the next generation of education leaders in Telangana.

It equips students with practical skills and gives them a chance to contribute to the state's higher education transformation.

Hans India

# TGCHE launches first-of-its-kind structured internship programme

HANS NEWS SERVICE
HYDERABAD




TO strengthen student employability and professional readiness, the Telangana State Council of Higher Education (TGCHE) has launched its first-of-its-kind structured internship programme on Tuesday. The programme is designed to enhance students' career prospects, build professional skills, and provide exposure to higher education governance and policy-making. Announcing the launch, Prof. Reddy revealed that 15 students from Andhra Mahila Sabha College of Law for Women have been selected as the first batch of interns. He emphasised that internships have now become a critical prerequisite for employment opportunities, offering industry exposure, practical knowledge, and even pre-placement offers (PPOs) from leading organisations. He noted that the initiative would help bridge the gap between classroom learning and workplace realities. The internship programme is designed to give students a comprehensive understanding of higher education administration, policy formulation, and institutional functioning. Interns will work under the guidance of experienced mentors and will be continuously evaluated based on work quality, time management, professional conduct, and creativity. Prof. Reddy explained that the initiative is part of TGCHE's broader vision to systematically nurture talented youth in research, policy design, and educational leadership. He added that the programme would encourage innovation and multidisciplinary collaboration, and would prepare students to take on leadership roles in the education sector in the future.

By connecting academic learning with governance and policy, the internship program is a significant step in preparing the next generation of education leaders in Telangana.

It equips students with practical skills and gives them a chance to contribute to the state's higher education transformation.

# ఇంటర్న్‌షిప్‌తోనే

# మెరుగైన కొలువులు

- టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి
- 'స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం' లాంచ్



**హైదరాబాద్, వెలుగు:** విద్యార్థులు మెరుగైన ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి అని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. స్టూడెంట్లకు స్కిల్స్ పెంచేందుకు దేశంలోనే తొలిసారిగా 'స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం'ను మంగళవారం టీజీసీహెచ్ఈ లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా సభ లా కాలేజీకి చెందిన 15 మంది విద్యార్థులను ఇంటర్న్‌లుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో కేవలం అకడమిక్ చదువులు మాత్రమే సరిపోవని, ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ చాలా అవసరమని చెప్పారు. క్లాస్ రూమ్ లో నేర్చుకునే పాఠాలకు వాస్తవ ప్రపంచంలో ఉండే పని తీరుకు మధ్య ఉన్న గ్యాప్‌ను తగ్గించేందుకే ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ రావడమే కాకుండా ప్రముఖ సంస్థల నుంచి ప్రీప్లేస్‌మెంట్ ఆఫర్లు పొందే అవకాశం కూడా ఉంటుందని వివరించారు. ఈ ప్రోగ్రాం ద్వారా స్టూడెంట్లలో హయ్యర్ ఎడ్యుకేషన్ పాలసీ అండ్ గవర్నెన్స్, కరికులమ్ డెవలప్ మెంట్ అండ్ అకాడమిక్ రీఫామ్స్, లీడగల్ అండ్ రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్స్, డేటా అనాలసిస్ అండ్ ఎడ్యుకేషనల్ స్టాటిస్టిక్స్.. తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని చైర్మన్ తెలిపారు.

పడాలనేదే తమ కేబినెట్ ఆలోచన అని వివరించారు.

వసూలు చేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని,ఫీజు రీయింబర్స్‌మెంట్

చేశారు

# గవర్నర్‌తో టీజీసీహెచ్ఈ చైర్మన్ భేటీ



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ సోమవారం రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ప్రస్తుత పరిస్థితిని, టీజీసీహెచ్ఈ చేపట్టిన పలు కీలక సంస్కరణలను చైర్మన్ గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ మార్పులు, నూతన కోర్సుల ప్రవేశం, నైపుణ్యాభివృద్ధి కోసం కుదుర్చుకున్న ఒప్పందాల గురించి వివరించారు. వర్సిటీల్లో ఫ్యాకల్టీ నియామకాలు, మౌలిక సదుపాయాల కొరత, పరిపాలనాపరమైన సవాళ్లను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి తాను రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్‌లా, లీగల్ ఎడ్యుకేషన్, అండ్ గ్లోబల్ ఆర్డర్ అనే పుస్తకాన్ని గవర్నర్‌కు అందజేశారు. ఉన్నత విద్య బలోపేతానికి విద్యామండలి తీసుకుంటున్న చర్యలను అభినందించిన గవర్నర్, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

# TGCHE flags faculty shortage

TIMES NEWS NETWORK

**Hyderabad:** Officials of the Telangana Council of Higher Education (TGCHE) met governor and chancellor of state universities Shiv Pratap Shukla to discuss the status of higher education in the state. V Balakista Reddy, chairman, along with Sriram Venkatesh, secretary, briefed the governor on ongoing initiatives and key issues in universities.

They outlined steps such as syllabus revisions to align with current academic and industry needs, the introduction of interdisciplinary courses, and the signing of MOUs to improve academic collaboration and skill development.

The officials also raised concerns related to faculty shortages, infrastructure gaps and administrative challenges in state universities.

# FACULTY CRUNCH IN UNIVS BROUGHT BEFORE GOV

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 6

Faculty shortages and infrastructure constraints in state universities were brought up during a review with Governor Shiv Pratap Shukla. Telangana Council of Higher Education (TGCHE) chairman Prof V. Balakista Reddy and secretary Prof. Sriram Venkatesh briefed the Governor on the academic and administrative situation in the state universities.

They also outlined steps taken to update higher education, including syllabus revisions aligned with industry needs, introduction of interdisciplinary courses and signing of memoranda of understanding for academic collaborations and skill development.Top concerns such as delays in faculty recruitment and infrastructure limitations were raised during the discussion. The Governor reviewed the initiatives and suggested holding a meeting with Vice Chancellors to further discuss development strategies and address ongoing challenges.



బాలకిష్టారెడ్డి రాసిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్ అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

# ఉన్నత విద్యలో సంస్కరణలు భేష్.. భేష్


- వర్సిటీల వీసీల సమావేశం ఏర్పాటు చేయండి
- ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

హైదరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో నెలకొన్న సవాళ్లు, ఇతర అంశాలపై చర్చించడానికి ఆయా వర్సిటీల వైస్ చాన్స్‌లర్‌లతో సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డిని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా కోరారు. ఉన్నత విద్యా రంగం అభివృద్ధిపై తగిన సూచనలు చేస్తానని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల కులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి సోమవారం ఆయన లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌లతో సమావేశమయ్యారు. ఉన్నత విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు బాగున్నాయని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకొచ్చినందుకు బాలకిష్టారెడ్డిని అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యలో అమలు చేయనున్న సిలబస్, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన లక్ష్యంగా వివిధ పరిశ్రమలతో విశ్వవిద్యాలయాల ఒప్పందాలు, చివరి సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఇతర సంస్కరణలను గవర్నర్‌కు బాలకిష్టారెడ్డి వివరించారు. జాతీయ విద్యావిధానంలోని కొన్ని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేస్తున్నామన్నారు. న్యాయ విద్యపై బాలకిష్టారెడ్డి రాసిన 'ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్' పుస్తకాన్ని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు.



# TGCHE briefs Governor on status of State universities

Telangana Council of Higher Education chairman V. Balakista Reddy and Secretary Sriram Venkatesh on Monday called on Governor Shiv Pratap Shukla to apprise him of the initiatives taken up and status of the universities. Mr. Reddy explained that major actions included syllabus revision in line with contemporary academic and industry requirements, introduction of interdisciplinary courses, and collaborations with industry partners and institutions to promote academic and skill development. The briefing also included the challenges the universities are facing, particularly in the areas of faculty recruitment, infrastructure constraints, and the prevailing academic and administrative situation.



గవర్నర్ శుక్లాను కలిసిన విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్

# గవర్నర్‌తో అధికారుల ప్రత్యేక భేటీ

## విద్యాభివృద్ధి, సమాచార హక్కు చట్టంపై చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జీ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం లోక్ భవన్‌లో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి, విద్యాసంస్థల బలోపేతం, అకాడమిక్ సంస్కరణలకు సంబంధించిన అంశాలను గవర్నర్‌కు వివరించారు. సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత, సమాచార కమిషన్ కార్యకలాపాలపై గవర్నర్‌తో చర్చించారు. అనంతరం గవర్నర్ వారికి ప్రజలకు సమర్థవంత సేవలందించడంలో సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

The Hans India

# TGCHE leaders meet Guv on higher education reforms

HYDERABAD: THE Telangana Council of Higher Education leadership, led by Chairman Balakista Reddy and Secretary Sriram Venkatesh, called on Governor and Chancellor of State Universities Shiv Pratap Shukla on Monday. During the meeting, the Chairman briefed the Governor on the overall status of universities in the state, highlighting initiatives such as syllabus revisions aligned with industry needs and the introduction of innovative interdisciplinary courses. He also discussed the signing of various MoUs intended to strengthen academic collaborations and skill development. Balakista Reddy outlined pressing challenges faced by state universities, including faculty recruitment issues, infrastructure constraints, and administrative hurdles. On this occasion, he presented his book titled Foundations and Frontiers Law, Legal Education, and Global Order to the Governor. The Governor appreciated the efforts of TGCHE to strengthen higher education and recommended convening a meeting with the Vice-Chancellors of Telangana State Universities soon. This gathering will deliberate on developmental strategies and address emerging challenges within the academic framework.



తాను రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రంటైర్స్ అనే పుస్తకాన్ని గవర్నర్ శుక్లాకు అందజేసిన బాలకిష్టారెడ్డి, చిత్రంలో శ్రీరాం వెంకటేశ్

# త్వరలో వైస్ ఛాన్సలర్లతో సమావేశమవుతా: గవర్నర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సమస్యలు, భవిష్యత్ ప్రణాళికలను తెలుసుకునేందుకు వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డికి సూచించారు. విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్య, వర్సిటీల్లో పరిస్థితులపై గవర్నర్ ఆరా తీశారు. ఆచార్యుల నియామకాల్లో జాప్యంపైనా మాట్లాడారు. వీసీలతో సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని గవర్నర్ చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా తాను రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రంటైర్స్ అనే పుస్తకాన్ని గవర్నర్ శుక్లాకు బాలకిష్టారెడ్డి అందజేశారు.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD

THURSDAY 30.04.2026

# Colleges warned against barring students from exams over fee dues



EXPRESS NEWS SERVICE
@ Hyderabad

THE Telangana Council of Higher Education (TGCHE) has issued a strong warning to colleges that are preventing students from appearing for examinations due to pending fee reimbursement dues from the government.

In an official statement, the council expressed serious concern over reports that some institutions are withholding hall tickets on the pretext of non-receipt of tuition fee reimbursement. It termed such actions "unacceptable" and a clear violation of established norms. The council has directed all institutions to ensure that no student is denied the opportunity to sit for examinations for this reason, warning of strict disciplinary action against those found violating the directive.

The TGCHE also expressed concern over institutions admitting students without obtaining required approvals or affiliations from competent authorities. It cautioned students and parents to verify the recognition status of institutions with relevant government bodies, universities, or regulatory agencies before seeking admission.

Highlighting the risks involved, the TGCHE stated that admissions in unauthorised institutions would be entirely at the students' and parents' risk. Degrees or certificates issued by such institutions may not be recognised for higher education, employment, scholarships, or official purposes and the institutions operating without proper authorisation would also face stringent legal and disciplinary action. It also advised students and parents not to fall prey to misleading advertisements or false claims made by such institutions.

Telangana Today
Thursday
April 30, 2026
HYDERABAD

# TGCHE's directive to institutes

CITY BUREAU
Hyderabad

The Telangana Council of Higher Education (TGCHE) on Wednesday warned institutions of stringent disciplinary action if they are found to be withholding hall tickets and preventing students from appearing for examinations on the grounds that tuition fee reimbursement has not yet been received from the State government.

TGCHE Secretary Dr Sriram Venkatesh directed institutions to ensure that no student is denied the opportunity to appear for examinations on the pretext of fee reimbursement. "Any institution found indulging in such practices will face stringent disciplinary action as per applicable rules and regulations," he said. Dr Venkatesh cautioned students to exercise due diligence before seeking admission to any institution. He said admissions secured in unauthorised institutions will be entirely at the risk of students and parents concerned.

వార్త, హైదరాబాద్, గురువారం 30, ఏప్రిల్ 2026

# నేటి నుంచి దోస్త్-2026 వెబ్ ఆప్షన్లు

## ఇంకా పూర్తికాని యూనివర్సిటీల అనుబంధ గుర్తింపు ప్రక్రియ

## నేడు, రేపో కాలేజీల లిస్టు ప్రకటించే అవకాశం

## ఇప్పటి వరకు సుమారు 70వేల మంది రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026లో భాగంగా నేటి(గురువారం) నుంచి వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. అయితే యూనివర్సిటీలు ఇప్పటి వరకు తమ యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతున్న ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు ఇవ్వాల్సిన అనుబంధ గుర్తింపును ఇంకా పూర్తి చేయలేదు. ఉన్నత విద్యా మండలి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టిన నేపథ్యంలో కొత్త కోర్సులను తమ కాలేజీల్లో కొనసాగించాలని కోరుకున్న కాలేజీలకు ఇప్పటి వరకు తనిఖీలు పూర్తి చేసి అనుబంధ గుర్తింపు ఇవ్వడంలో ఆలస్యమవుతోంది. రాష్ట్రంలోని 6 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీల్లో ఎక్కువ అనుబంధ కాలేజీలు ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ యూనివర్సిటీల పరిధిలో ఉన్నాయి. వీటితోపాటు మిగిలిన యూనివర్సిటీల్లోనూ ప్రైవేటు కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వడం కోసం తనిఖీల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ప్రధానంగా కోర్సు కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న కాలేజీలు, కొత్త కోర్సులను ప్రారంభించాలనుకున్న కాలేజీల తనిఖీల్లో ఆలస్యమవుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అనుబంధగుర్తింపు ఆలస్యం అవుతుందని.. నేడు, రేపటిలోగా కాలేజీల వివరాలను అందుబాటులోకి తీసుకొస్తామని యూనివర్సిటీలు చెబుతున్నాయి. అయితే వెబ్ ఆప్షన్లు నేటి నుంచి ప్రారంభం అవుతున్నప్పటికీ.. మే 8 వరకు అవకాశం ఉంటుందని విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్‌ను ఈ నెల 13న ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ నెల 15 నుంచి విద్యార్థులు రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు సుమారు 70వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఫేజ్-1 రిజిస్ట్రేషన్లను ఈ నెల 15 నుంచి మే 7వరకు అవకాశమిచ్చారు. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నేటి(ఏప్రిల్30) నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 14న తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం మే 15 నుంచి 23 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15 నుంచి మే 25 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలో మొత్తం 969 కాలేజీల్లో 4,40,107 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని

# హాల్ టికెట్లు ఆపితే కఠిన చర్యలు

## నిబంధనలను తప్పకుండా అమలు చేయాలి

## ప్రైవేటు కాలేజీలకు ఉన్నత విద్యా మండలి హెచ్చరిక

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 29:** రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కాలేజీలు ఫీజురీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి రాలేదని విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు రాయడానికి హాల్ టికెట్లను ఇవ్వకుండా నిరాకరిస్తే కఠిన చర్యలు తీసుకోవల్సి ఉంటుందని ఉన్నత విద్యా మండలి హెచ్చరించింది. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని చెప్పి కొన్ని విద్యాసంస్థలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా, పరీక్షలకు హాజరుకావడాన్ని అడ్డుకుంటున్నాయని ఉన్నత విద్యా మండలి బుధవారం జారీ చేసిన ప్రకటనలో పేర్కొంది. అనుమతులు లేని (అనధికార) కాలేజీలు ఎలాంటి గుర్తింపు లేకుండానే వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తున్నాయని తెలిపింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదనే కారణంతో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలకు అడ్డుకోవడం పూర్తిగా తప్పని, ఇది నిబంధనలకు విరుద్ధమని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు కాలేజీలు వెంటనే జాగ్రత్త పడాలని, ఏ విద్యార్థినైనా పరీక్షలు రాయకుండా ఆపకూడదని, ఇలా చేస్తే సంబంధిత కాలేజీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అడ్మిషన్ తీసుకునే ముందు ఆ కాలేజీకి ప్రభుత్వం నుంచి యునివర్సిటీ నుంచి సంబంధిత సంస్థల గుర్తింపు ఉందో, లేదో తప్పనిసరిగా చూసుకోవాలన్నారు. అనుమతులు లేని కాలేజీల్లో తీసుకున్న అడ్మిషనక్లు పూర్తిగా విద్యార్థులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి కాలేజీలు ఇచ్చే డిగ్రీలు, సర్టిఫికెట్లు ఉద్యోగం, పై చదువులు, స్కాలర్‌షిప్‌లకు చెల్లుబాటు కాకపోవచ్చని తెలిపారు. ఇటువంటి తప్పులు చేసే కాలేజీలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు, తల్లిదండ్రులు తప్పుడు ప్రకటనలు, మోసపూరిత హామీలకు మోసపోవద్దని వారు ప్రకటనలో సూచించారు.



విచారణ కమిటీకి వినతిపత్రం అందజేస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ అధ్యాపక బృందం

# బాసర ట్రిపుల్ ఐటీలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల కమిటీ విచారణ

- క్యాంపస్‌లో సమస్యలపై ఆరా
- ల్యాబ్‌లు, హాస్టల్ భవనాల పరిశీలన
- విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నుంచి వివరాల సేకరణ
- రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక?

బాసర/హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): బాసర ట్రిపుల్ ఐటీ(ఆర్జీయూకేటీ)లో కొంత కాలంగా జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు, వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. క్యాంపస్‌లో అసలు ఏం జరుగుతోంది.. విద్యార్థుల సమస్యలకు మూలకారణాలేంటి.. అన్న అంశాలపై స్పష్టత కోసం జేఎన్‌టీయూ చెందిన 9మంది ప్రొఫెసర్లతో కమిటీ వేసింది. జేఎన్‌టీయూ హెచ్ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలోని ఈ కమిటీ బుధవారం బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో క్షేత్రస్థాయి విచారణ చేపట్టింది. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడటంతో పాటు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా అడిగి తెలుసుకుంది. బోధనేతర సిబ్బందితోనూ ప్రత్యేకంగా మాట్లాడింది. క్యాంపస్‌లో ల్యాబ్‌లు, హాస్టల్ భవనాలు, మెస్ సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులను కమిటీ పరిశీలించింది. అధ్యాపకులు తమకు ఎదురవుతున్న వృత్తిపరమైన సమస్యలను కమిటీ దృష్టికి తీసుకురాగా, విద్యార్థి సంఘాల నాయకులు క్యాంపస్‌లో నెలకొన్న దీనస్థితిని వివరిస్తూ వినతి పత్రాలను అందజేశారు. క్యాంపస్‌లోని పలు విభాగాల్లో నెలకొన్న సమస్యలపై ఈ కమిటీ రెండు రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిసింది. బాసర ట్రిపుల్ ఐటీకి మెంటార్‌షిప్ బాధ్యతలను ప్రభుత్వం జేఎన్‌టీయూకు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ట్రిపుల్ ఐటీలో అకడమిక్ అంశాల కంటే ఆర్థికపరమైన సమస్యలే అధికంగా ఉన్నట్లు కమిటీ సభ్యులు భావించినట్లు తెలిసింది. విద్యార్థుల సంఖ్య 9వేలకు పైబడి ఉండడం, వారికి అవసరమైన ఖర్చులు సకాలంలో అందకపోవడం, విద్యాబోధనకు అర్హులైన సీనియర్/రెగ్యులర్ ప్రొఫెసర్లు లేకపోవడం, కాంట్రాక్టు అధ్యాపకులకు, గెస్ట్ ఫ్యాకల్టీకి అరకొర వేతనాలే ఇస్తుండడం పెద్ద సమస్యగా మారింది. ఇక, బాసర ట్రిపుల్ ఐటీకి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కసారి కూడా రెగ్యులర్ వీసీని నియమించలేదు. రెగ్యులర్ వీసీ లేకపోవడంతోనే ట్రిపుల్ ఐటీలో సమస్యలు కొండలా పేరుకుపోయాయని ఉద్యోగులు చెబుతున్నారు.

గురువారం, ఏప్రిల్ 30, 2026 ఈనాడు

# బకాయిలు ఉన్నాయని పరీక్షలను అడ్డుకుంటే చర్యలు

## కళాశాలలకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి హెచ్చరిక

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదని కొన్ని విద్యాసంస్థలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా, పరీక్షలకు హాజరు కాకుండా అడ్డుకుంటున్నట్లు పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, అలా చేయడం నిబంధనలకు విరుద్ధమని రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. ఏ విద్యార్థినైనా పరీక్షలు రాయకుండా ఆపితే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అంతేకాకుండా కొన్ని కళాశాలలు అనుమతులు లేకుండా ప్రవేశాలు కల్పిస్తున్నాయని, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రవేశాలు పొందేముందు వాటికి ప్రభుత్వం/ వర్సిటీల నుంచి గుర్తింపు ఉందా? లేదా? అని తప్పని[illegible] పరిశీలించుకోవాలని సూచించింది.

# Update or outdate, cautions edu chief

**DC CORRESPONDENT**
**HYDERABAD, APRIL 28**

Higher education institutions must update curricula and teaching methods to remain relevant, Telangana Council for Higher Education (TGCHE) Chairman Prof. V. Balakista Reddy said, calling for a change in skill-based and future-ready learning.

"With growing competition, it is a matter of update or outdate. Courses must reflect real needs and be shaped with input from stakeholders," he said, emphasising affordability, accessibility, quality and inclusiveness in education.

The remarks were made at a national-level seminar at St Francis Degree College, that brought together academics, administrators and experts from multiple institutions to discuss quality in higher education. A key theme across sessions was the move away from compliance-driven systems towards outcome-based, student-focused learning.

Dr Sr. Deepthi, secretary-general of the Xavier Board of Higher Education in India, pointed to changes in teaching approaches. "The transition of educators leads to the transition of students, and that leads institutions towards excellence," she said, adding that classrooms are increasingly moving



TGCHE Chairman Prof. V. Balakista Reddy

towards skill-based and AI-integrated learning.

Faculty member Pankaj Bhagat demonstrated the use of AI tools in teaching and urged educators to rethink the outcomes. "Students should be creators, not just job seekers. Start applying AI," he said.

Prof. A. Patrick from OU spoke on inclusive education, stressing that institutions need to address gaps linked to language, access and social conditions. "Instead of temporary support, systems must be redesigned to include diverse learners. Psychological safety is essential for learning," he said.

Participants from different colleges shared practices aimed at improving teaching, research and student engagement, including global collaborations. A panel discussion on sustainable quality systems and global benchmarks added to the deliberations, with speakers focusing on long-term strategies rather than short-term compliance measures.

హైదరాబాద్ ● బుధవారం 29 ఏప్రిల్ 2026 ఆంధ్రజ్యోతి



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

# టైమ్స్ ర్యాంకింగ్స్‌లో హెచ్‌సీయూకు అగ్రస్థానం

**దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీల్లో ఇదే నెంబర్‌వన్**

**తెలంగాణలోని టాప్ విద్యా సంస్థల్లో రెండో స్థానం**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో హైదరాబాద్ విశ్వవిద్యాలయం అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో హెచ్‌సీయూనే మొదటి స్థానంలో నిలిచింది. తాజా టైమ్స్ ర్యాంకింగ్స్‌లో తన పటిష్టమైన స్థానాన్ని నిలబెట్టుకోవడం ద్వారా మరోసారి ప్రపంచ విద్యా పరిశోధనా కేంద్రంగా తన సత్తాను చాటుకుంది. 36 దేశాల్లోని 929 విశ్వ విద్యాలయాలకు కేటాయించిన తాజా ర్యాంకింగ్స్‌లో, టాప్ 20 భారతీయ సంస్థల్లో హెచ్‌సీయూ.. 251–300తో తన స్థానాన్ని స్థిరంగా నిలబెట్టుకుంది. ముఖ్యంగా అధిక అధ్యాపక-విద్యార్థి నిష్పత్తి, గణనీయమైన పీహెచ్‌డీ పట్టభద్రుల తయారీ, విద్యాపరమైన కఠినత్వం.. హెచ్‌సీయూ నిబద్ధతను స్పష్టం చేస్తున్నాయి. హెచ్‌సీయూకు బోధన, పరిశోధన వాతావరణం, విద్యాపరమైన ప్రతిష్ఠ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురణలకు ఉన్నత మార్కులు లభించాయి. రసాయన శాస్త్రం, జీవ శాస్త్రాల్లో పరిశోధన, ప్రపంచవ్యాప్త సైటేషన్ ప్రభావానికి ప్రధాన చోదకంగా హెచ్‌సీయూ నిలిచింది. కన్సల్టెన్సీ పెరుగుదల, పేటెంట్ ఫైలింగ్‌లతో, పరిశ్రమ ఆదాయంలో హెచ్‌సీయూ "స్థిరమైన వృద్ధిని కనబరిచింది. కాగా, తెలంగాణలోని ఇతర విద్యాసంస్థలతో పోల్చితే (టైమ్స్ ర్యాంకింగ్స్ పరంగా) గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ) ప్రథమ స్థానంలో నిలవగా, హెచ్‌సీయూ రెండో స్థానంలో నిలిచింది. విభిన్న ప్రతిభను ఆకర్షించడం, ప్రపంచ

మిగతా 6వ పేజీలో..

## టైమ్స్ ర్యాంకింగ్స్‌లో హెచ్‌సీయూకు అగ్రస్థానం

(5వ పేజీ తరువాయి)

సహకారాలను పెంపొందించడంలో తమ విశ్వవిద్యాలయం స్థిరమైన పనితీరును కొనసాగించిందని ఈ సందర్భంగా హెచ్‌సీయూ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ జె. అనురాధ పేర్కొన్నారు.

| తెలంగాణలోని విద్యాసంస్థలకు 'టైమ్స్' ర్యాంకులు | |
|---|---|
| ఐఐఐటీ హైదరాబాద్ | 201-250 |
| హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం | 251-300 |
| ఉస్మానియా విశ్వవిద్యాలయం | 401-500 |
| ఎన్ఐటీ వరంగల్ | 501-600 |
| ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయం | 601-800 |

## మా భవిష్యత్తును కాపాడండి

- 'ప్రజావాణి'లో నాగార్జున వర్సిటీ దూరవిద్య విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాద్, బేగంపేట, ఏప్రిల్ 28 (ఆంధ్రజ్యోతి) : దూర విద్య విధానంలో డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన 1,24,524 మంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మంగళవారం 'ప్రజావాణి'లో విజ్ఞప్తి చేశారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇన్‌చార్జి జి.చిన్నారెడ్డికి తమ గోడును వినిపించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జున యూనివర్సిటీ నుంచి దూర విద్యా విధానంలో తెలంగాణకు చెందిన తాము డిగ్రీలు, పీజీలు పూర్తి చేశామని తెలిపారు. నాగార్జున వర్సిటీ ద్వారా డిగ్రీలు, పీజీలు పూర్తి చేసుకున్న తెలంగాణ విద్యార్థులకు 2021 వరకు వివిధ శాఖల్లో ఉద్యోగాలు లభించాయన్నారు. అయితే.. 2022లో తెలంగాణ ఉన్నత విద్యామండలి.. నాగార్జున యూనివర్సిటీ దూర విద్య ధ్రువపత్రాలను అంగీకరించబోమని చెప్పిందని, దాంతో తాము హైకోర్టును ఆశ్రయించగా.. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయినా, తమ సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. దీనిపై జి.చిన్నారెడ్డి విద్యా శాఖ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉన్నత అధికారులతో ఫోన్లో మాట్లాడి విద్యార్థుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.

నవతెలంగాణ
బుధవారం 29 ఏప్రిల్ 2026

# విద్యార్థుల ఫీజు కష్టాలు తీర్చాలి



- ఎంపీ ఆర్. కృష్ణయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ, ఆర్. కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల నుంచే ఫీజులను వసూలు చేయాలని ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పుపై వెంటనే అప్పీల్ చేయాలనీ కోరారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను మంగళవారం ఆర్.కృష్ణయ్య నేతృత్వం లోని ప్రతినిధి బృందం కలిసి ఒక వినతి పత్రం అందించారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకుండా చూడాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసేలా చూడాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జ్ ఒక తీర్పులో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవాలని, ఆ తరువాత ప్రభుత్వం వాటిని తిరిగి చెల్లించాలని ఇవ్వాలని ఆదేశించారని గుర్తు చేశారు. దీంతో చాలా కాలేజీలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నాయని, ఇందు కాలేజీ యాజమాన్యం ఒత్తిడి వలన ప్రణీత్ అనే బిటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారనీ వివరించారు. అన్ని కాలేజీలలో ఇదే పరిస్థితి ఉందని, కానీ అడ్మిషన్ల సమయంలో, కాలేజీలలో చదువుతున్నప్పుడు, కోర్సు పూర్తయి టిసి ఇచ్చే సమయంలోనూ విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం రెండు జీఓలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఫీజులు కట్టే సోమత లేని పేదల కోసం తెచ్చిన పథకం ఇదని, అందువల్ల విద్యార్థులను యాజమాన్యాలు వేధించకుండా చూడాలన్నారు. సమాజంలో విప్లవాత్మకమైన మార్పుకు కారణమైన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, విద్యార్థుల వద్ద ఫీజుల వసూలు చేయకుండా కాలేజీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు సింగిల్ జడ్జి తీర్పుపై ఫుల్ బెంచ్‌లో అప్పీల్ చేయాలనీ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కృష్ణయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మోడీ రాందేవ్, రాజేందర్, అనంతయ్య, బలరాం, అఖిల్ ముదిరాజ్, సాయి కిరణ్, జనార్ధన్ తదితర బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
బుధవారం 29-4-2026

# ఉపాధినిచ్చేలా డిగ్రీ కోర్సులు

- డిగ్రీ మూడేళ్ల చదువు కాదు... విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా
- మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు
- అందుకు తగ్గట్టుగా కళాశాలలను సిద్ధం చేస్తున్నాం
- అవసరమైన ఫ్యాకల్టీలను కూడా సిద్ధం చేస్తున్నాం
- ఆంధ్రప్రభతో ప్రొ. బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** డిగ్రీ అంటే కేవలం మూడేళ్ల చదువు... ఒక సర్టిఫికెట్ మాత్రమే కాదని, అది విద్యార్థి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ విద్యను కేవలం సర్టిఫికెట్లకే పరిమితం చేయకుండా, విద్యార్థులకు ఉపాధి కల్పించే దిశగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిఫెన్స్ సైన్స్, ఏవియేషన్ మేనేజ్మెంట్ వంటి నూతన కోర్సులను ప్రవేశపెడుతూ, వాటి నిర్వహణపై కళాశాలల యాజమాన్యాలకు ఉన్న సందేహాలను ఇప్పటికే నివృత్తి చేసినట్లు తెలిపారు. కొత్త కోర్సులకు సిలబస్ మెటీరియల్ మేమే ఇస్తామంటున్న ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డితో ఆంధ్రప్రభ ప్రత్యేక ఇంటర్వ్యూ....

**డిగ్రీలో కొత్త కోర్సులు ఎందుకు?**

ప్రస్తుతం ఉన్న డిగ్రీ కోర్సులు చదవడం వల్ల విద్యార్థులకు బయటి మార్కెట్‌లో ఉద్యోగాలు దొరకడం కష్టమవుతోంది. అందుకే ఏ రంగంలో అయితే ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయో ఆ రంగాలకు తగ్గట్టుగా కోర్సులను రూపొందించాం. ఈ కొత్త కోర్సుతో డిగ్రీ పాస్ కాగానే ఉద్యోగం వెంటనే దొరుకుతుంది. అందుకే కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నాం.

**కొత్త కోర్సులపై కళాశాలల్లో సందేహాలున్నాయా?**

అవును, ఈ కోర్సులు గతంలో డిగ్రీ స్థాయిలో లేవు కాబట్టి కొన్ని అనుమానాలు ఉండటం సహజం. అందుకే మేము టి-శాట్ ద్వారా, ప్రైవేట్ కళాశాలల వారితో సమావేశాలు నిర్వహించాం. విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం కాబట్టి, వారు కోర్సులో చేరిన తర్వాత ఇబ్బంది పడకూడదని ముందే అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. జూలై కల్లా ఈ కోర్సులపై పూర్తి స్పష్టత వచ్చేలా చర్యలు తీసుకుంటాం.



**ఈ కోర్సుల విషయంలో ఉన్నత విద్యామండలి బాధ్యత ఏమిటి ?**

ఉన్నత విద్యామండలిగా మేము సిలబస్‌ను సిద్ధం చేయడం, సంబంధిత పేపర్లను గుర్తించడంతో పాటు రీడింగ్ మెటీరియల్‌ను కూడా మేమే అందిస్తున్నాం. ఇలా రీడింగ్ మెటీరియల్ ఇవ్వడం ఇదే మొదటిసారి. ఏ కోర్సు చదివితే ఏ కంపెనీల్లో ఉద్యోగాలు వస్తాయో ఆయా కంపెనీల జాబితాను(ఉదాహరణకు డిఫెన్స్ కోసం 50 కంపెనీలు) సిద్ధం చేసి కళాశాలలకు ఇస్తున్నాం.

**కొత్త కోర్సులు విజయవంతంగా నడపాలంటేఏంచేయాలి?**

కళాశాలలు తప్పనిసరిగా పరిశ్రమలతో ఎంఓయూ చేసుకోవాలి. దీనివల్ల విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్స్ ఇప్పించడం కళాశాలల బాధ్యత అవుతుంది. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు. నాణ్యమైన విద్య, శిక్షణ అందించే కళాశాలలనే మేము ప్రోత్సహిస్తాం.

**కొత్త కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు దొరుకుతున్నారా?**

మంచి ప్రశ్న. దీనికోసం మేము ప్రతి కోర్సుకు 20 నుంచి 30 మంది రీసోర్స్ పర్సన్ల జాబితాను కళాశాలలకు అందిస్తాం. కాలేజీలు వారిని విజిటింగ్ ఫ్యాకల్టీగా పిలుచుకోవచ్చు. దీనికి తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ట్యూటర్స్ అనే టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నాం. మెటీరియల్‌ను ఏఐకి ఇస్తే, అది విద్యార్థులతో సంభాషిస్తూ పాఠాలు బోధిస్తుంది.

**కోర్సు ప్రారంభించాలంటే కనీసం ఎంతమంది విద్యార్థులు ఉండాలి?**

కనీసం 25 నుంచి 30 మంది విద్యార్థులు ఉంటేనే ఆ కోర్సు నడపడం కళాశాలలకు సాధ్యమవుతుంది. అందరూ కేవలం ఏఐ, ఎంఎల్ వైపు వెళ్లకుండా.. కొత్తగా వస్తున్న ఎయిర్‌పోర్ట్ మేనేజ్మెంట్, డిఫెన్స్, అగ్రికల్చర్, హాస్పిటాలిటీ కోర్సులను ఎంచుకోవాలని సూచిస్తున్నాం. వీటిలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**ఇంజనీరింగ్‌తో పోలిస్తే మూడేళ్ల డిగ్రీలో అంత సిలబస్ ఎలా పూర్తి చేస్తారు ?**

మేము యుజీసీ సూచించిన లైట్ బట్ టైట్ విధానాన్ని అనుసరిస్తున్నాం. తరగతి గదిలో బోధనను తగ్గించి, విద్యార్థు లను ఫీల్డ్ స్టడీ, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టు వర్కుల వైపు మళ్లిస్తున్నాం. దీనివల్ల విద్యార్థులు నేరుగా పని చేస్తూ నేర్చుకుంటారు.

**ఈ కొత్త కోర్సుల వల్ల డిగ్రీ పేర్లు మారుతాయా?**

నామకరణం మారదు. బీఏ, బీఎస్సీ, బీబీఏ, బీకామ్ అనే పేర్లే ఉంటాయి, కానీ వాటి టైటిల్స్ మారుతాయి. ఉదాహరణకు బీబీఏ ఇన్ ఏవియేషన్ మేనేజ్మెంట్ అని ఉంటుంది. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం సంపాదించేలా వీటిని రూపొందించాం. కళాశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు సందేహాలను నివృత్తి చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

మన తెలంగాణ
మంగళవారం 28, ఏప్రిల్ 2026

# ఎప్‌సెట్ ఇంజినీరింగ్ హాల్ టికెట్లు విడుదల

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. మే 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న పరీక్షల హాల్‌టికెట్లను తాజాగా విడుదల చేశారు. ఇప్పటికే అగ్రికల్చర్, ఫార్మా విభాగాల హాల్‌టికెట్లు అందుబాటులోకి రాగా, ఇప్పుడు ఇంజినీరింగ్ అభ్యర్థులు కూడా తమ హాట్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఇంజినీరింగ్ మొదటి సెషన్ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మే 4, 5 తేదీల్లో జరిగే అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షకు 106, మే 9 నుంచి 11 వరకు జరిగే ఇంజినీరింగ్ పరీక్షకు 115 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

### టెట్ దరఖాస్తుకు మూడు రోజులే గడువు

టిజి టెట్ జూన్ 2026 పరీక్ష దరఖాస్తు గడువు ఈ నెల 30వ తేదీతో ముగియనున్నది. టెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు మూడు రోజులే గడువు ఉండటంతో టెట్‌కు రాయాలనుకునే అర్హులైన అభ్యర్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. 2026 జూన్ 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో టెట్ పరీక్షను నిర్వహించనున్నారు.

# అందుబాటులోకి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ హాల్‌టికెట్లు

**• నాలుగు గంటల్లో 95 వేల డౌన్‌లోడ్లు**

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం హాల్‌టికెట్లు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు అందుబాటులోకి వచ్చాయి. సాయంత్రం 6 గంటలకు... అంటే 4 గంటల్లోనే 95 వేల మంది వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సుమారు 2.13 లక్షల మంది, అగ్రికల్చర్ విభాగానికి దాదాపు 91 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అగ్రికల్చర్ హాల్‌టికెట్లు 23న వెబ్‌సైట్లో ఉంచారు. మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే 9-11 మధ్య ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగనున్నాయి.

# హైస్కూళ్లలో విద్యార్థులకు న్యాయ పాఠాలు

**• లీగల్ లిటరసీ, చైల్డ్ రైట్స్ క్లబ్‌ల ఏర్పాటు**

**• పాఠశాల విద్యాశాఖ నిర్ణయం.. న్యాయ సేవాధికార సంస్థతో ఒప్పందం**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన కల్పించి, న్యాయ చైతన్యం తెచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ కీలక ముందడుగు వేసింది. పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను పాఠశాల దశలోనే తెలియజేస్తూ, న్యాయ సహాయం ఎలా పొందాలో తెలియజెప్పేలా 5,711 ఉన్నత పాఠశాలల్లో లీగల్ లిటరసీ క్లబ్‌లు, బాలల హక్కుల క్లబ్‌లను ఏర్పాటు చేయనుంది. అందుకు తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్యామ్ కోషి సమక్షంలో పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్, సంస్థ సభ్య కార్యదర్శి సీహెచ్ పంచాక్షరి ఎంఓయూ పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు కందిమళ్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఒప్పందంతో 4,704 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 194 మోడల్ స్కూళ్లు, 495 కేజీబీవీలు, 35 జనరల్ గురుకులాలు, 33 అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, 250 ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలోని విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. ఎంఓయూ రెండేళ్లు అమల్లో ఉంటుంది.

✦ బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్య వివాహాలు, వేధింపులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

✦ ప్రతి బడిలో ఒక టీచర్‌ను చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (సీపీఓ)గా గుర్తిస్తారు. ✦ విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు న్యాయ సహాయం అందిస్తారు.

ఈనాడు బుధవారం ఏప్రిల్ 29, 2026

# మహిళా వర్సిటీ రికార్డు

## ఎడ్యుకేషన్ వరల్డ్ సర్వేలో అగ్రస్థానం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఏకైక మహిళా విశ్వవిద్యాలయం వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీ రికార్డు సృష్టించింది. ఎడ్యుకేషన్ వరల్డ్ సంస్థ నిర్వహించిన సర్వే 2026-27లో దేశవ్యాప్తంగా ఉన్న మహిళా విశ్వవిద్యాలయాల్లో బోధనా ప్రమాణాలు, పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, ఆచార్యుల బోధన తీరు వంటి అంశాలను పరిశీలించి ఇచ్చిన ర్యాంకుల్లో అగ్రస్థానం సాధించింది. రెండో స్థానంలో ఏపీలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిలిచింది. ఇటీవలే ఈ ర్యాంకులు ప్రకటించగా.. ఎడ్యుకేషన్ వరల్డ్ నుంచి అధికారిక ధ్రువపత్రాన్ని వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీ అధికారులు అందుకున్నారు.

# పక్క రాష్ట్రాల స్టడీ సెంటర్ల డిగ్రీలు చెల్లవు

## హైకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పక్కరాష్ట్రాల యూనివర్సిటీలకు చెందిన స్టడీ సెంటర్లలో చదివి పొందిన డిగ్రీలు ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరావని తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఇతర రాష్ట్రాల వర్సిటీలు తమ భౌగోళిక పరిధిని దాటి వేరే రాష్ట్రాల్లో స్టడీ సెంటర్లు నిర్వహించడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ నిర్వహించిన లైబ్రేరియన్ పోస్టుల నియామక ప్రక్రియ సందర్భంగా ఈ వివాదం వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక విశ్వవిద్యాలయం తెలంగాణలో నిర్వహించిన స్టడీ సెంటర్ ద్వారా డిగ్రీ పొందిన కొందరు అభ్యర్థుల సర్టిఫికెట్లను టీజీపీఎస్సీ తిరస్కరించింది. దీనిని సవాలు చేస్తూ బాధిత అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసును విచారించిన ధర్మాసనం.. గతంలో ఇలాంటి డిగ్రీలను కొన్ని ఉద్యోగాలకు అంగీకరించినంత మాత్రాన, ఇప్పుడు కూడా అంగీకరించాలని కోరడం చెల్లదని పేర్కొంది. చట్టవిరుద్ధమైన విధానాలను న్యాయస్థానం సమర్థించలేదని స్పష్టం చేస్తూ అభ్యర్థుల పిటిషన్‌ను కొట్టివేసింది.

వార్త, హైదరాబాద్, ఆదివారం 26, ఏప్రిల్ 2026




ఉన్నత విద్యామండలి సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, చిత్రంలో విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ తదితరులు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలి

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** విద్యార్థుల ఫీజు రియింబర్స్ మెంట్ పథకాన్ని పర్యవేక్షించాలని మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. శనివారం విద్యార్థి జెఏసి చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌గౌడ్ తదితరులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై అయనతో చర్చించిన అనంతరం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12లక్షలు75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం తగదన్నారు. ఫీజుల భారం విద్యార్థులపై వెయ్యడం అన్యాయమని, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ఫీజుల బకాయిలు చెల్లించక పోవడంతో పలు కాలేజ్ యాజమాన్యాలు హైకోర్టుని ఆశ్రయించాయని, రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం అన్యాయమన్నారు. వేముల రామకృష్ణ మాట్లా డుతూ పెండింగ్‌లోని ఫీజుల బకాయిలు చెల్లించాలని, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రను మానుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోం
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్



ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థి జేఏసీ చైర్మన్ రామకృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 25 (నమస్తే తెలంగాణ) : ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కాంగ్రెస్ సర్కార్ నిర్వీర్యం చేస్తున్నదని మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలోని 12.75 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో సర్కార్ చెలగాటమాడుతున్నదని ఫైర్ అయ్యారు. శనివారం విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తదితర బీసీ విద్యార్థి సంఘం నేతలతో కలిసి ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఫీజుల భారం పూర్తిగా విద్యార్థులపై మోపడం అన్యాయమని వాపోయారు. ఈ నెల 30న హైకోర్టులో విచారణ జరుగనుండగా, ప్రభుత్వం నుంచి కౌంటర్ దాఖలు చేయకపోవడం దారుణమని మండిపడ్డారు. బకాయిలను సకాలంలో చెల్లించకపోవడంతో కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పథకాన్ని ఎత్తివేసే కుట్రలను మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. నందగోపాల్, నరసింహనాయక్, ఉదయ్‌నేత, సాయి, రఘు, వరుణ్ ఉన్నారు.

మన తెలంగాణ
ఆదివారం 26, ఏప్రిల్ 2026

# వచ్చే నెలలో వరుసపెట్టి ప్రవేశ పరీక్షలు

## ఏర్పాట్లలో అధికారులు తలమునక



మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని వి విధ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కీలక ప్రవేశ పరీక్షలు మే నెలలోనే జరుగనున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టిజిఎప్‌సెట్(ఇఎపిసెట్) పరీక్షలు మే 4 నుంచి ప్రారంభం కానున్నాయి. మే 4,5 తేదీల్లో జరుగనున్న ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫా ర్మసీ విభాగం హాల్ టికెట్లు ఇప్పటికే విడుదల కాగా, మే 9, 10, 11 తేదీల్లో జరుగనున్న ఇం జనీరింగ్ విభాగం పరీక్ష హాల్ టికెట్లు ఈ నెల 27న వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. మే 15వ తేదీన టిజిఇసెట్ పరీక్ష జరుగనుండగా, మే 18న టిజిలాసెట్, పిజిఎల్‌సెట్ పరీక్షలు ఉంటాయి. మే 28 నుంచి 31 వరకు టిజి పిజిఇసెట్ పరీక్షలు జరుగనున్నాయి. మే 31 నుంచి జూన్ 3 వరకు టిజి పిఇసెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు.

## పరీక్ష పూర్తయిన వెంటనే మార్కులు తెలుసుకోవచ్చు

ఎప్‌సెట్‌లో ఈసారి నూతన విధానం ప్రవేశపెట్టనున్నారు. కంప్యూటర్ బేస్ట్ టెస్ట్(సిబిటి) విధానంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలో పరీక్ష పూర్తయిన వెంటనే విద్యార్థుల మార్కులు తెలుసుకునే విధానం అమలు చేయాలని ఇఎపిసె ట్, పిజిఇసెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పరీక్ష పూర్తయిన వెంటనే అప్పటికప్పుడే తాత్కాలిక ర్యాంకులు వెల్లడికానున్నాయి. ఎప్‌సెట్, పిజిఇసెట్‌లో ప్రయోగాత్మక అమలుకు నిర్ణయించారు. ఈ విధానం వల్ల ప్రశ్నలకు ప్రాథమిక కీ ఆధారంగా సబ్జెక్టుల వారీగా విద్యార్థులు తమ మార్కులు తెలుసుకుని తమ ర్యాంకుపై ఓ అంచనాకు వస్తారు. తర్వాత ప్రాథమిక కీ పై అభ్యంతరాలు స్వీకరించి తుది కీ ఖరారు చేసిన అనంతరం వాస్తవ మార్కులు ఇస్తారు.

# ఆ దూరవిద్య డిగ్రీలు చెల్లవు

## హైకోర్టు తీర్పుతో లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి తొలగిన అడ్డంకులు

ఈనాడు, హైదరాబాద్: ఒక రాష్ట్ర వర్సిటీలు...తమ రాష్ట్ర సరిహద్దును దాటి మరో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ల ద్వారా సంపాదించే డిగ్రీలు చెల్లవని ఇటీవల హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫలితంగా టీజీపీఎస్సీ 2022లో విడుదల చేసిన లైబ్రేరియన్ నోటిఫికేషన్ ద్వారా 71 పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది. ఆ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న కొందరు అభ్యర్థులు ఏపీలోని నాగార్జున వర్సిటీ నుంచి మాస్టర్స్ ఇన్ లైబ్రరీ సైన్స్ పూర్తి చేశారు. వారు ఆ డిగ్రీని ఏపీలోని స్టడీ సెంటర్ల ద్వారా కాకుండా... ఆ వర్సిటీ తెలంగాణలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ల ద్వారా దూరవిద్యా విధానంలో పొందారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో వారి డిగ్రీలు చెల్లవని టీజీపీఎస్సీ తిరస్కరించడంతో అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 2013లో యూజీసీ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఏ వర్సిటీ కూడా తన ప్రాదేశిక అధికార పరిధిని దాటి వెళ్లరాదని, తెలంగాణలో ఏపీ వర్సిటీలు సెంటర్లు నిర్వహించడం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 40, పాలిటెక్నిక్ కళాశాలల్లో 31 లైబ్రేరియన్ పోస్టుల భర్తీ ప్రక్రియను చట్టబద్ధంగా కొనసాగించడానికి టీజీపీఎస్సీకి మార్గం సుగమమైంది.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
25.04.2026
www.velugu.com

# పీజీ ఈసెట్ కు 11,347 దరఖాస్తులు

**రూ.250 ఫైన్ తో మే 9 వరకు చాన్స్**

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణ పీజీ ఈసెట్ 2026 ప్రవేశ పరీక్షకు 11,347 దరఖాస్తులు వచ్చినట్లు కన్వీనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు వెల్లడించారు. పీజీఈసెట్ ద్వారా రాష్ట్రంలోని ఎంఈ, ఎంటెక్, ఎం.ఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. మొత్తం 19 విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తుండగా విద్యార్థులు అత్యధికంగా ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ విభాగాలకే పోటీ పడుతున్నారు. ఎం.ఫార్మసీకి 4,579 దరఖాస్తులు రాగా, ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి 3,742 మంది అప్లై చేసుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఈసీఈ 1,036, సివిల్ 697, ఎలక్ట్రికల్ 649 విభాగాలు ఉన్నాయి. టెక్స్‌టైల్ టెక్నాలజీకి కేవలం 3 దరఖాస్తులు వచ్చాయి. మెటలర్జికల్ ఇంజినీరింగ్‌కు 11, ఇన్‌స్ట్రుమెంటేషన్‌కు 12 చొప్పున అప్లికేషన్లు వచ్చాయి. రూ.250 ఫైన్ తో మే 9 వరకు, రూ.500 ఫైన్ తో మే 12 వరకు, రూ.10వేలతో మే 26 వరకు అప్లై చేసుకోవచ్చని, వివరాలకు pgecet.tgche.ac.in వెబ్‌సైట్ చూడాలని కన్వీనర్ సూచించారు.

ఈనాడు
శనివారం ఏప్రిల్ 25, 2026

# ఇకపై కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు

- 'ఈనాడు' కథనానికి స్పందన

ఈనాడు, హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరం(2026-27) ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని జేఎన్‌టీయూహెచ్ నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. అనుబంధ గుర్తింపు కోసం జేఎన్‌టీయూహెచ్ తనిఖీలు పూర్తయిన తర్వాత పలు కళాశాలలు అధ్యాపకులను తొలగిస్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. 'అడిగినంత ఇస్తేనే అనుమతికి సిఫార్సు' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విద్యా సంవత్సరం మొదలైన తర్వాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని... ఇప్పటికైనా అలాంటి లోపాలుంటే సరిదిద్దుకోవాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.వెంకటేశ్వరరావు కళాశాలల ప్రిన్సిపాళ్లకు లేఖ రాశారు.

# ఇంటికి సమీపంలోనే.. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షా కేంద్రాలు

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు వారి చిరునామాలకు ఐదు నుంచి పది కిలోమీటర్ల పరిధిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలోనూ విద్యార్థినులకు ప్రాధాన్యమిచ్చారు. దరఖాస్తు చేసిన విద్యార్థినుల్లో 80% మందికి హైదరాబాద్ కోర్ సిటీలో ఎగ్జామ్ సెంటర్లను కేటాయించినట్లు ఎప్‌సెట్-26 కన్వీనర్, జేఎన్టీయూ రెక్టార్ ప్రొఫెసర్ కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. మే 9, 10, 11తేదీల్లో ప్రవేశ పరీక్షలుంటాయని, అభ్యర్థులు సాధ్యమైనంత తొందరగా పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులు సోమవారం నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

**సగానికిపైగా హైదరాబాద్‌లోనే...:** రాష్ట్రవ్యాప్తంగా 115 కేంద్రాలను ఏర్పాటు చేస్తే అందులో 60 హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనే ఉన్నాయి. ప్రవేశ పరీక్షకు 2.10 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే.. 1.43 లక్షల మంది ఈ మూడు జిల్లాల నుంచే ఉన్నారు. దీంతో అభ్యర్థులు, కేంద్రాలను పరిగణనలోకి తీసుకుని ఎప్‌సెట్-26 నిర్వాహకులు ముందుగానే ఒక సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసుకున్నారు. ఈ మూడు జిల్లాలను నాలుగు జోన్లుగా చేశారు. అభ్యర్థుల ఆధార్‌లో చిరునామా ఆధారంగా నాలుగు జోన్లలో ఒక జోన్‌కు దరఖాస్తు వెళ్లడం ఈ సాఫ్ట్‌వేర్ ప్రత్యేకత. దరఖాస్తుల గడువు పూర్తికాగానే నాలుగు జోన్లలోని 60 పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను కేటాయించారు.

# 'డీమ్డ్ వర్సిటీల'పై ఫలించిన ప్రభుత్వ పోరాటం

## రాష్ట్ర సమ్మతి తప్పనిసరి చేస్తూ యూజీసీ గెజిట్ జారీ

ఈనాడు, హైదరాబాద్: డీమ్డ్ విశ్వవిద్యాలయాలను తమ అనుమతి లేకుండా ఎలా మంజూరు చేస్తారని.. ఏమైనా సమస్య ఏర్పడితే బాధ్యత తీసుకునేది రాష్ట్ర ప్రభుత్వమే కదా? అలాంటప్పుడు కనీసం తమ నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం(ఎన్‌ఓసీ) అడగాలి కదా? అని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కేంద్ర ప్రభుత్వంపై చేసిన పోరాటం ఫలించింది. రాష్ట్ర సర్కారును సంప్రదించకుండానే.. ప్రభుత్వ ఎన్‌ఓసీతో సంబంధం లేకుండా కొందరు డీమ్డ్ వర్సిటీల ఏర్పాటుకు అనుమతులు తెచ్చుకున్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని గత ఏడాది ప్రశ్నించిన సంగతి తెలిసిందే. దాంతో విద్యాశాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి, యూజీసీకి లేఖలు రాశారు. హైకోర్టులో ప్రభుత్వం న్యాయపోరాటం కూడా చేసింది. ఈ క్రమంలో ఈనెల 21న యూజీసీ డీమ్డ్ వర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్‌ఓసీ తప్పనిసరని గెజిట్ జారీ చేసింది. గతంలో నిబంధనలను సవరించి కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అంతేకాకుండా ఇప్పటివరకు వరుసగా మూడుసార్లు న్యాక్ గుర్తింపు ఉంటేనే డీమ్డ్ వర్సిటీకి దరఖాస్తు చేసేందుకు అర్హత ఉండగా.. ఇక నుంచి కొత్తగా వచ్చే న్యాక్‌తో కలిపి మూడుసార్లు ఆ గుర్తింపు ఉంటే చాలని మార్పు చేసింది. అంటే వరుసగా మూడుసార్లు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు. యూజీసీ తాజా నిర్ణయాన్ని రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్వాగతించింది.

శనివారం 25-4-2026

ఆంధ్రప్రభ

# పీజీఈసెట్‌కు 11,347 దరఖాస్తులు

**• ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్‌కే అధిక మొగ్గు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ**: రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీపీజీఈసెట్-2026కు దరఖాస్తుల ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11,347 దరఖాస్తులు అందినట్లు సెట్ కన్వీనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అందిన దరఖాస్తుల్లో అత్యధికంగా ఫార్మసీ విభాగానికి 4,579 దరఖాస్తులు రాగా, ఆ తర్వాతి స్థానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి 3,742 వచ్చినట్లు తెలిపారు. అతి తక్కువగా టెక్స్‌టైల్ టెక్నాలజీకి కేవలం 3 దరఖాస్తులు మాత్రమే అందాయని వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌కి 1,036, సివిల్ ఇంజనీరింగ్ కి 697 వచ్చాయన్నారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునేందు కు మే 6వ తేదీ వరకు గడువు ఉందని కన్వీనర్ తెలిపారు.

## *ఎడ్‌సెట్‌కు 34,142 దరఖాస్తులు*

టీజీఎడ్ సెట్-2026కు ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం 34,142 దరఖాస్తులు అందినట్లు పరీక్షా కన్వీనర్ ప్రొఫెసర్ బి. వెంకట్రామ్ రెడ్డి వెల్లడించారు. ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎడ్ సెట్ నిర్వహణ తీరుతెన్నులపై తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్ కన్వీనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రూ. 250, రూ. 500 ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకునేందుకు ఇంకా గడువు ఉందని, దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎడ్‌సెట్ నిర్వహణలో కన్వీనర్ బృందం చేస్తున్న కృషిని చైర్మన్ బాలకిష్టారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, శనివారం 25, ఏప్రిల్ 2026

# డీమ్డ్ టుబి వర్సిటీలు తప్పకుండా ప్రభుత్వ అనుమతి పొందాలి

## నిబంధనల్లో మార్పులు చేసిన యుజిసి

## స్వాగతించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఇకపై రాష్ట్రాల్లో కొనసాగు తున్న డీమ్డ్ టు బి యూని వర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వాల అజమాయిషీ రానుంది. డీమ్డ్ టు బీ యూనివర్సిటీలుగా ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) తీసుకోవాల్సి ఉంటుందని. అలాగే యూనివర్సిటీల్లో భద్రత, అడ్మినిస్ట్రేషన్‌పై ప్రభుత్వ అజమాయిషీ ఉండేలాగా నిబంధనలను మార్చుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యుజీసీ) నిబంధనలను మార్చింది. డీమ్డ్ టు బీ విశ్వవిద్యాలయాలలో రాష్ట్ర ప్రభుత్వ పాత్రను బలోపేతం చేసే యూజీసీ సవరణ నిబంధనలు- 2026ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి స్వాగతిస్తున్నట్టు మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్ తెలిపారు. ఉన్నత విద్యలో సహకార సమాఖ్యవాదాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థుల విద్యా ప్రయోజనాలను పరిరక్షి ంచడానికి ఒక నిర్మాణాత్మక చర్యగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని డీమ్డ్ టుబి విశ్వవిద్యాలయాల పనితీరు, విస్తరణలో ఉన్న నియంత్రణాపరమైన లోపాలపై ఉన్నత విద్యా మండలి, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి పలుమార్లు విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో తగినంత సంప్రదింపులు జరపకుండా సంస్థలను స్థాపించడం, కార్యక్రమాలు, ప్రవేశాలను చేపట్టడం, రిజర్వేషన్లు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన ప్రమాణాలను పాటించడం లేదు. సవరించిన నిబంధనల ప్రకారం, ఇప్పటికే ఉన్న విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ విభాగాలతో సహా సంస్థలు, డీమ్డ్‌టుబి విశ్వవిద్యాలయాలుగా లేదంటే ఆఫ్‌క్యాంపస్ కేంద్రాలుగా ప్రకటించబడటానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోఈసీ) పొందడంతోపాటు అధికారికంగా డీనోటిఫికేషన్ చేయించుకోవాలి. దీంతో పరిపాలనలో మెరుగైన పాత్ర రాష్ట్ర ప్రభుత్వానికి లభించనుంది. ఛాన్సలర్ వంటి కీలక అధికారుల నియామకంలోనూ, ప్రభుత్వ నిధులు పొందే సంస్థలలో వైస్‌ఛాన్సలర్ల అన్వేషణఎంపిక కమిటీలలో పాల్గొనడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం, రాజ్యాంగ అధికార సంస్థల పాత్రను ఈ సవరణలు గుర్తిస్తున్నాయన్నారు. మారిన నిబంధనల మేరకు జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం ప్రభుత్వానికి సులువుకానుందన్నారు.

# ఎడ్‌సెట్‌కు 34,142 దరఖాస్తులు

## మే 12న పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడి కాలేజీల్లో చేరడానికి నిర్వహించే ఎడ్‌సెట్-2026కి సంబంధించి ఇప్పటి వరకు 34,142 దరఖాస్తులు వచ్చినట్టు ఎడ్ సెట్ కన్వీనర్ బీ వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. ఎడ్‌సెట్-2026 పరీక్షను కాకతీయ యూని వర్సిటీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. మే 12న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 2 గంటల నుంచి 4గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. అపరాధ రుసుంతో రూ.250, రూ.500 తో దరఖాస్తుల సమర్పణకు ఇంకా గడువు ఉన్నం దున, మరికొన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని కన్వీనర్ తెలిపారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి కాకతీయ యూనివర్సిటీలో ఎడ్‌సెట్ పనులను పరిశీలించారు.

THE HINDU
Hyderabad
Saturday, April 25, 2026
HYDERABAD

# TGCHE hails UGC's new rules on deemed-to-be-varsities

The UGC (Institutions Deemed to be Universities) Amendment Regulations 2026, notified on April 21, marked a shift towards restoring the role of governments in governance and oversight of deemed-to-be universities, said TGCHE. "It appreciates the UGC for considering the concerns raised by the State government for incorporating provisions that restore institutional balance and accountability," it said on Friday.

# TGCHE welcomes UGC's 2026 deemed varsity reforms

## New rules boost state's role, tighten oversight in higher education

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education has welcomed the University Grants Commission's newly notified Institutions Deemed to be Universities Amendment Regulations 2026, describing them as a landmark step in reinforcing the role of state governments in higher education governance.

TGCHE Chairman Balakista Reddy said on Friday that the amendments, notified on April 21, are a constructive move to strengthen cooperative federalism and safeguard the academic interests of students. For several years, the Telangana Government and the council had raised concerns about regulatory gaps in the functioning and expansion of deemed universities. These concerns included institutions being established without adequate consultation with the state, unregulated expansion of programmes, and deviations from prescribed norms concerning admissions and reservations. The council noted that the new amendments directly address these issues and restore balance in oversight.

The regulations now make it mandatory for institutions to obtain a No Objection Certificate from the State Government before being declared as deemed universities or off-campus centres. They also require formal denotification, reinforcing the state's regulatory authority and ensuring alignment with regional priorities. The amendments further enhance the role of constitutional authorities in governance, recognising state participation in the appointment of key functionaries, such as Chancellors and Vice-Chancellors at institutions receiving substantial funding. Another significant change is the introduction of a Letter of Intent process with defined timelines, replacing direct declarations to improve transparency. The amendments also provide a structured framework for institutions sponsored by philanthropic organisations with clear financial accountability benchmarks.

TGCHE emphasised that these changes align with the spirit of the Constitution, which treats education as a subject under the Concurrent List. The provisions also uphold the principles of Article 371-D, ensuring equitable access and regional balance in opportunities. The council reiterated that active state involvement is essential to align institutional expansion with socio-economic and employment needs while maintaining academic standards. Expressing appreciation to the UGC for incorporating the concerns raised by Telangana, the council assured it will continue to work closely with the state and the commission to ensure effective implementation. This reform is expected to bring much-needed accountability to the private higher education sector while protecting the rights of the local student community.

నవతెలంగాణ
శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# డిగ్రీలే కాదు.. నైపుణ్యాలనూ అందించండి



## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలే కాకుండా విద్యార్థులకు కావాల్సిన నైపుణ్యాలనూ అందించాలని రాష్ట్ర గవర్నర్, వివిధ విశ్వ విద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు. ఉపాధి సామర్థ్యాలతోపాటు పరిశోధనలపై కూడా యూనివర్సిటీలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్ అధ్యక్షతన వీసీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప కులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ నూతన అధ్యాపకులకు ఆదర్శం గా నిలవాలని కోరారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపకుడిగా అనుసరించిన విధానాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వం, విద్యాశాఖతో సమన్వయం చేసుకోవటం ద్వారా నిధుల సమీకరణ, కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్య క్రమాల అమలులో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

మన తెలంగాణ
శుక్రవారం 24, ఏప్రిల్ 2026

# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలపై వృద్ధిపై దృష్టి సారించాలి

**వీసీ స్వయంగా తరగతులు బోధిస్తూ**

**ఆదర్శంగా నిలవాలి**

**గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



మన తెలంగాణ/హైదరాబాద్ : విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్, వర్సిటీల ఛాన్స్‌లర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. లోక్‌భవన్‌లో గురువారం గవర్నర్ అధ్యక్షతన రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్‌లర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, వర్సిటీ విసిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ, వైస్ ఛాన్స్‌లర్లు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పండితుడిగాను గురువుగాను ప్రతిభ కనబర్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యాభివృద్ధిలో చేస్తున్న కృషిని అభినందించారు. తరతరాల విద్యార్థుల రూపకల్పనలో వర్సిటీల చారిత్రక పాత్రను గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జిఇఆర్) సుమారు 40 శాతం ఉండటం జాతీయ సగటుతో పోలిస్తే అధికం అని, ఉన్నత విద్యలో విస్తరణకు రాష్ట్ర కట్టుబాటును ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ సమన్వయాన్ని బలోపేతం చేసి నిధుల సమీకరణ, కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్రమాల అమలులో చురుకైన భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం, ఉద్యానవనం, సేంద్రీయ విత్తనాల రంగాల్లో ప్రత్యేక పరిశోధనా కేంద్రాల స్థాపన ద్వారా పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయాలని, గ్లోబల్ పోటీ సామర్థ్యం, ప్రతిభ వలస వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఉన్నత విద్యా రంగంలో ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ఉపకులపతులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, అంతర్జాతీయ విద్యా సంస్థలతో నిరంతర అనుసంధానం ద్వారా విద్య ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే సహకార వాతావరణం ఏర్పడిందని చెప్పారు. ప్రతి ఉపకులపతి తమ విశ్వవిద్యాలయాల విజయాలు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికలపై వివరాలు సమర్పించాలని కోరారు. సమావేశంలో వైస్ చాన్స్‌లర్లందరూ తమ తమ విశ్వవిద్యాలయాల ప్రత్యేకతలు, విజయాలు, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణపై ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి రూపొందించిన ఫ్రమ్ విజయ్ టు ఇంపాక్ట్ : టిజిసిహెచ్ఇస్ రీసెంట్ హయ్యర్ ఎడ్యుకేషన్ రిఫార్మ్స్ నివేదికను గవర్నర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఈ. పురుషోత్తం, ఎస్.కె. మహమ్మద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్, ఒయు వైస్ ఛాన్స్‌లర్ కుమార్ మొలుగారం, కెయు విసి ప్రతాప్ రెడ్డి, టియు విసి యాదగిరి రావు, ఎంజియు విసి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, పాలమూరు వర్సిటీ విసి జి.ఎన్. శ్రీనివాస్, శాతవాహన వర్సిటీ విసి ఉమేష్ కుమార్, వీరనారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం విసి సూర్య ధనంజయ్, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విసి నిత్యానందరావు, జెఎన్‌టియుహెచ్ విసి టి. కిషన్ కుమార్ రెడ్డి, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విసి ఘంటా చక్రపాణి పాల్గొన్నారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 24, ఏప్రిల్ 2026

# వైస్‌ఛాన్సలర్లు కూడా క్లాసులు బోధించాలి

## యూనివర్సిటీల్లో పరిశోధనలు పెరగాలి

## ప్రభుత్వం, విద్యా శాఖతో సమన్వయం చేసుకోవాలి

## విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఉప కులపతులు కూడా స్వయంగా క్లాసులను బోధించాలని సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉపకులపతుల(వీసీ)తో గవర్నర్ గురువారం సమావేశమయ్యారు. లోక్‌భవన్‌లో వీసీలతో గవర్నర్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గవర్నర్ సెక్రటరీ దాన కిషోర్, ఉన్నత విద్యా విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు యూనివర్సిటీల వీసీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన గవర్నర్ ఎస్‌పి శుక్లా మాట్లాడుతూ.. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఉన్నత విద్యాభివృద్ధిలో చేస్తున్న కృషిని అభినందించారు. తరతరాల విద్యార్థుల రూపకల్పనలో వాటి చారిత్రక పాత్రను గుర్తుచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) సుమారు 40 శాతం ఉండటం జాతీయ సగటుతో పోలిస్తే ఎక్కువగా ఉందన్నారు. యూనివర్సిటీలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపకులపతులు(వీసీ) స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. పండితుడిగా, గురువుగాను ప్రతిభ కనబర్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఉదాహరణగా ప్రస్తావించారు. యూనివర్సిటీల వీసీలు ప్రభుత్వంతో విద్యాశాఖతో సమన్వయాన్ని బలోపేతం చేసుకొని నిధుల సమీకరణ, కోర్సుల రూపకల్పన చేసుకోవాలన్నారు. అలాగే స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్రమాల అమలులో చురుకైన భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, సేంద్రీయ విత్తనాల రంగాల్లో ప్రత్యేక పరిశోధనా కేంద్రాల స్థాపన ద్వారా పరిశోధన, ఆవిష్కరణలను బలోపేతం చేయాలని, గ్లోబల్ పోటీ సామర్థ్యం, ప్రతిభ వలస వంటి అంశాలపై దృష్టి పెట్టాలని గవర్నర్ వీసీలకు సూచించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఉన్నత విద్యా రంగంలో ఉన్నత విద్యా మండలి ఇటీవల చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. గత సంవత్సరంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి అకాడమిక్ పునర్వ్యవస్థీకరణ, సంస్థాగత సామర్థ్యవృద్ధి, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ సహకారం వంటి కీలక రంగాల్లో మెరుగుదలకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉపకులపతులు, అధ్యాపకులు, పరిశ్రమల ప్రతినిధులు, అంతర్జాతీయ విద్యాసంస్థలతో నిరంతర అనుసంధానం ద్వారా విద్య-ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించే సహకార వాతావరణం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి రూపొందించిన నివేదికను ఉపకులపతుల సమక్షంలో గవర్నర్ విడుదల చేశారు. సమావేశంలో ఉపకులపతులు ప్రొఫెసర్ కుమార్ మోలుగారం (ఉస్మానియా విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి (కాకతీయ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ యాదగిరి రావు (తెలంగాణ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ (మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ (పాలమూరు విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ (శాతవాహన విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ సూర్య ధనంజయ్ (వీరనారి చాకలి ఐల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం, ఇన్‌ఛార్జ్), ప్రొఫెసర్ నిత్యానందరావు (సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం), శ్రీ టి. కిషన్ కుమార్ రెడ్డి (జేఎన్‌టీయూ), ప్రొఫెసర్ టి. గంగాధర్ (జేఎన్‌ఏఎఫ్ ఏయూ, ఇన్‌ఛార్జ్), ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి (డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ), ప్రొఫెసర్ అల్‌దాస్ జనయ్య (ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం), డా. డి. రాజిరెడ్డి (శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ వి. జ్ఞానప్రకాశ్ (పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయం), డా. కె. రమేష్ రెడ్డి (కాళోజి నారాయణరావు ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం) మరియు ప్రత్యేక ఆహ్వానితుడిగా ప్రొఫెసర్ గోవర్ధన్ (ఆర్‌జీయూకేటీ, బాసర) పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ                హైదరాబాద్, శుక్రవారం 24 ఏప్రిల్ 2026

# వర్సిటీలు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి: గవర్నర్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): విశ్వవిద్యాలయాలు కేవలం డిగ్రీలు అందించే కేంద్రాలుగా కాకుండా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సామర్థ్యం, పరిశోధన ఆధారిత వృద్ధిపై దృష్టి సారించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. గురువారం లోక్‌భవన్‌లో వర్సిటీల వీసీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉపకులపతులు స్వయంగా తరగతులు బోధిస్తూ విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కోర్సుల రూపకల్పన, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి జాతీయ కార్యక్రమాలపై దృష్టిసారించాలని తెలిపారు.



ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ఉన్నత విద్య, పరిశోధనలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఆయా వర్సిటీల వీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

శుక్రవారం 24-4-2026

# వీసీలూ క్లాసులకెళ్లి పాఠాలు చెప్పాలి

- యూనివర్సిటీలు కేవలం డిగ్రీలు ఇచ్చే కేంద్రాలు కాకూడదు
- నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, పరిశోధనలే లక్ష్యంగా పనిచేయాలి
- ఉన్నత విద్య స్థూల నమోదు నిష్పత్తి 40 శాతం నమోదు కావడం గర్వకారణం
- వర్సిటీవీసీల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



హైదరబాద్, ఆంధ్రప్రభ : యూనివర్సిటీలు కేవలం పట్టాలను పంపిణీ చేసే కేంద్రాలుగా మిగిలిపోకూడదని, అవి నైపుణ్యాభివృద్ధికి, పరిశోదనలకు, విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచే వేదికలుగా రూపాంతరం చెందాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభిప్రాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి ఆధ్వర్యం లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్స్‌లర్లతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అవసరమైతే వీసీలు తరగతులకెళ్లి పాఠాలు బోధించాలని సూచించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్నప్రతిభను వెలికితీసి, వారిని గ్లోబల్ పోటీకిసిద్ధం చేయడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థ ఉండాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయం, ఉద్యాన వనం, సేంద్రీయ విత్తనాల వంటి రంగాలలో ప్రత్యేక పరిశోధ నా కేంద్రాలను ఏర్పాటు చేసి, వినూత్న ఆవిష్కరణలకు బాటలు వేయాలని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తన మేధస్సుతో ఏ విధంగా విద్యార్థులను ప్రభావితం చేశారో, నేటి వీసీలు కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకుని విద్యా నాయకత్వానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల నమోదు నిష్పత్తి సుమారు 40 శాతంగా ఉండటం అభినందనీ యమని ప్రశంసించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను రాష్ట్రంలోని విద్యా సంస్థలు సమర్థవంతంగా అమలు చేయాలని గవర్నర్ కోరారు. ప్రభుత్వం, విద్యాశాఖతో సమన్వయం చేసుకుం టూ నిధుల సమీకరణ చేపట్టాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను రూపొందించాలని సూచించారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంలో అకడమిక్ పునర్వ్యవస్థీకరణ, పారదర్శక పాలన, డిజిటల్ వేదికల విస్తరణ వంటి కీలక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న అన్ని వర్సిటీల వీసీలు తమ తమ విశ్వవిద్యాలయాల్లోని ప్రత్యేకతలు, సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారు. అనంతరం ఉన్నత విద్యామండలి రూపొందించిన ఫ్రమ్ విజన్ టూ ఇంపాక్ట్ టీజీసీహెచ్ఈఎస్ రీసెంట్ హైయ్యర్ ఎడ్యుకేషన్ రీఫామ్స్ అనే ప్రత్యేక నివేదికను విడుదల చేశారు. సమావేశంలో విద్యామండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కే మహమ్మద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ అన్ని యూనివర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ షురూ..

**తొలిరోజే 30వేలకు పైగా డౌన్‌లోడ్**

**నిమిషం లేటైనా పరీక్షకు అనుమతించం: కన్వీనర్ విజయకుమార్ రెడ్డి**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో యూజీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎప్‌సెట్ హాల్‌టికెట్లను అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకునే కార్యక్రమాన్ని అధికారులు గురువారం ప్రారంభించారు. తొలిరోజే అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ అభ్యర్థులు 30వేలకు పైగా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిసింది. అయితే, హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్న వెంటనే అభ్యర్థులు అందులోని వివరాలను సరిచూసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఎవరైనా అభ్యర్థులు తమ స్ట్రీమ్‌ను తప్పుగా నమోదు చేసుకున్నట్లు గుర్తిస్తే, శుక్రవారంలోగా రూ.5వేలు లేట్‌ఫీ చెల్లించి కొత్త దరఖాస్తు సమర్పించాలని స్పష్టం చేస్తున్నారు. ఒకసారి హాల్‌టికెట్ జారీ అయ్యాక పరీక్షాకేంద్రాన్ని గానీ, సెషన్ (ఉదయం/మధ్యాహ్నం)లో మార్పు గానీ, పరీక్ష తేదీని మార్చేందుకు గానీ కుదరదని అధికారులు వెల్లడించారు. కాగా, మే 9నుంచి 11వరకు జరగనున్న ఇంజనీరింగ్ స్ట్రీమ్ అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఈ నెల 27న మధ్యాహ్నం 3గంటల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

**నిమిషం నిబంధన..**



గతంలో మాదిరిగానే ఎప్‌సెట్ పరీక్షలకు నిమిషం లేటు నిబంధన వర్తిస్తుంది. ఉదయం సెషన్‌లో అభ్యర్థులను 7.30గంటల నుంచే పరీక్షా కేంద్రంలోనికి అనుమతిస్తాం. అలాగే, మధ్యాహ్నం సెషన్‌లో 1.30గంటల నుంచే పరీక్షాకేంద్రంలోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు బాల్‌పాయింట్ పెన్, ఏదేని ప్రభుత్వ గుర్తింపు (ఆధార్ లేదా ఓటరుకార్డు లేదా రేషన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు..) కార్డు తెచ్చుకోవాలి.

**- కన్వీనర్ విజయకుమార్ రెడ్డి**

## డీమ్డ్ వర్సిటీలకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి

» కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం

హైదరాబాద్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): డీమ్డ్ వర్సిటీలకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కానుంది. ఈ మేరకు యుజీసీ-2023 నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ విద్యాసంస్థలు కూడా డీమ్డ్ వర్సిటీలుగా మారేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అధికారికంగా ప్రకటించే వరకు ఆయా విద్యాసంస్థలు విద్యార్థుల ప్రవేశాలకు అనుమతి ఉండదు. మూడేళ్ల కాలవ్యవధికి అనుమతి పత్రం జారీ చేస్తారు. ఉపకులపతుల ఎంపికలోనూ మార్పులు చేశారు. ప్రభుత్వ నియంత్రణలో లేదా ప్రభుత్వం నుంచి 50శాతానికి పైగా నిధులు పొందుతున్న విద్యాసంస్థల్లో ఎంపిక కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ మార్పులతో డీమ్డ్ వర్సిటీల్లో పారదర్శకత, నాణ్యత పెరుగుతుందని కేంద్రం తెలిపింది. తాజా నిబంధనలతో డీమ్డ్ వర్సిటీలకు దరఖాస్తు చేసుకున్న కాలేజీ యాజమాన్యాల్లో నిరాశ నెలకొందని సమాచారం. తమకు డీమ్డ్ వర్సిటీ హోదా ఇవ్వాలంటూ రాష్ట్రం నుంచి 10 ఇంజనీరింగ్ కాలేజీలు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి. తమ అనుమతి లేకుండా డీమ్డ్ వర్సిటీలకు అనుమతులు ఎలా ఇస్తారంటూ ఇప్పటికే తెలంగాణతోపాటు పలు రాష్ట్రాలు కేంద్రానికి అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో తాజా సవరణలు చేసింది.

## వర్సిటీలు డిగ్రీలు ఇచ్చే సంస్థలుగా మారొద్దు

» ఉపాధి ఆధారిత విద్యాభివృద్ధికి సంకల్పించాలి

» వీసీల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



హైదరాబాద్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఉపాధి ఆధారిత విద్య, నైపుణ్యాభివృద్ధి, నూతన విద్యావిధానం అమలుకు ప్రాధాన్యం ఇవ్వాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా దిశానిర్దేశం చేశారు. కేవలం డిగ్రీలు ప్రదానం చేయడానికే పరిమితం కావొద్దని సూచించారు. వివిధ వర్సిటీల వీసీలు, ఉన్నత విద్యాశాఖ అధికారులతో గురువారం లోక్‌భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలోని పరిశ్రమలతో సమన్వయం చేసుకుంటూ పరిశోధన, ఆవిష్కరణలను.. ఆచరణాత్మక పరిష్కారాలను ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ వర్సిటీలు దేశంలోనే ఉత్తమంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రధాని మోదీ చేపట్టిన 'స్టార్టప్ ఇండియా', 'స్కిల్ ఇండియా', 'డిజిటల్ ఇండియా' వంటి కార్యక్రమాలు యువత సాధికారతకు దోహదం చేస్తున్నాయన్నారు. మన వర్సిటీలు కూడా విదేశీ వర్సిటీలకేమీ తీసిపోవని.. మన దేశ వర్సిటీల్లో చదువుకుని డాక్టర్లు, ఇంజనీర్లు అయిన వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వీసీలు విద్యార్థుల భవితను తీర్చిదిద్దే దార్శనిక నేతలు కావాలన్నారు. కాగా.. ఉన్నత విద్యలో గత ఏడాదిగా అమలు చేస్తున్న కొత్త కోర్సులు, సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన కార్యక్రమాలను గవర్నర్‌కు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ, కాకతీయ, మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన తదితర విశ్వవిద్యాలయాల వీసీలు పాల్గొన్నారు.

శుక్రవారం । 24 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# తెలుగు వర్సిటీలో పీహెచ్‌డీ ప్రవేశాలకు మౌఖిక పరీక్షలు

నాంపల్లి (హైదరాబాద్): సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని వివిధ కోర్సుల్లో పీహెచ్‌డీ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026వ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియలో భాగంగా ఈ మౌఖిక పరీక్షలు నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం నిర్ణయించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 30న హైదరాబాదు ప్రాంగణంలో సంగీతం, జానపద కళల కోర్సులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞాన పీఠం విద్యార్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నారు. తెలుగు సాహిత్య శాఖకు సంబంధించిన అభ్యర్థుల కోసం మే 1వ తేదీన మౌఖిక పరీక్షలు జరపనున్నట్లు తెలిపారు. మౌఖిక పరీక్షల ద్వారా అభ్యర్థుల పరిశోధన సామర్థ్యం, అంశంపై అవగాహన అకడమిక్ ప్రతిభను సమగ్రంగా అంచనా వేస్తామని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు.

FRIDAY 24 APRIL 2026 | THE HANS INDIA | HYDERABAD

# Governor calls for transforming universities into skill, research hubs

HANS NEWS SERVICE
HYDERABAD

## Vice-Chancellors' meet focuses on employability, innovation, and global standards



Telangana Council of Higher Education organised a Vice-Chancellors' meet with the Governor and Chancellor Shiv Pratap Shukla at Lok Bhavan in Hyderabad on Thursday

THE Telangana Council of Higher Education organised a Vice-Chancellors' meet with the Governor and Chancellor Shiv Pratap Shukla at Lok Bhavan on Thursday to deliberate on strengthening higher education through teaching leadership, skill development, and research innovation. In his keynote address, the Governor appreciated the contributions of Telangana universities in shaping generations of students. He noted that the state has achieved a Gross Enrolment Ratio of nearly 40 per cent, which is significantly higher than the national average. He emphasised that universities must evolve beyond being degree-awarding institutions to become centres of employability, skill-building, and research-driven growth. He urged Vice-Chancellors to engage in teaching actively, citing Sarvepalli Radhakrishnan as a model of academic excellence and leadership. The Governor stressed the importance of stronger coordination with the government and the Education Department on funding, curriculum development, and the implementation of national initiatives such as Skill India, Startup India, and Digital India. He also called for the establishment of specialised research centres in agriculture, horticulture, and organic seeds to enhance global competitiveness and reduce talent migration.

TGCHE Chairman V Balakista Reddy presented an overview of recent reforms, including multidisciplinary programmes, skill-based certifications, digital learning platforms, and international collaborations. He highlighted efforts to strengthen inclusivity, transparency, and governance, positioning Telangana as an emerging hub for higher education and research. Vice-Chancellors of state universities presented their achievements, challenges, and plans. The Agriculture University emphasised advanced technologies for farmers, while the Horticulture University outlined its vision for sectoral growth.

Discussions focused on improving academic quality, strengthening research ecosystems, and aligning institutional strategies with national and global priorities.

# CITY
DECCAN CHRONICLE | HYDERABAD | FRIDAY | 24 APRIL 2026

# Gov. tells VCs to take a direct role in teaching

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 23



Governor Shiv Pratap Shukla in discussion with vice-chancellors from various universities and heads of specialised institutions on Thursday. — BY ARRANGEMENT

Governor Shiv Pratap Shukla, the Chancellor of state universities, said Vice Chancellors must to step back into classrooms and take a more direct role in teaching. "Universities must go beyond being mere degree-awarding centres," the Governor said.

The Governor cited Dr Sarvepalli Radhakrishnan as an example of academic leadership rooted in the classroom. He called for stronger attention to skill development and research-led growth during a meeting with Vice Chancellors at Lok Bhavan. He pointed to Telangana's gross enrolment ratio of around 40 per cent, higher than the national average, was a sign of expanded access to higher education.

Discussions moved to coordination with the government on funding, curriculum and national programmes such as Skill India, Start-up India and Digital India. The need for specialised research centres in agriculture, horticulture and organic seeds also came up, alongside concerns over global competitiveness and talent migration.

TGCHE chairman Prof. V. Balakista Reddy spoke about recent initiatives, including multidisciplinary programmes, skill-based certifications and digital platforms for students. Vice Chancellors presented updates from their universities, and the Governor released a report on higher education reforms before the meeting concluded.

Those present included vice chancellors from the Osmania, Kakatiya, Telangana, Mahatma Gandhi, Palamuru and Satavahana universities, along with heads of specialised institutions including JNTU, JNAFAU, Dr B.R. Ambedkar Open University, agricultural, horticultural, veterinary and health universities. Vice chancellor (in-charge) of Veera Nari Chakali Ilamma Women's University and a representative from RGUKT Basar also attended the meeting.

THE TIMES OF INDIA, HYDERABAD
FRIDAY, APRIL 24, 2026

# Varsities must focus on skill devpt, says guv

Times News Network

**Hyderabad:** Universities must go beyond being mere degree-awarding centres



and focus on skill development, employability and research driven growth, said Telangana governor **Shiv Pratap Shukla** on Thursday.

Speaking at the vice-chancellors' (VCs) meet organised by the Telangana Council of Higher Education (TGCHE) at Lok Bhavan in the city, Shukla, who is also the chancellor of state universities, advised VCs to actively engage in teaching by taking classes.

"Reinforce academic leadership and quality just like Dr Sarvepalli Radhakrishnan, who exemplified excellence both as a scholar and as a teacher," he said.

The governor noted that Telangana has achieved a Gross Enrolment Ratio (GER) of around 40%, which he said is significantly higher than the national average. Stressing on strengthening research, he said that specialised research centres in agriculture, horticulture and organic seeds would be set up, while also addressing global competitiveness, talent migration and positioning Telangana and India as leaders in knowledge and higher education.

TGCHE chairman V Balakista Reddy outlined major initiatives, including the introduction of multidisciplinary and emerging programmes, strengthening of frameworks such as National Institutional Ranking Framework, promotion of skill-based certifications and expansion of digital platforms to improve student access. He also emphasised efforts towards inclusivity, transparency and governance.

During the meeting, the Agriculture University emphasised the use of advanced technologies to support farmers, while the Horticulture University outlined its vision for the development of the horticulture sector in the state. The governor also released the TGCHE report titled "From vision to impact: TGCHE's recent higher education reforms", highlighting recent initiatives in the sector.

Telangana Today
Friday
April 24, 2026
HYDERABAD

# Focus on skill development: Guv to V-Cs

CITY BUREAU
Hyderabad

Governor Shiv Pratap Shukla on Thursday urged Vice-Chancellors of universities to accord special emphasis to skill development of students and continuous academic improvement.

The Governor, who is also chancellor of the State universities, chaired a meeting with VCs and higher education department officials at Lok Bhavan here. During the meeting, Telangana Council of Higher Education (TGCHE) Chairman Prof V Balakista Reddy briefed the Governor on the reforms implemented in higher education over the past year, including introduction of new courses, promotion of research, and initiatives aimed at skill development.

Vice-Chancellors, in turn, outlined the innovative programmes being implemented in their respective universities, measures taken to ensure transparency in admissions, reforms undertaken, and the challenges being faced.

The Governor appreciated the efforts of universities such as Osmania University, Kakatiya University, and JNTU. He said universities should not remain institutions that merely confer degrees, but evolve into centres that enhance employability and offer education aligned with global standards. He stressed the need for appointing quality faculty, strengthening training, and ensuring continuous academic development.

The Governor also called for closer coordination with industry to promote research, innovation, and practical solutions.

Emphasising skill development and employment-oriented education, he urged universities to prioritise implementation of the National Education Policy and initiatives aimed at making youth self-reliant.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
24.04.2026
www.v6velugu.com

# వర్సిటీలు డిగ్రీలు ఇచ్చే కేంద్రాలు కావొద్దు

- స్టూడెంట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తగ్గట్లు తీర్చిదిద్దాలి
- వీసీలు కూడా పాఠాలు చెప్పి ఆదర్శంగా నిలవాలి
- వీసీల మీటింగ్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లా



**హైదరాబాద్, వెలుగు:** యూనివర్సిటీలు డిగ్రీలు ప్రదానం చేసే సంస్థలుగా మాత్రమే మిగిలిపోకూడదని, స్టూడెంట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే నైపుణ్య కేంద్రాలుగా మారాలని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. వైస్ చాన్సలర్లు అడ్మినిస్ట్రేటర్లుగానే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును మార్చే దార్శనిక నాయకులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వీసీలు కూడా పిల్లలకు పాఠాలు చెప్పాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో రాష్ట్రంలోని వర్సిటీల వీసీలు, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అధికారులతో గవర్నర్ సమావేశమయ్యారు. గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాల పెంపుదల, నిరంతర అభివృద్ధిపై వర్సిటీలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఫారిన్ యూనివర్సిటీలు మన కన్నా గొప్పవేమీ కావని స్పష్టం చేశారు. మన దేశంలోని యూనివర్సిటీల్లో చదివిన ఇంజినీర్లు, డాక్టర్లు తమ ట్యాలెంట్‌తో ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానాల్లో ఉంటూ దేశానికి గుర్తింపు తెస్తున్నారని గుర్తుచేశారు. యువతను స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దడానికి నూతన విద్యా విధానం అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

**పరిశ్రమలతో దోస్తీ.. ఆవిష్కరణలకు ఊతం**

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, జేఎన్‌టీయూ వంటి వర్సిటీల కృషిని గవర్నర్ అభినందించారు. దేశంలోని బెస్ట్ వర్సిటీ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ వర్సిటీలు టాప్‌లో నిలవాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యలో తీసుకొచ్చిన సంస్కరణలపై తెలంగాణ ఉన్నత విద్యా మండలి రూపొందించిన ఫ్రమ్ విజన్ టు ఇంపాక్ట్ పుస్తకాన్ని గవర్నర్ ఆవిష్కరించారు.

**సంస్కరణలను వివరించిన బాలకిష్టారెడ్డి**

అంతకుముందు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... గత ఏడాది కాలంలో అకాడమిక్ పునర్వ్యవస్థీకరణ, నైపుణ్యాభివృద్ధిలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టామని, అంతర్జాతీయ విద్యా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిశోర్, టీజీసీహెచ్ఈ వైస్ చైర్మన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ తో పాటు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ వర్సిటీలో

# హార్టికల్చర్ సీట్లు రద్దు చేయాలి

**పీజీ, పీహెచ్‌డీ విద్యార్థుల డిమాండ్**

**హైదరాబాద్, వెలుగు:** హార్టికల్చర్ వర్సిటీ ఉండగా అగ్రికల్చర్ వర్సిటీలో హార్టికల్చర్ సీట్లను కేటాయించడమేంటని పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు ప్రశ్నించారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిద్దిపేట జిల్లా ములుగులోని హార్టికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అగ్రికల్చర్ యూనివర్సిటీలో బీఎస్సీ హార్టికల్చర్‌కు 30 సీట్లు, ఎంఎస్సీకి 8 సీట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హార్టికల్చర్ కోర్సులు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న హార్టికల్చర్ వర్సిటీ ఉన్నప్పటికీ మళ్లీ అగ్రికల్చర్ వర్సిటీలోనూ ఇదే కోర్సులకు సీట్లు కేటాయించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ చర్యతో హార్టికల్చర్ వర్సిటీ ప్రాధాన్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# Vice-Chancellors' meet focuses on reforms in higher education sector

**The Hindu Bureau**
HYDERABAD

A Vice-Chancellors' meet was organised by the Telangana Council of Higher Education, chaired by the Governor and Chancellor, to discuss teaching leadership, skill development and research innovation in the State's higher education sector.

During the event, the Governor released a report titled, *From Vision to Impact: TGCHE's Recent Higher Education Reforms*, in the presence of Vice-Chancellors from universities across Telangana. He highlighted efforts in academic restructuring, institutional capacity building, skill development and international collaboration, with an emphasis on improving employability. Vice-Chancellors from across Telangana's universities made individual presentations, outlining their institutions' strengths, achievements, challenges, and future plans. TGCHE Chairman V. Balakista Reddy welcomed the participants and presented an overview of recent initiatives in the higher education sector.



TGCHE Chairman V. Balakista Reddy and others with Governor Shiv Pratap Shukla in Hyderabad on Thursday.

He said the Council has been implementing outcome-oriented programmes aimed at strengthening the academic ecosystem, with a focus on academic excellence, inclusivity and global competitiveness.

Mr. Balakista Reddy expressed appreciation to the Governor and all Vice-Chancellors for their participation and commitment in advancing higher education in Telangana.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD

FRIDAY 24.04.2026

# Guv urges state V-Cs to focus on skills, research

ENS @ Hyderabad

GOVERNOR Shiv Pratap Shukla on Thursday asked vice-chancellors to take a more active role in teaching and steer institutions towards skill development, employability and research, while highlighting the state's relatively high enrolment in higher education.

Addressing a meeting of vice-chancellors convened by the TGCHE, the governor said universities must go beyond being degree-awarding bodies and evolve into centres that drive innovation and economic growth. He noted that Telangana's Gross Enrolment Ratio (GER) in higher education is around 40%, higher than the national average, and attributed it to sustained efforts to expand access.

At the same time, he called for improving quality and relevance, and urged V-Cs to personally engage with students by taking classes. Shukla stressed the need for closer coordination with the government and the education department in areas such as funding, curriculum reforms and implementation of national initiatives 1. He also emphasised strengthening research ecosystems through specialised centres, particularly in agriculture, horticulture and organic seeds, while addressing challenges of global competitiveness and talent migration.

During the meeting, TGCHE chairman Prof V Balakista Reddy briefed the governor on reforms introduced over the past year, including new courses, promotion of research and initiatives aimed at skill development.

V-Cs of various state universities made presentations outlining achievements, challenges and future plans. Universities in the agriculture and horticulture sectors highlighted the use of advanced tech to support farmers and sectoral development. On the occasion, the governor released a report titled *From Vision to Impact: TGCHE's Recent Higher Education Reforms.*



Governor Shiv Pratap Shukla chairs a meeting with vice-chancellors of different state universities in Hyderabad on Thursday

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, గురువారం 23 ఏప్రిల్ 2026

## ఆరు పదుల వయస్సులో టీనేజర్లతో పోటీ

- ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకున్న 65 వృద్ధుడు

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): సహజంగా ఇంజినీరింగ్.. అగ్రికల్చర్.. ఫార్మసీ కోర్సుల్లో ఇంటర్ సెకండియర్ పూర్తిచేసిన వారే చేరుతారు. మొత్తంగా టీనేజర్లే అత్యధికంగా ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేస్తారు. కానీ ఆరు పదులు, ఐదు పదుల వయస్సులవారు సైతం టీనేజర్లతో పోటీపడబోతున్నారు. మనుమలు, మనుమరాండ్ల వయస్సువారితో పోటీపడేందుకు సై అంటున్నారు. 65 ఏండ్లు, 59 ఏండ్ల వయస్సులోనూ ఫార్మసీ, ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరుతామంటున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఎప్‌సెట్‌కు ఈ సారి కూడా వృద్ధులు దరఖాస్తుచేశారు. ఏకంగా 65 ఏండ్ల వయస్సు గల వ్యక్తి ఒకరు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీకి దరఖాస్తు చేశారు. ఎప్‌సెట్‌కు పోటీ పడుతున్న వారిలో ఇతనే పెద్ద వయస్కుడు. ఇంజినీరింగ్ విషయానికి వస్తే 1960, 1980 సంవత్సరాల్లో జన్మించిన వారు దరఖాస్తు చేసుకున్నారు. ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసేందుకు గరిష్ఠ వయోపరిమితి లేదు. 16 ఏండ్ల పైబడిన వారెవరైనా పోటీపడొచ్చు. దీంతో వయో వృద్ధులు సైతం దరఖాస్తు చేశారు.

## 'దోస్త్' ద్వారా ఇంటిగ్రేటెడ్ కోర్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కోర్సుల అడ్మిషన్లపై తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకున్నది. 2026-27 విద్యాసంవత్సరంలో ఈ కోర్సుల్లోని సీట్లను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) ద్వారా భర్తీచేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీగెట్) ద్వారా ఈ కోర్సుల సీట్లను భర్తీచేస్తుండగా, మొత్తం కోర్సులను దోస్త్‌కు బదలాయించింది. కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల్లో మొత్తం 370 సీట్లున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్!

హైదరాబాద్, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ): విద్యార్థులు చదువుతూనే సంపాదించడం, చదువు పూర్తయ్యాక ప్లేస్‌మెంట్స్ కల్పించడం లక్ష్యంగా విద్యా శాఖ ప్రణాళికాబద్ధంగా ముందుకెళుతున్నది. పాలిటెక్నిక్ విద్యార్థులు నెలకు రూ. 12 వేల నుంచి రూ.18 వేలు, డిగ్రీ విద్యార్థులు నెలకు రూ. 8వేల నుంచి రూ. 12 వేలు సంపాదించే అవకాశాన్ని కల్పించనున్నది. డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, పాలిటెక్నిక్ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ కల్పించనున్నారు. దీంట్లో భాగంగా ఈ నెల 11న వందకుపైగా కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షం[illegible]ంవోయూ కుదుర్చుకోనున్నారు. బుధవారం గచ్చిబౌలిలోని టీహబ్‌లో [illegible]స్ట్రీ- అకాడమియా అనుసంధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తయా[illegible]రైల్, మార్కెటింగ్, లాజిస్టిక్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, లైఫ్ సైన్సెస్, ఆర్టిఫి[షి]యల్ ఇంటెలిజెన్స్ వంటి ఎమర్జింగ్ రంగాల్లో ఒప్పందాలపై కీలక చర్చలు జరిగాయి.

# National seminar on business challenges begins at Vagdevi College

HANS NEWS SERVICE
WARANGAL

A two-day national seminar on "Emerging Challenges in the Contemporary Business World – Strategies for Success" commenced at Vagdevi Degree & PG (Autonomous) College in Naimnagar, Warangal, under the MBA Department on Wednesday. Academicians, students, and scholars participated in the programme.



Chief guest Prof. V. Balakrishna Reddy spoke on the challenges posed by artificial intelligence and the digital era, stressing the role of youth in shaping India's global future. K. Pratap Reddy, Vice-Chancellor of Kakatiya University, emphasised the importance of employability-oriented courses and the growing relevance of MBA education. Keynote speaker V. Barla presented case studies on modern business practices, while Seminar Director S. Mahender Kumar said over 60 research papers would be presented. College management, faculty, and students took part in the event.

# TGCHE TO ROUTE 5-YEAR INTEGRATED ADMISSIONS VIA DOST PLATFORM FROM 2026-27

HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) announced on Wednesday that admissions to five-year integrated undergraduate and postgraduate programmes will now be conducted through the Degree Online Services Telangana platform starting from the academic year 2026-27. This marks a significant change from the earlier system where admissions were handled through CPGET. The new process aims to avoid delays and ensure smoother admissions for aspiring students. A total of 370 seats are being offered across multiple universities and affiliated institutions in disciplines such as Biotechnology, Chemistry, Pharmaceutical Chemistry, Applied Economics, and Management. The participating institutions include Kakatiya University in Warangal, Palamuru University in Mahabubnagar, Telangana University in Nizamabad, and Mahatma Gandhi University in Nalgonda.

# ఎప్‌సెట్‌కు 3,01,194 దరఖాస్తులు

- ఇంజనీరింగ్‌కు 2.10లక్షలు.. అగ్రికల్చర్, ఫార్మసీకి 90 వేలకుపైగా
- గతేడాది కంటే తగ్గిన దరఖాస్తుల సంఖ్య
- నేటి నుంచి హాల్ టికెట్లు.. మే లో పరీక్షలు

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 22 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఉద్దేశించిన టీజీఎ ప్‌సెట్‌కు దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. మొత్తం 3,01,194 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో ఇంజనీరింగ్‌కు 2,10,308 మంది, అగ్రికల్చర్, ఫార్మసీకి 90,569 మంది, రెండింటికీ 317 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఎప్‌సెట్ కన్వీనర్ కె.విజయకుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు మే 4, 5 తేదీల్లో, ఇంజనీరింగ్ పరీక్షలు మే 9, 10, 11 తేదీల్లో జరగనున్నాయి. ఆయా తేదీల్లో పరీక్షలు ప్రతి రోజూ ఉదయం సెషన్‌లో 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌లో 3గంటల నుంచి సాయంత్రం 6వరకు జరుగుతాయి. ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటల నుంచి అగ్రికల్చర్, ఫార్మసీ అభ్యర్థులు, 27న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఇంజనీరింగ్ అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసిన వారిలో ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు 63,624 మంది, బీసీ కేటగిరీలో 1,40,603 మంది, ఎస్సీ కేటగిరీలో 45,837 మంది, ఎస్టీ కేటగిరీలో 27,272 మంది అభ్యర్థులు ఉన్నారు. మొత్తం అభ్యర్థుల్లో అబ్బాయిలు 1,59,704 మంది, అమ్మాయిలు 1,41,480 మంది ఉన్నారు. ఇంజనీరింగ్‌కు అబ్బాయిలు అధికంగా దరఖాస్తు చేయగా, అగ్రికల్చర్, ఫార్మసీకి అమ్మాయిలు ఎక్కువగా దరఖాస్తు చేసుకున్నారు. కంప్యూటర్ ఆధారితంగా పరీక్షలు నిర్వహిస్తున్నందున అభ్యర్థులు పరీక్ష ముగియగానే తమకు ఎన్ని మార్కులు వచ్చాయో స్క్రీన్‌పై కనిపించేలా ఈసారి వీలు కల్పించారు. గతేడాదితో పోల్చితే ఈసారి ఎప్‌సెట్‌కు దరఖాస్తులు తగ్గాయి. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల వరకు ఏపీ అభ్యర్థులకు కూడా తెలంగాణలోని వివిధ కాలేజీల్లో ప్రవేశాలు లభించేవి. గత రెండేళ్లుగా ప్రవేశాలకు ప్రభుత్వం నో చెప్పడంతో ఈ ఏడాది ఏపీ నుంచి ఒక్కరూ దరఖాస్తు చేయలేదని తెలుస్తోంది. కాగా ఐటీ పరిశ్రమలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్లుగా ఇంజనీరింగ్‌కు దరఖాస్తుల సంఖ్య తగ్గుతున్నట్టు తెలుస్తోంది. అగ్రికల్చర్, ఫార్మసీకి ఈసారి దరఖాస్తులు పెరిగాయి. ఇక ఎప్‌సెట్ నిర్వహణకు మొత్తం 16 టెస్ట్ జోన్లను ఏర్పాటు చేసిన జేఎన్‌టీయూ అధికారులు.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల కోసం 106, ఇంజనీరింగ్ కోసం 115 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని 4 టెస్ట్ జోన్లలో అగ్రికల్చర్‌కు 55, ఇంజనీరింగ్‌కు 60 పరీక్షా కేంద్రాలను కేటాయించారు. ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జోన్‌లో 7 నుంచి 13 వరకు పరీక్షా కేంద్రాలున్నాయి. ఆదిలాబాద్ జోన్‌లో 1, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, కొత్తగూడెం, సత్తుపల్లి, నల్గొండ జోన్లలో 2చొప్పున, సిద్దిపేటలో 3, నిజామాబాద్‌లో 4 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థుల్లో అత్యధికంగా హైదరాబాద్ నుంచి ఉన్నారు. అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్‌కు రవాణా సదుపాయాలు ఉండడం, కోచింగ్ తీసుకుంటున్న వారు సులభంగా పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు వెసులుబాటు ఉన్నందున ఎక్కువ మంది అభ్యర్థులు హైదరాబాద్‌లోని పరీక్ష కేంద్రాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

**ఆరేళ్లలో ఎప్‌సెట్ దరఖాస్తులు ఇలా**

| సంవత్సరం | ఇంజనీరింగ్ | అగ్రికల్చర్, ఫార్మసీ |
|---|---|---|
| 2021 | 164963 | 86641 |
| 2022 | 172238 | 94476 |
| 2023 | 205351 | 115332 |
| 2024 | 254750 | 100432 |
| 2025 | 220329 | 86765 |
| 2026 | 210308 | 90569 |

# వచ్చేది సంస్కరణల విద్యా నామ సంవత్సరం!

- కొత్తగా కోర్సులు.. పథకాలు..
- పేద విద్యార్థులే కేంద్ర బిందువుగా సౌకర్యాలు
- త్వరలో తెలంగాణ విద్యావిధానం..

రాష్ట్రంలో విద్యార్థుల పురోభివృద్ధే లక్ష్యంగా.. ప్రీప్రైమరీ నుంచి పీజీ వరకు.. వచ్చే విద్యాసంవత్సరం(2026-27)లో వినూత్న సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. త్వరలో తెలంగాణ విద్యావిధానాన్ని ఖరారు చేయనుంది. ఫలితంగా జూన్-జులై నుంచి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో ఎన్నో మార్పులు, చేర్పులు జరగనున్నాయి. పాఠశాల, ఇంటర్, కళాశాల, సాంకేతిక విద్యాశాఖలతోపాటు రాష్ట్ర ఉన్నత విద్యామండలి గతంలో ఎన్నడూలేనంతగా సంస్కరణల అమలుకు పోటీపడుతున్నాయి. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉండటం.. పలుమార్లు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు చేపట్టాలని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచిస్తుండటంతో అధికారులు సైతం ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్న ఆశాభావంతో సర్కారు ఉంది. రాష్ట్ర విద్యార్థులకు ఇది నవ శకమని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాల కిష్టారెడ్డి వ్యాఖ్యానించారు.



## సౌకర్యాలెన్నెన్నో..

పాఠశాల విద్యార్థులకు అల్పాహారం(బ్రేక్‌ఫాస్ట్), పాలు అందిస్తామని.. 3వేల ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీని అందుబాటులోకి తీసుకొస్తామని బడ్జెట్‌లోనే ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా విద్యార్థులకు బూట్లు, సాక్సులు, టైలు ఇచ్చేందుకు పచ్చజెండా ఊపింది. జూన్ నాటికి 9 వేల పాఠశాలలకు అంతర్జాల సౌకర్యం కల్పించనున్నారు.

- 'క్యూర్' పరిధిలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించేలా త్వరలోనే 28 చోట్ల శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలో 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం ప్రకటించిన కొద్దిరోజుల్లోనే గజ్వేల్ నియోజకవర్గంలో ఒకదానికి సీఎం శంకుస్థాపన చేశారు.

## 'ఎక్సలెన్స్'గా పాలిటెక్నిక్..

పాలిటెక్నిక్ సిలబస్‌ను రెండేళ్లకే ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పు చేస్తున్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న సెమీ కండక్టర్స్, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ లాంటి పది కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా ఉన్నతీకరించేందుకు ప్రభుత్వం టీసీఎస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

## ఉన్నత విద్యలో..

డిగ్రీలో సిలబస్‌ను సమగ్రంగా మార్చేందుకు కసరత్తు దాదాపు పూర్తయింది. 20కిపైగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నారు. డిగ్రీ విద్యలోనూ ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయనున్నారు. పనిచేస్తూ విద్యనేర్చుకునే అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏఈడీపీ)లు పెద్దఎత్తున అందుబాటులోకి తెస్తున్నారు.

- యూజీ, పీజీ విద్యలో జాతీయ నూతన విద్యావిధానం ప్రకారం ఎగ్జిట్-ఎంట్రీ విధానం అమలు కానుంది. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు త్వరలో ఏఐపై శిక్షణ ఇవ్వడమేకాకుండా.. అన్ని కోర్సులకు ఏఐని అనుసంధానం చేయడంపై ప్రభుత్వస్థాయిలో సమాలోచనలు జరుగుతున్నాయి.

## నెలాఖరు నాటికి..

తెలంగాణ విద్యావిధానం-2026 రూపకల్పనకు ప్రభుత్వ సలహాదారు కేశవరావు ఛైర్మన్‌గా గత సెప్టెంబరులో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ నెలాఖరుకు విద్యావిధానాన్ని ఖరారు చేయనున్నారు. దీంతో మరిన్ని సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్‌బోర్డు విలీనం, ఇంటర్ విద్యను పాఠశాల విద్య కిందకు తీసుకురావడం లాంటివి ఇప్పటికే ఖరారయ్యాయి.

## 12 ఏళ్ల తర్వాత..

ఇంటర్మీడియట్ సైన్స్ సిలబస్‌ను 12 ఏళ్ల తర్వాత మార్చనున్నారు. 20-30 శాతం సిలబస్ భారం తగ్గనుంది. ఎకౌంటెన్సీ ప్రధాన సబ్జెక్టుగా ఎకనామిక్స్, కామర్స్‌తో 'ఏఈసీ' అనే కొత్తకోర్సు అందుబాటులోకి రానుంది. ఫస్టియర్ విద్యార్థులకూ ప్రాక్టికల్స్ అమలవుతాయి. ఇక అల్పాహారం, మధ్యాహ్నభోజనం కూడా అందనున్నాయి.



- ఈనాడు, హైదరాబాద్

ఈనాడు

గురువారం ఏప్రిల్ 23, 2026

# నేటి నుంచి ఎప్‌సెట్ అగ్రికల్చర్ హాల్‌టికెట్లు

## 27 నుంచి ఇంజినీరింగ్ విభాగానికి..

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో మే 4, 5 తేదీల్లో జరగనున్న ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం హాల్‌టికెట్లు గురువారం ఉదయం 11 గంటల నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు మే 9, 10, 11 తేదీల్లో జరగనుండగా.. వాటి హాల్‌టికెట్లను ఈ నెల 27 మధ్యాహ్నం నుంచి అందుబాటులో ఉంచనున్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో దరఖాస్తుల సంఖ్య, పరీక్షా కేంద్రాలు, ఇతర వివరాలను ఎప్‌సెట్ కన్వీనర్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అగ్రికల్చర్ విభాగానికి 106, ఇంజినీరింగ్‌కు 115 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగానికి ఈ నెల 22 వరకు 2,10,308 మంది, అగ్రికల్చర్ విభాగానికి 90,569 మంది దరఖాస్తు చేశారు. రెండు విభాగాల్లోనూ రాసేవారు 317 మంది ఉన్నారు. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మూడు గ్రూపులుగా దరఖాస్తులను స్వీకరించారు. గ్రూపు-2 నుంచి రెండు విభాగాలకు దరఖాస్తులు అధికంగా వచ్చాయి.

# పాలిటెక్నిక్, డిప్లొమా విద్యార్థులందరికీ అప్రెంటిస్‌షిప్‌లు

## మే 11న సీఎం సమక్షంలో ఎంఓయూ: శ్రీదేవసేన

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య బలమైన అనుసంధానాన్ని పటిష్ఠం చేసే దిశగా కళాశాల, సాంకేతిక విద్యాశాఖ ముందడుగు వేసింది. విద్యార్థులకు చదువుతోపాటు నేరుగా ఉపాధి లభించేలా నైపుణ్య ఆధారిత విద్యను అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడానికి గచ్చిబౌలి టీ హబ్‌లో బుధవారం ఇండస్ట్రీ-అకాడెమియా కనెక్ట్ సమావేశం నిర్వహించారు. కోర్సుల్లో భాగంగానే విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించేందుకు ఆయా పరిశ్రమలు అంగీకరించాయి. ఈ సందర్భంగా కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన విద్యా వ్యవస్థను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా పాఠ్యప్రణాళికను రూపొందిస్తున్నామని చెప్పారు. సమావేశంలో మాన్యుఫ్యాక్చరింగ్, రిటైల్ మార్కెటింగ్, లాజిస్టిక్స్, బ్యాంకింగ్-ఫైనాన్స్, లైఫ్‌సైన్సెస్, ఏఐ తదితర రంగాల్లో విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య ఒప్పందాలపై చర్చలు జరిగాయి. ఆయా పరిశ్రమలు, కంపెనీల ప్రతినిధులతో మే 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకునే కార్యక్రమం ఉంటుందన్నారు.

వెలుగు
గురువారం | హైదరాబాద్
23.04.2026
www.v6velugu.com

# ఇలా కోర్సు పూర్తికాగానే అలా కొలువు

- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా సిలబస్ మార్పు
- మే 11న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో భారీ ఒప్పందాలు
- టీ-హబ్‌లో 'ఇండస్ట్రీ- అకాడెమియా' మీటింగ్‌లో కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, వెలుగు:** ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకు కోర్సు పూర్తికాగానే ఉద్యోగం వచ్చేలా నైపుణ్యాధారిత విద్యను అందించడమే సర్కారు లక్ష్యమని కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. బుధవారం మాదాపూర్‌లోని టీహబ్‌లో నిర్వహించిన 'పరిశ్రమలు, అకాడమిక్ అనుసంధానం' పై నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డిప్లొమా నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతీ విద్యార్థిని గ్లోబల్ మార్కెట్‌కు అవసరమైన మానవ వనరుగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి దార్శనిక దృక్పథంతో ఉన్నారని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులకు కోర్సులో భాగంగానే నేరుగా పరిశ్రమల్లో అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇందుకోసం సిలబస్ రీడిజైన్ చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతో చదువు పూర్తి కాగానే మెరుగైన ప్లేస్‌మెంట్స్ దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మే 11న నిర్వహించే విద్యా వారోత్సవాల సందర్భంగా సీఎం సమక్షంలో ప్రముఖ పారిశ్రామిక సంస్థలతో చారిత్రాత్మక ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు స్పష్టం చేశారు.



**ఇండస్ట్రీ నిపుణులే ప్రొఫెసర్లు..**

కేవలం థియరీ కాకుండా ప్రాక్టికల్ నైపుణ్యాల కోసం పరిశ్రమల విషయ నిపుణులను 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్'గా కాలేజీలకు ఆహ్వానించనున్నట్లు శ్రీదేవసేన తెలిపారు. వారు విద్యార్థులకు నేరుగా క్లాసులు, సదస్సులు నిర్వహిస్తారన్నారు. లెక్చరర్లకూ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామన్నారు. సమావేశంలో ఏఐ, మాన్యుఫ్యాక్చరింగ్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, లాజిస్టిక్స్ వంటి ఎమర్జింగ్ రంగాల్లో భాగస్వామ్యాలపై కీలక చర్చలు జరిపారు. ఇండస్ట్రీస్ జేడీ మధుకర్ బాబు, అప్రెంటిస్‌షిప్ బోర్డు డైరెక్టర్ పాండే, నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట రమణ, ఐజీబీసీ ప్రతినిధి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎప్‌సెట్ హాల్ టికెట్ల డౌన్‌లోడ్

- మే 4 నుంచి పరీక్షలు ప్రారంభం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఎప్‌సెట్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3,01,194 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఎప్‌సెట్ కన్వీనర్ కె. విజయ కుమార్ రెడ్డి తెలిపారు. మే 4వ తేదీ నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్షలు ప్రారంభం కానున్నట్లు ఆయన చెప్పారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ విద్యార్థులు తమ హాల్ టికెట్లను గురువారం ఉదయం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్ విద్యార్థులు ఏప్రిల్ 27 నుంచి వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చని వెల్లడించారు. కాగా, ఈసారి ఇంజినీరింగ్ కోసం 2,10,308 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోసం 90,569 మంది, రెండు స్ట్రీమ్‌లకు కలిపి 317 మంది అప్లై చేసుకున్నారు. ఎప్‌సెట్ కోసం మొత్తం16 టెస్ట్ జోన్లలో 115 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో నాలుగు జోన్లలో కలిపి 59 కేంద్రాలు ఉండగా, వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి పట్టణాల్లోనూ ఏర్పాట్లు చేశారు.

# ఇక దోస్త్ ద్వారానే ఇంటిగ్రేటెడ్ కోర్సులు

- డిగ్రీతో పాటే పీజీ ఐదేండ్ల కోర్సులకు అడ్మిషన్లు
- అడ్మిషన్ల ఆలస్యాన్ని తగ్గించేందుకు టీజీసీహెచ్ఈ నిర్ణయం

**హైదరాబాద్, వెలుగు:** కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీగెట్) ద్వారా జరుగుతున్న ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల అడ్మిషన్లు ఇకపై 'డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ' (దోస్త్) ద్వారా నిర్వహించనున్నారు. వచ్చే విద్యాసంవత్సరం 2026-27 నుంచి ఇది అమలు చేయాలని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం తీసుకున్నది. అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ తెలిపారు.

**ఒకే దరఖాస్తుతో డిగ్రీ, పీజీ..**

ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా పీజీ పట్టా పుచ్చుకునేలా రూపొందించిన ఈ ఇంటిగ్రేటెడ్ కోర్సులకు క్రేజ్ పెరుగుతోంది. ఐదేండ్ల పాటు సాగే ఈ విద్యా ప్రయాణంలో యూజీతో పాటు పీజీ డిగ్రీని కూడా ఒకేసారి పూర్తి చేయవచ్చు. గతంలో పీజీ ఎంట్రన్స్ ద్వారా ఈ సీట్లను భర్తీ చేయడం వల్ల అడ్మిషన్లు ఆలస్యమవుతున్నాయని విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వచ్చేవి. దీనిని దృష్టిలో ఉంచుకుని, కౌన్సిల్ అధికారులతో పాటు వివిధ వర్సిటీల వైస్ చాన్స్‌లర్లు సమావేశమై ఇకపై దోస్త్ పోర్టల్ ద్వారానే అడ్మిషన్లు నిర్వహించాలని నిర్ణయించారు.

**మొత్తం 370 సీట్లు..**

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ వర్సిటీల క్యాంపస్‌లు, అనుబంధ కాలేజీల్లో మొత్తం 370 సీట్లు ఉన్నాయి. ఎంఎస్సీ బయో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎంఏ అప్లైడ్ ఎకనామిక్స్, ఎంబీఏ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

బుధవారం ఏప్రిల్ 22, 2026

ఈనాడు

# రెండోస్థానం 'లా'గేసింది..!

- తొలిసారిగా ఐసెట్‌ను మించి లాసెట్‌కు దరఖాస్తులు
- ఇప్పటికే చేసిన వారు 63,213 మంది

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్, ఐసెట్, ఎడ్‌సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు ఒకవైపు దరఖాస్తుల సంఖ్య తగ్గుతుండగా.. మరోవైపు లాసెట్‌కు వెల్లువెత్తుతున్నాయి. గత ఐదేళ్లుగా లాసెట్‌కు దరఖాస్తు చేసేవారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం రూ.వెయ్యి ఆలస్య రుసుంతో దరఖాస్తు గడువు ఈ నెల 30 వరకు ఉండగా.. 21వ తేదీ వరకు 63,213 దరఖాస్తులు వచ్చాయి. గడువు ముగిసే నాటికి 70 వేల మార్కును దాటవచ్చని లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి చెప్పారు.

## మూడోస్థానానికి ఐసెట్

ఇప్పటివరకు ఎప్‌సెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్) తర్వాత అత్యధిక మంది పోటీపడుతున్నది ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ఐసెట్‌కే. ఆ తర్వాత ఎడ్‌సెట్‌కు వచ్చేవి. తొలిసారిగా ఐసెట్ దరఖాస్తుల సంఖ్యను లాసెట్ అధిగమించింది. మొదటిస్థానంలో ఉన్న ఎప్‌సెట్‌కు ఏటా దాదాపు 3 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటున్నారు. ఐసెట్‌కు గత ఏడాది 71,746 మంది పోటీపడగా.. ఈసారి ఇప్పటివరకు 54,176 మందే చేసుకున్నారని పరీక్ష కన్వీనర్ ఆచార్య అలువాల రవి తెలిపారు. మొత్తంగా గతేడాది కంటే 10 వేల వరకు తగ్గవచ్చని, డిగ్రీలో చేరే వారి సంఖ్య తగ్గుతుండటమే దీనికి కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక ఎడ్‌సెట్‌కు గత ఏడాది 38,754 దరఖాస్తులు అందగా.. ఈసారి ఇప్పటివరకు 31,581 మంది దరఖాస్తు చేశారు.

## ఎందుకు ఆసక్తి?

నిత్యజీవితంలో న్యాయ పరిజ్ఞానం అవసరమే కాదు తప్పనిసరనే భావన చాలామందిలో ఏర్పడుతోందని, దానికితోడు వయసు పరిమితి లేకపోవడం, ఏ డిగ్రీ ఉన్నా చదివేందుకు అర్హత ఉండటంతో లా చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి అభిప్రాయపడ్డారు. 60 ఏళ్లు పైబడిన వారూ ఎల్ఎల్‌బీ కోర్సుల్లో చేరుతున్నారని తెలిపారు. గృహిణులు కూడా ఈ కోర్సుపై ఆసక్తి కనబరుస్తున్నారని లాసెట్ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. ఇంజినీర్లు, వైద్యులు సైతం లా కోర్సులో చేరుతుండటం విశేషం.

**2022 నుంచి లాసెట్‌కు దరఖాస్తులు ఇలా..**

| సంవత్సరం | దరఖాస్తుల సంఖ్య |
|---|---|
| 2022 | 35,538 |
| 2023 | 43,692 |
| 2024 | 50,684 |
| 2025 | 57,715 |
| 2026 | 63,213 |

(ఈ నెల 21 వరకు)

**గత రెండేళ్లలో లాసెట్‌లో అర్హత సాధించిన ప్రొఫెషనల్ కోర్సుల అభ్యర్థులు**

| విద్యార్హత | 2024 | 2025 |
|---|---|---|
| ఎంబీబీఎస్ | 68 | 79 |
| బీటెక్ | 4485 | 5182 |
| బీడీఎస్ | 38 | 42 |
| బీపీటీ | 21 | 29 |
| బీఫార్మసీ | 346 | 384 |
| ఫార్మా డి | 30 | 38 |

## జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ యూజీ, పీజీ విద్యార్థులకు వన్‌టైం ఛాన్స్

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ అనుబంధ, గుర్తింపు పొందిన కళాశాలల్లో చదివి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు ఉన్న వారికి వన్‌టైం ఛాన్స్(స్పెషల్ సప్లిమెంటరీ) అవకాశాన్ని కల్పిస్తూ వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి.కృష్ణమోహన్‌రావు నోటిఫికేషన్ విడుదల చేశారు. అన్ని రకాల ఛాన్స్‌లు పూర్తయిన యూజీ, పీజీ అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశమన్నారు. ఇటువంటివారు 10వేల మంది వరకు ఉన్నట్లు వివరించారు. జూన్, జులై నెలల్లో ఈ పరీక్ష ఉంటుందని షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు వర్సిటీ పరీక్షల విభాగం వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం పరీక్షల విభాగంలోని 80081 03825 నంబరులో సంప్రదించవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మల్లారెడ్డి వర్సిటీలో మొట్టమొదటి డిజిటల్ ఏఐ ఏజెన్సీ క్యాంపస్

మేడ్చల్, ఏప్రిల్ 21(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ యూనివర్సిటీలో దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ ఏఐ ఏజెన్సీ క్యాంపస్‌ను గూగుల్‌తో కలిసి ప్రారంభించనున్నారు. జూన్‌లో ప్రారంభించనున్న ఆసియాలోనే అతిపెద్దదైన ఏఐ-ఏజెన్సీ క్యాంపస్‌కు ప్రధాని నరేంద్రమోదీని ఆహ్వానించినట్టు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. మల్లారెడ్డి గ్రూప్ ఆఫ్ యూనివర్సిటీ(ఎంఆర్‌జీయూ) తెలంగాణలో అతిపెద్ద విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. అన్ని విద్యా రంగాలతో కూడిన మూడు విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, వైద్య, దంత, ఫార్మసీ, నర్సింగ్ అనుబంధ ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్యం, వ్యవసాయం వంటివి ఉన్నాయని తెలిపారు. ఎంఆర్‌జీయూ జెమినీ ఎంటర్‌ప్రైజెస్‌ను తన పాఠ్య ప్రణాళికలో అనుసంధానించడం ద్వారా దేశపు మొట్టమొదటి ఏఐ-నేటివ్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందుతుందని, ఇది డిజిటల్ హెల్త్, ఫిన్‌టెక్, డీప్‌టెక్, అగ్రిటెక్, స్పేస్‌టెక్, ఇతర రంగాల్లో భవిష్యత్‌లో ఆరితేరిన నైపుణ్యాలు అందిస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రులకు డిగ్రీలతో కాకుండా సంక్లిష్టమైన ఏఐ వ్యవస్థలను నిర్వహించడానికి అవసరమైన నైపుణ్యం, సాంకేతికత అందిస్తుందని తెలిపారు.

# రేపు ఎప్‌సెట్ హాల్‌టికెట్ల విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 21 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ (ఏపీ) విభాగం హాల్‌టికెట్లు గురువారం, ఇంజినీరింగ్ హాల్‌టికెట్లు ఈ నెల 27న విడుదలవుతాయి. ఆయా తేదీల్లో హాల్‌టికెట్లను జేఎన్టీయూ అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరుచనున్నారు. మే 4 నుంచి ఎప్‌సెట్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఇంజినీరింగ్‌కు 150, అగ్రికల్చర్, ఫార్మసీకి 110 చొప్పున సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.

# గిరిజన వర్సిటీలో మూడు కొత్త కోర్సులు

ములుగురూరల్, ఏప్రిల్ 21: ములుగులోని సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో మరో మూడు కొత్త కోర్సులకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ అనుమతులు జారీచేసింది. 2024 విద్యా సంవత్సరంలో గిరిజన విశ్వవిద్యాలయం ప్రారంభమైంది. ప్రస్తుతం ఇందులో నాలుగేండ్ల పాటు కొనసాగే బీఏ ఇంగ్లిష్, బీఏ ఎకనామిక్స్ కోర్సులు రెండేండ్లనుంచి కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది నుంచి నాలుగేండ్ల బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బీఎస్సీ కంప్యూటర్స్ సైన్స్ అండ్ డాటా అనలిస్ట్ కోర్సులతోపాటు బీఎస్సీ మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.



# అనుమతుల్లేని 'నెక్స్ట్ వేవ్' సంస్థపై చర్యలు తీసుకోవాలి

- నాన్-దోస్త్ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో అక్రమ అడ్మిషన్లను అరికట్టాలి : ఉన్నత విద్యా మండలి చైర్మెన్‌కు ఎస్ఎఫ్ఐ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా విద్యార్థులను మోసం చేస్తున్న 'నెక్స్ట్ వేవ్' సంస్థపై తక్షణమే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా నాయకులు ఆంజనేయులు. ప్రవీణ్ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి.బాలకిష్టారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించింది.

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులే లక్ష్యంగా నెక్స్ట్ వేవ్ సంస్థ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతుల్లేని ఇటువంటి సంస్థల ప్రకటనలను నమ్మి విద్యార్థులు, తల్లిదండ్రులు మోసపోవద్దని వారు కోరారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల కాలేదనే సాకుతో ప్రయివేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను ఆపడం అన్యాయమనీ, దీనిపై ఉన్నత విద్యామండలి కఠినమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

నాన్-దోస్త్ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో అక్రమ అడ్మిషన్లను అరికట్టాలనీ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో విచ్చలవిడిగా పెంచిన ఫీజులను నియంత్రించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కోచింగ్ సెంటర్లు, ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచి, విద్యార్థులను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీఇందూ కళాశాలలో ఫీజు రీయంబర్స్‌మెంట్స్ రాకపోవడంతో, యాజమాన్యం బెదిరింపులతో విద్యార్థి ఆత్మహత్య చేసుకొని చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులు విడుదల చేసి ,సర్టిఫికేట్స్ ఇవ్వని ప్రయివేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఆమె మళ్లీ చదువుతోంది

- దూరవిద్యలో పెరుగుతున్న గృహిణుల ప్రవేశాలు
- నాలుగేళ్లలో పదిరెట్లు

ఈనాడు, హైదరాబాద్ : చదువుకోవాలన్న పట్టుదల, ఉపాధి పొందాలన్న లక్ష్యంతో గృహిణులు దూరవిద్య విధానంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరుతుండటంతో వారి సంఖ్య నాలుగేళ్లలో పదిరెట్లు పెరిగింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో 2022లో 465 మంది గృహిణులు మాత్రమే చదువుకుంటుండగా... 2025లో ఆ సంఖ్య 5,156కు చేరింది. డిగ్రీ పూర్తిచేసిన గృహిణుల్లో 30 శాతం మంది సొంతంగా వ్యాపారాలు చేసుకుంటున్నారని విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు.. కుటుంబ సమస్యల కారణంగా ఇంటర్మీడియట్ వరకు చదివి ఆపేసిన వారు.

పెళ్లై...బాధ్యతలు గాడిలో పడిన తర్వాత మళ్లీ చదువు పట్ల ఆసక్తి చూపుతున్నారు. తమ ఆశయాలను నెరవేర్చుకునేందుకు దూరవిద్య కోర్సుల్లో చేరుతున్నారు. దీంతో రెండు,మూడేళ్ల నుంచి వర్సిటీలో ప్రవేశాలు అనూహ్యంగా పెరుగుతున్నాయి.

## సైన్స్ కోర్సులకు ప్రాధాన్యం పెరగడంతో..

గతంలో పదోన్నతుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు.. మంచి ఉద్యోగం కోసం చిన్నచిన్న ప్రైవేటు సంస్థల్లో పని చేసేవారు మాత్రమే దూరవిద్యలో చదువుకునేవారు. కాలక్రమంలో సైన్స్ కోర్సులకు ప్రాధాన్యం పెరగడంతో వివిధ పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న వారు కూడా దూరవిద్య విధానంలో డిగ్రీ కోర్సుల్లో చేరడం ప్రారంభించారు. వీరికి అదనంగా జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఇంటర్‌తో చదువు ఆపేసిన విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ కోర్సుల్లో చేరతామంటూ వస్తుండడంతో అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఆర్ట్స్, సైన్స్‌లతో పాటు నైపుణ్య శిక్షణ కోర్సులనూ ప్రవేశపెట్టారు. దీంతో వీటిల్లో చేరేవారు కూడా పెరుగుతున్నారు.

### ఆరుగురు ఖైదీలకు బంగారు పతకాలు

జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కూడా మళ్లీ చదువుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. డిగ్రీ, పీజీ పూర్తిచేస్తే.. విడుదలయ్యాక కొత్త జీవితాన్ని ప్రారంభించవచ్చన్న ఆశతో దూరవిద్యలో చేరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు కారాగారాల్లోని 250 మందికిపైగా ఖైదీలు దూరవిద్య ద్వారా చదువుకుంటున్నారు. గతేడాది జరిగిన వర్సిటీ స్నాతకోత్సవంలో ఆరుగురు ఖైదీలు బంగారు పతకాలు సాధించారు.



### దూరవిద్యలో ప్రవేశాలు పొందిన గృహిణులు.. మహిళలు..

| వృత్తి | 2022 | 2023 | 2024 | 2025 |
|---|---|---|---|---|
| గృహిణులు | 465 | 649 | 265 | 5,156 |
| విద్యార్థినులు | 0 | 0 | 6 | 2,822 |
| ఉపాధ్యాయులు | 2,121 | 2,297 | 2,067 | 1,773 |
| ప్రైవేటు టీచర్లు | 0 | 0 | 73 | 423 |
| వ్యాపారులు | 104 | 153 | 198 | 191 |

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శనివారం 18 ఏప్రిల్ 2026



బాలకిష్టారెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీధర్‌బాబు. తదితరులు

## బాలకిష్టారెడ్డి పుస్తకావిష్కరణ

హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ) : ఉన్నత విద్యామండలి చైర్మన్ వీ బాలకిష్టారెడ్డి రచించిన కంపెండమ్ ఆన్ సివిల్ ఏవియేషన్ రెగ్యులేషన్స్ ఇన్ ఇండియా పుస్తకాన్ని మంత్రి డీ శ్రీధర్‌బాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఎరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 74వ వార్షిక సాధారణ సమావేశంలో పుస్తకాన్ని ఆవిష్కరించి ఆయన్ను అభినందించారు.

శనివారం 18-4-2026

ఆంధ్రప్రభ



# డిఫెన్స్ రంగానికి నిపుణులు అవసరం

**• మంత్రి శ్రీధర్ బాబు • సివిల్ ఏవియేషన్ పుస్తకం ఆవిష్కరణ**

హైదరాబాద్,ఆంధ్రప్రభ: దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏవియేషన్, డిఫెన్స్ రంగాలకు నిపుణుల అవసరం ఎంతో ఉందని, ఆ దిశగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 74వ వార్షిక సమావేశంలో భాగంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి రచించిన కంపెండియమ్ ఆన్ సివిల్ ఏవియేషన్ రెగ్యులేషన్స్ ఇన్ ఇండియా పుస్తకాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి రచించిన ఈ పుస్తకం ఏవియేషన్ రంగంలోని నిబంధనలపై స్పష్టతనిస్తూ, ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని అభినందించారు. అనంతరం ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా ఎయిరోస్పేస్, డిఫెన్స్ న్యాయ రంగాల్లో తనకున్న అనుభవాన్ని, పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న స్పేస్ యాక్టివిటీస్ బిల్-2017 రూపకల్పనలో తన పాత్రను వివరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి పలు వినూత్న కోర్సులను ప్రవేశపెట్టినట్లు ప్రొఫెసర్ తెలిపారు. డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్, ఏవియేషన్ మేనేజ్మెంట్, స్పేస్ టెక్నాలజీ అండ్ స్పేస్ గవర్నెన్స్ వంటి అంశాల్లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు బాలకిష్టారెడ్డి వెల్లడించారు.

# Book released on civil aviation

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 17

On the sidelines of the 74th annual general body meeting of the Aeronautical Society of India, a book on civil aviation regulations in India, authored by Prof V. Balakista Reddy, was released on Friday.

The book, 'Compendium on Civil Aviation Regulations in India', was released by IT and industries minister D. Sridhar Babu. Prof. Reddy said the book brought together academic and policy perspectives on the aviation sector, covering areas such as air law, regulatory frameworks, airport development and environmental concerns.

Speaking at the event, the minister said such works help strengthen understanding of emerging sectors. He noted that aviation and space are becoming important for economic growth and policy planning.

The book examines a range of issues including airport privatisation, public-private partnerships, airline financial stress and land acquisition challenges. It also looks at international frameworks and the role of organisations such as the International Civil Aviation Organization, along with comparisons from neighbouring countries.

Prof. Reddy said the aim was to present a detailed view of the sector. "The book looks at how regulation, policy and industry practices come together in civil aviation, and the challenges involved in managing this balance," he said. He also spoke about the need to strengthen education and research in aerospace and defence-related fields. "These are areas that require more focus in India, both in terms of policy and academic programmes," he said.

The event was attended by members of the aviation and aerospace community, including experts and professionals from the sector.

**SECTOR GROWTH**

**At the 74th** annual meeting, minister D. Sridhar Babu released Prof. V. Balakista Reddy's 'Compendium on Civil Aviation Regulations in India,' which highlights India's evolving aviation governance.

**The book** unites academic and policy perspectives on air law, airport development, environmental concerns, and international frameworks such as ICAO, offering comparative insights from neighbouring nations.



**The minister** emphasised that such scholarship deepens understanding of emerging sectors—aviation and space—as drivers of economic growth, innovation, and strategic policy planning for India's future.



ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
18.04.2026
www.v6velugu.com



ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు, బాలకిష్టారెడ్డి తదితరులు

# ఏరోస్పేస్ వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ

## ప్రస్తుత సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో ఎకో సిస్టం: శ్రీధర్‌బాబు

- ఆర్ అండ్ డీ, అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్, సర్టిఫికేషన్ అండ్ కాంప్లియెన్స్‌పై ప్రత్యేక దృష్టి
- 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సులో మంత్రి వ్యాఖ్యలు

**హైదరాబాద్, వెలుగు:** భవిష్యత్తు ఏరోస్పేస్ రంగ అవసరాలకు తగ్గట్టుగా తెలంగాణను దేశానికి ఒక వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తున్నామని ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఆర్ అండ్ డీ, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్ అండ్ కాంప్లియెన్స్.. ఈ మూడింటిని అనుసంధానించగలిగే దేశాలు, రాష్ట్రాలే రాబోయే రోజుల్లో ఏరోస్పేస్ లో గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతాయన్నారు. ఈ రంగంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో ఎకో సిస్టంను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'చేంజింగ్ సినారియో ఇన్ ఏరోస్పేస్ : ఆర్ అండ్ డీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ సర్టిఫికేషన్' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఏరోస్పేస్ అంటే కేవలం యంత్రాల తయారీ మాత్రమే కాదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది ఒక దేశ వ్యూహాత్మక శక్తికి, ఆత్మవిశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఒకప్పుడు అమెరికా, రష్యా, ఐరోపా దేశాలే ఆధిపత్యం చెలాయించేవని, ఇప్పుడు వాటికి దీటుగా గ్లోబల్ సప్లై చైన్‌లో మన దేశం కూడా కీలక పాత్ర పోషిస్తున్నదని చెప్పారు. యునెస్కో లెక్కల ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో సైంటిస్టులు, ఇంజినీర్లు మన దేశంలోనే ఉన్నారన్నారు. అయితే, ల్యాబుల్లో జరిగే పరిశోధనల్లో 30 శాతం కూడా కమర్షియల్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు నోచుకోవడం లేదని మెకిన్సే నివేదిక చెబుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిశోధనల్ని ఉత్పత్తులుగా మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

### 42 వేల విమానాలు కావాలె

రాబోయే 20 ఏండ్లలో ప్రపంచవ్యాప్తంగా 42వేల కొత్త విమానాల అవసరం ఉంటుందని బోయింగ్, ఎయిర్ బస్ సంస్థలు అంచనా వేశాయని శ్రీధర్ బాబు చెప్పారు. ఈ డిమాండ్‌ను హైదరాబాద్ అందిపుచ్చుకునేలా ఇప్పటికే ఇక్కడున్న ప్రిసిషన్ ఇంజినీరింగ్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ నెట్‌వర్క్, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఇప్పటికీ మనం ఏరోస్పేస్ టెస్టింగ్, సర్టిఫికేషన్ కోసం విదేశాలపైనే ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. ఫలితంగా ఖర్చు పెరగడమే కాకుండా.. ఉత్పత్తుల గ్రౌండింగ్‌కు 18 నెలల నుంచి 24 నెలల వరకు అదనపు సమయం పడుతున్నదన్నారు. ప్రపంచ స్థాయి సర్టిఫికేషన్ ఎకో సిస్టంను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని, ఆ దిశగా కేంద్రం చొరవ చూపాల్సిన అవసరముందని తెలిపారు. డ్రోన్లు, రీయూజబుల్ రాకెట్లు, ఏఐ ఏవియానిక్స్, త్రీడీ ప్రింటింగ్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్ తదితర అంశాలు రాబోయే రోజుల్లో ఏరోస్పేస్ భవిష్యత్తును శాసిస్తాయని పేర్కొన్నారు. అందుకు తగ్గట్టుగా ఇప్పటినుంచే తెలంగాణను సిద్ధం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న 1,500కు పైగా ఎంఎస్ఎంఈలు ప్రపంచ స్థాయి ఏరోస్పేస్ దిగ్గజ సంస్థలకు విడిభాగాలను సరఫరా చేస్తూ 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయన్నారు. అనంతరం ఏరోస్పేస్ రంగంలో విశేష కృషి చేసిన పలువురు శాస్త్రవేత్తలు, ప్రముఖులను ఆయన ఘనంగా సత్కరించారు.

ఆంధ్రజ్యోతి

# 'ఏరోస్పేస్' హబ్‌గా తెలంగాణ.. !

- పరిశోధన, తయారీ రంగాలపై ప్రత్యేక దృష్టి
- సవాళ్లను ఎదుర్కొనేలా 'ఎకో సిస్టం' అభివృద్ధి
- రాబోయే 20ఏళ్లలో 42వేల విమానాల అవసరం
- 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే 'ఏరోస్పేస్' వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ రంగం ఎదుర్కొబోయే సవాళ్లు, మార్పులను తట్టుకునేలా రాష్ట్రంలో అత్యాధునిక 'ఎకో సిస్టం' అభివృద్ధి చేసున్నట్లు పేర్కొన్నారు. పరిశోధన, తయారీ, సర్టిఫికేషన్ ప్రక్రియలను ఏకీకృతం చేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఏరోస్పేస్ లీడర్‌గా ఎదుగవచ్చని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా' నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ఏరోస్పేస్' అంటే కేవలం యంత్రాల తయారీ మాత్రమే కాదని, ఒక దేశ వ్యూహాత్మక శక్తికి, ఆత్మవిశ్వాసానికి నిదర్శన మని కొనియాడారు. గతంలో అమెరికా, రష్యా వంటి దేశాలకే పరిమితమైన ఈ రంగంలో.. నేడు భారత్ కూడా కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇంజనీర్లలో అత్యధికులు భారతీయులేనని గుర్తుచేశారు. పరిశోధనశాలల్లో జరిగే ప్రయోగాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వాణిజ్య ఉత్పత్తులుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ప్రస్తుత ల్యాబ్ పరిశోధనల్లో 30 శాతం కూడా తయారీ రంగానికి చేరుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 42,000 కొత్త విమానాల అవసరం ఉంటుందని బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలు అంచనా వేశాయని, ఈ డిమాండ్‌ను అందిపుచ్చుకునేలా హైదరాబాద్‌లోని వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో డ్రోన్లు, పునర్వినియోగ రాకెట్లు, ఏవియానిక్స్, 3డీ ప్రింటింగ్ వంటి అంశాలే ఏరోస్పేస్ భవిష్యత్తును శాసిస్తాయని అన్నారు. ఈ మార్పును అందిపుచ్చుకునేందుకు పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, ఆవిష్కరణ కర్తలు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

SATURDAY 18 APRIL 2026 | THE HANS INDIA | HYDERABAD

# Sridhar Babu releases Prof Balakista Reddy's book

HYDERABAD: THE Aeronautical Society of India convened its 74th annual general body meeting today, bringing together distinguished dignitaries and experts from the aviation and aerospace sectors. D Sridhar Babu, Minister for Information Technology, Electronics & Communications, Industries & Commerce, and Legislative Affairs, was the chief guest.

On the occasion, the book titled 'Compendium on Civil Aviation Regulations in India', authored by Prof V Balakista Reddy, was formally released by the Minister. Prof Reddy was commended for his significant academic contribution to the domain of air and space law. The Minister noted that such scholarly works are essential in strengthening the knowledge base and policy framework of emerging and strategic sectors.

While addressing the gathering, Prof. Reddy highlighted his significant contributions to aerospace and defence law over the last three decades. He also elaborated on his role in preparing the Space Activities Bill, 2017, which is presently pending before Parliament. Emphasising the growing importance of these domains, he underscored the need for strengthening Aerospace and Defence education and Research in India.

He further highlighted the introduction of new UG and PG programmes by TGCHE, such as BA and MA (defence & security studies), BBA (aviation management), space technology and space governance.

He said that in an era marked by rapid technological advancements and evolving global and environmental challenges, the aviation and space sectors have emerged as critical drivers of connectivity, innovation, and economic growth.



సివిల్ ఏవియేషన్ రెగ్యులేషన్ ఇన్ ఇండియా పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు. చిత్రంలో యు.రాజాబాబు, డా.జి.సతీశ్‌రెడ్డి, డా.వి.కె.సారస్వత్, ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, డా.కలైసెల్వి, ఎస్.సోమనాథ్, డా.ఎస్.శివసుబ్రహ్మణ్యం

# ఏరోస్పేస్ రంగానికి వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ: మంత్రి శ్రీధర్‌బాబు

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ ఏరోస్పేస్ రంగ అవసరాలకు అనుగుణంగా తెలంగాణను దేశానికి ఒక వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా(ఏఈఎస్ఐ) హైదరాబాద్ బ్రాంచి ఆధ్వర్యంలో 'ఏరోస్పేస్ రంగంలో మారుతున్న పరిస్థితులు: పరిశోధనాభివృద్ధి, తయారీ, ధ్రువీకరణ' అంశంపై ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'ప్రస్తుతం ఏరోస్పేస్ రంగంలో పరిశోధన, తయారీ, ధ్రువీకరణ(సర్టిఫికేషన్) అనే మూడు అంశాల సమన్వయం ద్వారా భారత్ ప్రపంచస్థాయి శక్తిగా ఎదుగుతోంది. ప్రపంచస్థాయి సర్టిఫికేషన్ వ్యవస్థ అభివృద్ధికి హైదరాబాద్ అనుకూలంగా ఉంది. రాబోయే 20 ఏళ్లలో 43 వేల కొత్త ఎయిర్‌క్రాఫ్ట్‌లు అవసరమని బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలు అంచనా వేశాయి. ఈ డిమాండును హైదరాబాద్ అందిపుచ్చుకునేలా ఇంజినీరింగ్, రక్షణ, ఉత్పత్తి సంస్థల నెట్‌వర్క్, ఎంఎస్ఎంఈల వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు ముందుకు రావాలి' అని మంత్రి పిలుపునిచ్చారు. నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సిలికాన్ ఫొటోనిక్స్ యుగం నడుస్తోందని, ఆ దిశగా హైదరాబాద్ ఎదగాలని పేర్కొన్నారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్లలో ఒకటని, అయితే విమానాల తయారీలో ఇంకా వెనకబడే ఉన్నామని ఇస్రో మాజీ ఛైర్మన్, ఏఈఎస్ఐ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ ఎస్.సోమ్‌నాథ్ అన్నారు. సమావేశంలో సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కలైసెల్వి, ఏఈఎస్ఐ ఛైర్మన్ డాక్టర్ జి.సతీశ్‌రెడ్డి, ఏఈఎస్ఐ హైదరాబాద్ బ్రాంచి ఛైర్మన్ యు.రాజాబాబు, సదస్సు నిర్వాహక కమిటీ ఛైర్మన్ శివసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఈఎస్ఐ అత్యుత్తమ మహిళా శాస్త్రవేత్త అవార్డును డాక్టర్ కలైసెల్వికి, నేషనల్ ఏరోనాటిక్ ప్రైజ్ అవార్డును డీఆర్‌డీవో-చెస్ డైరెక్టర్ డాక్టర్ జగన్నాథ్‌నాయక్‌కు ప్రదానం చేశారు. భారత వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్‌కు ఔట్‌స్టాండింగ్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డాక్టర్ బాలకిష్టారెడ్డి రాసిన 'సివిల్ ఏవియేషన్ రెగ్యులేషన్ ఇన్ ఇండియా' పుస్తకాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు.


# 23న వీసీలతో గవర్నర్ సమావేశం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని 16 విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో గవర్నర్ శివప్రతాప్ శుక్లా లోక్‌భవన్‌లో ఈ నెల 23న సమావేశం నిర్వహించనున్నారు. ఒక్క బాసర ఆర్‌జీయూకేటీకి తప్ప మిగిలిన వర్సిటీలకు గవర్నరే ఛాన్సలర్ అయినందున.. రాష్ట్రంలో ఉన్నత విద్య పరిస్థితి, ఆయా వర్సిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకొని దిశానిర్దేశం చేయనున్నారు.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
18.04.2026
www.v6velugu.com

# శాతవాహన వర్సిటీ ఈసీలో అనర్హులకు చోటు

- సీనియర్ ప్రొఫెసర్ స్థానంలో అసోసియేట్ ప్రొఫెసర్ నియామకం
- ప్రొఫెసర్లు ఉన్నా అసోసియేట్‌కు ఇవ్వడంపై విమర్శలు
- ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీకి దక్కని ప్రాతినిధ్యం




యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా మహ్మద్ జాఫర్ జరి

**కరీంనగర్, వెలుగు :** శాతవాహన యూనివర్సిటీ మరో వివాదంలో చిక్కుకుంది. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కొందరు అర్హత లేని వారిని నియమించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అర్హత ఉన్న వారిని ఉద్దేశపూర్వకంగానే పక్కన బెట్టారన్న చర్చ జరుగుతోంది. యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సీనియర్ ప్రొఫెసర్ స్థానంలో ఉర్దూ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ జాఫర్ జరికి చోటు కల్పించడం వివాదాస్పదంగా మారింది. వాస్తవానికి యూనివర్సిటీ పరిధిలో ప్రొఫెసర్ హోదాలో ప్రస్తుతం ఎకనామిక్స్ ప్రొఫెసర్ వరప్రసాద్, సోషియాలజీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత ఉన్నప్పటికీ.. వారిని కాదని అసోసియేట్ ప్రొఫెసర్ పేరును పంపించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతను ఇప్పటికే సోషల్ సైన్సెస్ డీన్, ప్రిన్సిపాల్ వంటి పదవుల నుంచి తొలగించడంపై దుమారం రేగుతుండగా.. తాజాగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోనూ స్థానం కల్పించకపోవడం చర్చనీయాంశంగా మారింది. శాతవాహన యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లోనూ మహ్మద్ జాఫర్ అసోసియేట్ ప్రొఫెసర్ అనే ఉంది. మహ్మద్ జాఫర్ సీనియర్ ప్రొఫెసర్ కేటగిరీ కానప్పటికీ.. ఆయనను సీనియర్ ప్రొఫెసర్‌గా చూపిస్తూ ఉన్నత విద్యా శాఖకు వైస్ ఛాన్స్‌లరే ప్రతిపాదనలు పంపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఎస్ఆర్ఆర్ కాలేజీకి దక్కని ప్రాతినిధ్యం**

ఉత్తర తెలంగాణలోనే పేరెన్నికగన్న ఎస్ఆర్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీకి శాతవాహన యూనివర్సిటీ పరిధిలోనే పెద్ద కాలేజీగా పేరుంది. ఈ కాలేజీ ప్రస్తుతం హాస్టల్ సదుపాయంతో అటామనస్ హోదా కలిగి ఉంది. ఈ కాలేజీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లనుగానీ, ప్రిన్సిపాల్‌ను గానీ ప్రతీసారి ఈసీలోకి తీసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈసారి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ఈ కాలేజీ ప్రొఫెసర్లకు చోటు దక్కకపోవడం చర్చనీయాంశంగా మారింది. అలాగే రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల కాలేజీల నుంచి సైతం ఈసీలో ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఎమినెంట్ పర్సన్స్ కేటగిరీలో.. డిగ్రీ కాలేజీ మూసేసిన మాజీ కరస్పాండెంట్‌ను నియమించడం వివాదాస్పదంగా మారింది.

# జేఎన్‌టీయూలో నూతన పాలకమండలి

**● కొత్తగా 9 మంది కార్యవర్గ సభ్యుల నియామకం**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నూతన పాలకమండలిలో 9 మందిని కొత్తగా సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్యవర్గ మండలిలో కొత్త సభ్యులుగా సీనియర్ ప్రొఫెసర్ డా.జి. కృష్ణ మోహనరావు (మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్), యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.జి.నరసింహ, డా.మహమ్మద్ యూసుఫ్ అలీ, డా.ఎం.అజిత, డా.రాఘవలను నియమించారు. నిష్ణాతులైన వ్యక్తుల విభాగంలో వివిధ రంగాల నలుగురు ప్రముఖులను మండలి సభ్యులుగా నామినేట్ చేసింది.

వారిలో యూజీసీ మాజీ అదనపు కార్యదర్శి డా.ప్రకాష్, ఎస్ఆర్ఎం ఢిల్లీ మాజీ వీసీ డా.వేణుగోపాల్‌రెడ్డి, ఖమ్మం ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.కాటేపల్లి నవీన్‌బాబు, జేఎన్‌టీయూ వనపర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస మూర్తి ఉన్నారు.

# 5 వర్సిటీలకు 40 మంది ఈసీ సభ్యులు

హైదరాబాద్, ఏప్రిల్ 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఐదు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు కార్యనిర్వాహక మండలి (ఈసీ) సభ్యులను ప్రభుత్వం నియమించింది. వీరిలో వర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులున్నారు. .

నవతెలంగాణ
శుక్రవారం 17 ఏప్రిల్ 2026

# 5 యూనివర్సిటీలకు ఈసీల నియామకం

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాలయాలకు కార్యనిర్వాహక మండలి(ఈసీ) సభ్యులను నియమిస్తూ విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా, జేఎన్టీయూ, శాతవాహన, తెలంగాణ యూనివర్సిటీలతోపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలకు ఈసీలను నియమించారు. ఉస్మానియా యూనివర్సిటీ క్లాస్-2 మెంబర్స్‌గా ఈసీలోకి ప్రొఫెసర్ పి.ఉమారాణి, ప్రొఫెసర్ ఎం.విజ్ఞులత, డాక్టర్ తుమ్మలూరి శ్రీలక్ష్మి, బి.సుజాత నాయక్, డాక్టర్ జె.శారద, డాక్టర్ బాజావరం మధుసూదన్ రెడ్డి, నల్ల యాదయ్య, సురం రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డిలను నియమించారు. జేఎన్టీయూ క్లాస్-2 ఈసీ సభ్యులుగా డాక్టర్ ప్రకాష్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు, శ్రీనివాసమూర్తిలను నియమించారు. అదే విధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ,శాతవాహన యూనివర్సిటీ,తెలంగాణ యూనివర్సిటీ క్లాస్-2 ఈసీ సభ్యులను నియమించారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 17, ఏప్రిల్ 2026

# ఐదు వర్సిటీలకు కొత్త ఈసీలు

## ఉస్మానియా, జెఎన్‌టియు, ఎస్‌యు, టియు, ఓపెన్ వర్సిటీలకు ఈసీల నియామకం

### పెండింగ్‌లో నాలుగు వర్సిటీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాల యాలకు కార్యానిర్వాహక మండలి(ఈసీ) సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడున్నర సంవత్స రాల తరువాత యూనివర్సిటీలకు ఈసీలను నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా, జేఎన్‌టియు, శాతవాహన, తెలంగాణ యూనివర్సిటీలతోపాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెనన యూనివర్సి టీలకు ఈసీలను నియమిస్తూ విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. కాకతీయ యూనివర్సిటీకి ఇప్పటికే ఈసీని నియమించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని జేఎన్ఎఫ్ఏయు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, మహాత్మాగాంధీ యూనివర్సిటీలకు ఈసీలను నియమించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గురువారం జారీ చేసిన జీవోల్లో ఈసీ సభ్యులుగా నియమితులైన వారి పదవికాలం ఎప్పటి వరకు ఉంటుందనేది చెప్పలేదు. వాస్తవంగా ఈసీ పదవి కాలం సాధారణంగా మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుంది. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం జీవోలో వెల్లడించ లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సుమారు రెండున్నర సంవత్సరాల తరువాత యూని వర్సిటీలకు ఈసీలను నియమించింది. రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వైస్‌ఛాన్స్ లర్(వీసీ)లను నియమించి ఏడాది గడిచిన తరువాత ఇపుడు ఈసీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఉస్మానియా యూనివర్సిటీ క్లాస్-2 మెంబర్స్‌గా ఈసీలోకి ప్రొఫెసర్ పి.ఉషారాణి, ప్రొఫెసర్ ఎం.విజ్జులత, డాక్టర్ తుమ్మలూరి శ్రీలక్ష్మి, శ్రీ బి.సుజాత నాయక్, డాక్టర్ జె.నీరజ, డాక్టర్ బాణాపురం మధుసూదన్ రెడ్డి, నర్రి యాదయ్య, సురం రవీందర్‌రెడ్డి, ప్రొఫెసర్ జి.గోపాల్ రెడ్డిలను నియమించారు. జేఎన్‌టియు క్లాస్-2 ఈసీ సభ్యులుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలం దించిన ప్రముఖులైన నలుగురు సభ్యులుగా డాక్టర్ ప్రకాష్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు, శ్రీనివాస మూర్తిలను నియ మించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీ క్లాస్-2 ఈసీ సభ్యులుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులైన నలు గురు సభ్యులుగా సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి నిత్యానందరావు, టీ సాట్ సీఈవో బీ వేణుగోపాల్ రెడ్డి, బీ వెంకటేశ్వరరావు, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజా రావులను నియమిం చారు. శాతవాహన యూనివర్సిటీ క్లాస్-2 ఈసీ సభ్యులుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులైన నలుగురు సభ్యులుగా వంగాల మురళీ మోహన్, కవిత ఆలేటి, ఊట్కూరి రవీందర్ రెడ్డి, శ్రీపురం ఈశ్వర్‌లను నియమిం చారు. తెలంగాణ యూని వర్సిటీ క్లాస్-2 ఈసీ సభ్యులుగా వివిధ రంగా ల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులైన నలుగురు సభ్యులుగా చెరుకూరి రజనీకాంత్, అల్లే లావణ్య, మహ్మద్ ఖుజీ, డాక్టర్ ఎస్ జయంత్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎడ్‌సెట్-2026 దరఖాస్తు గడువు 22 వరకు పొడిగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 16,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో చేరడానికి నిర్వహించే ఎడ్ సెట్-2026కి సంబంధించిన దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. దరఖాస్తు గడువు ఈ నెల 15 వరకు ఉండగా అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు గడువును అపరాధ రుసుం లేకుండా ఈ నెల 22 వరకు పొడిగిస్తున్నట్లు ఎడ్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ టి వెంకట్రామ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్ సెట్-2026 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనున్న సంగతి తెలి సిందే. ఫిబ్రవరి 20న నోటిఫి కేషన్‌ను జారీ చేయగా ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖా స్తులను స్వీకరించడం ప్రారం భించారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణకు తుది గడువుగా ప్రకటించారు. అపరాధ రుసుం రూ. 250తో ఈ నెల 22 వరకు తుది గడువుగా ఉండగా... అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు అపరాధ రుసుం లేకుండా ఈ నెల 22 వరకు పొడిగిం చినట్లు కన్వీనర్ తెలిపారు.

# 5 వర్సిటీలకు పాలకమండళ్ల నియామకం




ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి పాలక మండళ్ల (ఈసీ)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. జేఎన్‌టీయూహెచ్, ఓయూ, తెలంగాణ, శాతవాహనతోపాటు అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి ఈసీ సభ్యులను నియమిస్తూ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం వేర్వేరుగా జీఓలు జారీ చేశారు. గత రెండు సంవత్సరాలుగా పూర్తి ఈసీలు లేవు. ఏడాదిన్నర కాలంగా పలుమార్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి పేర్లను తెప్పించుకున్నా... కమిటీల నియామకంలో జాప్యం జరిగింది. తాజాగా ఐదు వర్సిటీలకు సభ్యుల జాబితాకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. అంబేడ్కర్ వర్సిటీకి నలుగురు సభ్యులు, మిగిలిన నాలుగు విశ్వవిద్యాలయాలకు తొమ్మిది మంది చొప్పున సభ్యులను నియమించారు. వారిని క్లాస్-2గా భావిస్తారు. అందులో వర్సిటీలోని ప్రిన్సిపల్, సీనియర్ ఆచార్యుడు, అనుబంధ కళాశాలల నుంచి ఒక ప్రిన్సిపల్, విద్యావేత్తలు, పరిశ్రమలు, ఇతర వివిధ రంగాల ప్రముఖులు ఉంటారు. వారికి అదనంగా క్లాస్-1 కింద విద్య, ఆర్థిక శాఖల కార్యదర్శులు, సాంకేతిక/ కళాశాల విద్యాశాఖ కమిషనర్‌తో పాటు ఇక ఉపకులపతి, రెక్టార్, రిజిస్ట్రార్ ఉంటారు.

## మరో 4 యూనివర్సిటీలకు త్వరలో..

వర్సిటీల్లో విధానపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం ఈసీలదే. రాష్ట్రంలోని వర్సిటీల ఈసీల గడువు 2023 ఆగస్టులో ముగియగా.. వాటి పదవీ కాలాన్ని ఆరు నెలలు పెంచారు. అది కూడా 2024 ఫిబ్రవరితో ముగిసింది. అప్పటి నుంచి పాలకమండళ్లు లేవు. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ పరిధిలో 13 విశ్వవిద్యాలయాలుండగా.. ఒక్క కాకతీయ వర్సిటీకి మాత్రమే ప్రస్తుతం పూర్తిస్థాయి పాలకమండలి ఉంది. ఇప్పుడు ఐదు వర్సిటీలకు నియామకం పూర్తయింది. మహాత్మాగాంధీ (నల్గొండ), పాలమూరు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు, ఆర్కిటెక్చర్ (జేఎన్ఏఎఫ్ఏయూ) విశ్వవిద్యాలయాలకు కూడా త్వరలోనే ఈసీలను నియమిస్తారని సమాచారం. కొత్తగా ఏర్పాటైన మహిళా వర్సిటీ, కొత్తగూడెంలోని ఎర్త్ సైన్సెస్ వర్సిటీలకు రెగ్యులర్ వైస్ ఛాన్సలర్లను నియమించిన తర్వాతే కమిటీలను నియమిస్తారు. బాసరలోని ఆర్‌జీయూకేటీకి చట్ట సవరణ చేసే వరకు ఈసీని నియమించే అవకాశం లేదని చెబుతున్నారు.

## హైదరాబాద్‌లోని వర్సిటీల ఈసీ సభ్యులు వీరే...

◆ **జేఎన్‌టీయూహెచ్:** జి.కృష్ణమోహన్‌రావు (సీనియర్ ప్రొఫెసర్ కేటగిరీ, ప్రస్తుతం పరీక్షల విభాగం డైరెక్టర్), జి.నరసింహ (వర్సిటీ జగిత్యాల కళాశాల ప్రిన్సిపల్), డాక్టర్ మహమ్మద్ యూసఫ్ అలీ (అర్జున్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్), ఎం.అజిత (సుల్తాన్‌పూర్ ఫార్మసీ కళాశాల ఆచార్యురాలు), డాక్టర్ రాఘవ (సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాల). ప్రముఖుల కేటగిరీలో డాక్టర్ ప్రకాశ్ (యూజీసీ విశ్రాంత అదనపు కార్యదర్శి), డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి (భారత్ ఇంజినీరింగ్ కళాశాల), డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు (ఖమ్మంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్), శ్రీనివాస మూర్తి (సహాయ ఆచార్యుడు, జేఎన్‌టీయూ వనపర్తి).

◆ **ఉస్మానియా విశ్వవిద్యాలయం:** పి.ఉషశ్రీ (సీనియర్ ప్రొఫెసర్ కేటగిరీ, మెకానికల్ ఇంజినీరింగ్, ఓయూ), ఎం.విజులత (ప్రిన్సిపల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, ఓయూ), డాక్టర్ తూములూరి శ్రీలక్ష్మి (ప్రిన్సిపల్, గోల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), బి.సుజాత నాయక్ (సహాయ ఆచార్యురాలు, ఓయూ ఇంజినీరింగ్ కళాశాల), డాక్టర్ జవ్వాజి నీరజ (ప్రభుత్వ సిటీ కళాశాల, తెలుగు విభాగం). ప్రముఖుల విభాగంలో డాక్టర్ బానాపురం మధుసూదన్‌రెడ్డి (విద్యావేత్త, అడ్వకేట్, రామాయంపేట), నర్రి యాదయ్య (జేఎన్‌టీయూ మాజీ రిజిస్ట్రార్, టీజీపీఎస్సీ మాజీ సభ్యుడు), సూరం రవీందర్‌రెడ్డి, ఆచార్య జి.గోపాల్‌రెడ్డి (ఢిల్లీ వర్సిటీ).

◆ **అంబేడ్కర్ వర్సిటీ:** ప్రముఖుల విభాగంలో ఆచార్య వి.నిత్యానందరావు (వీసీ, తెలుగు వర్సిటీ); బి.వేణుగోపాల్‌రెడ్డి (టీ శాట్ ఛైర్మన్); డాక్టర్ రాజారావు (ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్); బి.వెంకటేశ్వర్‌రావు

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై హైకోర్టుకు మరిన్ని కళాశాలలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తమకు గత నాలుగేళ్లుగా బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పించాలని కోరుతూ 20 వరకు ఇంజినీరింగ్, మరో 30 వరకు ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కళాశాలలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కొద్దిరోజుల క్రితం 14 కళాశాలలు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. ప్రభుత్వం బోధనా రుసుములను ఇవ్వకుంటే వచ్చే విద్యా సంవత్సరం(2026-27)లో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పలు కళాశాలలు అదే బాటపట్టాయి. దాంతో గతంలో 14 కళాశాలలకు ఇచ్చిన ఆదేశాలే వీటికీ వర్తిస్తాయని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అదే సమయంలో ఈ నెల 30లోపు ఈ సమస్యపై కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

# ఎప్‌సెట్ అగ్రికల్చర్‌కు పెరిగిన దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి ఈసారి దరఖాస్తులు పెరిగాయి. గత ఏడాది దాదాపు 87 వేల మంది దరఖాస్తు చేయగా.. ఈసారి రూ.2,500 ఆలస్య రుసుం ప్రారంభమైన తొలి రోజు గురువారం నాటికి 90,279 మంది దరఖాస్తు చేసినట్లు కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
17.04.2026
www.v6velugu.com

# వర్సిటీలకు పాలక మండళ్లు ఖరారు

## ఓయూ, అంబేద్కర్, శాతవాహన, తెలంగాణ, జేఎన్‌టీయూకు ఈసీ సభ్యుల నియామకం

- మూడేండ్ల తర్వాత పూర్తి స్థాయి కమిటీల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యా శాఖ

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఐదు యూనివర్సిటీలకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సభ్యులను సర్కారు నియమించింది. గత మూడేండ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను భర్తీచేస్తూ ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓయూ, జేఎన్టీయూహెచ్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, శాతవాహన, తెలంగాణ వర్సిటీలకు పాలక మండళ్లను ఖరారు చేస్తూ వేర్వేరుగా జీఓలు రిలీజ్ చేశారు. దీంతో ఆయా వర్సిటీల్లో కీలక నిర్ణయాలకు మార్గం సుగమమైంది. క్లాస్1 కేటగిరిలో ప్రతి వర్సిటీ ఈసీలో ముగ్గురు ఐఏఎస్‌లు (విద్యాశాఖ సెక్రటరీ, కాలేజీ/సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఫైనాన్స్ సెక్రటరీ)తో పాటు వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ఉంటారు. జేఎన్‌టీయూకు మాత్రం వీరితో పాటు వర్సిటీ రెక్టార్ కూడా సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు క్లాస్ 2 కేటగిరీలో వివిధ కాలేజీలు, సంస్థల నుంచి పలువురిని తాజాగా ప్రభుత్వం సభ్యులుగా నియమించింది. దీనిలో సీనియర్ ప్రొఫెసర్లతో పాటు ప్రైవేట్ అనుబంధ కాలేజీనుంచి ఒకరు, వివిధ రంగాల్లోని నిపుణులను సభ్యులు నియమిస్తారు. కానీ వర్సిటీలను కోఆర్డినేట్ చేసే హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ప్రతినిధులకు ఈసారి కూడా ప్రభుత్వం అవకాశం కల్పించలేదు.



**జేఎన్టీయూలో సభ్యులు**

జేఎన్ టీయూ హైదరాబాద్ ఈసీ సభ్యులుగా సీనియర్ ప్రొఫెసర్ జి.కృష్ణమోహన్ రావు, జి. నరసింహ (ప్రిన్సిపాల్, జగిత్యాల ఇంజినీరింగ్ కాలేజ్), డాక్టర్ మహమ్మద్ యూసుఫ్ అలీ, డాక్టర్ ఎం.అజిత, డాక్టర్ రాఘవ (సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజ్) ఎంపికయ్యారు. ఎమినెంటర్ పర్సన్స్ కేటగిరిలో డాక్టర్ ప్రకాశ్ (యూజీసీ మాజీ అడిషనల్ సెక్రటరీ), డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కతేపల్లి నవీన్ బాబు, శ్రీనివాస మూర్తికి చోటు దక్కింది.

**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ**

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈసీ సభ్యులుగా ఎమినెంట్ పర్సన్స్ కేటగిరీలో నలుగురు నియమితులయ్యారు. ఇందులో ప్రొఫెసర్ వి.నిత్యానందరావు (వీసీ, తెలుగు వర్సిటీ), బి. వేణుగోపాల్ రెడ్డి (టీసాట్), బి.వెంకటేశ్వరరావు, డాక్టర్ రాజారావు (ప్రిన్సిపాల్, ఉస్మానియా మెడికల్ కాలేజ్) ఉన్నారు.

**శాతవాహన వర్సిటీ (కరీంనగర్)**

శాతవాహన యూనివర్సిటీ ఈసీ సభ్యులుగా డాక్టర్ మహమ్మద్ జాఫర్ జరి, డాక్టర్ ఎస్.రమాకాంత్, డాక్టర్ వి.భిక్షపతి, డాక్టర్ డి.హరిక్రాంత్, బొలిశెట్టి రజిత నియమితులయ్యారు. ఎమినెంట్ పర్సన్స్ కేటగిరిలో వంగాల మురళీ మోహన్, స్మిత కవితా ఆలేటి, పూటుకూరి రవీందర్ రెడ్డి, సిరిపురం ఈశ్వర్‌ను నియమించారు.

**తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్)**

తెలంగాణ వర్సిటీ ఈసీ సభ్యులుగా సీనియర్ ప్రొఫెసర్ సీహెచ్ ఆంజనేయులు, డాక్టర్ ఆర్.సుధాకర్ గౌడ్, డాక్టర్ కె.సంజీవరావు, డాక్టర్ దండుస్వామి, ప్రొఫెసర్ మదన్ మోహన్ ఎంపికయ్యారు. ఎమినెంట్ కేటగిరిలో చెరుకూరి రజనీకాంత్, అల్లే లావణ్య, మహమ్మద్ ఫూజీ, డాక్టర్ ఎస్.జయంత్‌ను ప్రభుత్వం నామినేట్ చేసింది.

**ఓయూ ఈసీ సభ్యులు వీరే**

**ఉస్మానియా యూనివర్సిటీ ఈసీ సభ్యులుగా సీనియర్ ప్రొఫెసర్ పి.ఉషశ్రీ, ప్రొఫెసర్ ఎం.విజులత (ప్రిన్సిపాల్, ఓయూ కాలేజ్ ఆఫ్ సైన్స్), డాక్టర్ తుములూరు శ్రీలక్ష్మి (ప్రిన్సిపాల్, గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ), బి. సుజాత నాయక్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఓయూ ఇంజినీరింగ్ కాలేజ్), డాక్టర్ జె. నీరజ (తెలుగు విభాగం) నియమితులయ్యారు. వీరితో పాటు ఎమినెంట్ పర్సన్స్ కేటగిరీలో డాక్టర్ బాణపురం మధుసూదన్ రెడ్డి (రామాయంపేట), నర్రి యాదయ్య (టీజీపీఎస్సీ మాజీ సభ్యుడు), సూరం రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ జి. గోపాల్ రెడ్డిని ప్రభుత్వం నామినేట్ చేసింది.**

# నాన్ దోస్త్ కాలేజీలపై సర్కారు సీరియస్

- నివేదిక ఇవ్వాలని టీజీసీహెచ్ఈకి సీఎంవో ఆదేశం
- వెంటనే ఫీజుల దందా, కోర్టు కేసులపై రిపోర్ట్ ఇచ్చిన బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని నాన్ దోస్త్ కాలేజీల దందాపై ప్రభుత్వం సీరియస్ అయింది. కొన్ని కాలేజీలు దోస్త్ పరిధిలోకి రాకుండా సొంతంగా అడ్మిషన్లు చేసుకుంటూ, విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఆయా కాలేజీల తీరుపై 'వెలుగు' దినపత్రికలో గురువారం ప్రచురితమైన 'నో దోస్త్.. ఫీజులు మస్త్' కథనంపై సర్కారు స్పందించింది. నాన్ దోస్త్ కాలేజీల వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలిని ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి గురువారమే సర్కారుకు ప్రాథమిక నివేదికను అందజేశారు. రాష్ట్రంలో అసలు నాన్ దోస్త్ కాలేజీలు ఎన్ని ఉన్నాయి? అవి ఎన్ని ఏండ్ల నుంచి దోస్త్ పరిధిలోకి రాకుండా అడ్మిషన్లు సాగిస్తున్నాయి? విద్యార్థుల నుంచి ఏ మేరకు ఫీజులు వసూలు చేస్తున్నాయి? అనే వివరాలను నివేదికలో పొందుపరిచారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ ఫీజుల దందా వెనుక ఉన్న అక్రమాలను నివేదికలో వివరించినట్లు తెలిసింది. దోస్త్ పరిధిలోకి రాకుండా ఉండేందుకు కొన్ని కాలేజీలు ఆశ్రయించిన న్యాయపరమైన అంశాలను కూడా కౌన్సిల్ చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. ప్రస్తుతం హైకోర్టులో ఈ అంశానికి సంబంధించి ఉన్న కేసుల పరిస్థితిని, కాలేజీల వాదనలను నివేదికలో వివరించారు. మరోపక్క విద్యాశాఖ సెక్రటరీకి కూడా నాన్ దోస్త్ కాలేజీలపై బాలకిష్టారెడ్డి తన నివేదికను అందించినట్టు తెలిసింది.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
THURSDAY 16.04.2026

# UK university explores TG ties in key sectors

ENS @Hyderabad

A team from Newcastle University, United Kingdom, on Wednesday met Prof V Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education (TGCHE), to explore possible collaborations in AI and data science, innovation and entrepreneurship, sustainable and resilient cities, allied healthcare programmes, and agribusiness and management.

During the meeting, the Newcastle team informed the chairman that the university has two off-campus centres in Singapore and Malaysia, and is evaluating various Indian cities to establish another campus.

Telangana Today
Thursday
April 16, 2026
HYDERABAD

# Newcastle team visits Hyderabad

CITY BUREAU
Hyderabad

A team from Newcastle University met TGCHE Chairman Prof V Balakista Reddy to explore possible collaboration in AI and data science, innovation and entrepreneurship, sustainable and resilient cities, allied healthcare programs, agro business, and management programmes.

The team comprised Prof Stewart Robinson, Dean, Operational Research, Dr Aditya Narain Sharma, Global Special Advisor (India), and Barry Hodgson, Dy Director, National Innovation Centre for Data.

గురువారం । 16 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీఎడ్‌సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలో బీఈడీ కళాశాలల్లో 2026–2027 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు గాను నిర్వహించనున్న టీజీఎడ్‌సెట్–2026 ప్రవేశ దరఖాస్తు గడువును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 22వ తేదీ వరకు పొడిగించినట్లు సెట్ కన్వీనర్, కేయూ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.వెంకట్రామ్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ హెచ్‌టీటీపీ://ఎడ్‌సెట్, టీజీసీహెచ్‌ఈ.ఏసీ.ఇన్‌లో చూడవచ్చని పేర్కొన్నారు.

# విద్యాస్థాయుల్లో అసమానతలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర జనాభాలో 90%గా ఉంటూ.. ఒక్కొక్కటి 50,000 కంటే ఎక్కువ జనాభా కలిగిన 56 ప్రధాన కులాల విద్యాస్థాయుల్లో అసమానతలున్నాయని రాష్ట్ర నివేదిక వెల్లడించింది. ఓసీల్లో.. అందరి కంటే ఎక్కువగా జైనుల్లోనే విద్యాపరంగా అత్యంత వెనుకబాటుతనం ఉంది. బీసీల్లో.. బీసీ-ఏలోని వడ్డెరలు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన వర్గంగా చివరి స్థానంలో ఉన్నారు. ఓసీలైన రెడ్లు... విద్యాసాధనలో బీసీ-సీలోని దళిత క్రైస్తవులు, బీసీ-బీలోని కంసాలి వంటి కొన్ని వెనుకబడిన తరగతుల వర్గాలతో సమానంగా ఉన్నారు. ఓసీ ముస్లింలు విద్యాపరంగా వెనుకబాటులో ఉన్నారు. వీరు అనేక బీసీ గ్రూపుల కంటే దిగువన ఉన్నారు. బీసీ-ఏలోని వాల్మీకులు, పిచ్చిగుంట్ల, బీసీ-ఇలోని ఖురేషి ముస్లింలు, బీసీ-ఏలోని అగ్నికులక్షత్రియ, బీసీ-బీలోని ఆరెమరాఠి, బీసీ-డీలోని మాలిలు, ముదిరాజ్ కులాలు మెజారిటీ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) కంటే విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు.

◆ తెలంగాణలో డిప్లొమా, అంతకంటే ఎక్కువ చదివిన వారి సగటు 36.3%గా ఉంది. ఉన్నత విద్యాసాధనలో అగ్రస్థానంలో ఉన్న కులానికి, అట్టడుగున ఉన్న కులానికి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. ఎస్టీ కొలాం వర్గంలో కేవలం 4.4% మంది మాత్రమే డిప్లొమా లేదా అంతకంటే ఎక్కువ విద్యను కలిగి ఉన్నారు. ఓసీలైన ఆర్యవైశ్యులు, వెలమలు, బ్రాహ్మణుల్లో అత్యధికంగా 37% మంది ఈ స్థాయి విద్యను పూర్తి చేశారు. ఇది రాష్ట్ర సగటు కంటే దాదాపు రెట్టింపు. ఎస్టీ గోండ్లు, బీసీ-డీ మాలిలు, బీసీ-ఇ ఖురేషి ముస్లింలు, బీసీ-ఏ వడ్డెర, వాల్మీకులు, బీసీ-ఇ షేక్ ముస్లింలు, ఎస్సీ మాదాసీలు, ఓసీ ముస్లింలు, అత్యంత వెనుకబడి ఉన్నారు. మరోవైపు చాలా వరకు ఓసీ కులాలతో పాటు బీసీలు, క్రైస్తవులు, బీసీ-బీ పద్మశాలీలు, కంసాలి, పెరిక వంటి బీసీ కులాలు ఉన్నత విద్యలో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాయి.

**ఆంగ్ల మాధ్యమంలో..:** తెలంగాణలోని 56 ప్రదాన కులాలను పరిశీలిస్తే, ప్రతి కులం నుంచి 30 ఏళ్లలోపు ఉన్నవారిలో సగటున 47% మంది ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నారు. ఓసీల్లో బ్రాహ్మణులు, ఆర్యవైశ్యుల్లో ఇది 72% ఉండగా, ఎస్టీలైన కొలాంలలో కేవలం 11% మాత్రమే ఉంది. ఎస్సీ మాలల శాతం రాష్ట్ర సగటుతో సమానంగా ఉండగా, మెజారిటీ ఎస్సీ, ఎస్టీ కులాలు 47% సగటు కంటే తక్కువగానే ఉన్నాయి. ప్రతి కులం నుంచి సగటున 9.8% మంది పిల్లలు ప్రైవేటు లేదా ప్రభుత్వేతర పాఠశాలలకు వెళ్తున్నారు. బ్రాహ్మణుల్లో 38% కంటే ఎక్కువ మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తుండగా, ఎస్టీ కొలాంలలో కేవలం 1% మందికే ఈ అవకాశం అందుబాటులో ఉంది.

# 'క్యాంపస్' ఏర్పాటుకు న్యూకాజిల్ వర్సిటీ ఆసక్తి

ఈనాడు, హైదరాబాద్: యూకేకు చెందిన న్యూకాజిల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. ఆ వర్సిటీ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డిని కలిసింది. ఈ సందర్భంగా కృత్రిమ మేధ, డేటా సైన్స్, ఆవిష్కరణలు, అగ్రో బిజినెస్, మేనేజ్‌మెంట్ తదితర రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. వర్సిటీ ప్రతినిధులు మాట్లాడుతూ సింగపూర్, మలేసియా దేశాల్లో తమ ఆఫ్ క్యాంపస్‌లు ఉన్నాయని, భారత్‌లో కూడా ఏర్పాటుకు పలు నగరాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్ కూడా తమ ప్రాధాన్య నగరాల్లో ఒకటని వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీలో ప్రాంగణాలను ఏర్పాటు చేసేందుకు పలు వర్సిటీలు ముందుకు వస్తున్నాయని, అక్కడ ప్రత్యేకంగా ఎడ్యుకేషన్ జోన్ ఉందని వివరించారు. అనంతరం వర్సిటీ బ్రోచర్‌ను బాలకిష్టారెడ్డికి యూకే బృందం అందజేసింది. సమావేశంలో బృందం సభ్యులు డీన్ స్టీవర్ట్ రాబిన్సన్, ఆదిత్య నారాయణ శర్మ, బ్యారీ హడ్సన్, సంజనా మేడిపల్లి పాల్గొన్నారు.



బాలకిష్టారెడ్డికి వర్సిటీ బ్రోచర్‌ను అందజేస్తున్న న్యూకాజిల్ బృందం సభ్యులు



హైదరాబాద్, గురువారం 16 ఏప్రిల్ 2026 నమస్తే తెలంగాణ

# 'ఫీజు' కమీషన్ 30%

## 3 వేల కోట్లకు గురిపెట్టిన సర్కార్ పెద్దలు

30% కమీషన్ ఇస్తేనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తామని బేరసారాలు

అంత ఇచ్చుకోలేమని చెప్పిన యాజమాన్యాలు

విధిలేక కోర్టుబాట పట్టిన ప్రైవేట్ కాలేజీలు

సమీపిస్తున్న కొత్త విద్యా సంవత్సరం

కాంట్రాక్టర్ల బిల్లుల విడుదలకు కమీషన్.. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదలకు కమీషన్.. రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదలకు కమీషన్.. మొత్తంగా కమీషన్ ఇస్తేనే ఏ పనైనా అన్నట్టుగా రాష్ట్రంలో పరిస్థితి తయారైంది. కమీషన్ లేనిదే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క ఫైల్ కూడా ముందుకు కదలడం లేదనే ఆరోపణలున్నాయి.

ఇప్పుడీ జాబితాలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూడా చేరాయని చెప్పుకొంటున్నారు. '30% కమీషన్ ఇచ్చుకో.. రీయింబర్స్‌మెంట్ బకాయిలు పుచ్చుకో' అన్నట్టుగా పరిస్థితి తయారైందని కాలేజీ యాజమాన్యాలు ఆవేదన వ్యక్తంచేస్తున్నాయి.

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే
లంగాణ): రాష్ట్రంలో ఫీజు రీయిం
ర్స్‌మెంట్ బకాయిలు గుట్టల్లా పేరు
ుపోతున్నాయి. రాష్ట్రంలో ఐదేండ్ల
జు రీయింబర్స్‌మెంట్ బకాయి
ంటే, దీంట్లో మూడేండ్లు కాంగ్రెస్
ర్కార్‌కు చెందినవే. అయితే బీఆర్
స్ నుంచి వారసత్వంగా వచ్చినట్లు
ంగ్రెస్ సర్కార్ చెబుతున్నది. అది
ర్తిగా అవాస్తవమన్న వాదనలు
న్నాయి. 2014కు ముందు కాంగ్రెస్
ర్కార్, నుంచి రూ.1,880కోట్ల
కాయిలు వారసత్వంగా వచ్చాయి.
ప్పటి నుంచి ఇవి పెండింగ్‌లో
న్నాయి. కరోనా ఇబ్బందులు పీడించాయి. ఆ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరింది. 2023-24, 2024-25, 2025-26 విద్యాసంవత్సరాల్లో రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో బకాయిల మొత్తం విలువ రూ.11,400 కోట్లకు చేరింది. 30శాతం కమీషన్ పేరిట మొత్తంగా రూ. 3వేల కోట్లకు పైగా దండుకునేందుకు సర్కార్ పెద్దలు టెండర్ వేసినట్లు ప్రచారం జరుగుతున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు 30% కమీషన్ ఇవ్వాలని కొందరు సర్కార్ పెద్దలు డిమాండ్ చేశారని

7వ పేజీలో

మొదటిపేజీ తరువాయి...

కాలేజీ యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవలే కొందరు సర్కార్ పెద్దలు పలు కాలేజీ యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపారని, రూ.వంద కోట్లకుపైగా బకాయిలున్న బడా కాలేజీలతో బేరసారాలకు దిగారని గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్కార్ పెద్దలు ముఖ్యంగా న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు ఉన్న కాలేజీలను టార్గెట్ చేశారని, 30% కమీషన్ ఇస్తేనే బకాయిలు విడుదల అవుతాయని, లేదంటే రూపాయి ఇవ్వబోమని చెప్పారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ బేరాల వెనుక ముఖ్యనేత హస్తం ఉన్నదనే ప్రచారం జరుగుతున్నది. ఈ ప్రతిపాదనను కాలేజీలు తిరస్కరించాయని చెప్తున్నారు. 'మాకు న్యాయంగా రావాల్సిన వాటికి కమీషన్ దేనికి? పైగా మావి ట్రస్టు కాలేజీలు, రూపాయి ఇచ్చుకోలేం' అని ప్రభుత్వ పెద్దల ముఖంపైనే యాజమాన్యాలు చెప్పినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

### మచ్చుకు కొన్ని..

- గ్రేటర్‌కు పశ్చిమాన గల ఓ రెండు ప్రముఖ విద్యాసంస్థలకు భారీ మొత్తంలో బకాయిలు రావాల్సి ఉన్నది. ఓ కాలేజీకి రూ.272 కోట్లు, మరో కాలేజీకి రూ.260 కోట్ల చొప్పున రీయింబర్స్‌మెంట్ బకాయిలు రావాల్సి ఉన్నది. ఈ బకాయిల కోసం 30% కమీషన్ ఇచ్చుకోవాలంటూ సర్కార్ పెద్దలు బేరం పెట్టారని చర్చించుకుంటున్నారు. తమవి ట్రస్టు కాలేజీలని, కమీషన్ రూపంలో రూపాయి కూడా ఇవ్వలేమని, ప్రభుత్వం బకాయిలు విడుదల చేసినప్పుడే తీసుకుంటామని స్పష్టం చేసినట్టు ప్రచారం జరుగుతున్నది.
- గ్రేటర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గల ఒక ప్రముఖ కాలేజీకి రూ.250 కోట్లు రావాల్సి ఉన్నదట. ఈ బకాయిల విడుదల కోసం కాలేజీ యాజమాన్యం పక్క రాష్ట్ర సీఎం జోక్యం కోరిందట! ఆయన జోక్యం చేసుకోవడంతో ఆగమేఘాల మీద కొంత మేర బకాయిలను విడుదల చేశారనే ప్రచారం జరుగుతున్నది.
- కాంగ్రెస్‌కు చెందిన ఓ మాజీ ఎంపీ సమీప బంధువుల కాలేజీకి భారీగా బకాయిలుండటంతో సదరు మాజీ ఎంపీ చొరవ తీసుకొన్నారని, దీంతో కొంతమేర బకాయిలు విడుదల చేశారనే ప్రచారం నడుస్తున్నది.
- గ్రామీణ కాలేజీల బకాయిలను విడుదల చేయాలని కొందరు కోరగా, సర్కారు పెద్దలు ససేమీరా అన్నట్టుగా సమాచారం.

# ఫీజు కమీషన్ 30%

### కోర్టుబాట పట్టిన కాలేజీలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
ర్కార్ విడుదల చేయకపోవడంతో కాలే
ల యాజమాన్యాలు కోర్టుబాట పడుతు
న్నాయి. పాత బకాయిలు విడుదలకాకపో
డం, మళ్లీ కొత్త విద్యా సంవత్సరం సమీ
స్తుండటంతో యాజమాన్యాలు హైకోర్టుకు
త్తున్నాయి. ఇప్పటికే 14 కాలేజీలు
ర్టును ఆశ్రయించగా, ఈ కేసు ఈ నెల
0కి వాయిదాపడింది. ఇదే కేసులో
00కు పైగా కాలేజీలో ఇంప్లీడ్ అయ్యారు.
యితే, సర్కార్ బకాయిలు విడుదల చేయకపోతే తమకు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకొనే వెసులుబాటు కల్పించాలని కాలేజీలు కోర్టును అభ్యర్థించాయి. హైకోర్టు ఈ వాదనతో ఏకీభవించింది. ఈ నెల 30న కేసు విచారణకు రానుండటం, ఎలాగూ కోర్టు తీర్పుతో ఎంతోకొంత ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాల్సి ఉంటుంది. అంతకుముందే కమీషన్లు పుచ్చుకుని, ఎంతోకొంత విడుదల చేస్తే, స్వామి కార్యం.. స్వకార్యం రెండూ పూర్తవుతాయన్న భావనతో కొందరు పెద్దలు కమీషన్ల దందాకు తెరలేపారనే ప్రచారం జరుగుతున్నది.

కమీషన్ల కోస
ఫీజు రీ
కాంగ్రెస్ సరా
బకాయిలు గ
హీంపట్నంల
హైదరాబాద్
రూ.238 కో
కావాల్సి ఉ
వందల కో
రావాల్సి ఉ
కంగా కుదే
ఫ్యాకల్టీకి 5
యిల విడు
న్యాలు 20
దిగాయి.
సంక్రాంతి
మాత్రమే
సంక్రాంతి
లక్షల్లోపు
దల చేశా
నిరాశే
కంగా, ప్ర
లను పెం
పిస్తున్నా
రావాల్సి
యాక, క
టికి తీసి
బకాయి
యాజమ

## దోస్త్‌కు 4 వేలకు పైగా దరఖాస్తులు

హైదరాబాద్, ఏప్రిల్ 15 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజే 4,337 దరఖాస్తులొచ్చినట్టు కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి తెలిపారు.

మన తెలంగాణ
గురువారం 16, ఏప్రిల్ 2026

# న్యూకాజిల్ యూనివర్సిటీ ప్రతినిధులతో ఉన్నత విద్యామండలి చైర్మన్ భేటీ



మనతెలంగాణ/హైదరాబాద్: యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన న్యూకాజిల్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా కృత్రిమ మేధస్సు(ఎఐ), డాటా సైన్స్, ఆవిష్కరణలు, వ్యాపార ప్రారంభాలు, సస్టైనబుల్, రెసిలియంట్ నగరాలు, అనుబంధ ఆరోగ్య కార్యక్రమాలు, అగ్రో బిజినెస్, మేనేజ్‌మెంట్ రంగాల్లో పరస్పర సహకారం అవకాశాలపై చర్చించారు. ఈ బృందంలో ప్రొఫెసర్ స్టీవర్ట్ రాబిన్సన్ (డీన్, ఆపరేషనల్ రీసెర్చ్), డాక్టర్ ఆదిత్య నారాయణ్ శర్మ (గ్లోబల్ స్పెషల్ అడ్వైజర్ ఇండియా), బ్యారీ హాడ్సన్ (డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డేటా), సంజనా మెడిపల్లి పాల్గొన్నారు. సింగపూర్, మలేషియా దేశాల్లో తమ ఆఫ్‌క్యాంపస్ కేంద్రాలు ఉన్నాయని, భారతదేశంలో కూడా ఆఫ్‌క్యాంపస్ కేంద్రాల స్థాపన కోసం పలు నగరాలను పరిశీలిస్తున్నామని ఈ సందర్భంగా న్యూకాసిల్ యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు.

# హైదరాబాద్‌లో లండన్ వర్సిటీ క్యాంపస్

**బేగంపేట లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో తాత్కాలిక క్యాంపస్**

**ఫ్యూచర్ సిటీ ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి ప్రణాళిక**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తన ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటును అంగీకారం తెలిపింది. రాజధాని మహానగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, కాస్మో పాలిటన్ సంస్కృతి, అగ్రశ్రేణి సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి లండన్ వర్సిటీ ముందు కొచ్చింది. హైదరాబాద్‌ను ఎంచుకున్న తొలి అంతర్జాతీయ విశ్వ విద్యాలయంగా చరిత్రలో ఈ యూనివర్సిటీ నిలవనుంది. యూకేలోని కింగ్స్ కాలేజ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలుగా ఉన్నాయి. తాజాగా, ఆ విశ్వవిద్యాలయమే తెలంగాణలో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ విశ్వవిద్యాలయానికి పూర్తి స్థాయి ఆఫ్‌షోర్ క్యాంపస్‌గా హైదరాబాద్ ప్రాంగణం నిలవనుండడం విశేషమని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. తెలంగాణ ప్రభుత్వం ⇨ 3వ పేజీలో...

# హైదరాబాద్‌లో లండన్ వర్సిటీ క్యాంపస్

(మొదటి పేజీ తరువాయి)


ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భారత ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ జోన్లో ఈ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రాంగణాల ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. కాగా, విశ్వవిద్యాలయాలు తమ విద్యా కార్యకలాపాలను వెంటనే ప్రారంభించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక చర్యలు తీసుకుంటోంది. నగరంలో యూనివర్సిటీ ఆఫ్ లండన్ తాత్కాలిక క్యాంపస్‌గా హైదరాబాద్ లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకునేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2027లో విద్యా సంవత్సరంలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ ప్రతినిధులు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించినట్లు తెలుస్తోంది. త్వరలో మరిన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉంది. మరోవైపు విశ్వవిద్యాలయాలు ఫ్యూచర్ సిటీలో శాశ్వత క్యాంపస్‌ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నాయి. కాగా, హైదరాబాద్‌లో తమ బ్రాంచ్ క్యాంపసులను ఏర్పాటు చేయడానికి ఇటీవల ముందుకు వచ్చిన యూకేకి చెందిన 13 పాఠశాలలకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు యూకే ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. జాతీయ విద్యా విధానం-2020లోని నిబంధనల ద్వారా, తమ ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపే అంతర్జాతీయ విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసిన విషయం తెలిసిందే.

బుధవారం । 15 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# డిగ్రీకి పోకుండా మేనేజ్ చేద్దాం!

## డిగ్రీలో కొత్త కోర్సులపై విద్యార్థుల ఆసక్తి

- తక్కువ వ్యయంతో ఏఐ, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ కోర్సుల పూర్తికి చాన్స్
- ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్ల భర్తీపై యాజమాన్యాల ఆందోళన
- రంగంలోకి ఏజెంట్లు, కన్సల్టెన్సీలు.. విద్యార్థులకు ఫోన్లు
- డిగ్రీ కోర్సుల్లో నాణ్యత ఉండదంటూ ప్రచారం!




ఈ ఏడాది ఇంజనీరింగ్ సెట్‌కు దరఖాస్తులు కూడా భారీగా తగ్గడం ప్రైవేటు యాజమాన్యాలను కలవర పెడుతోంది. మేనేజ్‌మెంట్ సీట్ల బేరానికి డిగ్రీ ఎమర్జింగ్ కోర్సులు అడ్డంకిగా మారే పరిస్థితి కన్పిస్తోంది. దీంతో ఎప్‌సెట్ కన్నా ముందే మేనేజ్‌మెంట్ సీట్ల అమ్మకాలపై ప్రైవేటు కాలేజీలు దృష్టి పెట్టాయి. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులే లక్ష్యంగా ప్రచారం ఉధృతం చేస్తున్నాయి. ఏజెంట్లను, కన్సల్టెన్సీలను రంగంలోకి దించడంతో పాటు కాలేజీల్లో పనిచేసే సిబ్బందికీ ప్రవేశాల టార్గెట్లు పెడుతున్నట్టు విద్యార్థి సంఘాల సమాచారం. మరోవైపు డిగ్రీ ఎమర్జింగ్ కోర్సుల్లో నాణ్యత ఉండదంటూ కొన్ని కాలేజీలు ప్రచారం చేస్తున్నట్టు తెలిసింది.

- సాక్షి, హైదరాబాద్

రాష్ట్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో అన్ని బ్రాంచీలకు కలిపి 1.16 లక్షల సీట్లున్నాయి. ఇందులో 80 వేల సీట్ల వరకూ కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ ఎమర్జింగ్ కోర్సుల్లోనే ఉన్నాయి. మొత్తం సీట్లల్లో 70 శాతం ర్యాంకు ప్రకారం కన్వీనర్ కోటా ద్వారా భర్తీ అవుతాయి. మిగిలిన 30 శాతం సీట్లు యాజమాన్యాలు భర్తీ చేస్తాయి. పేరున్న 50 కాలేజీల్లో ఈ సీట్లకు డిమాండ్ ఉంటోంది. అయితే గత ఏడాది ఇంజనీరింగ్ సెట్ రాసిన విద్యార్థులు 2.20 లక్షల మంది కాగా ఈ సంవత్సరం ఆ సంఖ్య 1.80 లక్షలకు పడిపోయింది. ఏపీ విద్యార్థులకు ఈసారి కన్వీనర్ సీట్లు పొందే అవకాశం లేకపోవడం ఇందుకు ఒక కారణం. ఇంకోవైపు డిగ్రీ కోర్సుల్లోనూ ఇంజనీరింగ్ తరహా ఎమర్జింగ్ కోర్సుల రూపకల్పన ఇంజనీరింగ్ సీట్లకు ప్రధానంగా డిమాండ్ తగ్గిస్తోంది.

### సీట్లు నిండేనా..?

ఇంజనీరింగ్‌లో ఎమర్జింగ్ కోర్సులో సీటు కాలేజీని బట్టి రూ.8 లక్షల నుంచి రూ.19 లక్షల వరకూ పలుకుతోంది. అయితే డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులను వేల రూపాయల వ్యయంతోనే పూర్తి చేసే వీలుంది. సీట్లు కూడా ఎక్కువ. దీంతో విద్యార్థులు డిగ్రీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి ఎమర్జింగ్ కోర్సులపై ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తోంది. ఈ కోర్సుల్లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని పెంచాలని ఉన్నత విద్యా మండలి కచ్చితమైన నిబంధన పెట్టడం, డిగ్రీలోనే నైపుణ్య శిక్షణ కూడా లభించే వీలుండటం ఆకర్షణీయంగా మారిందని అంటున్నారు. రాష్ట్రంలో 900కు పైగా డిగ్రీ కాలేజీల్లో 4.6 లక్షల సీట్లున్నాయి. కానీ ఏటా 2.20 లక్షల సీట్లే భర్తీ అవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈసారి సీట్లు భారీగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే 200కు పైగా ప్రైవేటు కాలేజీలు కొత్త ఎమర్జింగ్ కోర్సులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. దీనివల్ల ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ సీట్లకు గండి పడుతుందని యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి. ఏజెంట్లను, కన్సల్టెన్సీలను పెట్టి సీట్ల అమ్మకాలకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఏజెంట్లు విద్యార్థులకు ఫోన్లు చేస్తున్నారు. తమ కాలేజీలో చేరాలని అడగడంతో పాటు డిగ్రీ ఎమర్జింగ్ కోర్సులు ఇంజనీరింగ్‌కు సమానం కాదనే రీతిలో తల్లిదండ్రులకు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎప్‌సెట్ ఫలితాల వెల్లడికి ముందే సీటు రిజర్వు చేసుకుంటే ఫీజులో రాయితీ ఇస్తామని ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం.

### తక్కువ వ్యయం.. నైపుణ్య శిక్షణ

#### ఈసారి డిగ్రీలో ఎమర్జింగ్ కోర్సులు



ఈ ఏడాది నుంచి డిగ్రీ స్వరూపం మారబోతోంది. ఉపాధి అవకాశాలు పెంచే ఎమర్జింగ్ కోర్సులు అందుబాటులోకి తెస్తున్నాం. కాలేజీలు కూడా ఆయా కోర్సులు ప్రవేశపెట్టేందుకు పెద్ద ఎత్తున ముందుకొస్తున్నాయి. ఇంజనీరింగ్ చేసిన విద్యార్థి స్థాయిలో డిగ్రీ విద్యార్థికి స్కిల్ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. రూ.లక్షలు ఖర్చు పెట్టి ఇంజనీరింగ్ చేయాల్సిన అవసరం లేదనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించాలి.

- ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి (ఉన్నత విద్యా మండలి చైర్మన్)

# వర్సిటీల్లో ఏఐ ఆధారిత హైబ్రిడ్ విద్య

ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



బంజారాహిల్స్: విశ్వవిద్యాలయాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఆధారిత హైబ్రిడ్ విద్య అవసరమని ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సామాజిక సాధికారతా వారోత్సవాల్లో భాగంగా ఏఐ డీఈఏ ల్యాబ్స్‌లో డిజిటల్ సాధికారత కార్యక్రమాలైన 2.0 ల్యాబ్‌ను ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. యూనివర్సిటీ యూట్యూబ్, రేడియో చానల్ ఎల్ఎంఎస్, ఓఈఆర్, బీఆర్ఏఓయూ డిజీ లైబ్రరీ, ఐబుక్‌లను ప్రారంభించారు. యోగితా రాణా మాట్లాడుతూ సామాజిక శాస్త్రాల్లో నాణ్యమైన కంటెంట్‌లో ఉన్న అంతరాన్ని పరిష్కరించాలని సూచించారు. విద్యను మరింతగా సరళంగా, ప్రభావంతంగా మార్చడానికి ఏఐ-ఆధారిత, హైబ్రిడ్ టీచింగ్ విధానాలు అవసరమన్నారు. కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాట్లాడుతూ మహిళా విద్య, సాధికారతకు బీఆర్ అంబేడ్కర్ మార్గదర్శి అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యా డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ వేసవిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఏఐ శిక్షణ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. వైస్ చాన్స్‌లర్ చక్రపాణి మాట్లాడుతూ తక్కువ ఫీజుతో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా టాటా-అంబేడ్కర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆధునీకరణ, సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుని పది కొత్త డిజిటల్ కార్యక్రమాలను వర్సిటీ అభివృద్ధి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పుష్పా చక్రపాణి, రిజిస్ట్రార్ విజయకృష్ణారెడ్డి, రవీంద్రనాథ్ సోలమన, కంప్యూటర్ సెంటర్ ఇన్‌చార్జి వసంతరావు, పల్లవి కాబడే, టీసీఎస్ అయాన్ దక్షిణ భారత హెడ్ కృష్ణ, ఓఈఆర్ నిపుణులు సుషమ్నారావు, ఏఆర్‌డీ ప్రసాద్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్

- బేగంపేట లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌లో తాత్కాలిక ఏర్పాట్లు
- ఫ్యూచర్‌సిటీ ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత ప్రాంగణ నిర్మాణం
- సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం దిశగా కీలక పరిణామం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విద్యావ్యాప్తి కోసం గత కొన్ని నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషి ఫలించింది. ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనుంది. నగరంలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ను ప్రారంభించనున్నట్టు లండన్ వర్సిటీ ప్రకటించింది. హైదరాబాద్‌లోని బేగంపేట్ లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో తాత్కాలిక క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. నగరంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, కాస్మోపాలిటన్ సంస్కృతి, అగ్రశ్రేణి సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, అంతర్జాతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. భారత్ ఫ్యూచర్ సిటీ ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత ప్రాంగణం నిర్మాణానికి ప్రణాళికలను సిద్ధం చేసింది. తెలంగాణను వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం దిశగా కీలక పరిణామం జరిగింది. హైదరాబాద్‌ను ఎంచుకున్న తొలి అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా చరిత్రలో యూనివర్సిటీ ఆఫ్ లండన్ నిలవనుంది. యూకేలోని కింగ్స్ కాలేజ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్




వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ విశ్వవిద్యాలయం అను బంధ కళాశాలలుగా ఉన్నాయి. తెలంగాణను అన్ని రంగాలకు తగినట్టుగా నిలిపేందుకు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ మధ్య కాలంలో అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు ఇస్తున్నారు. రాబోయే రెండేండ్ల కాలంలో ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యా సంస్థల ఆఫ్-షోర్ క్యాంపస్‌లతో కూడిన ఒక నాలెడ్జ్ హబ్‌ను భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగనుంది. పరిశోధనా సంస్థలు, సాఫ్ట్‌వేర్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాలు హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా ఉన్నాయి. వాటివల్ల యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తున్నది. 2027లో విద్యా కార్యకలాపాలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ ప్రతిని ధులు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించారు. త్వరలో మరిన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాల యాలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉన్నది. యూకేకి చెందిన 13పాఠశాలలకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు యూకే ప్రభుత్వాధి కారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

హైదరాబాద్ ● బుధవారం ఏప్రిల్ 15 2026

ఆంధ్రజ్యోతి

# ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొక్కుబడిగా ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు

## యాజమాన్యాల నుంచి భారీగా ముడుపులు!

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో జేఎన్‌టీయూ మొక్కుబడిగా తనిఖీలను నిర్వహిస్తోందా అంటే ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న ఆచార్యులు, ఉద్యోగుల నుంచి అవుననే జవాబు వస్తోంది. 2026-27 విద్యా సంవత్సరం అఫిలియేషన్ నిమిత్తం మొత్తం 213 ప్రైవేటు కళాశాలలు జేఎన్‌టీయూకు దరఖాస్తు చేసుకున్నాయి. ఇందులో 137 ఇంజనీరింగ్, 70 ఫార్మసీ, 6 మేనేజ్‌మెంట్ కళాశాలలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో మౌలిక వసతులు, ల్యాబొరేటరీలు, బోధన, బోధనేతర సిబ్బంది వేతనాలు, విద్యార్హతలు, బయోమెట్రిక్ హాజరు.. తదితర వివరాలను నిజ నిర్ధారణ కమిటీ(ఎఫ్ఎఫ్‌సీ)లతో జేఎన్‌టీయూ తనిఖీలు చేయిస్తుంది. ఈ మేరకు ఈ నెల 11న వర్సిటీ ఆచార్యులతో కూడిన ఎఫ్ఎఫ్‌సీ కమిటీలు ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో తనిఖీలు ప్రారంభించాయి. నాలుగు రోజులుగా 40 ఇంజనీరింగ్, 20 ఫార్మసీ కాలేజీల్లో తనిఖీలు పూర్తికాగా, మెజారిటీ కళాశాలల్లో తనిఖీల ప్రక్రియను తూతూమంత్రంగా చేస్తున్నారని విద్యార్థి, ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి.



### భారీగా ముడుపులు!

యాదాద్రి భువనగిరి, మేడ్చల్ తదితర జిల్లాల్లో కొన్ని కాలేజీ యాజమాన్యాల నుంచి ఎఫ్ఎఫ్‌సీ కమిటీ సభ్యులకు రూ.1.20 లక్షల నుంచి రూ.2లక్షల వరకు

మిగతా 6వ పేజీలో

ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొక్కుబడిగా ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు

(5వ పేజీ తరువాయి)

ముడుపులు ముడుతుండడంతో ఆల్‌గుడ్ రిపోర్టులు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు రిటైర్‌మెంట్‌కు దగ్గర్లో ఉన్న ఆచార్యులు కొందరు తనిఖీలు చేసే ఓపిక లేకపోవడంతో యాజమాన్యాలు రాసిచ్చిన నివేదికలపై సంతకాలు చేసి ఇస్తున్నట్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి. నిబంధనల ప్రకారం ఒక గ్రూప్ కళాశాలల అన్నింటిలో ఒకే రోజున తనిఖీలు చేయాల్సి ఉండగా,-ఈ ఏడాది కొన్ని గ్రూప్ కళాశాలలకు మినహాయింపు ఇవ్వడం గమనార్హం. దీంతో ఒక కాలేజీలోని ల్యాబొరేటరీ ఎక్విప్‌మెంట్‌ను తనిఖీల సందర్భంగా వేరొక కాలేజీలో పెట్టి తనిఖీ అధికారులను మోసగించేందుకు అవకాశం ఇచ్చినట్లయింది. కాగా, ఎఫ్ఎఫ్‌సీ తనిఖీల ప్రక్రియలో కాంట్రాక్ట్ ఆచార్యులను పంపకుండా తమ పట్ల వివక్ష కనబరుస్తున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులకు ఫిర్యాదు

హైదరాబాద్ జిల్లాతో పాటు శివారులోని మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోని పేరున్న కళాశాలలు సైతం తమ కాలేజీలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి గత జనవరి నుంచి సగం వేతనాలే ఇస్తున్నది బహిరంగ సత్యమే. అయినప్పటికీ తనిఖీల సందర్భంగా యూజీసీ స్కేల్స్ ఇస్తున్నట్లు యాజమాన్యాలు చూపుతున్న నకిలీ బ్యాంకు స్టేట్‌మెంట్లు, ఇతర ధ్రువపత్రాలను చూసి కూడా ఎఫ్ఎఫ్‌సీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ స్టేట్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్.. ఇటీవల విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది.

ప్రభాత వెలుగు
బుధవారం | హైదరాబాద్
15.04.2026
www.v6velugu.com

# హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' క్యాంపస్

**ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను ప్రారంభించనున్న యూకే వర్సిటీ**

- బేగంపేట్ లేక్ వ్యూ గెస్ట్‌హౌస్‌లో తాత్కాలిక క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు
- భారత్ ఫ్యూచర్ సిటీ ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి ప్రణాళికలు

**హైదరాబాద్, వెలుగు:** ప్రతిష్టాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తన ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. నగరంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, కాస్మోపాలిటన్ సంస్కృతి, అగ్రశ్రేణి సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉండడాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇంటర్నేషనల్ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. హైదరాబాద్‌ను ఎంచుకున్న తొలి అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా ఈ యూనివర్సిటీ నిలవనుంది. భారత ఫ్యూచర్ సిటీలో ఎడ్యుకేషన్ జోన్‌లో ఈ అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రాంగణాల ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాగా, యూనివర్సిటీలు తమ విద్యా కార్యకలాపాలను వెంటనే ప్రారంభించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక చర్యలు తీసుకుంటోంది. యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌గా హైదరాబాద్ లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకునేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. 2027 విద్యాసంవత్సరంలో కార్యకలాపాలను ప్రారంభించేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ ప్రతినిధులు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినట్టు తెలుస్తోంది. యూకేలోని కింగ్స్ కాలేజ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, లండన్ బిజినెస్ స్కూల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఈ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలుగా ఉన్నాయి. తాజాగా ఆ విశ్వ విద్యాలయమే తెలంగాణలో తన క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ మధ్య కాలంలో అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలిస్తూ వచ్చారు. రాబోయే రెండేండ్ల కాలంలో, ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యా సంస్థల ఆఫ్‌షోర్ క్యాంపస్‌లతో కూడిన ఒక నాలెడ్జ్ హబ్‌ను భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పరిశోధనా సంస్థలు, సాఫ్ట్ వేర్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాలు హైదరాబాద్ లో ప్రతిష్ఠంగా ఉండటం వల్ల ప్రధానంగా మరిన్ని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) విశ్వవిద్యాలయాలు హైదరాబాద్ లో క్యాంపస్‌ల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలుస్తుంది.

**త్వరలో మరిన్ని వర్సిటీలతో ఒప్పందాలు**

త్వరలో మరిన్ని అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. మరోవైపు విశ్వవిద్యాలయాలు ఫ్యూచర్ సిటీలో శాశ్వత క్యాంపస్‌ల నిర్మాణం ప్రారంభించనున్నాయి. కాగా, హైదరాబాద్‌లో తమ బ్రాంచ్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడానికి ఇటీవల ముందుకు వచ్చిన యూకేకి చెందిన 13



పాఠశాలలకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు యూకే ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. జాతీయ విద్యా విధానం 2020లోని నిబంధనల ద్వారా, తమ ప్రాంగణాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపే అంతర్జాతీయ విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసిన విషయం తెలిసిందే.

ఈనాడు

బుధవారం ఏప్రిల్ 15, 2026

# ఫ్యూచర్‌సిటీలో లండన్ వర్సిటీ క్యాంపస్

● హైదరాబాద్‌లో కొలువుదీరనున్న తొలి విదేశీ వర్సిటీ ఇదే

ఈనాడు, హైదరాబాద్: రాజధాని హైదరాబాద్‌ను నాలెడ్జి హబ్‌గా మార్చే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీ ఆఫ్ లండన్ తన ఆఫ్‌షోర్ క్యాంపస్‌ను ఇక్కడ ప్రారంభించనుంది. హైదరాబాద్‌ను ఎంచుకున్న తొలి అంతర్జాతీయ వర్సిటీగా ఇది నిలవనుంది. ఫ్యూచర్‌సిటీలోని ఎడ్యుకేషన్ జోన్‌లో శాశ్వత ప్రాంగణ నిర్మాణానికి ఆ వర్సిటీ ప్రతినిధులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తాత్కాలిక క్యాంపస్‌గా హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌ను వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. 2027-28 విద్యా సంవత్సరంలో తరగతులను ప్రారంభించేందుకు యూనివర్సిటీ ఆఫ్ లండన్ ప్రతినిధులు యూజీసీకి దరఖాస్తు చేసే ప్రక్రియను ఆరంభించినట్లు తెలుస్తోంది. తెలంగాణను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపేందుకు... అంతర్జాతీయ వర్సిటీలను తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈ మధ్యకాలంలో అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలిస్తూ వస్తున్నారు. రాబోయే రెండేళ్లలో ప్రపంచ ప్రఖ్యాత ఉన్నత విద్యాసంస్థలతో కూడిన నాలెడ్జి హబ్‌ను ఫ్యూచర్ సిటీలో నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పరిశోధనా సంస్థలు, సాఫ్ట్‌వేర్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉన్నందున.. మరికొన్ని యూకే విశ్వవిద్యాలయాలు కూడా ఇక్కడ తమ క్యాంపస్‌ను ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇటీవల తమ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు 13 యూకే పాఠశాలల ప్రతినిధులు ఇక్కడకు వచ్చి విద్య, ఇతర శాఖల అధికారులతో సమావేశమైన విషయం తెలిసిందే.

★ యూకేలోని పురాతన విశ్వవిద్యాలయాల్లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ ఒకటి. అది ప్రభుత్వ వర్సిటీ. 1836లో స్థాపించారు. 17 ఉన్నత విద్యాసంస్థల సమాఖ్యనే ఆ వర్సిటీ. అంటే 17 కళాశాలలు(క్యాంపస్‌లు) ఉన్నాయి. కాకపోతే అవి స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. ఆ వర్సిటీ కింద ప్రపంచంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే లండన్ బిజినెస్ స్కూల్, కింగ్స్ కాలేజ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్(యూసీఎల్) కూడా ఉన్నాయి. మన దేశంలో క్యాంపస్‌లు ఏర్పాటు చేసేందుకు క్యూఎస్ వరల్డ్ ర్యాంకింగ్ 500లోపు ఉన్న విదేశీ సంస్థలకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తోంది.



TGCHE officials announcing the DOST notification on Monday.

# DOST notification out for admissions to undergrad courses

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) on Monday released the Degree Online Services, Telangana (DOST) notification, for admissions to various undergraduate courses in State universities and their affiliated colleges for the 2026-27 academic year.

The participating universities include Osmania University, Kakatiya University, Telangana University, Mahatma Gandhi University, Palamuru University, Satavahana University, Veeranari Chakali Ilamma Women's University, Dr. Manmohan Singh Earth Sciences University, and JNTU. D-Pharmacy admissions will be done through polytechnic colleges affiliated to the State Board of Technical Education & Training.

All the candidates who cleared the Intermediate Public Examinations, or an equivalent examination, are eligible to apply.

The DOST application to various courses and colleges is through a first one-time registration to be completed on https://dost.cgg.gov.in/ by paying ₹200.

As per the notification schedule, the phase-I registrations begin on April 15 and will continue till May 7. For this process, candidates must exercise web options of their opted courses and colleges from April 30 to May 8, following which seat allotment will be done on May 14. The phase II registration begins on May 15 and the process continues; the final, phase III registration begins on May 31.

Classes for semester 1 in all colleges will commence on July 1.

Registrations for DOST can also be done by linking one's Aadhar credentials and mobile number on the official website, on the mobile application, or through a MeeSeva centre.

One can dial 040-23120416 for queries at any stage of the application or engage with the WhatsApp Chatbot on 79010-02200.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
14.04.2026
www.v6velugu.com

# మూడు విడతల్లో డిగ్రీ అడ్మిషన్లు

- ఈ నెల 15 నుంచి 'దోస్త్' ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- జులై 1 నుంచి ఫస్ట్ సెమిస్టర్ క్లాసులు
- షెడ్యూల్ రిలీజ్ చేసిన టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఈ సారి మూడు విడతల్లో ప్రవేశాల ప్రక్రియ చేపడతామని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్‌ఈ) ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో టీజీసీహెచ్‌ఈ వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు రాజేందర్ సింగ్, బాలభాస్కర్‌తో కలిసి టీజీసీహెచ్‌ఈ చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి.. దోస్త్ -2026 షెడ్యూల్‌ను ప్రకటించారు. డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశాల కోసం ఈ నెల 15 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్ (https://dost.cgg.gov.in) ద్వారా తమకు నచ్చిన కోర్సుల్లో చేరవచ్చని సూచించారు. దోస్త్ ద్వారా స్టేట్‌లోని ఉస్మానియా వర్సిటీతో పాటు కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, జేఎన్టీయూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎం తదితర కోర్సుల్లో అడ్మిషన్లు చేపట్టనున్నారు. స్టేట్ టెక్నికల్ ఎడ్యుకేషన్ బోర్డు ఆధ్వర్యంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో డీ- ఫార్మసీ కోర్సుల్లోనూ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు, ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు 909 ఉండగా, వాటిలో 4,01,521 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దీనిలో 79 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు ఉండగా, వాటిలో 23,654 సీట్లున్నాయి. అయితే, రెసిడెన్షియల్ కాలేజీల్లో ఆయా సొసైటీలే ప్రవేశాలు నిర్వహిస్తుంటాయి.

**మూడు ఫేజ్ లలో కౌన్సెలింగ్..**

తొలి విడత రిజిస్ట్రేషన్లు ఈ నెల 15 నుంచి మే 7 వరకు కొనసాగుతాయి. రిజిస్ట్రేషన్ పూర్తయిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. మే 14న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో విడత మే15 నుంచి 25 వరకు, మూడో విడత.మే 31 నుంచి జూన్ 15 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించారు. మొదటి విడతలో రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 200 కాగా, రెండు, మూడు విడతల్లో రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి 27 మధ్య ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30 తేదీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తారు. జులై 1వ తేదీ నుంచి మొదటి సెమిస్టర్ క్లాసులు ప్రారంభమవుతాయి.

**దోస్త్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్లు..**

విద్యార్థులు ఎవరి సాయం లేకుండానే స్మార్ట్‌ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేలా దోస్త్ యాప్‌ను టీజీసీహెచ్‌ఈ అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులు ఆధార్ నంబర్ ద్వారా లేదా 'ఫేషియల్ రికగ్నిషన్' ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చు. విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం 79010 02200 నంబర్ తో వాట్సాప్ చాట్‌బాట్ సౌకర్యాన్ని కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్టు బాలకిష్టారెడ్డి తెలిపారు. అలాగే, దోస్త్ హెల్ప్ డెస్క్ నంబర్ (040 23120416) ను సంప్రదించవచ్చని సూచించారు.

**దోస్త్ షెడ్యూల్ ఇలా..**

**ఫస్ట్ ఫేజ్:**
ఏప్రిల్ 15 నుంచి మే 7 వరకు దరఖాస్తుల స్వీకరణ
ఏప్రిల్ 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు
మే 14న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు
మే 23 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్

**సెకండ్ ఫేజ్:**
మే 15 నుంచి 25 వరకు దరఖాస్తులు
మే 15 నుంచి 26 వరకు వెబ్ ఆప్షన్లు
మే 30న రెండో ఫేజ్ సీట్ల కేటాయింపు
జూన్ 5 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్

**థర్డ్ ఫేజ్ :**
మే 31 నుంచి జూన్ 15 వరకు దరఖాస్తులు
మే 31 నుంచి జూన్16 వరకు వెబ్ ఆప్షన్లు
జూన్ 20న థర్డ్ ఫేజ్ సీట్ల కేటాయింపు
జూన్ 25 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్

# డిగ్రీ క్రెడిట్లు తగ్గినయ్!

- జనరల్ డిగ్రీకి 126, పీజీకి 88 క్రెడిట్లు ఖరారు
- విద్యార్థులపై భారం తగ్గించేందుకు ఎడ్యుకేషన్ కౌన్సిల్ నిర్ణయం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులకు క్రెడిట్ల విధానంలో హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ గుడ్ న్యూస్ చెప్పింది. కోర్సుల క్రెడిట్ల విధానంలో కీలక మార్పులు చేసింది. వచ్చే విద్యాసంవత్సరం (2026-27) నుంచి కొత్త క్రెడిట్ సిస్టమ్ అమలు చేయాలని నిర్ణయించింది. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) ఆఫీసులో చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఆధ్వర్యంలో జరిగిన వీసీల సమావేశంలో అకడమిక్ సంస్కరణలు, కొత్త కోర్సులపై చర్చించారు. ఈ విద్యాసంవత్సరం డిగ్రీ క్రెడిట్లను 142కు పెంచారు. అయితే, ఇంత పెద్ద మొత్తంలో క్రెడిట్లు ఉంటే స్టూడెంట్లకు భారమవుతుందని గుర్తించి క్రెడిట్ల సఖ్యను తగ్గించారు. తాజా నిర్ణయం ప్రకారం.. జనరల్ డిగ్రీ కోర్సులకు 126 క్రెడిట్లు, ఏఈడీపీ కోర్సులకు 137 క్రెడిట్లు ఉండనున్నాయి. ఇక పీజీ కోర్సులకు సంబంధించి మొత్తం 88 క్రెడిట్లు ఇవ్వాలని వీసీల సమావేశం నిర్ణయించింది. అయితే జనరల్ డిగ్రీ కోర్సుల్లో ఏడాదికి 40 చొప్పున కేటాయించారు. దీంతో పాటు ఒక్కో సెమిస్టర్ కు ఒక్కో క్రెడిట్‌ను కమ్యూనిటీ అవుట్ రీచ్ కోసం అలాట్ చేశారు. మారుతున్న కాలానికి తగ్గట్టు, డిగ్రీ పూర్తి కాగానే నౌకరీలు వచ్చేలా ఏఈడీపీలో కొత్తగా 11 కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. వీటి సిలబస్ ఎట్లుండాలి? ఎట్లా బోధించాలి? అనే అంశాలపై చర్చించారు. సమావేశంలో కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు విడతలుగా దోస్త్

- డిగ్రీలో ప్రవేశాలకు 15 నుంచి రిజిస్ట్రేషన్లు
- జులై 1 నుంచి తరగతులు
- షెడ్యూల్ విడుదల



'దోస్త్' షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న వెంకటేష్, పురుషోత్తం, బాలకిష్టారెడ్డి, మహమూద్, బాలభాస్కర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో 'డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ - తెలంగాణ (దోస్త్)' ద్వారా వచ్చే విద్యాసంవత్సరం(2026-27)లో డిగ్రీ ప్రవేశాలను మూడు విడతలుగా చేపట్టనున్నారు. విద్యార్థులు ఈ నెల 15 నుంచి తొలివిడత ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మూడు విడతల ప్రవేశాలు ముగిసిన తర్వాత జూన్ 20 నుంచి 27 వరకు కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాలి. జులై 1 నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయి. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్ తదితరులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... "గతఏడాది వరకు ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులను సీపీగెట్ ద్వారా భర్తీచేశాం. ఈసారి వాటిలోని మూడు మేనేజ్‌మెంట్ కోర్సులను దోస్త్ పరిధిలోకి తెచ్చే ఆలోచన ఉంది. గత విద్యాసంవత్సరం(2025-26)లో మొత్తం 4.40 లక్షల సీట్లుండగా.. 2.05 లక్షలు భర్తీ అయ్యాయి. ఈసారి ఇంటర్ ఫలితాల శాతం పెరిగినందున.. డిగ్రీలో చేరేవారి శాతం మరికొంత పెరగవచ్చు. సొంతంగా ప్రవేశాలు చేపడుతున్న 60 ప్రైవేటు కళాశాలలను సైతం దోస్త్ పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖ జేడీ ఆచార్య రాజేందర్ సింగ్, అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ ఆచార్య బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

★ ఓయూ, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ, మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీ (కొత్తగూడెం), జేఎన్‌టీయూల పరిధిలోని కళాశాలల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, బీబీఎం, బీసీఏ, బీఎస్‌డబ్ల్యూ తదితర కోర్సుల్లో సీట్లను భర్తీచేస్తారు.

★ రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి(ఎస్‌బీటెట్) పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డీ ఫార్మసీలో, గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లోని ఒక కోర్సులోని సీట్లను కూడా భర్తీ చేస్తారు.

వెబ్‌సైట్: www.dost.cgg.gov.in నోటిఫికేషన్ విడుదల: ఏప్రిల్ 13
ఫీజు: మొదటి విడతకు రూ.200, రెండో విడత నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి రూ.400
సీట్లు: 2025-26 విద్యాసంవత్సరం ప్రకారం దోస్త్, నాన్ దోస్త్, రెసిడెన్షియల్ కళాశాలల్లో కలిపి మొత్తంగా 4.40 లక్షలు.

### షెడ్యూల్ ఇలా..

| వివరం | తొలి విడత | 2వ విడత | 3వ విడత |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ ప్రారంభం | ఏప్రిల్ 15 నుంచి మే 7 | మే 15 నుంచి 25 | మే 31 నుంచి జూన్ 15 |
| వెబ్ ఆప్షన్లు | ఏప్రిల్ 30 నుంచి మే 8 | మే 15 నుంచి 26 | మే 31 నుంచి జూన్ 16 |
| సీట్ల కేటాయింపు | మే 14 | మే 30 | జూన్ 20 |
| ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్ | మే 15 నుంచి 23 | మే 31 నుంచి జూన్ 5 | జూన్ 20 నుంచి 25 |

మంగళవారం । 14 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# రేపట్నుంచి డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ

- మే 7 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్
- మూడు విడతలుగా ప్రవేశాలు
- దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిన మండలి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు రంగం సిద్ధమైంది. ఈనెల 15 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుంది. ఇందుకు సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్-2026) నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సోమవారం అధికారికంగా విడుదల చేశారు. రాష్ట్రంలో 11 విశ్వవిద్యాలయాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లోని సీట్లను దోస్త్ ద్వారా భర్తీ చేస్తారు. మొత్తం 969 కాలేజీలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. వీటిల్లో 4,40,107 సీట్లున్నాయి. గత ఏడాది 2,05,140 సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ఏడాది కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామని, దీనివల్ల డిగ్రీలో అడ్మిషన్లు పెరుగుతాయని బాలకిష్టారెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండలి వైస్ చైర్మన్లు ప్రొ.ఎస్‌కే మహమూద్, ప్రొ.ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొ.శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

**దోస్త్ మూడు దఫాలుగా..:** ఈ ఏడాది కూడా డిగ్రీ కోర్సుల్లో సీట్లను మూడు విడతల్లో భర్తీ చేస్తారు. మొదటి విడత రిజిస్ట్రేషన్ బుధవారం నుంచి ప్రారంభమవుతుంది. విద్యార్థులు రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. వచ్చే నెల 14న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత రిజిస్ట్రేషన్ చేసుకునే వారు రూ.400 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 20 నుంచి 27 వరకు కాలేజీల్లో నేరుగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30న కాలేజీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్‌ను నిర్వహిస్తారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసులు జూలై 1 నుంచి ప్రారంభమవుతాయి.

## దోస్త్ షెడ్యూల్ ఇలా..

| ప్రక్రియ | మొదటి విడత | రెండో విడత | మూడో విడత |
|---|---|---|---|
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 15-04-26 - 07-05-26 | 15-05-26 - 25-05-26 | 31-05-26 - 15-06-26 |
| వెబ్ ఆప్షన్లు | 30-04-26 - 08-05-26 | 15-05-26 - 26-05-26 | 31-05-26 - 16-06-26 |
| స్పెషల్ కేటగిరీ ధ్రువపత్రాల పరిశీలన (పీహెచ్, క్యాప్) | 07-05-26 | 26-05-26 | 16-06-26 |
| ఎన్‌సీసీ, స్పోర్ట్స్ పత్రాల పరిశీలన | 08-05-26 | 26-05-26 | 16-06-26 |
| సీట్ల కేటాయింపు | 14-05-26 | 30-05-26 | 20-06-26 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | 15-5-26 - 23-05-26 | 31-05-26- 05-06-26 | 20-06-26 - 25-06-26 |
| కాలేజీల్లో రిపోర్టింగ్ | 20-06-26 - 27-06-26 | (మూడు విడతలకూ) | |

# కొత్త సిలబస్‌పై వేగం పెంచండి

## వీసీలకు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి సూచన



సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల జీవం పెంచేందుకు గుణాత్మక మార్పులపై దృష్టి పెట్టాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. ఈ దిశగా సహకరించాలని రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల ఉప కులపతులను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి కోరారు. దోస్త్ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మండలి కార్యాలయంలో సోమవారం వైస్ చాన్స్‌లర్లతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సాంకేతిక విద్య కమిషనర్ దేవసేన కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి డిగ్రీ కోర్సుల్లో కొత్త సిలబస్‌ను ప్రవేశ పెట్టాలని ఉన్నత విద్య పాలక మండలి నిర్ణయించింది. దోస్త్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ మొదలవబోతున్న నేపథ్యంలో సిలబస్‌కు అనుకూలంగా ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలను సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి అవకాశాలు పెంచే కొత్త కోర్సులను ఇప్పటికే మండలి ప్రకటించింది. సంప్రదాయంగా వచ్చే కోర్సుల స్థానంలో కొత్త కోర్సుల మేళవింపు డిగ్రీకి కొత్తదనం తెస్తుందని బాలకిష్టారెడ్డి తెలిపారు. అన్ని కాలేజీలు ఈ దిశగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • మంగళవారం 14 ఏప్రిల్ 2026


# రేపటి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

- మూడు విడతల్లో డిగ్రీ సీట్ల భర్తీ
- జూలై 1 నుంచి తరగతులు
- రాష్ట్రవ్యాప్తంగా 969 కాలేజీల్లో 4.4 లక్షల సీట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంటర్ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల ప్రక్రియ మొదలైంది. ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) షెడ్యూల్ వెలువడింది. సోమవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి అధ్యక్షుడు, దోస్త్ కన్వీనర్ ఆచార్య బాలకిష్టారెడ్డి, మండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, ఎస్‌కే.మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. దరఖాస్తుల స్వీకరణ మూడు విడతల్లో జరగనుంది.

- ఈ నెల 15 నుంచి మే7లోపు దోస్త్ అధికార వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఈ నెల 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు ఉంటాయి. మే14న మొదటి విడత ప్రకటిస్తారు.
- రెండో విడత దరఖాస్తుల స్వీకరణ మే15 నుంచి 25 వరకు ఉంటుంది. మే 30న రెండో విడత జాబితా విడుదల చేస్తారు.
- మూడో విడత ప్రక్రియ మే 31న ప్రారంభమై జూన్15న ముగియనుంది.
- తుది విడత సీట్ల కేటాయింపు జూన్ 20న ఉంటుంది. దరఖాస్తు రుసుము 200గా ఉంది.
- అన్ని విడతల్లో సీట్లు పొందినవారికి జూన్ 29, 30 తేదీల్లో ఓరియంటేషన్ తరగతులుంటాయి.
- జూలై 1 నుంచి 2026-27 విద్యా సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని బాలకిష్టారెడ్డి తెలిపారు.
- సీటు ఖరారైన విద్యార్థులు సంబంధిత కాలేజీకి వెళ్లి ధ్రువీకరణ పత్రాలు సమర్పించి.. ఫీజు చెల్లించి ప్రవేశం పొందాల్సి ఉంటుంది.
- సీటు ఖరారైనా చేరేందుకు అనాసక్తిగాఉన్న విద్యార్థులు రిజర్వేషన్ ఫీజు చెల్లించి తదుపరి విడతలో దరఖాస్తు చేసుకోవాలని కన్వీనర్ తెలిపారు.

**అందుబాటులో 4,40,107 సీట్లు..**

దోస్త్ కౌన్సిలింగ్‌తో మొత్తం 969 కాలేజీల్లో 4,40,107 సీట్లు భర్తీ చేయనున్నారు. వీటిలో 119 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 49,530 సీట్లు, 34 ప్రభుత్వ (అటానమస్) కాలేజీల్లో 39,480 సీట్లు, 635 ప్రైవేటు కాలేజీల్లో 2,62,770 సీట్లు, 26 ప్రైవేటు ఎయిడెడ్ కాలేజీల్లో 10,920 సీట్లు, ఆరు వర్సిటీ కాలేజీల్లో 3,540 సీట్లు ఉన్నాయి. అలాగే 29 బీసీ సంక్షేమ గురుకులాల్లో 9,914 సీట్లు, 28 సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 8,080 సీట్లు, 22 గిరిజన సంక్షేమ గురుకులాల్లో 5,620 సీట్లు భర్తీ చేయనున్నారు. 60 మైనార్టీ కాలేజీల్లో 38,586 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

Telangana Today
Tuesday
April 14, 2026
HYDERABAD

# DOST 2026 admission schedule

**HYDERABAD:** The Telangana Council of Higher Education (TGCHE) on Monday released the Degree Online Services Telangana (DOST) 2026 schedule for admissions to conventional degree programmes for the academic year 2026-27.

The three-phase admission process, as per the schedule released by TGCHE Chairman Prof V Balakista Reddy, will commence with the first-phase registrations via https://dost.cgg.gov.in/ from April 15 to May 7. Web options for choosing a course and college are scheduled between April 30 and May 8.

Students claiming special category certificates (PH/CAP/NCC/Sports/Ex tracurricular activities) have to get them verified on May 7 and 8. The first-phase seat allotment is scheduled for May 14, and online self-reporting is between May 15 and 23.

Similarly, registration for the second-phase is from May 15 to 25, and web options are from May 15 to 26. Special category certificate verification is scheduled for May 26. The second-phase seat allotment is on May 30, and online self-reporting by students is between May 31 and June 5. Registration for the third-phase is from May 31 to June 15, and web options will be open between May 31 and June 16. Verification of special category certificates is on June 16. Seats will be allotted on June 20, and online self-reporting by students is from June 20 to 25.

Students who confirm their seats via self-reporting in the first, second and third phases have to report to the allotted college between June 20 and 27. The colleges will hold orientation sessions for students on June 29 and 30, and the first semester classwork will begin on July 1.

# DOST-2026 admissions: TG opens online window for degree courses


- Single online platform for admissions into all state universities and colleges
- Aadhaar-linked mobile, facial recognition and biometric options for registration
- Transparent seat allotment with merit and reservation policies strictly followed
- Rs 200 registration fee; ePass reimbursement benefits for eligible students

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) launched the Degree Online Services, Telangana (DOST-2026) on Monday for admissions to undergraduate courses for the academic year 2026.

The DOST-2026 provides a single-window online platform for students to enrol in programmes such as BA, B Com, B Sc, BBA, BCA, BBM, BSW and D-Pharmacy across all state universities, including Osmania, Kakatiya, Telangana, Palamuru, Mahatma Gandhi, Sathavahana, Veeranari Chakali Ilamma Women's University, Dr Manmohan Singh Earth Sciences University, JNTU and TS-SBTET.ET.

Releasing the notification, Prof V Balakista Reddy, Chairman of TGCHE and Convener of DOST, announced that the admission process has been designed to be simple, transparent and student-friendly. Students must first generate a DOST ID through candidate pre-registration, then pay a Rs 200 registration fee to




obtain a secure PIN. This PIN will be used throughout the admission process.

He said that students, who have passed the Intermediate examination of the Telangana State Board of Intermediate Education or equivalent recognised boards are eligible to apply. The one-time registration fee is Rs 200 for Phase I and Rs 400 for Phase II and III, payable through Credit/Debit Card, Net Banking, T-Wallet, UPI, Bill Desk, and Atom Technologies.

Three registration methods are available: Aadhaar-linked mobile OTP authentication, facial recognition via the DOST mobile app for Telangana Board of Intermediate Education students, and biometric authentication at Mee Seva Centre.

Once registered, students can log in, complete applications, and use web options by prioritising their preferred courses and colleges. Seat allotments will be based on merit and reservation policies, with options for students to participate in multiple phases if they are unsatisfied with their initial allotments, he added.

Furthermore, to confirm their seat, students must complete online self-reporting and pay the applicable fee. Those eligible for ePass fee reimbursement are exempted from certain charges, while others must pay between Rs 500 and Rs 1000, depending on the institution type. Students must also submit caste, income, NCC, extracurricular, disability, or CAP certificates where applicable.

To support applicants, Prof Balakista Reddy said that 40 Help Line Centres have been established across the state, including one state-level, six university-level, and 33 district-level centres.

Additional features include a WhatsApp chatbot (7901002200), online grievance redressal, and social media channels for updates.

Prof. Reddy emphasised that DOST-2026 continues to uphold transparency and equal opportunity, ensuring that every student can access higher education seamlessly. The admission schedule, including registration, web options, and seat allotment dates, is available on the official website https://dost.cgg.gov.in.

Students allotted seats across phases must report to colleges between June 20 and 27. Orientation will be held on June 29 and 30, and Semester I classes will commence on July 1, 2026.

For detailed guidelines and updates, candidates are advised to visit the official portal: https://dost.cgg.gov.in.

ఆంధ్రప్రభ
మంగళవారం 14-4-2026

# టెట్, దోస్త్ నోటిఫికేషన్లు విడుదల

**రేపటి నుంచి 30 వరకు**
**టెట్ దరఖాస్తుల స్వీకరణ**
**జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు**
**దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ రేపటినుంచి**
**3 విడతల్లో ప్రవేశాలు**




**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2026-27)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి వైస్ చైర్మన్లు పురుషోత్తం, ఎస్‌కే, మహమద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేష్‌తో కలసి విడుదుల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు రేపటి నుండి దోస్త్ అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అన్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలతో పాటు జెఎన్టీయూ, మహిళా విశ్వవిద్యాలయం, మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, ఎస్‌బీటీఈటీ పరిధిలో మొత్తం 969 కాలేజీలు ఉన్నాయని వీటిలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీఎస్‌డబ్ల్యూ, డి-ఫామ్ వంటి కోర్సుల్లో 4,40,107 సీట్లు ఉన్నాయన్నారు. గతేడాది 2,05,140 సీట్లు నిండాయి. ఈ ఏడాది 121 కాలేజీలు కొత్త కోర్సులకు అప్లయ్ చేసుకున్నాయని తెలిపారు. ఈ డిగ్రీ కోర్సులకు ఈ సింగిల్ విండో విధానం ద్వారా ప్రవేశాలు జరుగుతాయని చేరవచ్చన్నారు. గత ఏడాది జీరో అడ్మిషన్స్ కాలేజీలు 54 కాగా, 60 నాన్ దోస్త్ కాలేజీలపై కోర్టు కేసులు నడుస్తున్నాయని చైర్మన్ వివరించారు. బుధవారం నుండి నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ నెల 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఉందని పేర్కొన్నారు. మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుందని, సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15 నుంచి మే 25 వరకు కొనసాగుతుందన్నారు. మే 15 నుంచి మే 26వ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని వెల్లడించారు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారని తెలిపారు. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31 నుంచి జూన్ 15 వరకు జరుగుతుందన్నారు. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని పేర్కొన్నారు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియక పూర్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ నెలాఖరు నాటికి మొత్తం ప్రక్రియను పూర్తి చేసి జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా 40 హెల్ప్ లైన్ సెంటర్లను (1 రాష్ట్ర స్థాయి, 6 యూనివర్సిటీ స్థాయి, 33 జిల్లా స్థాయి) ఏర్పాటు చేశారు. సందేహాల కోసం వాట్సాప్ నంబర్ 7901002200 కి హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా సమాచారం పొందవచ్చని అన్నారు. ప్రవేశాల ప్రక్రియ పారదర్శకంగా, విద్యార్థులకు ఎవరి సహాయం లేకుండా స్వయంగా చేసుకునేలా రూపొందించామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి తెలిపారు.

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. రేపటి నుండి ఈ నెల 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. జూన్ 9 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్, ఆ తర్వాత ఆన్‌లైన్ పరీక్షలు జూన్ 15 నుంచి 30వ తేదీ మధ్య ఉదయం 9 నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు జరుగుతాయని వెల్లడించారు. జూలై 28 నుంచి 31 మధ్య ఫలితాలు వెలువడుతాయని నోటిఫికేషన్ పేర్కొన్నారు. టెట్ పరీక్షకు దరఖాస్తు రుసుం జనరల్, బీసీ అభ్యర్థులకు ఒక్కో పేపర్ (పేపర్-1, పేపర్- 2)కి రూ.750 కాగా.. రెండు పేపర్లు రాయాలనుకుంటే రూ.1000 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అలాగే, ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులైతే ఒక్కో పేపర్‌కు రూ.700, రెండు పేపర్లకు అయితే రూ.950 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఏడాదికి రెండు సార్లు (జూన్, డిసెంబర్) టెట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాదిలో ఇది తొలి విడత నోటిఫికేషన్ కానుంది.

నవతెలంగాణ మంగళవారం 14 ఏప్రిల్ 2026

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

## డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి దోస్త్ నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం హైదరాబాద్ లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో చైర్మెన్ వి.బాలకిష్టారెడ్డి అధికారులతో కలిసి నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఏప్రిల్ 15 నుంచి మే 7వ తేదీ వరకు మొదటి ఫేజ్ రిజిస్ట్రేషన్ ఉంటుంది. ఏప్రిల్ 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లు ఉంటాయి. మే 14న తొలి విడత సీట్ల కేటాయింపు ఉంటుందని ఆయన తెలిపారు. మే 15 నుంచి మే 23వ తేదీ లోపు విద్యార్థులు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. రెండో ఫేజ్ రిజిస్ట్రేషన్లు మే 15 నుంచి 25 వరకు, మూడో ఫేజ్ రిజిస్ట్రేషన్లు మే 31 నుండి జూన్ 15 వరకు చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం ఇంటర్ ఫలితాలు వెల్లడి కావడంతో వెంటనే డిగ్రీ కోర్సు చేయడానికి దోస్త్ ప్రవేశాల ప్రక్రియ వేగవంతం చేశారు. మరిన్ని వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు. డిగ్రీలో ప్రవేశాల పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపాధి ఆధారిత కొత్త కోర్సులను ఈ ఏడాది పరిచయం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఏ రంగాల్లో ఉద్యోగాలున్నాయో గుర్తించి అలాంటి వాటికి సంబంధించిన కోర్సులు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ ఏడాది దోస్త్‌లో ఆ కొత్త కోర్సులు కూడా చేరుస్తున్నట్టు వెల్లడించారు. 52 కాలేజీల్లో కొత్త కోర్సులుంటాయని, మరో 69 కాలేజీలో పాత కోర్సుల స్థానంలో కొత్త కోర్సులను మార్చుకున్నట్టు వివరించారు. గతేడాది దోస్త్‌లో 969 కాలేజీల్లో 4,40,107 సీట్లు ఉండగా, అందులో 2,05,140 సీట్లు భర్తీ అయినట్టు తెలిపారు. రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీల్లో 23 వేల సీట్లు ఉండగా 11,387 భర్తీ అయినట్టు తెలిపారు. దోస్త్ పరిధిలో లేని కళాశాలలను కూడా దాని పరిధిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. గతేడాది 54 కాలేజీల్లో జీరో అడ్మిషన్లు వచ్చాయన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్‌తో పాటు పలు విషయాలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆర్థిక అంశాలకు సంబంధించి మండలికి కొన్ని పరిమితులున్నాయనీ, తమ పరిధికి లోబడి సూచనలు, సిఫారసులు చేస్తూనే ఉన్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్-1 ప్రొఫెసర్ ఇ.పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
మంగళవారం 14, ఏప్రిల్ 2026

# రేపటి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్

- 30 నుంచి వెబ్ ఆప్షన్లు నమోదు
- అందుబాటులోకి కొత్త కోర్సులు
- మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాలు
- నోటిఫికేషన్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి




మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్ విడుదలైంది. బుధవారం(ఏప్రిల్ 15) నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి దోస్త్ 2026 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఇ.పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ ప్రవేశాలకు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. మొదటి విడత దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 15 నుంచి మే 7 వరకు కొనసాగుతుందని అన్నారు. మొదటి వెబ్ ఆప్షన్ల తరువాయి 13లో

## రేపటి నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్

(మొదటి పేజీ తరువాయి)

నమోదు ప్రక్రియ ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుందని చెప్పారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మే 8 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. మే 14న తొలి విడత డిగ్రీ సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

### దోస్త్ షెడ్యూల్

మే 7 వరకు రూ.200 ఫీజుతో మొదటి విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
ఏప్రిల్ 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం
మే 14వ తేదీన మొదటి విడత డిగ్రీ సీట్ల కేటాయింపు
మే 15 నుంచి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం
మే 15 నుంచి 25 వరకు రూ.400 ఫీజుతో రెండవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
మే 15 నుంచి 26 వరకు రెండవ విడత వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం
మే 30వ తేదీన రెండవ విడత డిగ్రీ సీట్ల కేటాయింపు
మే 31 నుంచి జూన్ 5 వరకు విద్యార్థుల సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం
మే 31 నుంచి జూన్ 16 వరకు మూడవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు
మే 31 నుంచి జూన్ 26 వరకు మూడవ విడత వెబ్ ఆప్షన్ల నమోదు
జూన్ 16వ తేదీన మూడవ విడత సీట్ల కేటాయింపు

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 14 ఏప్రిల్ 2026

## దోస్త్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఫస్టియర్‌లో ప్రవేశాలు కల్పించే దోస్త్ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ ఏడాది సైతం మూడు విడతల్లో సీట్లను భర్తీ చేస్తారు. రాష్ట్రంలో మొత్తం 969 కాలేజీలుండగా 4,40,107 సీట్లున్నాయి. మొదటి విడత రిజిస్ట్రేషన్ బుధవారం నుంచి ప్రారంభమవుతుంది. మూడో విడత సీట్లను జూన్ 20న కేటాయిస్తారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ క్లాసులు జూలై 1 నుంచి ప్రారంభమవుతాయి.

## టెట్ నోటిఫికేషన్ విడుదల.. 15 నుంచి దరఖాస్తు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయ అర్హత పరీక్ష నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలస్ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుంచి ప్రారంభమవుతుంది. అదే రోజున టెట్ ఇన్‌ఫర్మేషన్ బులిటిన్ సైతం విడుదల చేస్తారు. ఈ నెల 15 నుంచి 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 9 నుంచి హాల్‌టికెట్లు అందుబాటులో ఉంటాయి. జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జూలై 28-31 మధ్యలో ఫలితాలు విడుదల చేస్తారు.

## పీజీలో 88 క్రెడిట్లు.. డిగ్రీలో 36 కొత్త కోర్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ) : పోస్ట్ గ్రాడ్యుయేట్(పీజీ) కోర్సుల్లో కామన్ క్రెడిట్ విధాన్ని అమలుచేయాలని వైస్ చాన్స్‌లర్లు నిర్ణయం తీసుకున్నారు. రెండేండ్ల పీజీ కోర్సులో 88 క్రెడిట్లను అనుసరించాలని నిర్ణయించారు. 2026-27 విద్యాసంవత్సరంలో ఈ కొత్త క్రెడిట్ పాలసీ విధానాన్ని అమలుచేసేందుకు ఆమోదం తెలిపారు. సోమవారం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పలు వర్సిటీల వీసీలు పాల్గొన్నారు. డిగ్రీలో కొత్తగా 36 అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ ప్రోగ్రామ్స్(ఏఈడీఈ) కోర్సులను ప్రవేశపెట్టేందుకు సమావేశం ఆమోదం తెలిపింది. మూడేండ్ల డిగ్రీ కోర్సుకు క్రెడిట్లు 120-126, ఏఐడీపీ కోర్సులో 130-135 క్రెడిట్స్‌కు వీసీల సమావేశం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

వార్త, మంగళవారం 14, ఏప్రిల్ 2026




దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు

# రేపటి నుంచి 'దోస్త్' రిజిస్ట్రేషన్లు

**మూడు విడతలుగా డిగ్రీ అడ్మిషన్లు**

**జులై 1 నుంచి క్లాసులు ప్రారంభం**

**869 కాలేజీలు 4.40 లక్షల సీట్లు**

**ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి**

**హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026 నోటిఫికేషన్‌ను జారీ చేశారు. రిజిస్ట్రేషన్లను రేపటి (బుధవారం) నుంచి ప్రారంభించనున్నట్టు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి తెలిపారు. మొత్తం మూడు దశల్లో డిగ్రీ అడ్మిషన్లను చేపట్టనున్నట్టు చెప్పారు. జులై 1 నుంచి క్లాసులను ప్రారంభించేలా షెడ్యూల్‌ను రూపొందించినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఆయన సోమవారం

>>2

## రేపటి నుంచి 'దోస్త్' రిజిస్ట్రేషన్లు

>> మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్లు పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, కళాశాల విద్య అకడమిక్ గైడెన్స్ అధికారి బాల భాస్కర్‌తోపాటు దోస్త్ కోఆర్డినేటర్స్ విజయారెడ్డి, వసుంధర పాల్గొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్‌ను జారీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నెల 15(రేపటి) నుంచి విద్యార్థులు రిజిస్ట్రేషన్స్ చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్టు తెలిపారు. రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొన్ని కోర్సులను ప్రవేశ పెడుతున్నామన్నారు. కొత్త కోర్సుల వివరాలను దోస్త్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామన్నారు. ఈ నెల 30 నుంచి వెబ్ ఆప్షన్లు ఉన్న నేపథ్యంలో ఆ లోపుగా యూనివర్సిటీలు అనుబంధ గుర్తింపును పూర్తి చేసేలా చూడాలని సూచించామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా కొత్త కోర్సుల ప్రవేశాలపై 30లోపుగా నిర్ణయం వెలువడుతుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 969 కాలేజీల్లో 4,40,107 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాన్ దోస్త్ కాలేజీలు 60 ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాలుగా అడ్మిషన్లు జరగని కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వకుండా ఉండే నిబంధనలను అమలు చేసేలా చూడాలని యూనివర్సిటీలకు సూచిస్తామన్నారు. రాష్ట్రంలో గత ఏడాది జీరో అడ్మిషన్ పొందిన కాలేజీలు 54 ఉండగా.. వాటిలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా ఉంది. ఫేజ్-1 రిజిస్ట్రేషన్లను ఈ నెల 15 నుంచి మే 7వరకు కొనసాగించనున్నారు.

అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 30 నుంచి మే 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 14న తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం మే 15 నుంచి 23 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 15 నుంచి మే 25 వరకు కొనసాగనుంది. మే 15 నుంచి మే 26 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. మే 30న సెకండ్ ఫేజ్ సీట్లు కేటాయిస్తారు. ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌ను మే 31 నుంచి జూన్ 5 వరకు చేయాల్సి ఉంటుంది. మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే 31 నుంచి జూన్ 15 వరకు జరగనుంది. మే 31 నుంచి జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జూన్ 20న మూడో విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి జూన్ 20 నుంచి జూన్ 25 వరకు ఉంటుంది.

అన్ని విడతల్లోనూ సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27 మధ్యలో హాజరై అడ్మిషన్ తీసుకోవల్సి ఉంటుంది. జూన్ 29, 30 తేదీల్లో విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జులై 1 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయని ప్రకటించారు. రెండో విడత నుంచి రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 400 చెల్లించాల్సి ఉంటుంది.

# డిగ్రీ ప్రవేశాలకు నేడే దోస్త్ నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలు వెలువడడంతో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉన్నత విద్యా మండలి కార్యాచరణ ప్రారంభించింది. తెలంగాణలోని ప్రభుత్వ,ప్రయివేట్,ఎయిడెడ్, ప్రయివేట్‌తో పాటు విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు సోమవారం ఉదయం డిగ్రీ అడ్మిషన్స్ ఆఫ్ తెలంగాణ(దోస్త్) నోటిఫికేషన్ జారీ చేయనుంది. కళాశాల విద్యా కమిషనర్ దేవసేన, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి మండలి కార్యాలయంలో నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. రెండు వారాలపాటు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం ఇవ్వనున్న మండలి ఆ తర్వాత ఆప్షన్ల నమోదు ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా డిగ్రీ ప్రవేశాల నోటిఫికేషన్ ను సిద్ధం చేసినట్లు సమాచారం. మొత్తం ఐదు విడతల్లో డిగ్రీ ప్రవేశాలను పూర్తి చేసి అప్పటికీ సీట్లు మిగిలిపోతే స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయనున్నారు.

వార్త, హైదరాబాద్, సోమవారం 13, ఏప్రిల్ 2026

# నేడు దోస్త్ -2026 నోటిఫికేషన్ విడుదల

## జారీ చేయనున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026 నోటిఫికేషన్‌ను నేడు(సోమవారు) విడుదల చేయనున్నారు. ఉదయం 11.30 గంటలకు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు సుమారు 850 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఆదివారం ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో సోమవారం డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన దోస్త్-2026 నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో 4.56 లక్షల సీట్లు ఉన్నాయి. ప్రతి ఏడాది సుమారు 2.56 లక్షల సీట్లు భర్తీ అవుతున్నాయి.

సోమవారం ఏప్రిల్ 13, 2026 ఈనాడు

# గత ఏడాది గణాంకాలే ఇచ్చారు

## ఇంటర్ ఫలితాల్లో అధికారుల నిర్లక్ష్యం

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా యాజమాన్యాల వారీగా హాజరైన, పాసైన విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతానికి సంబంధించి ఇంటర్‌బోర్డు ఇచ్చిన గణాంకాలు గత ఏడాదివి కావడం విమర్శలకు తావిచ్చింది. బోర్డు అధికారులు పరీక్షల ఫలితాలపై ప్రభుత్వ సలహాదారు కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సమక్షంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాలు తదితర యాజమాన్యాల వారీగా వివరాలను కూడా చూపారు. అయితే ఫస్టియర్ గణాంకాలు 2025 ఫలితాలకు సంబంధించినవి ఉండటం గమనార్హం. సెకండియర్ గణాంకాల్లో కూడా కొన్ని తప్పులున్నాయి. దీనిపై ఇంటర్‌బోర్డు కంట్రోలర్ జయప్రద బాయిని 'ఈనాడు' వివరణ కోరగా.. ఫలితాల ప్రక్రియలో కీలకమైన సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సిబ్బందిని అడిగి వారిచ్చిన సమాధానంతో అలాంటిదేమీ లేదని తొలుత సమాధానమిచ్చారు. ఆ తర్వాత లోతుగా ఆరా తీసిన అధికారులు.. గట్టిగా అడగడంతో సీజీజీ సిబ్బంది పొరపాటు జరిగిందని ఒప్పుకొన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి పాత వాటిని సవరించి కొత్త గణాంకాలు విడుదల చేశారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్

● విడుదల చేసిన బోర్డు

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్‌మీడియట్ పరీక్షలు తప్పిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య ఆదివారం సాయంత్రం విడుదల చేశారు. మే 13 నుంచి 21వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రధాన సబ్జెక్టులు మాత్రం మే 19వ తేదీతోనే ముగుస్తాయి. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గం.వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు జరుగుతాయి. గత ఫిబ్రవరిలో ఎవరైనా ప్రయోగ పరీక్షలకు హాజరుకాని వారుంటే వారికి మే 22 నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఆంగ్లం ప్రాక్టికల్ పరీక్షలను మే 26న జరుపుతారు. సాధారణంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవుతారు. తప్పిన వారితోపాటు ఆశించిన మార్కులు రాని సబ్జెక్టులను మళ్లీ రాస్తారు. ఒక వేళ తగ్గితే... పాత మార్కులే ఉంటాయి కాబట్టి పరీక్ష ఫీజు చెల్లిస్తున్నారు. మొత్తమ్మీద 75% మంది మళ్లీ ఏదో ఒక సబ్జెక్టు అయినా రాస్తారని గత పరీక్షల తీరును బట్టి స్పష్టమవుతోంది.

**షెడ్యూల్**

| తేదీ | ఫస్టియర్ | సెకండియర్ |
|---|---|---|
| మే 13 | ద్వితీయ భాష | ద్వితీయ భాష |
| 14 | ఆంగ్లం | ఆంగ్లం |
| 15 | గణితం–1ఏ | గణితం–2ఏ |
| | వృక్షశాస్త్రం | వృక్షశాస్త్రం |
| | రాజనీతిశాస్త్రం | రాజనీతిశాస్త్రం |
| 16 | గణితం–2ఏ | గణితం–2బి |
| | జంతుశాస్త్రం | జంతుశాస్త్రం |
| | చరిత్ర | చరిత్ర |
| 18 | భౌతికశాస్త్రం | భౌతికశాస్త్రం |
| | అర్థికశాస్త్రం | అర్థికశాస్త్రం |
| 19 | రసాయనశాస్త్రం | రసాయనశాస్త్రం |
| | కామర్స్ | కామర్స్ |
| 20 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ |
| | గణితం–1 బ్రిడ్జి కోర్సు | గణితం–2 బ్రిడ్జి కోర్సు |
| 21 | మోడర్న్ లాంగ్వేజ్ | మోడర్న్ లాంగ్వేజ్ |
| | జాగ్రఫీ | జాగ్రఫీ |

# 15 నుంచి దోస్త్ ప్రవేశాలు షురూ.. నేడు షెడ్యూల్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం(2026-27)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో సీట్ల భర్తీకి ఈ నెల 15 నుంచి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ(దోస్త్) ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం షెడ్యూల్‌ను విడుదల చేయనున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఇప్పటివరకు ఒకవైపు చదువుకుంటూ... మరో వైపు ఇంటర్న్‌షిప్ చేస్తూ సంపాదించే అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏఈడీపీ)లను పెద్దసంఖ్యలో ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటివరకు వాటిల్లో 3,600 వరకు సీట్లు ఉండగా...1,800 సీట్లు భర్తీ కానున్నాయి. ఏఈడీపీలో విద్యార్థులకు చేరే విధంగా.. వారికి మరింత అవగాహన కల్పించి ఇంటర్న్‌షిప్‌తో స్టైపెండ్ ఇవ్వాలని కళాశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సీట్ల సంఖ్యను దాదాపు 11 వేలకు పెంచాలని.. ఇందులో కనీసం 8 వేల సీట్లు భర్తీ అయ్యేలా చర్యలు చేపట్టాలని కళాశాల విద్యాశాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
13.04.2026
www.v6velugu.com

# వర్సిటీ కొలువులపై పీటముడి

- ఏడాదైనా ముందుకు సాగని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ
- కాంట్రాక్టు పోస్టులతో రోస్టర్ చిక్కులు.. న్యాయ వివాదాల భయం
- 440 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల దాకా భర్తీకి ప్రతిపాదనలు
- మళ్లీ తెరపైకి కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో టీచింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై పీటముడి వీడడం లేదు. 13 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రిక్రూట్‌మెంట్‌పై ప్రభుత్వం ఏడాది క్రితమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా, అడుగు ముందుకు పడడం లేదు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును పక్కనపెట్టి, వర్సిటీల వారీగా భర్తీ చేసుకోవచ్చని సర్కారు కొత్త గైడ్ లైన్స్ ఇచ్చినా.. క్షేత్రస్థాయిలో ఉన్న సాంకేతిక సమస్యలు అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కాంట్రాక్టు పోస్టులను డిస్టర్బ్ చేయొద్దన్న ఓరల్ ఆదేశాలతో రోస్టర్ పాయింట్ల ఖరారుపై అయోమయం నెలకొంది. రాష్ట్రంలో 11 యూనివర్సిటీల్లో 2,878 సాంక్షన్ పోస్టులకు 753 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మరో 2,125 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 1,572కుగాను 1,114 ఖాళీగా ఉన్నాయి. సరిగ్గా ఏడాది క్రితం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సర్కారు గైడ్ లైన్స్ జారీ చేసింది. దీని ప్రకారం యూనివర్సిటీల ప్రకారమే నింపుకోవచ్చని సూచించింది. ఈ క్రమంలోనే ప్రస్తుతం కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న పోస్టులను మినహాయించి, మిగిలిన పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించింది. దీనికి అనుగుణంగా ఉస్మానియా వర్సిటీ, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీల్లో మాత్రమే పోస్టులున్నట్టు అధికారులు గుర్తించి, వాటి భర్తీకి ఈసీ అనుమతితో సర్కారుకు ప్రపోజల్స్ పంపించారు. మొత్తంగా సుమారు 440 వరకూ ప్రతిపాదనలు పంపించగా.. దాంట్లో ఓయూలోనే ఏకంగా 252 పోస్టులు ఉన్నాయి. అయితే, ఈ పోస్టులు ఫైనాన్స్ అప్రూవల్ కోసం సెక్రటేరియెట్ లో ఫైల్ ఆగినట్టు అధికారులు చెప్తున్నారు.

**రోస్టర్ ఇబ్బందులు!**

ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల (అసిస్టెంట్ ప్రొఫెసర్) కు ఇబ్బంది కలగకుండా నియామకాలు చేపట్టాలన్న ఆదేశాలతో రిజర్వేషన్ల రోస్టర్ అమలు ఇబ్బందులు వస్తున్నాయని పలువురు వీసీలు చెప్తున్నారు. ప్రస్తుతం డిపార్ట్ మెంట్ యూనిట్‌గా రోస్టర్ పాయింట్లను రెడీ చేస్తున్నారు. అయితే, ఇప్పుడున్న కాంట్రాక్టు ఫ్యాకల్టీని ఎలా తీసుకోవాలనే దానిపై అయోమయం నెలకొంది. ప్రస్తుతమున్న వారికి రోస్టర్‌గా తీసుకుంటే.. కొత్తగా తీసుకునే వారికి ఇబ్బందులు వస్తాయని వర్సిటీ అధికారులు చెప్తున్నారు.

## మళ్లీ రిక్రూట్ మెంట్ బోర్డు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వర్సిటీ పోస్టుల భర్తీ కోసం ఏర్పాటు చేసిన యూనివర్సిటీ రిక్రూట్ మెంట్ బోర్డు అంశం తాజాగా మళ్లీ తెరపైకి వచ్చింది. అప్పట్లోనే దీనిపై నాటి గవర్నర్.. క్లారిటీ కోసం రాష్ట్రపతికి పంపించగా అక్కడే పెండింగ్ లో ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. బోర్డు అంశాన్ని హోల్డ్ లో పెట్టి, వర్సిటీల వారీగా రిక్రూట్ మెంట్ చేసుకునేలా కొత్త జీఓ రిలీజ్ చేసింది. అయితే, ఇటీవలే రిక్రూట్ మెంట్ బోర్డు అంశంపై యూజీసీ నుంచి రాష్ట్ర అధికారులకు పిలుపు వచ్చింది. దీంతో టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యా శాఖ కార్యదర్శి శ్రీదేవసేన తదితరులు ఢిల్లీకి వెళ్లి యూజీసీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. నియామకాల్లో యూజీసీ నిబంధనల ప్రకారమే భర్తీ చేసుకుంటే.. రిక్రూట్ మెంట్ బోర్డు ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని వారికి యూజీసీ స్పష్టం చేసింది. అయితే, సర్కారు పెద్దలతో చర్చించి చెప్తామని రాష్ట్ర అధికారులు తిరిగి వచ్చేశారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేక చొరవ తీసుకొని, వర్సిటీల్లో రిక్రూట్ మెంట్ ప్రక్రియను చేపట్టాలని విద్యార్థులు, నిరుద్యోగులు కోరుతున్నారు.

# మే 13 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

- అదే నెల 22 నుంచి 25 వరకు ప్రాక్టికల్స్
- ఫీజు చెల్లింపునకు ఈ నెల 20 వరకు గడువు

**హైదరాబాద్, వెలుగు:** ఇంటర్ ఫలితాల్లో ఫెయిలైన వారికి, తక్కువ మార్కులు వచ్చి ఇంప్రూవ్‌మెంట్ రాసుకోవాలనుకునే విద్యార్థుల కోసం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించింది. మే 13 నుంచి 21 వరకు ఎగ్జామ్స్ ఉంటాయని ఇంటర్ బోర్డు సెక్రెటరీ కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. మే 22 నుంచి మే 25 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి. ప్రతిరోజూ రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయి. మే 26న ఉదయం 10 గంటల నుంచి ఇంగ్లిష్ ప్రాక్టికల్ ఎగ్జామ్, అదే రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఉంటుంది. మే 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహిస్తారు. అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు ఈ నెల 13 నుంచి 20 వరకు సంబంధిత కాలేజీల్లో ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

**ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ టైం టేబుల్**

మే 13 - సెకండ్ లాంగ్వేజ్
మే 14 - ఇంగ్లిష్
మే 15 - మ్యాథ్స్ ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్
మే 16 - మ్యాథ్స్ బీ, జువాలజీ, హిస్టరీ
మే 18 - ఫిజిక్స్, ఎకనామిక్స్
మే 19 - కెమిస్ట్రీ, కామర్స్
మే 20 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బ్రిడ్జి కోర్సు మ్యాథ్స్
మే 21 - మోడ్రన్ లాంగ్వేజ్, జియోగ్రఫీ

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • సోమవారం 13 ఏప్రిల్ 2026

# 25 కాలేజీలకే.. ₹5 వేల కోట్లు

## ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలివి..

- ఆ 25 హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోనివే
- రాష్ట్రంలో మొత్తం 2,400 కళాశాలలు
- మిగిలిన 2,375 కాలేజీలకు మరో రూ.5 వేల కోట్ల బకాయిలు
- చెల్లింపులపై సర్కారు సమాలోచనలు
- నెలాఖరులోపు చెల్లింపు విధానాన్ని హైకోర్టుకు తెలపనున్న రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు.. రాష్ట్రంలోని కళాశాలలు, ప్రభుత్వానికి మధ్య ఇబ్బందికరంగా మారిన అంశం. పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడంతో ఇటు కళాశాలల యాజమాన్యాలు, అటు విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, మేనేజ్‌మెంట్, బీఈడీ, పాలిటెక్నిక్. ఇలా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,400 కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలకు గత ఐదేళ్లుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.10 వేల కోట్ల దాకా ఉన్నాయి. ఈ మొత్తంలో హైదరాబాద్, పరిసరాల్లోని 25 కళాశాలల వాటానే 50 శాతం. దాదాపు రూ.5,000 కోట్లు ఉండడం

మిగతా 3వ పేజీలో...

# 25 కాలేజీలకే.. రూ.5వేల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

గమనార్హం. సగం బకాయి ఒక శాతం కాలేజీలకే ఉండగా.. మిగిలిన 2,375 కాలేజీల వాటా రూ.5వేల కోట్లుగా ఉంది. అయితే, కేవలం 25 కాలేజీలకే రూ.5వేల కోట్లు చెల్లించాలనే అంశంపై ప్రభుత్వంలో ప్రధానంగా చర్చ నడుస్తోంది. 2025-26 విద్యా సంవత్సరాన్ని కలుపుకుంటే మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విలువ రూ. 10వేల కోట్లకు చేరింది. ఇందులో బీఆర్ఎస్‌సర్కారు హయాంలోని బకాయిలే సగం దాకా ఉన్నాయి. బీఆర్ఎస్ హయాంలో చివరి రెండేళ్లు ప్రభుత్వం నుంచి కళాశాలలకు ఎలాంటి చెల్లింపులు జరగలేదు. దాంతో అసంతృప్తిగా ఉన్న కళాశాల యాజమాన్యాలు.. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రెండేళ్లు ఓపిక పట్టి ఆ తర్వాత ఆందోళన బాటపట్టాయి. సంప్రదింపుల అనంతరం ప్రభుత్వం రూ.750కోట్లు దాకా నిధులు విడుదల చేసింది. అయితే, మొత్తం బకాయిల్లో సగం మొత్తాన్ని అయినా విడుదల చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాయి. ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తుండగా.. కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సంబంధం లేకుండా పూర్తి ఫీజును విద్యార్థి నుంచి వసూలు చేసుకునేందుకు అనుమతి కోరాయి. ఈ వినతికి అనుమతించిన హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై ప్రభుత్వం ఈ నెల 30లోపు న్యాయస్థానానికి తన వాదనలు వినిపించనుంది. విద్యాశాఖ బాధ్యతలు కూడా చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఈ అంశంపై ఉన్నతాధికారులతో చర్చించినట్లు కూడా తెలిసింది. రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, కాలేజీల సంఖ్య దాదాపు 2,400 ఉండగా.. 85 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇందులోని 170 ఇంజనీరింగ్ కళాశాలలకే వెళుతున్నాయి. మిగతా కాలేజీల్లో 800 జూనియర్, 700 డిగ్రీ కాలేజీలున్నాయి. 250 మేనేజ్‌మెంట్, 205 బీఈడీ, 123 ఫార్మసీ, 100 నర్సింగ్, 55 పాలిటెక్నిక్ తదితర కాలేజీలున్నాయి. ఈ లెక్కన రాష్ట్రంలోని మొత్తం కాలేజీల్లో 7శాతం ఇంజనీరింగ్ కాలేజీలకు 85 శాతం బకాయిలు ఉన్నాయి. 25 కాలేజీలకే సగం బకాయిలు ఇవ్వాల్సి ఉండగా.. మొత్తం కాలేజీల్లో వీటి వాటా కేవలం 1 శాతం మాత్రమే. ఇవన్నీ హైదరాబాద్, పరిసరాల్లోని ప్రముఖ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలే.

### విడతల వారీగా ఇవ్వాలని..

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వం తన అభిప్రాయాన్ని ఈ నెలాఖరు లోపు హైకోర్టుకు తెలపాల్సి ఉండటంతో అనేక అంశాలపై చర్చ నడుస్తోంది. గత నాలుగేళ్ల బకాయిలను విడతల వారీగా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. ప్రతి ఏటా క్రమం తప్పకుండా కనీస నిధులు విడుదల చేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని హైకోర్టుకు తెలుపనుందని సమాచారం.

ఈనాడు

ఆదివారం ఏప్రిల్ 12, 2026

# ఇక 'ఎన్‌సీఈఆర్‌టీ' డీమ్డ్ వర్సిటీ

- ఆర్ఐఈల్లో చేరే విద్యార్థులకు సంస్థ పేరిటే డిగ్రీలు, పట్టాలు
- కొత్తగా పీజీ, పీహెచ్‌డీ కోర్సులు పెట్టొచ్చు
- కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ

ఈనాడు, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యా, పాఠ్య ప్రణాళికలను రూపొందించే... ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సంస్థగా ఉన్న జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్‌టీ) ఇక డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారనుంది. ఫలితంగా తన పరిధిలో వివిధ రాష్ట్రాల్లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఆర్ఐఈ) కళాశాలల్లో ఇంటిగ్రేటెడ్ బీఈడీ చదివే విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ పేరిటే డిగ్రీ పట్టాలు ఇవ్వనుంది. ఇప్పటివరకు ఆ కళాశాలలు తమ రాష్ట్రాల్లోని ఏదో ఒక విశ్వవిద్యాలయం అనుబంధ గుర్తింపు(అఫిలియేషన్) పొంది...ఆ వర్సిటీల పేరిటే డిగ్రీలు అందజేసేవారు. ఇక నుంచి ఎన్‌సీఈఆర్‌టీ స్వయంప్రతిపత్తి గల వర్సిటీగా పనిచేయనుంది.

## దశాబ్దం నాటి ఆలోచన

ఇంజినీరింగ్‌కు ఐఐటీలు, ఎన్ఐటీలు, మెడికల్‌కు ఎయిమ్స్ తరహాలోనే ఉపాధ్యాయ విద్యకు జాతీయ స్థాయి విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఆరు ఆర్ఐఈలను కేంద్ర ప్రభుత్వం నెలకొల్పింది. మైసూరు, భోపాల్, భువనేశ్వర్, షిల్లాంగ్, అజ్‌మేర్‌లలో ఇవి ఉండగా.. ఏపీలోని నెల్లూరులో కొత్తగా మంజూరుకాగా.. దీనికి ఎన్‌సీఈఆర్‌టీ రూ. 340 కోట్లు కేటాయించింది. శాశ్వత క్యాంపస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఈ ఆర్ఐఈల్లో ఒకేసారి డిగ్రీ, బీఈడీ విద్యను చదివేలా నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సులతో పాటు కొన్ని పీజీ కోర్సులున్నాయి. అయితే డిగ్రీ పట్టాలివ్వాలంటే ఏదో ఒక వర్సిటీకి అనుబంధంగా ఉండాల్సిందే. అందుకే ఎన్‌సీఈఆర్‌టీకే డీమ్డ్ వర్సిటీ హోదా ఇవ్వాలన్న ప్రతిపాదన దశాబ్దకాలం క్రితమే వచ్చింది. జాతీయ నూతన విద్యా విధానం-2020 సైతం సిఫార్సు చేసింది. 2022 నుంచి దీనిపై కేంద్రం దృష్టి సారించింది. కేంద్ర ప్రతిపాదనతో యూజీసీ దానికి డీమ్డ్ హోదా ఇచ్చింది. ఈ మేరకు ఈనెల 10వ తేదీన కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. ఎన్‌సీఈఆర్‌టీతో పాటు దాని పరిధిలోని ఆర్ఐఈలు, భోపాల్‌లోని ఒకేషనల్ ఎడ్యుకేషన్ సంస్థ సైతం డీమ్డ్ వర్సిటీలో భాగంగా ఉంటాయి. 'మైసూరులోని ఆర్ఐఈలో కొన్ని సీట్లు ఏపీ, తెలంగాణ విద్యార్థులకు కేటాయించారు. అయినప్పటికీ కర్ణాటక తప్ప మిగిలిన రాష్ట్రాల వారు చేరితే అధిక ఫీజు చెల్లించాల్సి వస్తోంది. ఇక నుంచి అందరికీ సమానంగా రుసుము లుంటాయి' అని ఎన్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ శ్రీకాంత్ చెప్పారు. ఎన్‌సీఈఆర్‌టీకి 100 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందన్నారు.

## ఇవీ ఉపయోగాలు...

- ఇప్పటి వరకు ఉపాధ్యాయ విద్యకు సంబంధించిన కోర్సులే ఆర్ఐఈలో ఉండేవి. ఇప్పుడు ఇతర వర్సిటీల అనుమతులు లేకుండా సొంతగా పీజీ, పీహెచ్‌డీ కోర్సులను ప్రవేశపెట్టుకోవచ్చు. సీట్లు పెంచుకోవచ్చు. ఎన్‌సీఈఆర్‌టీ పేరిట పట్టాలివ్వొచ్చు.
- కేంద్ర ప్రభుత్వమిచ్చే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో కూడా పాల్గొనవచ్చు. న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపు పొందొచ్చు.
- అన్ని ప్రముఖ రాష్ట్రాల్లో ఆఫ్ క్యాంపస్‌లుగా ఆర్ఐఈలను ప్రారంభించుకోవచ్చు.

# ఇంటర్ కొత్త పాఠ్యపుస్తకాల ఆవిష్కరణకు బ్రేక్!

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాల సందర్భంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం కొత్త పాఠ్య పుస్తకాలను ఆవిష్కరించాలని సన్నాహాలు చేసినా.. దానికి బ్రేక్ పడినట్లు సమాచారం. వాస్తవానికి గత విద్యా సంవత్సరం (2025-26)లోనే సిలబస్ మార్చాలని ఇంటర్ బోర్డు భావించి అంతా సిద్ధం చేసింది. చివరి నిమిషంలో పుస్తకాల ముద్రణకు సమయం సరిపోదని ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి వాయిదా వేసింది. ఈ క్రమంలో బోర్డు అధికారులు 3 నెలల క్రితమే ప్రథమ సంవత్సరం సిలబస్‌ను తెలుగు అకాడమీకి అందించారు. అకాడమీ పాఠ్య పుస్తకాలను కూడా ముద్రించింది. వాటిని ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా ఆవిష్కరించాలని బోర్డు భావించింది. కొత్త సిలబస్‌తో పాటు క్యూఆర్ ముద్రణ తదితర మార్పులకు సీఎం రేవంత్‌రెడ్డి సైతం గతేడాదే ఆమోదించారు. తీరా ఇప్పుడు విడుదలకు ముందు పాత, కొత్త సిలబస్‌కు తేడాలేంటో వివరించాలని, మరికొన్ని వివరాలను అందించాలని బోర్డు అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ క్రమంలో కొత్త పుస్తకాల ఆవిష్కరణ ఆగిపోయింది.

వార్త, హైదరాబాద్, ఆదివారం 12, ఏప్రిల్ 2026

# రేపు దోస్త్ -2026 నోటిఫికేషన్ విడుదల

## జారీ చేయనున్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్

**హైదరాబాద్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యాసంవత్సరంలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)- 2026 నోటిఫికేషన్‌ను రేపు(సోమవారు) విడుదల చేయనున్నారు. సోమవారం ఉదయం 11.30 గంటలకు ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 130 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతో పాటు సుమారు 850 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో 2026-27లో డిగ్రీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఆదివారం ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో సోమవారం డిగ్రీ అడ్మిషన్లకు సంబంధించిన దోస్త్-2026 నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో 4.56 లక్షల సీట్లు ఉన్నాయి. ప్రతి ఏడాది సుమారు 2.56 లక్షల సీట్లు భర్తీ అవుతున్నాయి.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 12 ఏప్రిల్ 2026

# రేపు దోస్త్ నోటిఫికేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): ఇంటర్ ఫలితాల విడుదల నేపథ్యంలో డిగ్రీ ఫస్టియర్ ప్రవేశాల ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. ఈ క్రమంలో ఈనెల 13న సోమవారం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాల నోటిఫికేషన్‌ను సోమవారం ఉదయం 11:30గంటలకు విడుదల చేస్తామని పేర్కొన్నారు. మూడు విడుతల్లో సీట్లను భర్తీ చేస్తామని వెల్లడించారు. 15 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతాయని, వారం తర్వాత నుంచి వెబ్ ఆప్షన్లు ఉంటాయని ఆయన తెలిపారు.

# Inclusive reforms and constitutional principles essential for societal progress




HANS NEWS SERVICE
HYDERABAD

PROF V Balakista Reddy, Chairman of the Telangana Council for Higher Education, emphasised that inclusive reforms are vital for societal progress, with educational institutions playing a pivotal role. Addressing as the chief guest at the valedictory of the two-day National Seminar on Economic Reforms and the Indian Constitution, which concluded on Friday at Dr BR Ambedkar Open University, he noted that ignorance of constitutional principles hampers effective development.

The event was organised in collaboration with the Department of Economics and Government Degree College, Chanchalguda, as part of Social Empowerment Week. Highlighting global history, he stressed that policy updates must align with the Constitution, including curriculum reforms that encourage technological integration and multidisciplinary learning.

Prof E Revathi, Director of CESS, observed that economic inequalities persist despite constitutional guarantees, citing gender disparities and the lack of a minimum wage as key concerns. Presiding over the programme, Prof Chandra Mukherjee stressed the importance of social justice, urging that reforms ensure accountability and equity for marginalised groups. Guest of Honour Prof Pallavi Kabde remarked that poverty alleviation often fails due to unequal access, placing the responsibility on educational institutions to bridge these gaps.

Seminar Director Prof Patta Venkateswarlu reiterated that the purpose of the gathering was public benefit beyond political divisions. In a technical session, Akukuri Murali, Chairperson of the Telangana Education Commission, underscored that quality healthcare and education are essential for equity. He urged that education should foster deep thinking shaped by culture and leadership. This national seminar highlighted the urgent need for reforms that integrate constitutional principles to build a just and equitable society through persistent academic and policy-driven interventions across the state.

ఆంధ్రప్రభ

శుక్రవారం 10-4-2026

# 11 మందితో ఫీజులపై కమిటీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : రాష్ట్రంలోని ప్రయివేట్ వృత్తి విద్యా కళాశాలల ప్రవేశాలు,వార్షిక ఫీజులను నిర్ధారించి ప్రభుత్వానికి సిఫారసు చేసేందుకు కమిటీని (టీఏ ఎఫ్ఆర్సీ ,తెలంగాణ అడ్మిషన్లు,ఫీజుల రెగ్యులేటరీ ) పునర్ వ్యవస్థీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ గోపాల్ రెడ్డి కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్,జెఎన్టీయూ, ఉస్మానియా, మహాత్మాగాంధీ,ఆచార్య కాళోజీ నారాయ ణరావు హెల్త్ యూనివర్సిటీ ఉపకులతులు, ఆర్థిక శాఖకు చెందిన అధి కారి,సాంకేతిక విద్యకు సంబంధించిన నిపుణుడు, ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగారం,వైద్య విద్యకు సంబంధించి సిద్ధిపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విమలా థామస్, ఫైనాన్స్ నిపుణుల్లో చార్టెడ్ అకౌంటెంట్ నవీన్ రెడ్డి,న్యాయ నిపుణుల్లో హైకోర్టు న్యాయవాది జయా రెడ్డి, ఏఐసీటీఈ, ఎంసీఐ, బార్ కౌన్సిల్, ఎన్సీటీఈల తరపున,విద్యా శాఖ,వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# డిగ్రీ కాలేజీల్లో కొత్త యూజీ కోర్సులు

- కళాశాలల్లో ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరి
- నియమాలు ఉల్లంఘిస్తే షోకాజ్‌నోటీ-సులు
- టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ :రాష్ట్రంలోని ఉన్నత విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి అన్నారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల నైపుణ్యాలకు అనుగుణంగా వినూత్నమైన యూజీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. గురువారం నిర్వహించిన ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. కొత్త కోర్సుల రూపకల్పనలో వైస్-ఛాన్సలర్లు, సబ్జెక్ట్ నిపుణుల సూచనలు తీసుకున్నామని, వీటిపై టీశాట్ ద్వారా అవగాహన కల్పిస్తామని చైర్మన్ పేర్కొన్నారు. విద్యార్థులకు క్షేత్రస్థాయి అనుభవం కోసం కళాశాలలు తప్పనిసరిగా వివిధ సంస్థలతో ఇంటర్న్‌షిప్ ఒప్పందాలు చేసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసనలో తోడ్పడేందుకు అధికారిక వెబ్‌సైట్‌లో ఏఐ ఆధారిత ట్యూటర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు.

డిగ్రీ ప్రవేశాల ప్రక్రియపై చైర్మన్ స్పందిస్తూ.. ఇంటర్మీడియట్ ఫలితాలు వచ్చినవెంటనే దోస్త్-2026 నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. 15 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు ఉన్న కళాశాలల విద్యార్థుల కోసం స్లైడింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. అయితే, దోస్త్ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశాలు కల్పించే కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా అటువంటి సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. విద్యాసంస్థల్లో పారదర్శకతను పెంచేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. విద్యార్థుల సంక్షేమంతో పాటు అకడమిక్ క్రమశిక్షణను మెరుగుపరచడమే దీని ప్రధాన ఉద్దేశమని పీఎంయూ సమావేశంలో స్పష్టం చేశారు.

ప్రస్తుతం అమలులో ఉన్న బకెట్ సిస్టమ్ (కోర్సుల ఎంపిక విధానం) పై సమీక్షకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. పొరుగు రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను పరిశీలించి, వచ్చే విద్యా సంవత్సరానికి తగిన మార్పులు సూచించాలని ఈ కమిటీని కోరినట్లు ఆయన పేర్కొన్నారు. సాంకేతికత వినియోగం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

మన తెలంగాణ
శుక్రవారం 10, ఏప్రిల్ 2026

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లోనూ ఎఫ్ఆర్ఎస్

- విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు
- ఇప్పటికే ప్రభుత్వ కాలేజీల్లో అమలు
- ఇంటర్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు దోస్త్ నోటిఫికేషన్

**మనతెలంగాణ/హైదరాబాద్** : రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లోనూ విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్ అమలవుతుండగా, వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రైవేట్‌లోనూ అమలు చేయనున్నారు. సంబంధిత విశ్వవిద్యాలయాలు తమ పరిధిలోని కళాశాలలకు సర్క్యులర్ జారీ చేసి ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని నిర్ణయించారు. అనేక డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోయినా వారి నుంచి భారీమొత్తంలో అదనపు ఫీజులు వసూలు చేస్తూ పరీక్షలకు అనుమతిస్తున్నట్లు విద్యాశాఖ దృష్టి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో డిగ్రీ కాలేజీల్లో తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తద్వారా విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారా..లేదా..? అనేది అధికారులు పర్యవేక్షించనున్నారు. సచివాలయంలో గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్(పిఎంయు) సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, వివిధ వర్సిటీల వైస్ ఛాన్సలర్లు, ఉన్నతాధికారులు పాల్గొని డిగ్రీ కోర్సులలో తీసుకురావాల్సిన మార్పులపై చర్చించారు. ఈ నెల 13వ తేదీన విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం నిర్వహించి కొత్త కోర్సులపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇంటర్ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శుక్రవారం 10 ఏప్రిల్ 2026

# డిగ్రీలో బకెట్ సిస్టమ్‌ను ఏం చేద్దాం ?

- ప్రభుత్వవర్గాల మల్లగుల్లాలు
- కమిటీ ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): డిగ్రీలో బకెట్ సిస్టమ్‌ను ఉంచుదామా? ఎత్తేద్దామా? అని సర్కార్ మల్లగుల్లాలు పడుతున్నది. కొనసాగించడం ద్వారా తలెత్తనున్న సమస్యలు.. తొలగించడం ద్వారా ఎదురయ్యే చిక్కులపై తర్జనభర్జన చేస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఉన్నతస్థాయి కమిటీ వేయాలని నిర్ణయించింది. గురువారం సచివాలయంలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ) సమావేశంలో నిర్ణయించింది. ఈ కమిటీ తెలంగాణతోపాటు పొరుగు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలు పరిశీలించాలని నిర్దేశించింది. వచ్చే విద్యా సంవత్సరంనాటికి తగిన సూచనలు చేయాలని, సవరణలు సూచించాలని పేర్కొన్నది. అలాగే పీఎంయూ సమావేశంలో రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు, విద్యార్థుల హాజరు, డాటా నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి దోస్త్ నోటిఫికేషన్‌ను ఇంటర్ ఫలితాల తర్వాత విడుదల చేయాలని నిర్ణయించారు. అన్ని కాలేజీలు విధిగా ఈ విధానాన్ని పాటించాల్సిందేనని స్పష్టంచేశారు. పాటించని కాలేజీలకు దోస్త్ కన్వీనర్, ఓయూ వైస్ చాన్స్‌లర్ ద్వారా నోటీసులు జారీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా స్లైడింగ్ సిస్టం ప్రవేశపెట్టాలని సంకల్పించారు. ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో ఫేసియల్ రికగ్నైజేషన్ విధానంలో హాజరు నమోదు, అన్ని విద్యాసంస్థలు కచ్చితంగా హాజరుశాతాన్ని అమలు చేయాలని సంకల్పించారు. టీజీసీహెచ్ఈ చైర్మన్ మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం నుంచి వినూత్న యూజీ కోర్సులు ప్రవేశపెట్టాలని నిర్ణయించామని తెలిపారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
10.04.2026
www.v6velugu.com

# డిగ్రీ కాలేజీల్లో 15 శాతంలోపు అడ్మిషన్లుంటే స్లైడింగ్

- ప్రైవేటు, సర్కారు కాలేజీల్లోనూ ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి
- పీఎంయూ మీటింగ్‌లో అధికారుల నిర్ణయం

**హైదరాబాద్, వెలుగు:** సర్కారుతో పాటు ప్రైవేటు కాలేజీల్లోనూ ఫేషియల్ అటెండెన్స్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సర్కారు కాలేజీల్లో అమలుకు ఆదేశాలివ్వగా, ప్రైవేటు కాలేజీల్లోనూ అమలు చేసేందుకు యూనివర్సిటీ వీసీలు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. గురువారం సెక్రటేరియెట్ లో ఉన్నత విద్యాశాఖపై ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ) సమావేశం జరిగింది. దీనిలో హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ సెక్రటరీ యోగిత రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు పాల్గొనగా.. అడ్మిషన్లు, అటెండెన్స్, కొత్త కోర్సులపై సమీక్షించారు. కాలేజీల్లో విద్యార్థుల హాజరు విషయంలో ఇకపై స్ట్రిక్ట్‌గా ఉండాలని నిర్ణయించారు. 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్‌ను ఇంటర్ ఫలితాల వచ్చిన తెల్లారే ఇవ్వాలని నిర్ణయించారు. దోస్త్ ద్వారా 15 శాతం లేదా అంతకంటే తక్కువగా అడ్మిషన్లు వచ్చిన కాలేజీల విద్యార్థులు మెరుగైన అవకాశాల కోసం వేరే కాలేజీలకు వెళ్లేలా స్లైడింగ్ వెసులుబాటు కల్పించనున్నారు.

**షెడ్యూల్ పాటించకపోతే షోకాజ్**

నాన్ దోస్త్ కాలేజీల అడ్మిషన్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పీఎంయూ నిర్ణయించింది. ఆయా కాలేజీలు కూడా దోస్త్ షెడ్యూల్‌కు అనుగుణంగా డిగ్రీ అడ్మిషన్లు చేపట్టాలని ఆదేశించింది. షెడ్యూల్ పాటించని కాలేజీలకు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ లేదా దోస్త్ కన్వీనర్ ద్వారా షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు. అలాగే, ప్రస్తుతం ఉన్న డిగ్రీ కోర్సుల్లోని బకెట్ సిస్టమ్ పై రివ్యూ చేసేందుకు ఒక కమిటీని వేయాలని తీర్మానించారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను స్టడీ చేసి, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన మార్పులు చేయాలని ఈ కమిటీకి సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి సరికొత్త ఇన్నోవేటివ్ యూజీ కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఓయూ వీసీ కుమార్ తోపాటు విద్యాశాఖ అధికారులు, పలువురు వీసీలు పాల్గొన్నారు.

# ఎప్ సెట్‌లో 5,918 మంది దరఖాస్తుల ఎడిట్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీజీ ఎప్ సెట్ అప్లికేషన్ ఎడిట్ ఆప్షన్ల ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,918 మంది అభ్యర్థులు తమ వివరాలను మార్చుకున్నట్లు ఎప్ సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లోనే 4,566 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 1,348 మంది తమ వివరాలను సవరించుకున్నారు. ఇక ఇంజినీరింగ్, అగ్రికల్చర్ రెండింటికీ దరఖాస్తు చేసుకున్న వారిలో నలుగురు మాత్రమే ఎడిట్ ఆప్షన్‌ను వాడుకున్నారు. అభ్యర్థులు ప్రధానంగా పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, కేటగిరీ, అడ్రస్ వంటి వివరాల్లో జరిగిన తప్పులను సరిచేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శుక్రవారం 10 ఏప్రిల్ 2026

## రేపు ఇంటర్ ఫలితాలు!

హైదరాబాద్, ఏప్రిల్ 9(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాలు శనివారం విడుదలయ్యే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 25న ప్రారంభమైన ఈ పరీక్షలు మార్చి 18తో ముగిశాయి. సమాధాన పత్రాల మూల్యాంకనం గతనెలా ఖరులోనే పూర్తయింది. అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులై కేవలం ఒక సబ్జెక్టులో ఒకటి రెండు మార్కులతో ఫెయిలైన విద్యార్థుల సమాధానపత్రాలను ఈసారి మళ్లీ మూల్యాంకనం చేశారు. ఈ ప్రక్రియ కూడా ఇటీవలే ముగిసింది. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి తీసుకుని ఫలితాలను ఈనెల 11న విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈసారి ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,97,075 మంది హాజరయ్యారు. వీరిలో 4,89,126 మంది ప్రథమ సంవత్సరం, 5,07,949 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు

## యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీలో బీటెక్, బీఎస్సీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చాన్సలర్‌గా వ్యవహరిస్తోన్న యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (వైఐఎస్‌యూ) కొత్త విద్యావిధానానికి శ్రీకారం చుట్టింది. గచ్చిబౌలిలోని ఐఐటీ క్యాంపస్ వేదికగా.. పరిశ్రమలు, హాస్పిటల్స్ భాగస్వామ్యంతో రెండు నూతన అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రకటించింది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కోర్సులను రూపొందించినట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ వి.ఎల్.వి.ఎస్.ఎస్. సుబ్బారావు వెల్లడించారు. ఇందులో భాగంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెటిరో, భారత్ బయోటెక్ వంటి దిగ్గజ ఫార్మా సంస్థల భాగస్వామ్యంతో 'బీటెక్ ఇన్ అప్లైడ్ లైఫ్ సైన్సెస్ కోర్సు'ను రూపొందించామని చెప్పారు. ఈ కోర్సులో మొదటి సంవత్సరం మాత్రమే తరగతి గదిలో విద్యాబోధన ఉంటుంది. మిగిలిన కాలమంతా విద్యార్థులు ఆయా కంపెనీలలో నేరుగా ప్రాక్టికల్ శిక్షణ పొందుతారు. చివరిసంవత్సరం ఇంటర్న్‌షిప్‌కు కేటాయించారు. మరోవైపు, ఏఐజీ ఆసుపత్రి భాగస్వామ్యంతో 'బీఎస్సీ ఇన్ కార్డియోవాస్కులర్ సైన్సెస్' కోర్సును అందుబాటులోకి తెచ్చారు. ఈ కోర్సు చదివే విద్యార్థులు ఆసుపత్రి వాతావరణంలోనే నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతారని వైస్ చాన్సలర్ చెప్పారు. ట్యుటోరియల్స్ పాయింట్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హ్యూమన్ రిసోర్సెస్, సాఫ్ట్ స్కిల్స్, ఎథికల్ హ్యాకింగ్ వంటి విభిన్న రంగాల్లో సుమారు 75 రకాల డిజిటల్ కోర్సులు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. బీటెక్ కోర్సుకు ఏడాదికి దాదాపు రూ. 1.75 లక్షలు, బీఎస్సీ కోర్సుకు సుమారు రూ.1 లక్షగా ఫీజులు నిర్ణయించారు. ప్రవేశపరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. త్వరలోనే ప్రవేశ పరీక్ష తేదీలను వెల్లడించనున్నారు.

# 'డిగ్రీ'లో 75% హాజరు తప్పనిసరి

### తగ్గితే ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు.. విద్యార్థులను పరీక్షలకూ అనుమతించరు

- ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో ఎఫ్ఆర్‌సీ
- విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్
- కాలేజీలన్నీ దోస్త్‌లోనే.. ఈసారి స్లైడింగ్
- విద్యాశాఖ ఉన్నతస్థాయి భేటీలో నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): ఇక నుంచి డిగ్రీ వార్షిక పరీక్షలు రాయాలన్నా, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర ఉపకారవేతనాలు పొందాలన్నా విద్యార్థులకు కనీసం 75శాతం హాజరు తప్పనిసరిగా ఉండాల్సిందే. కనీస హాజరు తగ్గితే ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఇతర ఉపకార వేతనాలు నిలిపివేయాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 75 శాతం హాజరు నిబంధన కేవలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే ఉంది. ప్రైవేటు కాలేజీల విద్యార్థులు ఏడాదంతా తరగతులకు రాకపోయినా వార్షిక పరీక్షలు అనుమతిస్తున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య తగ్గేందుకు ఇదీ ఓ కారణమని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అన్ని కాలేజీలకు కనీస హాజరు నిబంధనను తప్పనిసరి చేయాలని, హాజరు తగ్గితే వార్షిక పరీక్షలకూ అనుమతించకూడదని విద్యాశాఖ నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా నేతృత్వంలో గురువారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, ప్రభుత్వ వర్సిటీల వీసీలు పాల్గొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు చేయనున్న అంశాలపై చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని డిగ్రీ కాలేజీలు తప్పనిసరిగా ఎఫ్ఆర్‌సీ హాజరును అమలు చేయాలని నిర్దేశించారు. డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ నోటిఫికేషన్‌ను ఇంటర్ ఫలితాల తర్వాతే విడుదల చేయాలని, కాలేజీలో 15శాతం లోపు ప్రవేశాలుంటే ఇతర కాలేజీల్లో ప్రవేశాలు పొందేందుకు స్లైడింగ్ అవకాశం కల్పించాలన్న అంశమూ చర్చకు వచ్చింది. ఇప్పటివరకు కొన్ని కాలేజీలు దోస్త్‌లో చేరకుండా సొంతంగా ప్రవేశాలు చేపడుతుండగా.. వాటిని రద్దు చేసి అనిన ప్రైవేట్ విద్యా సంస్థలను దోస్త్ పరిధిలోకి తేవాలని నిర్ణయించారు. ఆదేశాలను పాటించని కాలేజీలకు షోకాజ్ నోటీసు జారీ చేస్తామని పేర్కొన్నారు. ఒక గ్రూపులో ప్రవేశం పొందిన విద్యార్థి మరో గ్రూప్ సబ్జెక్టును ఎంచుకునే (బకెట్) విధానంపై సమీక్షించి.. మరింత మెరుగైన విధానం రూపొందించాలని, ఇందుకోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాలేజీలో చేరిన తొలి రోజే డిగ్రీ విద్యార్థులందరికీ ఉచితంగా రీడింగ్ మెటీరియల్ అందించాలన్న నిర్ణయానికి వచ్చారు.

ఈనాడు

శుక్రవారం ఏప్రిల్ 10, 2026

## ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లోనూ

# ముఖ గుర్తింపు హాజరు

- ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ సమావేశంలో నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: కొత్త విద్యా సంవత్సరం(2026-27)) నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ఆర్ఎస్) విధానం అమలు చేయనున్నారు. సచివాలయంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఛైర్‌పర్సన్‌గా ఉన్న దోస్త్‌కు సంబంధించిన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్(పీఎంయూ) సమావేశం గురువారం జరిగింది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పలువురు వీసీలు పాల్గొన్న ఈ సమావేశంలో డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వర్సిటీలు తమ పరిధిలోని కళాశాలలకు ఆదేశాలు జారీ చేసి తప్పనిసరిగా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని వీసీలకు యోగితారాణా సూచించారు. ఇంటర్ ఫలితాలు విడుదలైన మరుసటి రోజే దోస్త్ షెడ్యూల్ జారీ చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కొత్త డిగ్రీ కోర్సులకు సంబంధించి స్టడీ మెటీరియల్‌ను వెబ్‌సైట్లో ఉంచుతామని, దాన్ని విద్యార్థులంతా వినియోగించుకోవచ్చని బాలకిష్టారెడ్డి హామీ ఇచ్చారు. సమావేశంలో వీసీలు అల్తాఫ్ హుస్సేన్, ఎం.కుమార్, ప్రతాప్‌రెడ్డి, ఉమేష్‌కుమార్, యాదగిరిరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ముఖ్య నిర్ణయాలివీ...

★ అన్ని కళాశాలలు దోస్త్ ద్వారానే ప్రవేశాలు నిర్వహించాలి. ప్రస్తుత నాన్ దోస్త్ కళాశాలలూ ఇకపై దోస్త్ పరిధిలోకి రావాలి. ఆదేశాలను పాటించని కళాశాలలకు నోటీసులు జారీ చేయాలి. ★ 15%, అంతకంటే తక్కువ మంది చేరిన కళాశాలల్లో విద్యార్థులు మెరుగైన అవకాశాల కోసం ఇతర కళాశాలలకు మారేందుకు స్లైడింగ్ అవకాశం కల్పిస్తారు. ★ ప్రస్తుతం ఆయా కోర్సుల్లో మూడు సబ్జెక్టులను ఎంపిక చేసుకునేందుకు బకెట్ సిస్టమ్ అమల్లో ఉండగా తగిన సవరణలు సూచించేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2027-28 విద్యా సంవత్సరంలో వాటిని అమలు చేస్తారు.

THE HINDU
Hyderabad
Thursday, April 9, 2026
HYDERABAD

# Beware of fake colleges, TGCHE warns students

The Hindu Bureau
HYDERABAD

Telangana Council of Higher Education (TGCHE) has issued a public alert, warning students and parents against admissions in unauthorised institutions. It referred to a management operating under the names 'Aditya Degree Colleges' and 'Aditya Business Schools' in Hyderabad and stated that those colleges do not have any permissions.

It also pointed out that the management had notified admissions through the Aditya Degree Admission Test (ADAT) and was recruiting faculty without securing mandatory approvals from TGCHE or any other recognised university.

"No permissions have been granted to such colleges for the 2026-27 academic year, and no affiliation process has been initiated by Osmania University," it said.

Valid undergraduate admissions in the State are conducted only through the Degree Online Services, Telangana (DOST) platform, it added.

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
09.04.2026
www.v6velugu.com


# జేఎన్టీయూహెచ్ తనిఖీలు నామమాత్రం కావొద్దు

- టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్

**హైదరాబాద్, వెలుగు:** జేఎన్టీయూహెచ్ పరిధిలోని ఇంజినీరింగ్ కాలేజీల్లో నిర్వహించే 'ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఎఫ్ఎఫ్ సీ)' తనిఖీలు నామమాత్రంగా సాగకూడదని, వాటిని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ స్టేట్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ( టీఎస్‌టీసీఈఏ) డిమాండ్ చేసింది. బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కాలేజీ మేనేజ్మెంట్లు చెప్పే అబద్ధాలను పక్కన పెట్టి, క్షేత్రస్థాయి వాస్తవాలను యూనివర్సిటీ పరిశీలించాలని ఎఫ్ఎఫ్ సీని కోరారు. రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ కాలేజీల్లో అర్హత లేని ప్రిన్సిపాళ్లు ఉన్నట్లు జేఎన్టీయూహెచ్ స్వయంగా అంగీకరించిందని సంతోష్ కుమార్ గుర్తు చేశారు. అర్హత లేని వారు కీలక పదవుల్లో ఉన్నప్పుడు ఆ కాలేజీలకు అఫిలియేషన్ (అనుమతులు) ఎలా ఇస్తారు? అని ఆయన ప్రశ్నించారు. అటువంటి కాలేజీల జాబితాను వెంటనే యూనివర్సిటీ వెబ్ సైట్‌లో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.కాలేజీలు టీఏఎఫ్ఆర్‌సీ, యూనివర్సిటీలకు ఇచ్చే అఫిడవిట్లలో ఏడో వేతన సంఘం ప్రకారం జీతాలు ఇస్తున్నామని తప్పుడు సమాచారం ఇస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం అఫిడవిట్లను నమ్మకుండా లెక్చరర్ల ఫామ్ 16, ఫామ్ 26 ఏఎస్‌తో పాటు ఏడాది కాలపు బ్యాంక్ స్టేట్‌మెంట్లను తనిఖీ చేయాలని సూచించారు. అప్పుడే మేనేజ్మెంట్ల అసలు మోసాలు బయటపడతాయని, అధ్యాపకులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఐఐటీహెచ్‌కు మార్గదర్శిగా సతీశ్‌రెడ్డి

**మూడు సంవత్సరాల పాటు గౌరవ సలహాదారు**



కంది, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : దేశాన్ని అంతరిక్ష యుద్ధ శక్తుల సరసన నిలిపిన రక్షణశాస్త్ర దిగ్గజం డా.సతీశ్‌రెడ్డి ఇప్పుడు విద్యారంగానికి సేవలు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీహెచ్‌కు మూడు సంవత్సరాలపాటు గౌరవ సలహాదారుగా ఆయన్ను కేంద్ర ప్రభుత్వం బుధవారం నియమించింది. డా.సతీశ్‌రెడ్డి తన కెరీర్‌లో పలు కీలక పదవులు అలంకరించారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(డీఆర్‌డీవో) ఛైర్మన్‌గా, రక్షణశాఖ ఆర్‌అండ్‌డీ కార్యదర్శిగా, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్‌గా, రక్షణ మంత్రి శాస్త్రీయ సలహాదారుగా ఆయన పనిచేశారు. ప్రస్తుతం జాతీయ భద్రతా సలహా బోర్డు సభ్యుడిగా సేవలందిస్తున్నారు. దేశ రక్షణ సామర్థ్యాలను పెంచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. శాటిలైట్ వ్యతిరేక క్షిపణి పరీక్ష విజయవంతంగా జరిపి హైపర్‌సోనిక్ మిస్సైల్ టెక్నాలజీలో దేశాన్ని ముందుకు నడిపించిన గొప్ప శాస్త్రవేత్తగా గౌరవం దక్కించుకున్న సతీశ్‌రెడ్డి ఐఐటీహెచ్‌కు మార్గదర్శకులు కావడం గర్వకారణమని ఐఐటీహెచ్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆయన సలహాలతో డిఫెన్స్ టెక్నాలజీలో విద్యార్థులకు కొత్త అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాలు, హైపర్‌సోనిక్ మిస్సైళ్ల తయారీలో పని చేసిన శాస్త్రవేత్త ఐఐటీహెచ్‌లో యువ ఇంజనీర్లకు నేరుగా మార్గనిర్దేశం చేయనుండడం ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన బాసటగా నిలుస్తుందని ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి తెలిపారు.

# ఆదిత్య విద్యాసంస్థలకు అనుమతుల్లేవు: టీజీసీహెచ్‌ఈ

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఆదిత్య, బిజినెస్ స్కూళ్లు, ఆదిత్య డిగ్రీ కాలేజీల పేరుతో హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన విద్యాసంస్థలకు ప్రభుత్వ అనుమతుల్లేవని తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) స్పష్టం చేసింది. ఈ కాలేజీలు ఆదిత్య డిగ్రీ అడ్మిషన్ టెస్ట్ పేరుతో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నాయని, సిబ్బందిని నియమించుకుంటున్నాయని విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ బుధవారం తెలిపారు. అనుమతుల్లేకుండా ప్రవేశాలు చేస్తున్నందున ఆ సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ విద్యాసంస్థల్లో చేరవద్దని కోరారు.

# విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు జేఎన్‌టీయూ నోటిఫికేషన్

**విదేశీ పౌరులు, గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయుల పిల్లల నుంచి దరఖాస్తుల ఆహ్వానం**

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్ కళాశాలల్లో విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు ఫారెన్ రిలేషన్స్ విభాగం నోటిఫికేషన్ జారీ చేసింది. ఫారెన్ నేషనల్స్ (ఎఫ్ఎన్), ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా (ఓసీఐ), చిల్డ్రన్ ఆఫ్ ఇండియన్ వర్కర్స్ ఇన్ గల్ఫ్ కంట్రీస్ (సీఐడబ్ల్యూజీ) కోటాలో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీహెచ్‌డీ తదితర విభాగాల్లో



మొత్తం 180 సీట్లను భర్తీ చేయనున్నారు. బీటెక్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్ సైన్స్, సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, జియో ఇన్ఫర్మాటిక్స్, బీబీఏ అనలిటిక్స్, బీఫార్మసీ.. తదితర అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలు కోరుకునే అభ్యర్థులు

మిగతా 6వ పేజీలో..

# విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు జేఎన్‌టీయూ నోటిఫికేషన్

(5వ పేజీ తరువాయి)

ఏప్రిల్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలని ఫారెన్ రిలేషన్స్ విభాగం డైరెక్టర్ వసుమతి తెలిపారు. ఎంబీఏ, ఎంటెక్, ఎం.ఫార్మసీ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆగస్టు 17లోగా, పీహెచ్‌డీ ప్రవేశాలకు అక్టోబరు 30లోగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన మరింత సమాచారం కోసం విద్యార్థుల లేదా వారి తల్లిదండ్రులు.. జేఎన్‌టీయూ పరిపాలనా భవనం రెండో అంతస్తులోని ఫారిన్ రిలేషన్స్ విభాగాన్ని సంప్రదించాల్సింగా డైరెక్టర్ వసుమతి కోరారు.

ఈనాడు    గురువారం ఏప్రిల్ 9, 2026

# డిగ్రీకీ ప్రవేశ పరీక్ష..?



● చర్చిస్తున్న ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ ● ఈసారి 'దోస్త్' ద్వారానే ప్రవేశాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి కూడా ప్రవేశ పరీక్ష ఉంటుందా? సొంతగా ప్రవేశాలు జరుపుకొంటున్న 'నాన్ దోస్త్' డిగ్రీ కళాశాలలను గాడిలో పెట్టాలంటే అదే మార్గమా..? దీనిపై ఉన్నత విద్యామండలి, కళాశాల విద్యాశాఖ సమాలోచనలు చేస్తున్నాయి. సాధారణంగా ఇంటర్ ఫలితాల అనంతరం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలకు షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఇటీవల విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు సమావేశమై చర్చించారు. రాష్ట్రంలో మొత్తం 826 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో దోస్త్ ద్వారా సీట్లను భర్తీ చేస్తున్నారు. అదే సమయంలో దాదాపు 70 ప్రైవేట్ కళాశాలలు సొంతంగా ప్రవేశాలు జరుపుకొంటున్నాయి. ఇందులో కొన్ని కళాశాలలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఎనిమిదేళ్లుగా ఈ తంతు జరుగుతున్నా కనీసం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసి తగిన పరిష్కారం కోసం విద్యాశాఖ ప్రయత్నించలేదు. తాజాగా దీనిపై అధికారులు దృష్టి సారించారు. ప్రవేశ పరీక్షతో కళాశాలలన్నింటినీ ఒకేతాటిపైకి తీసుకొచ్చేలా చేయాలనుకుంటున్నారు. 2027-28 విద్యా సంవత్సరంలో నాన్ దోస్త్ కళాశాలల సమస్య కొలిక్కి తెస్తామని వారు చెబుతున్నారు. జాతీయ విద్యా విధానం కూడా ఎంట్రన్స్ ద్వారా ప్రవేశాలు చేపట్టాలని సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. విధివిధానాల కోసం సమయం పట్టే అవకాశం ఉండటంతో ఈసారికి దోస్త్ ద్వారానే డిగ్రీ ప్రవేశాలు జరపనున్నారు.

### ఒక్క విద్యార్థీ చేరకున్నా..

దోస్త్ పరిధిలోని 826 కళాశాలల్లో 3.77 లక్షల సీట్లున్నాయి. అందులో 1.75 లక్షల సీట్లే నిండుతున్నాయి. 70 కళాశాలల్లో ఒక్క విద్యార్థీ చేరటం లేదు. కొన్ని వందల కోర్సుల్లో ఒక్క సీటూ భర్తీ కావడం లేదు. ఫలితంగా దాదాపు 60% సీట్లు మిగిలిపోతున్నాయి. జీరో ప్రవేశాల కళాశాలలు, కోర్సులను రద్దు చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం జరగకపోవడంతో రద్దు మాటలకే పరిమితమవుతోంది. ఈసారి దీనిపైనా నిర్ణయం తీసుకుంటామని ఓ అధికారి తెలిపారు.

---

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో

# రెండు కొత్త కోర్సులు ప్రారంభం

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో 2026-27 విద్యాసంవత్సరానికి కొత్తగా రెండు డిగ్రీ కోర్సులు ప్రారంభించారు. గచ్చిబౌలిలోని వర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వీసీ సుబ్బారావు, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ సుధాకర్, ఏఐజీ ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.మౌనిక, డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ హెచ్ఆర్ డైరెక్టర్ సతీశ్‌కుమార్ నూతన కోర్సుల బ్రోచర్ ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ.. 'విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించే లక్ష్యంతో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల్లో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకొచ్చాం. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్, హెటిరో, భారత్ బయోటెక్ వంటి ప్రముఖ సంస్థలతో కలిసి ప్రారంభించిన నాలుగేళ్ల 'బీటెక్ ఇన్ అప్లైడ్ లైఫ్ సైన్సెస్' కోర్సులో మొదటి సెమిస్టర్‌కు మాత్రమే క్లాస్‌రూం శిక్షణ ఉంటుంది. మిగిలిన సెమిస్టర్లు ఆయా భాగస్వామ్య కంపెనీల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తాం. ఎంపీసీ, ఎంబైపీసీ విద్యార్థులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. బైపీసీ విద్యార్థుల కోసం ఏఐజీ ఆసుపత్రితో కలిసి ప్రారంభించిన మూడేళ్ల 'బీఎస్సీ కార్డియో వాస్క్యులర్ సైన్సెస్' కోర్సు పూర్తిగా ఏఐజీ ఆసుపత్రిలోనే కొనసాగుతుంది. ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఆయా కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తాం' అని తెలిపారు.



కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సుధాకర్, సుబ్బారావు, సతీశ్‌కుమార్, మౌనిక

# TGCHE launches first-of-its-kind structured internship programme

HANS NEWS SERVICE
HYDERABAD




TO strengthen student employability and professional readiness, the Telangana State Council of Higher Education (TGCHE) has launched its first-of-its-kind structured internship programme on Tuesday. The programme is designed to enhance students' career prospects, build professional skills, and provide exposure to higher education governance and policy making. Announcing the launch, Prof. Reddy revealed that 15 students from Andhra Mahila Sabha College of Law for Women have been selected as the first batch of interns. He emphasised that internships have now become a critical prerequisite for employment opportunities, offering industry exposure, practical knowledge, and even pre-placement offers (PPOs) from leading organisations. He noted that the initiative would help bridge the gap between classroom learning and workplace realities. The internship programme is designed to give students a comprehensive understanding of higher education administration, policy formulation, and institutional functioning. Interns will work under the guidance of experienced mentors and will be continuously evaluated based on work quality, time management, professional conduct, and creativity. Prof. Reddy explained that the initiative is part of TGCHE's broader vision to systematically nurture talented youth in research, policy design, and educational leadership. He added that the programme would encourage innovation and multidisciplinary collaboration, and would prepare students to take on leadership roles in the education sector in the future.

By connecting academic learning with governance and policy, the internship program is a significant step in preparing the next generation of education leaders in Telangana.

It equips students with practical skills and gives them a chance to contribute to the state's higher education transformation.

బుధవారం । 8 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీ సీపీజీఈటీ కన్వీనర్‌గా ప్రొఫెసర్ రాజేందర్



కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) కోర్సుల్లో 2026-2027 విద్యాసంవత్సరానికి ప్రవేశ పరీక్ష నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కేయూకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం టీజీ సీపీజీఈటీ-2026 కన్వీనర్‌గా కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ కె.రాజేందర్‌ను నియమించారు. వీసీ ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం రాజేందర్ కేయూ పరీక్షల నియంత్రణాధికారిగా, కామర్స్ విభాగం డీన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఖమ్మం పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, కేయూ ఎస్ఎఫ్‌సీ కోర్సుల డైరెక్టర్‌గా, అదనపు పరీక్షల నియంత్రణాధికారిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. త్వరలోనే టీజీ సీపీజీఈటీ-2026 నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రాజేందర్ తెలిపారు. యూనివర్సిటీలోని అడ్మిషన్ల డైరెక్టరేట్ భవనంలోనే ఈ టీజీ సీపీజీఈటీ కార్యాలయం ఏర్పాటు చేయాలనే యోచనలో వర్సిటీ అధికారులున్నారు. సిబ్బందిని కూడా నియమించుకునే అవకాశం ఉంది.

www.ntnews.com | నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 8 ఏప్రిల్ 2026

# డిగ్రీలో మళ్లీ సీట్ల కోత!

**2 లక్షల వరకు తగ్గే అవకాశం**

- రాష్ట్రంలో మొత్తం 4.4లక్షల సీట్లు
- సగం సీట్లు కూడా నిండని పరిస్థితి
- మూడో వారంలో దోస్త్ నోటిఫికేషన్
- సీట్లు తగ్గించిన తర్వాతే విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డిగ్రీ సీట్లకు మళ్లీ కోత పడబోతున్నది. ఒక్క ఫస్టియర్‌లోనే దాదాపు 2 లక్షల సీట్లు తగ్గనున్నాయి. అంటే సగం సీట్లు కోల్పోవాల్సి వస్తుంది. రాష్ట్రంలో 965 డిగ్రీ కాలేజీలు, 4,40,107 సీట్లు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరంలో 2,05,140 సీట్లు(46శాతం) సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఏకంగా 2,34,967 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అంటే సగం సీట్లు కూడా నిండని పరిస్థితి. ఈ నెల 14లోపు ఇంటర్ ఫలితాలు విడుదలకానున్నాయి. మూడో వారంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదల కానున్నది. భర్తీకాని సీట్లను తగ్గించిన తర్వాతే దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్న ఆలోచనలో అధికారులు ఉన్నారు. సోమవారం దోస్త్‌పై కీలక సమావేశం జరిగింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, భర్తీకాని సీట్లను తగ్గించే అంశంపైనే చర్చ జరిగింది. అయితే, ఈ ఏడాది కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు 160 కాలేజీలు ఆసక్తి చూపించాయి. వీటికి అదనపు సీట్లు ఇవ్వకూడదని నిర్ణయించారు. ఇప్పటికే ఉన్న సీట్లను రద్దుచేసుకుంటేనే కొత్త సీట్లు ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇక జీరో అడ్మిషన్ కాలేజీలు, 15 మంది/15 శాతం అంతకంటే తక్కువ సీట్లు నిండిన కాలేజీలను కూడా పక్కనబెట్టాలన్న ఆలోచన చేస్తున్నారు.

**64 జీరో అడ్మిషన్ కాలేజీలు**

ఉమ్మడి రాష్ట్రంలో డిగ్రీ కాలేజీలకు ఇబ్బడిముబ్బడిగా అనుమతులిచ్చారు. ఇంటర్ సెకండియర్‌లో ఏటా 3.3 లక్షల మంది మాత్రమే ఉత్తీర్ణులవుతున్నారు. కానీ, డిగ్రీ ఫస్టియర్‌లో 4.4లక్షల సీట్లకు అనుమతిచ్చారు. ఇంజినీరింగ్, ఫార్మసీలో చేరినవారు మినహా ఏటా రెండు లక్షల మంది మాత్రమే డిగ్రీలో చేరుతున్నారు. ఇదిలా ఉంటే, రాష్ట్రంలో జీరో అడ్మిషన్ కాలేజీల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. 2025-26 విద్యాసంవత్సరంలో 64 డిగ్రీ కాలేజీల్లో ఒక్కరు కూడా చేరలేదు. వీటిలో 63 ప్రైవేట్, ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉన్నది. యూనివర్సిటీల వారీగా తీసుకుంటే అత్యధికంగా కాకతీయ పరిధిలో 22, ఎంజీయూ పరిధిలో 14, ఉస్మానియా 13, పాలమూరు 5,శాతవాహన 2 ఉన్నాయి.

**రూరల్ కాలేజీల్లో చేరట్లే..**

డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థుల ఆలోచనలు మారుతున్నాయి. రూరల్ కాలేజీల్లో చేరడం లేదు. ముఖ్యంగా అర్బన్, గ్రేటర్‌లోని కాలేజీల్లోనే చేరుతున్నారు. విద్యార్థులు ఎక్కువగా హైదరాబాద్ సహా పెద్ద నగరాల్లో చదివేందుకు ఇష్టపడుతున్నారు. పట్టణాల్లో చదివితే ఉన్నతస్థానాలు చేరవచ్చనే ఆలోచనతో విద్యార్థులు గ్రేటర్‌కు క్యూ కడుతున్నారు. జీరో అడ్మిషన్, సీట్లు నిండని కాలేజీలను పరిశీలిస్తే దాదాపు అన్ని గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఫలితంగా మండల, నియోజకవర్గ కేంద్రాల్లోని డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య తగ్గుతున్నది.

**గత మూడేండ్లలో సీట్ల భర్తీ**

| సంవత్సరం | సీట్ల భర్తీ |
|---|---|
| 2023-24 | 2,05,495 |
| 2024-25 | 1,93,503 |
| 2025-26 | 2,05,140 |

**కాలేజీల వారీగా సీట్లు, భర్తీ వివరాలు**

| యాజమాన్యం | కాలేజీల సంఖ్య | మొత్తం సీట్లు | భర్తీ(శాతం) |
|---|---|---|---|
| ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు | 149 | 89,010 | 58,807 (66) |
| ఎయిడెడ్ కాలేజీలు | 43 | 22,921 | 9,675(42) |
| ప్రైవేట్ కాలేజీలు | 685 | 2,97,665 | 1,20,129(40) |
| రైల్వే డిగ్రీ కాలేజీలు | 01 | 390 | 238(61) |
| గురుకుల డిగ్రీ కాలేజీలు | 79 | 23,614 | 11,387(48) |
| యూనివర్సిటీ కాన్‌స్టిట్యుయంట్ కాలేజీలు | 08 | 6,507 | 4,904(75) |

## ఉన్నత విద్యామండలి ఇంటర్న్‌షిప్‌లకు శ్రీకారం

హైదరాబాద్, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో భాగంగా ఉన్నత విద్యామండలి కీలక అడుగేసింది. ఇంటర్న్‌షిప్‌లకు శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 15 మంది అమ్మాయిలను ఇంటర్న్‌లుగా ఎంపికచేసింది. ఆంధ్ర మహిళా సభ కాలేజ్ ఫర్ ఉమెన్‌కు చెందిన 15 అమ్మాయిలను ఎంపికచేసినట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇంటర్న్‌షిప్‌లతో ఉద్యోగ అవకాశాలకు కీలక అర్హతలుగా మారిన తరుణంలో మండలి వైపు నుంచి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇవి ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్లు పొందేందుకు దోహదపడుతాయన్నారు. భవిష్యత్తులోను మరికొందరు విద్యార్థులను ఇంటర్న్‌షిప్‌ల కోసం ఎంపికచేస్తామన్నారు.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
08.04.2026
www.v6velugu.com

# రూల్స్ పాటించకపోతే సీట్లలో కోత!

- ఈ నెల10 నుంచి ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో జేఎన్టీయూ ఎఫ్ఎఫ్‌సీ తనిఖీలు
- సర్కారు నిబంధనలు పాటించకపోతే సీట్లలో కోత విధించే చాన్స్
- ఈసారి మైనర్, హానర్స్ ల్యాబ్‌లపై స్పెషల్ ఫోకస్



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ప్రొఫెషనల్ కాలేజీల్లో వసతులు, ఫ్యాకల్టీ లెక్కలు తేల్చేందుకు జేఎన్టీయూహెచ్ సిద్ధమైంది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అఫిలియేషన్ కోసం ఫైండ్ ఫ్యాక్ట్ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ) తనిఖీలను ఈ నెల 10 నుంచి ప్రారంభించనుంది. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ తదితర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఏఐసీటీఈ, సర్కారు నిబంధనలు ఏ మేరకు అమలు అవుతున్నాయో ఈ కమిటీలు పరిశీలించనున్నాయి.

**రెండు వారాల పాటు తనిఖీలు..**

వర్సిటీ పరిధిలో మొత్తం 216 ప్రొఫెషనల్ కాలేజీలు ఉండగా, వచ్చే ఏడాది అఫిలియేషన్ కోసం ఇప్పటివరకు 153 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. పెనాల్టీతో అప్లై చేసుకునేందుకు ఈ నెల 12 వరకు గడువు ఇచ్చారు. ఎఫ్ఎఫ్‌సీ తనిఖీ ప్రక్రియ మొత్తాన్ని రెండు వారాల్లోనే పూర్తి చేయాలని వర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థుల క్లాసులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రొఫెసర్లతో చర్చించి షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. అయితే, తనిఖీ తేదీకి 48 గంటల ముందు కాలేజీలకు, 24 గంటల ముందు తనిఖీ సభ్యులకు సమాచారం అందిస్తారు. కాగా, ఈ ఏడాది చాలా కాలేజీల్లో సిబ్బందికి సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. దీనికోసం ఆందోళనలూ జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఎఫ్ఎఫ్ సీలు ఎలాంటి నివేదికలు ఇస్తాయనేది అందరిలో ఉత్కంఠ నెలకొన్నది. మరోపక్క సర్కారుపై ప్రైవేటు మేనేజ్మెంట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వాలని ఆందోళనలు చేస్తున్నాయి. దీంతో ఈ సారి తనిఖీలు సీరియస్‌గానే జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీంతో మేనేజ్మెంట్లలో ఆందోళన మొదలైంది.

**వంద మందితో టీమ్స్..**

తనిఖీల కోసం వర్సిటీ అధికారులు సుమారు వంద మంది సభ్యులతో కూడిన ఎఫ్ఎఫ్ సీ టీమ్స్ ను సిద్ధం చేశారు. పారదర్శకత కోసం తనిఖీ బృందాల్లోని సభ్యులను నిరంతరం మారుస్తారు. ఒక్కో సభ్యుడు మూడు లేదా నాలుగు కాలేజీలకు మించి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక్కో కమిటీ రోజుకు ఒకటి లేదా రెండు కాలేజీలను విజిట్ చేయనుంది. కాలేజీల్లో బ్రాంచులు, దానికి తగ్గట్టుగా ఫ్యాకల్టీ ఉందా? లేదా? వారికి బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం అమలు చేస్తున్నారా? ఫ్యాకల్టీకి సక్రమంగా జీతభత్యాలు ఇస్తున్నారా? బ్యాంక్ స్టేట్ మెంట్లను చెక్ చేయనున్నారు. అయితే, కొత్త సిలబస్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో దానికి తగ్గట్టుగా మైనర్, హానర్స్ కోర్సుల ల్యాబ్‌లను ఈసారి ప్రత్యేకంగా తనిఖీ చేయనున్నారు. వీటితో పాటు బయోమెట్రిక్ అటెండెన్స్, బిల్డింగ్ ఫిట్‌నెస్, సైన్స్ అండ్ కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలు, ల్యాండ్ డాక్యుమెంట్లను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి వర్సిటీకి రిపోర్టు ఇస్తారు.

**లోపాలుంటే సీట్లలో కోత తప్పదు..**

తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే కాలేజీలకు వర్సిటీ అధికారులు రిపోర్ట్ పంపిస్తారు. వాటిని సరిదిద్దుకోవడానికి ఒక చాన్స్ ఇస్తారు. అప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోకపోతే సదరు కాలేజీల్లో సీట్ల సంఖ్యలో కోత విధిస్తారు. మౌలిక వసతుల సమస్యలు ఎక్కువగా ఉంటే కోర్సుల అనుమతులనే నిరాకరిస్తామని వర్సిటీ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## మే 2 నుంచి తెలుగు వర్సిటీలో సమ్మర్ క్లాసులు

- సినీ నటన, లలిత కళల్లో 30 రోజుల స్పెషల్ ట్రైనింగ్

**హైదరాబాద్, వెలుగు:** వెండితెరపై మెర వాలని ఆశపడే యువతకు, కళలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ మంచి అవకాశం కల్పిస్తోంది. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు సినీ నటనతోపాటు లలిత కళల్లో 30 రోజులపాటు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాచుపల్లిలోని యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వర్సిటీలోని రంగస్థల కళల శాఖ లెక్చరర్ల పర్యవేక్షణలో సినీ నటన కోర్సు మే 2 నుంచి ప్రారంభంకానున్నట్లు వెల్లడించారు. అభినయ పాఠాలు, హావభావాలు, డైలాగ్ డెలివరీ, స్టేజ్ పెర్ఫార్మెన్స్, పాత్ర ఆవిష్కరణ, బాడీ లాంగ్వేజ్‌తోపాటు కెమెరా ముందు ఎలా ప్రవర్తించాలనే అంశాలపై నిపుణులు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారని పేర్కొన్నారు. లలిత కళల విభాగంలో పెయింటింగ్, శిల్పకళ, ప్రింట్ మేకింగ్ అంశాల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. రేఖాచిత్రాలు, రంగుల వినియోగం, ఆకృతి నిర్మాణం, శిల్పరూపకల్పన, ముద్రణా కళలపై ప్రాథమిక ప్రాయోగిక జ్ఞానాన్ని అందిస్తారని తెలిపారు. ఈ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఏప్రిల్ 20 నుంచి మే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. సినీ నటన కోర్సుకు రూ.[illegible] వేలు, ఫైన్ ఆర్ట్స్ కోర్సుకు రూ.3 వేలు ఫీజుగా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. వివరాల కోసం 9346461733, 830101186[illegible] నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## టీజీసెట్ ఫలితాలు రిలీజ్

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీసెట్ ( బ్యాక్ లాగ్ )2026 ఫేజ్ - 1 రిజల్ట్‌ను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ రిలీజ్ చేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుంచి 9వ తరగతుల వరకు బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీతో పాటు పరిగి ఎక్సలెన్స్ స్కూల్, ఖమ్మంలోని 9వ తరగతి సీట్ల ఫలితాలను విడుదల చేశారు. ఫేజ్ -1లో మొత్తం 6,242 సీట్లు భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 7 నుంచి 20 వరకు తమకు కేటాయించిన పాఠశాలల్లో ధ్రువపత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరుకావాలని మంత్రి అడ్లూరి సూచించారు. http://tgswreis.telangana.gov.in లేదా http://tgcet.cgg.gov.in లో రిజల్ట్స్ చూసుకోవాలని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. విద్యార్థుల అడ్మిషన్ ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీట్ల భర్తీ ప్రక్రియను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ స్థాయి విద్య, డిజిటల్ క్లాస్‌రూమ్స్, పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నట్లు వెల్లడించారు.

వార్త, మంగళవారం 7, ఏప్రిల్ 2026

# త్వరలో విసిలతో గవర్నర్ సమావేశం

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 6: తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా నియమితులైన అనంతరం మొదటిసారి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి సోమవారం గవర్నర్‌ను కలిశారు. ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల స్థితి గతులపై గవర్నర్‌కు

>>2

# విసిలతో గవర్నర్ సమావేశం

>> వివరించారు. ఉన్నత విద్యా బలోపేతం కోసం ఉన్నత విద్యా మండలి చేపట్టిన వివిధ కార్యక్రమాలను గవర్నర్‌కు తెలిపారు. ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సిలబస్ సవరణలు, వినూత్నంగా ఉండే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం గురించి వివరించారు. విద్యా సహకారాలను ప్రోత్సహించడానికి, నైపుణ్యాభివృద్ధిని పెంచడానికి చేసుకున్న అవగాహన ఒప్పందాల(ఎంవోయు) గురించి చెప్పారు. గవర్నర్ భేటీలో ప్రధానంగా యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకం, మౌలిక సదుపాయాల పరిమితులు, విశ్వవిద్యాలయాల్లోని ప్రస్తుత విద్యా, పరిపాలనా పరిస్థితిపై గవర్నర్‌కు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి సవివరంగా వివరించారు. ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్‌లా, లీగల్ ఎడ్యుకేషన్, అండ్ గ్లోబల్ ఆర్డర్ అనే తన పుస్తకాన్ని గవర్నర్‌కి అందజేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను బలోపేతం చేయడానికి ఉన్నత విద్యా మండలి తీసుకున్న చర్యలను గవర్నర్ అభినందించారని తెలిపారు. ఉన్నత విద్యలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని గవర్నర్ సూచించారని తెలిపారు.

మంగళవారం । 7 । ఏప్రిల్ । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# కేయూకు టీజీ సీపీజీఈసెట్-2026

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): టీజీ సీపీజీఈసెట్–2026 అడ్మిషన్ల ప్రక్రియను ఈ విద్యా సంవత్సరం కాకతీయ యూనివర్సిటీ (కేయూ) చేపట్టనుంది. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఇతర పీజీ కోర్సుల్లో 2026–27 విద్యా సంవత్సరం ప్రవేశ పరీక్షలకు కేయూ ఈ నెలలో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. త్వరలో టీజీ సీపీజీఈసెట్–2026కు కన్వీనర్‌ను నియమించనున్నట్లు కేయూ వీసీ ప్రతాప్ రెడ్డి తెలిపారు.

ఆంధ్రజ్యోతి



బాలకిష్టారెడ్డి రాసిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్ అనే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

# ఉన్నత విద్యలో సంస్కరణలు భేష్.. భేష్

- వర్సిటీల వీసీల సమావేశం ఏర్పాటు చేయండి
- ఉన్నత విద్యా మండలి చైర్మన్‌తో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా

హైదరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో నెలకొన్న సవాళ్లు, ఇతర అంశాలపై చర్చించడానికి ఆయా వర్సిటీల వైస్ చాన్సలర్‌లతో సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డిని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా కోరారు. ఉన్నత విద్యా రంగం అభివృద్ధిపై తగిన సూచనలు చేస్తానని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల కులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి సోమవారం ఆయన లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌లతో సమావేశమయ్యారు. ఉన్నత విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు బాగున్నాయని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రశంసించారు. ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకొచ్చినందుకు బాలకిష్టారెడ్డిని అభినందించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యలో అమలు చేయనున్న సిలబస్, నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పన లక్ష్యంగా వివిధ పరిశ్రమలతో విశ్వవిద్యాలయాల ఒప్పందాలు, చివరి సంవత్సరం విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఇతర సంస్కరణలను గవర్నర్‌కు బాలకిష్టారెడ్డి వివరించారు. జాతీయ విద్యావిధానంలోని కొన్ని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేస్తున్నామన్నారు. న్యాయ విద్యపై బాలకిష్టారెడ్డి రాసిన 'ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్' పుస్తకాన్ని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు.

ఈనాడు మంగళవారం ఏప్రిల్ 7, 2026



తాను రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రంటైర్స్ అనే పుస్తకాన్ని గవర్నర్ శుక్లాకు అందజేసిన బాలకిష్టారెడ్డి, చిత్రంలో శ్రీరాం వెంకటేశ్

# త్వరలో వైస్ ఛాన్సలర్లతో సమావేశమవుతా: గవర్నర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో సమస్యలు, భవిష్యత్ ప్రణాళికలను తెలుసుకునేందుకు వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డికి సూచించారు. విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్‌తో కలిసి సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా గవర్నర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్య, వర్సిటీల్లో పరిస్థితులపై గవర్నర్ ఆరా తీశారు. ఆచార్యుల నియామకాల్లో జాప్యంపైనా మాట్లాడారు. వీసీలతో సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని గవర్నర్ చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా తాను రచించిన ఫౌండేషన్స్ అండ్ ఫ్రంటైర్స్ అనే పుస్తకాన్ని గవర్నర్ శుక్లాకు బాలకిష్టారెడ్డి అందజేశారు.

ప్రభాత వెలుగు

మంగళవారం | హైదరాబాద్

07.04.2026

www.v6velugu.com

# వర్సిటీ వీసీలతో మీటింగ్ పెట్టండి

## టీజీసీసీహెచ్ఈకి గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచన



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని యూనివర్సిటీల అభివృద్ధికి అవసరమైన వ్యూహాలు, అవి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారానికి అన్ని వర్సిటీల వైస్ చాన్సలర్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా సూచించారు. సోమవారం లోక్ భవన్‌లో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వర్సిటీల ప్రస్తుత పరిస్థితి, ఉన్నత విద్యా బలోపేతానికి చేపడుతున్న సంస్కరణలపై గవర్నర్‌కు వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో సవరణలు చేస్తున్నామని, కొత్తగా ఇంటర్ డిసిప్లినరీ కోర్సులను ప్రవేశపెడుతున్నామని బాలకిష్టారెడ్డి తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంచేందుకు పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. అయితే, వర్సిటీల్లో ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ జరగాల్సి ఉందని, మౌలిక సదుపాయాల కొరత వంటి సవాళ్లు ఉన్నాయని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఉన్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తాను రచించిన 'ఫౌండేషన్స్ అండ్ ఫ్రాంటియర్స్: లా, లీగల్ ఎడ్యుకేషన్ అండ్ గ్లోబల్ ఆర్డర్' అనే పుస్తకాన్ని గవర్నర్‌కు అందజేశారు. కాగా, రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత, బలోపేతం, సమాచార కమిషన్ కార్యకలాపాలపై గవర్నర్‌తో చర్చించారు.

THE HINDU
Tuesday, April 7, 2026
HYDERABAD

# Telangana



## TGCHE briefs Governor on status of State universities

Telangana Council of Higher Education chairman V. Balakista Reddy and Secretary Sriram Venkatesh on Monday called on Governor Shiv Pratap Shukla to apprise him of the initiatives taken up and status of the universities. Mr. Reddy explained that major actions included syllabus revision in line with contemporary academic and industry requirements, introduction of interdisciplinary courses, and collaborations with industry partners and institutions to promote academic and skill development. The briefing also included the challenges the universities are facing, particularly in the areas of faculty recruitment, infrastructure constraints, and the prevailing academic and administrative situation.

IN BRIEF

# FACULTY CRUNCH IN UNIVS BROUGHT BEFORE GOV

DC CORRESPONDENT
HYDERABAD, APRIL 6

Faculty shortages and infrastructure constraints in state universities were brought up during a review with Governor Shiv Pratap Shukla. Telangana Council of Higher Education (TGCHE) chairman Prof V. Balakista Reddy and secretary Prof. Sriram Venkatesh briefed the Governor on the academic and administrative situation in the state universities.

They also outlined steps taken to update higher education, including syllabus revisions aligned with industry needs, introduction of interdisciplinary courses and signing of memoranda of understanding for academic collaborations and skill development.Top concerns such as delays in faculty recruitment and infrastructure limitations were raised during the discussion. The Governor reviewed the initiatives and suggested holding a meeting with Vice Chancellors to further discuss development strategies and address ongoing challenges.

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, APRIL 7, 2026

# TGCHE flags faculty shortage

TIMES NEWS NETWORK

**Hyderabad:** Officials of the Telangana Council of Higher Education (TGCHE) met governor and chancellor of state universities Shiv Pratap Shukla to discuss the status of higher education in the state. V Balakista Reddy, chairman, along with Sriram Venkatesh, secretary, briefed the governor on ongoing initiatives and key issues in universities.

They outlined steps such as syllabus revisions to align with current academic and industry needs, the introduction of interdisciplinary courses, and the signing of MOUs to improve academic collaboration and skill development.

The officials also raised concerns related to faculty shortages, infrastructure gaps and administrative challenges in state universities.

TUESDAY 7 APRIL 2026 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE leaders meet Guv on higher education reforms

HYDERABAD: THE Telangana Council of Higher Education leadership, led by Chairman Balakista Reddy and Secretary Sriram Venkatesh, called on Governor and Chancellor of State Universities Shiv Pratap Shukla on Monday. During the meeting, the Chairman briefed the Governor on the overall status of universities in the state, highlighting initiatives such as syllabus revisions aligned with industry needs and the introduction of innovative interdisciplinary courses. He also discussed the signing of various MoUs intended to strengthen academic collaborations and skill development. Balakista Reddy outlined pressing challenges faced by state universities, including faculty recruitment issues, infrastructure constraints, and administrative hurdles. On this occasion, he presented his book titled Foundations and Frontiers Law, Legal Education, and Global Order to the Governor. The Governor appreciated the efforts of TGCHE to strengthen higher education and recommended convening a meeting with the Vice-Chancellors of Telangana State Universities soon. This gathering will deliberate on developmental strategies and address emerging challenges within the academic framework.



గవర్నర్ శుక్లాను కలిసిన విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్

# గవర్నర్‌తో అధికారుల ప్రత్యేక భేటీ

**విద్యాభివృద్ధి, సమాచార హక్కు చట్టంపై చర్చ**

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జీ చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం లోక్‌భవన్‌లో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి, విద్యాసంస్థల బలోపేతం, అకాడమిక్ సంస్కరణలకు సంబంధించిన అంశాలను గవర్నర్‌కు వివరించారు. సమాచార హక్కు చట్టం అమలు, పారదర్శకత, సమాచార కమిషన్ కార్యకలాపాలపై గవర్నర్‌తో చర్చించారు. అనంతరం గవర్నర్ వారికి ప్రజలకు సమర్థవంత సేవలందించడంలో సంస్థాగత వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# తనిఖీల తర్వాతే ఫీజుల ఖరారు

- ఏటా కాలేజీల ఖర్చులు ఆడిటింగ్
- టీఏఎఫ్‌ఆర్సీకి వార్షికాదాయం, ఖర్చుల వివరాలు
- వచ్చే విద్యాసంవత్సరం నుంచి మార్పులకు శ్రీకారం

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ) : కాలేజీల్లో ప్రత్యక్ష తనిఖీలు చేసిన తర్వాతే ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులు ఖరారుచేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ తనిఖీల కోసం యూనివర్సిటీ, కళాశాల విద్యాశాఖ అధికారులతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించనున్నది. తనిఖీ నివేదికల ఆధారంగానే ఫీజులపై తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇదే కాకుండా కాలేజీల ఖర్చులు, ఆదాయాన్ని ఏటా ఆడిటింగ్ చేయనున్నది. ఆడిట్ చేసిన బ్యాలెన్స్‌షీట్లు, ఆదాయ వ్యయ నివేదికలను ఇప్పటి వరకు మూడేండ్లకో సారి పరిగణనలోకి తీసుకుంటుండగా, ఇక నుంచి ఏటా పరిగణనలోకి తీసుకోనున్నది. దీంతో కాలేజీలు ప్రతి ఏటా ఆడిటింగ్ నివేదికలను తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్‌ఆర్సీ)కి సమర్పించాలి. ఇలాంటి కొత్త మార్పులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి సర్కార్ శ్రీకారం చుట్టనున్నది. ఇప్పటికే టీఏఎఫ్‌ఆర్సీకి ఆయా అంశాలపై ఆదేశాలివ్వగా, టీఏఎఫ్‌ఆర్సీ సైతం ఇందుకు అంగీకారం తెలిపింది.

**ఇక జరిగేది.. ఇదే!**

- ఏదైనా కాలేజీ కొత్త ల్యాబ్/కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటుకు ఖర్చులు చూపిస్తే.. తనిఖీల బృందం ల్యాబ్ ఉన్నట్టు ధ్రువీకరిస్తేనే ఆయా ఖర్చును పరిగణనలోకి తీసుకుంటారు.
- ఏదైనా ల్యాబ్‌ను ఆధునీకరణ చేస్తే, రీసెర్చ్ కోసం కొత్త పరికరాలు, ఉపకరణాలు కొనుగోలు చేస్తే వాటిని తనిఖీల సమయంలో ప్రదర్శించాల్సి ఉంటుంది. మౌలిక వసతులు కల్పిస్తే వాటిని బృందం పరిశీలిస్తుంది.
- ఫ్యాకల్టీకి జీతాలు పెంచినట్టు పత్రాలు చూపిస్తే సరిపోదు. తనిఖీలకు వచ్చే బృందం ఫ్యాకల్టీతో సమావేశమై వివరాలు ఆరా తీస్తుంది.

మస్తే తెలంగాణ

హైదరాబాద్, సోమవారం 6 ఏప్రిల్ 2026

# ఇంటర్న్‌షిప్‌నకు 10 -15% క్రెడిట్లు

- కోర్ సబ్జెక్టుల్లో క్రెడిట్స్ 50-60శాతమే
- మూడేండ్ల డిగ్రీకి 120 కెడ్రిట్లు
- రాష్ట్రమంతటా ఒకే విధానం

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల స్వరూపం మారనున్నది. ప్రత్యేకించి పుస్తకాల్లోని పాఠ్యాంశాలకు ప్రాధాన్యత తగ్గనున్నది. వీలైనంత మేరకు పుస్తకాల నాలెడ్జ్‌ను తగ్గించి.. ఇండస్ట్రీ ఆశించిన నైపుణ్యాలు జోడించేందుకు ఉన్నత విద్యామండలి కృషిచేస్తున్నది. కోర్ అంశాలకు కేవలం 50-60% వెయిటేజీ ఇవ్వాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఈ విద్యాసంవత్సరంలో కొత్తగా ప్రవేశపెట్టే కోర్సుల్లో పాఠ్యాంశాలకు ఇచ్చే వెయిటేజీ తగ్గించనున్నారు. ఇంటర్న్‌షిప్ తప్పని చేశారు. రీసెర్చ్/ ఇంటర్న్‌షిప్‌నకు 10-15% క్రెడిట్లు ఉంటాయి. మూడేండ్ల డిగ్రీ కోర్సుల్లో 120 క్రెడిట్లు ఉంటాయి. రాష్ట్రమంతా ఒకే క్రెడిట్ పాలసీ అమలయ్యేలా ఉన్నత విద్యామండలి చర్యలు చేపట్టింది. భవిష్యత్తు ఉద్యోగ ధోరణులకు అనుగుణంగా, సాంకేతిక నైపుణ్య ఆధారిత విద్యనించేందుకు మండలి కొత్తకోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నది.

**క్రెడిట్లు ఇలా...**

| | |
|---|---|
| కోర్ అంశాలకు | 50-60% |
| ఎలెక్టివ్స్‌కు | 20-25% |
| సామర్థ్యాన్ని పెంచుకునే వాటికి | 10-15% |
| ఇంటర్న్‌షిప్, రీసెర్చ్‌కు | 10-15% |

హైదరాబాద్ ● ఆదివారం 5 ఏప్రిల్ 2026

ఆంధ్రజ్యోతి

# ఎప్‌సెట్‌కు 2,89,974 దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ నిర్వహిస్తున్న ఎప్‌సెట్‌కు 2,89,974 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా శనివారంతో దరఖాస్తు గడువు ముగిసింది. ఇందులో అత్యధికంగా అమ్మాయిలు 1,54,667 మంది (53.34 శాతం), అబ్బాయిలు 1,35,307 మంది (46.66 శాతం) ఉన్నారు. ఇందులో ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు మొత్తం 2,03,167 దరఖాస్తులు రాగా, అత్యధికంగా 1,14,911 మంది అబ్బాయిలు, 88,256 మంది అమ్మాయిలు ఉన్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్‌కు 86,523 దరఖాస్తులు రాగా, వీరిలో అత్యధికంగా అమ్మాయిలు 66,238 మంది, అబ్బాయిలు 20,285 మంది ఉన్నారు. రెండు స్ట్రీమ్‌లకు 284 దరఖాస్తులు రాగా, ఇందులో అమ్మాయిలు 173 మంది, అబ్బాయిలు 111 మంది ఉన్నాయి. కాగా ఆదివారం నుంచి దరఖాస్తులు సమర్పించే అభ్యర్థులు అప్లికేషన్ ఫీజుతో పాటు ఆలస్య రుసుం కూడా చెల్లించాల్సి ఉంటుందని ఎప్‌సెట్-2026 కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు.

ఆదివారం ఏప్రిల్ 5, 2026 ఈనాడు

# ఈఏపీసెట్‌కు 2,89,974 దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ ఈఏపీసెట్-2026కు భారీగా దరఖాస్తులు వచ్చాయి. శనివారం సాయంత్రం వరకు మొత్తం 2,89,974 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూహెచ్) కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇంజినీరింగ్ కోసం 2,03,167 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ కోసం 86,523 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంజినీరింగ్ అండ్ అగ్రికల్చర్, ఫార్మసీ కోసం (రెండు కలిపి) 284 మంది దరఖాస్తులు సమర్పించినట్లు కన్వీనర్ తెలిపారు.

# జేఈఈ మెయిన్‌లో గణితం, ఫిజిక్స్ నుంచి సులువుగా ప్రశ్నలు

ఈనాడు, హైదరాబాద్: రెండో రోజు జరిగిన జేఈఈ మెయిన్ షిఫ్ట్-1 పరీక్షలో గణితం, ఫిజిక్స్ నుంచి అడిగిన ప్రశ్నలు సులువుగా ఉన్నట్లు నిపుణులు అభిప్రాయపడ్డారు. కెమిస్ట్రీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ తదితర విభాగాల నుంచి అడిగిన ప్రశ్నలు కాస్త సమయం తీసుకునే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. 'ప్రతిభావంతులు 300కి 300 మార్కులు తెచ్చుకోవడం కష్టమేమీ కాదు. సాధారణ విద్యార్థి కూడా కనీసం వంద మార్కుల వరకు స్కోర్ చేసే అవకాశం ఉంది. షిఫ్ట్-2లో కెమిస్ట్రీలో.. ప్రధానంగా ఇనార్గానిక్ విభాగాల్లో ప్రశ్నలు జ్ఞాపకశక్తి ఆధారితంగా ఉన్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలు బాగా చదివిన విద్యార్థులకు ఈ విభాగం సులభంగా సమాధానాలు ఇచ్చే విధంగా ఉంది. ఈ రెండు షిఫ్టుల్లో ఎక్కువ మార్కులను నిర్ణయించడంలో ఫిజిక్స్ కీలక పాత్ర పోషించింది' అని శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ సంస్థ ఆల్ ఇండియా ఐఐటీ సమన్వయకర్త ఉమాశంకర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 5 ఏప్రిల్ 2026

## ఎప్‌సెట్ దరఖాస్తుల్లో అమ్మాయిల జోరు

- ఈ సారి 1.54లక్షల మంది దరఖాస్తు, అబ్బాయిలేమో 1.35లక్షలే
- ముగిసిన ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ గడువు
- ఆలస్య రుసుముతో మాత్రమే దరఖాస్తుకు చాన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే టీజీ ఎప్‌సెట్ దరఖాస్తుల్లో ఈ సారి అమ్మాయిల జోరు కనిపిస్తున్నది. ఇప్పటివరకు అమ్మాయిలే అధికంగా దరఖాస్తు చేసుకున్నారు. శనివారం వరకు ఎప్‌సెట్‌కు 2,89,974 దరఖాస్తులొచ్చాయి. ఈ సారి అత్యధికంగా అమ్మాయిలు 1,54,667 దరఖాస్తులు సమర్పించగా, అబ్బాయిలు 1,35,307 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ శనివారంతో ముగిసింది. నిరుడు మూడు లక్షల దరఖాస్తులు రాగా ఈ సారి కాస్త తగ్గాయి. ఆదివారం నుంచి రూ. 250 జరిమానాతో దరఖాస్తు చేసుకునే అవకాశమున్నది. రూ. 10వేల ఆలస్య రుసుముతో మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**6 నుంచి ఎడిట్ ఆప్షన్..**

ఎప్‌సెట్ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సవరించుకొనేందుకు జేఎన్టీయూ అధికారులు అవకాశం కల్పించారు. ఈ నెల 6 నుంచి 8 వరకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది. తల్లిదండ్రుల పేర్లు, ఎడ్యుకేషన్ వివరాలు మాత్రమే ఎడిట్‌చేసుకోవచ్చు. కులం, పుట్టిన తేదీ, సెంటర్ ప్రాధాన్యత వంటి వివరాలు ఎడిట్ చేసుకోవడానికి వీల్లేదు. దరఖాస్తులు మూడు లక్షలకు సమీపించడంతో గ్రామీణ ప్రాంతాల్లోని సెంటర్లు హౌజ్‌ఫుల్ అయ్యాయి. కేవలం హైదరాబాద్‌లోని టెస్ట్ జోన్లు మాత్రమే మిగిలిఉన్నాయి.

**దరఖాస్తుల వివరాలు..**

| విభాగం | అమ్మాయిలు | అబ్బాయిలు | మొత్తం |
|---|---|---|---|
| ఇంజినీరింగ్ | 88,256 | 1,14,911 | 2,03,167 |
| అగ్రికల్చర్, ఫార్మసీ | 66,238 | 20,285 | 86,523 |
| రెండు పేపర్లు రాసేవారు | 173 | 111 | 284 |

# బీటెక్‌లో అవే.. డిగ్రీలోనూ అవే

- ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ కోర్సులకే డిమాండ్
- కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు కాలేజీల దరఖాస్తు
- మిగతా కోర్సులపై ఆసక్తి అంతంతే
- ఈ నెల 10 వరకు గడువు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తేతెలంగాణ) : ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్(ఏఐఎంఎల్), సైబర్ సెక్యూరిటీ ఇంజినీరింగ్‌లో ప్రాచుర్యం పొందిన కోర్సులు. ఇప్పుడిదే కోర్సులకు డిగ్రీలోనూ డిమాండ్ కనిపిస్తున్నది. బీఎస్సీ ఏఐఎంఎల్ కోర్సును ప్రవేశపెట్టేందుకు 62, బీఎస్సీ సైబర్ సెక్యూరిటీ కోర్సును ప్రవేశపెట్టేందుకు 37 చొప్పున కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. 2026-27 విద్యాసంవత్సరంలో 20కి పైగా కొత్త కోర్సులను ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టింది. ఈ కోర్సుల నిర్వహణకు ఆసక్తి గల కాలేజీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దాదాపు 160 కాలేజీలు దరఖాస్తు చేసుకున్నాయి. అత్యంత డిమాండ్ ఉంటుందని భావించిన కొన్ని కోర్సుల నిర్వహణపై కాలేజీలు ఆసక్తి చూపించలేదు. బీబీఏ మారిటైమ్ టెక్నాలజీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌కు 1, బీబీఏ ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్, ఎయిర్‌స్పేస్, అండ్ ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు 2, బీబీఏ ట్రావెల్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్‌కు 2, బీఏ ల్యాండ్ అగ్రికల్చర్ అండ్ రూరల్ మేనేజ్‌మెంట్ కోర్సుకు 1, బీఎస్సీ ఫార్మాస్యూటికల్ మ్యాన్‌ఫ్రాక్చరింగ్ అండ్ క్వాలిటీ కోర్సును ప్రవేశపెట్టేందుకు 2 చొప్పున కాలేజీలు మాత్రమే దరఖాస్తు చేస్తున్నాయి. మిగతా కొన్ని కోర్సుల్లో 4, 3 చొప్పున కాలేజీలు మాత్రమే దరఖాస్తులు సమర్పించాయి.

**గ్రామీణ కాలేజీల అనాసక్తి..**

కొత్త కోర్సులను ప్రవేశపెట్టడంలో గ్రామీణ ప్రాంతాల్లోని డిగ్రీ కాలేజీలు వెనుకబడ్డాయి. అర్బన్ కాలేజీలే ఎక్కువగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు ఆసక్తిచూపుతున్నాయి. వర్సిటీలవారీగా తీసుకొంటే ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కాలేజీలే కొత్త కోర్సులు ప్రవేశపెట్టేందుకు ఆసక్తిచూపించాయి. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 95 కాలేజీలు దరఖాస్తు చేయగా, వీటిలో అత్యధికం గ్రేటర్ పరిధిలోనే ఉన్నాయి. కాకతీయ నుంచి 26, శాతవాహన 21, తెలంగాణ 7, మహాత్మాగాంధీ 7, పాలమూరు మూడు చొప్పున కాలేజీలు మాత్రమే దరఖాస్తు చేశాయి. డిగ్రీలో కొత్త కోర్సులకు దరఖాస్తుల గడువును ఉన్నత విద్యామండలి మరోసారి పొడిగించింది. ఈ నెల 10 వరకు కాలేజీలు దరఖాస్తు చేసుకొనే వెసులుబాటు కల్పించింది. డిగ్రీలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టనుండటంతో ఆయా కోర్సులను నిర్వహించేందుకు ఆసక్తి గల కాలేజీల నుంచి ఉన్నత విద్యామండలి దరఖాస్తులు ఆహ్వానించింది. ఇప్పటి వరకు 160 వరకు కాలేజీలు దరఖాస్తులు సమర్పించాయి. మరిన్ని కాలేజీలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అధికారులు గడువును రెండుసార్లు పొడిగించారు.

**కొత్త కోర్సులకు దరఖాస్తులిలా**

| | |
|---|---|
| బీఎస్సీ ఏఐఎంఎల్ | 62 |
| బీఎస్సీ సైబర్ సెక్యూరిటీ | 37 |
| బీఏ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ | 12 |
| బీకాం డిజిటల్ మార్కెటింగ్ | 13 |
| బీబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్ | 09 |

## ఆదిత్య కాలేజీలకు గుర్తింపులేదు

- విద్యార్థులు ఆ సంస్థల్లో చేరవద్దు: ఉస్మానియా యూనివర్సిటీ
- దీని వెనుక ముఖ్యనేత బంధుగణం!

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని ఆదిత్య కళాశాలలకు ఎలాంటి అనుబంధ గుర్తింపు మంజూరు చేయలేదని ఉస్మానియా యూనివర్సిటీ పాలనాధికారులు శనివారం ఒక్క ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యాశాఖ, ఉన్నత విద్యామండలి అధికారిక విద్యాసంస్థల ఆమోదం లేకుండా ఆదిత్య పేరిట జారీ అవుతున్న ప్రకటనలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని స్పష్టంచేశారు. సదరు సంస్థల్లో చేరవద్దని సూచించారు. ఆదిత్య డిగ్రీ కాలేజీల వెనుక ముఖ్యనేత బంధువుల హస్తం ఉన్నదని తెలుస్తున్నది. ఇవి ఆంధ్రాప్రాంతానికి చెందినవని సమాచారం. అనుమతి లేకున్నా పోస్టర్లు, సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. ముఖ్యనేత దగ్గరి బంధువులు ఉన్నందునే చర్యలు లేవని సమాచారం.

వార్త, శనివారం 4, ఏప్రిల్ 2026

# మహిళల ఉన్నత విద్యలో తెలంగాణ టాప్

## ఇలమ్మ వర్సిటీ నం.1

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** దేశంలోని మహిళా ఉన్నతవిద్య రంగంలో తెలంగాణ ముందు వరుసలో నిలిచింది. ఎడ్యుకేషన్ వరల్డ్ సంస్థ ప్రకటించిన హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ 2026-27లో వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం దేశంలో అన్ని మహిళా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో ప్రథమ స్థానం సాధించింది. ఈ విశ్వవిద్యాలయం మొత్తం 870 మార్కులతో దేశవ్యాప్తంగా అగ్రస్థానాన్ని దక్కించుకొని ప్రముఖ విశ్వవిద్యాలయాలను వెనక్కి నెట్టింది. వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం 870 మార్కులతో మొదటి స్థానం దక్కించుకోగా.. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 861 మార్కులతో రెండోస్థానంలో, కొడైకెనాల్‌లోని మదర్ థెరిసా మహిళా విశ్వవిద్యాలయం 838 మార్కులతో మూడవ స్థానంలో ఉండగా.. జంషెడ్‌పూర్ మహిళా విశ్వవిద్యాలయం 757 మార్కులతో 4వ స్థానంలో నిలిచింది. పరిశోధన. ఆవిష్కరణలకి 138 మార్కులు రాగా. అధ్యాపకుల నైపుణ్యానికి 131 మార్కులు, మౌలిక వసతులకి 127 మార్కులు, అధ్యాపక సంక్షేమానికి 75 మార్కులు, పాఠ్యప్రణాళిక, బోధనకి 69 మార్కులను కేటాయించగా, ప్లేస్ మెంట్స్‌కి 65 మార్కులు, ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్‌కి 64 మార్కులు, అంతర్జాతీయత అండ్ నాయకత్వంలో 66 మార్కులు వచ్చాయి. ఈ ఫలితాలు విశ్వవిద్యాలయం అకాడమిక్ నాణ్యత, పరిశోధన, మౌలిక వసతులు, విద్యార్థుల అభివృద్ధిలో సాధించిన సమగ్ర పురోగతిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ఘనత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం కాగా, మహిళా విద్య అభివృద్ధిలో ఈ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తున్నదని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

మన తెలంగాణ
శనివారం 4, ఏప్రిల్ 2026

# డిగ్రీలో కొత్త కోర్సులు

**ం, మెషిన్ లెర్నింగ్, సైబర్ క్యూరిటీ, డాటా సైన్స్ కోర్సులకు టు. • ఇంజనీరింగ్ తరహా డిగ్రీ ర్సులకు రూపకల్పన • ప్రస్తుత సరాలకు అనుగుణంగా మార్పులు విద్యాసంవత్సరం నుంచి మబాటులోకి**

ంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీ కో సమూల మార్పులు చోటు చేసుకోనున్నా ంజనీరింగ్‌లో ఉండే ఆర్టిఫిషియల్ ఇంటెలి ెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డాటా ల్టీమీడియా అండ్ యానిమేషన్, డిజిటల్ అండ్ సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్, రోబోటిక్స్, స్టాటిస్టిక్స్ వంటి డిమాండ్ కోర్సులు డిగ్రీలో అందుబాటులోకి రానున్నాయి. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో కొత్త కోర్సు అందుబాటులోకి తీసుకురానున్నారు. మారుతున్న పరిశ్రమ అవసరాలు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా 39 కొత్త కోర్సులను రూపకల్పన చేశారు. అందులో ఎక్కువగా ఇంజనీరింగ్‌లో డిమాండ్ ఉండే కోర్సులను డిగ్రీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. 2026–27 విద్యా సంవత్సరంలో అమల్లోకి వచ్చే ఈ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించే విధంగా డిగ్రీ కోర్సులను రూపొందించడంతోపాటు ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఉండేలా విధానంపై ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోర్సులలో మార్పు చేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కొత్త కోర్సులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.ముఖ్యంగా విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడం, అనంతరం ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా పరీక్షల విధానంలో మార్పులు చేయాలని భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఏవియేషన్, డిఫెన్స్ స్టడీస్, క్లైమేట్ సైన్స్ వంటి అత్యాధునిక రంగాల్లో యువతకు నైపుణ్యం కల్పించనున్నారు.

## టెక్నికల్ వర్సెస్ కన్వెన్షనల్

ప్రాంగణ నియామకాలలో కంపెనీలు టెక్నికల్ విద్యార్థులకే ప్రాధాన్యమిస్తున్నాయని, సంప్రదాయ డిగ్రీ విద్యార్థులకు అవకాశాలు అందడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు భావిస్తుంటారు. కోర్సులలో వస్తున్న మార్పులతో డిగ్రీ విద్యార్థులకు కూడా ఇప్పుడు అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఇంజనీరింగ్‌లో డిమాండ్ ఉన్న బ్రాంచీల కోర్సులు డిగ్రీలో అందుబాటులోకి వస్తే నైపుణ్యాల ఆధారంగా విద్యార్థులకు భారీ ప్యాకేజీలతో క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మంచి ఉద్యోగాలు వస్తాయని నిపుణులు భరోసా ఇస్తున్నారు. ఫీజులు ఎక్కువైనా, తలిదండ్రులు తమ పిల్లలపై వెచ్చించే ఖర్చు ఎక్కువైనా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఇచ్చే కళాశాలల్లో చేర్పించేందుకే ఆసక్తి కనబరుస్తున్నారు. సంప్రదాయ డిగ్రీ విద్యార్థుల విషయంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రధాన సమస్య. ప్రాంగణ నియామకాలు కోరుకునే విద్యార్థులు డిగ్రీలో ప్రవేశం పొందినప్పటి నుంచే ఇతర నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించేలా కొత్త కోర్సులకు రూపకల్పన చేశారు.

## మల్టిపుల్ ఎంట్రీ,- ఎగ్జిట్ సదుపాయం

రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న మూడు లేదా నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, మల్టిపుల్ ఎంట్రీ ఎగ్జిట్ సదుపాయం ఉండనున్నది. సాంకేతికత వినియోగంపై దృష్టి సారిస్తూ, ఐఐటి మద్రాస్ సహకారంతో ఎఐ ట్యూటర్స్, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఎఐ ట్యూటర్లు విద్యార్థులకు 24/7 అందుబాటులో ఉంటూ అకాడమిక్ సహాయం, ద్విభాషా (తెలుగు ఇంగ్లీష్) బోధన, సందేహాల నివృత్తి సౌకర్యం ఉంటుంది. ఈ విధానం గ్రామీణ విద్యార్థుల కోసం సందేహ నివృత్తికి, కోడింగ్ సాయానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఎబిసి) ద్వారా చదువు మధ్యలో విరామం తీసుకున్నా, మళ్లీ కొనసాగించే వెసులుబాటు కల్పించనున్నారు. అలాగే రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్యతను సాధించేందుకు కోర్, ప్యూర్, రేర్ అనే వినూత్న విద్యా నమూనాను ప్రవేశపెట్టనునన్నారు. దీని ద్వారా విద్యార్థులు క్షేత్రస్థాయి ప్రాజెక్టుల ద్వారా స్థానిక సమస్యల పరిష్కారంలో భాగస్వాములు అవుతారని ఉన్నత విద్యామండలి భావిస్తోంది.

## ఇతర నైపుణ్యాలపై దృష్టి

క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మంచి ప్యాకేజీతో కోరుకున్న ఉద్యోగం వచ్చినప్పుడు విద్యార్థుల మూడు

మన తెలంగాణ
శుక్రవారం 3, ఏప్రిల్ 2026

# డిగ్రీ కొత్త కోర్సులకు దరఖాస్తు గడువు పెంపు?

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2026 27) అందుబాటులోకి తీసుకురానున్న కొత్త డిగ్రీ, పిజి కోర్సులకు కాలేజీలు దరఖాస్తు చేసుకునే గడువు పెంచాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. కొత్త కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు కాలేజీలకు గత మార్చి 23 వరకు గడువు ఉండగా, 140 కాలేజీలు ఉన్నత విద్యామండలికి దరఖాస్తు చేసుకున్నాయి. మరో 60 కాలేజీలు ఇప్పటికే ఉన్న కోర్సుల స్థానంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. కాగా, కొత్త కోర్సుల కోసం మరిన్ని కాలేజీలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండటంతో దరఖాస్తు గడువు పెంచాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించినట్లు సమాచారం. దరఖాస్తు చేసుకున్న కాలేజీల్లో ఎక్కువగా బిఎస్‌సి ఎఐ అండ్ ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, బి.కాం డిజిటల్ మార్కెటింగ్, బీపీ ల్యాండ్, అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
హైదరాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 03 2026 | www.navatelangana.com

# 'యూనివర్సిటీ గుర్తింపు లేకుండా డిగ్రీ కళాశాలల ప్రకటనలు'

నవతెలంగాణ–ఉప్పల్

కొత్త డిగ్రీ కాలేజీలు ఏర్పాటులో ప్రభుత్వ నిబంధనలు తూట్లు తల్లిదండ్రులు విద్యార్థులను మభ్యపెడుతున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి కృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూనివర్సిటీ అనుబంధ గుర్తింపు లేకుండా డిగ్రీ కళాశాల పేరుతో కొన్ని ప్రయివేటు సంస్థలు విస్తృతంగా ప్రకటనలు చేస్తుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో పేరుతో నగర వ్యాప్తంగా దాదాపు 8 ప్రాంతాలలో పెద్ద ఎత్తున అడ్వర్టైజ్మెంట్ ఇస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. అయితే ఈ కళాశాలకు ఉస్మానియా యూనివర్సిటీతో పాటు ఇతర ఏ యూనివర్సిటీల నుండి ఎలాంటి అధికారిక అనుబంధ గుర్తింపు లేదని.. ఈ విషయాన్ని తెలంగాణ బహుజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. సరైన అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడపడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులారా ప్రియమైన తల్లిదండ్రులారా దయచేసి మీ పిల్లలను ఆ కాలేజీలో చదువుపించవద్దు అన్నారు.

హైదరాబాద్ ● గురువారం 2 ఏప్రిల్ 2026

ఆంధ్రజ్యోతి

# డిగ్రీ విద్యార్థులకు పీఎం ఇంటర్న్‌షిప్ స్కీం

**▸▸ ప్రకటించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి**

హైదరాబాద్, ఏప్రిల్ 1 (ఆంధ్రజ్యోతి) : డిగ్రీలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీసీఏ, బీబీఏ, బీఫార్మసీ, బీటెక్ చివరి సంవత్సరం, పీజీలో ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకాం, ఎంసీఏ, ఎంటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రకటించింది. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 12 లక్షలలోపు ఉన్న విద్యార్థులు ఈ పథకంలో దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ. 9 వేల చొప్పున స్కాలర్‌షిప్ అందిస్తారని తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు. పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి సమక్షంలో బుధవారం విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పథకం కరపత్రికను విడుదల చేశారు. విద్యార్థి వయస్సు 18-25 మధ్యలో ఉండాలి. తప్పనిసరిగా పదో తరగతి, ఇంటర్/ఐటీఐ/పాలిటెక్నిక్ పూర్తిచేసుకుని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. విద్యార్థులు 'ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీం' వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు ఫోన్ నెంబరు 1800116090పై సంప్రదించాలని కోరారు.

THE NEW INDIAN EXPRESS

TELANGANA

HYDERABAD

THURSDAY 02.04.2026

EXPRESS READ

## PM internship brochure launched in Hyderabad

Hyderabad: The brochure for the Prime Minister Internship Scheme (PMIS) Round III Pilot Project Extension, an initiative of the Ministry of Corporate Affairs, was launched on Wednesday by V Balakista Reddy, Chairman of Telangana Council of Higher Education. Balakista Reddy stressed the importance of the scheme in providing students across Telangana with industry exposure and practical learning opportunities. He said such initiatives play a vital role in bridging the gap between academic learning and industry requirements while improving employability and skill development among youth.

THURSDAY 2 APRIL 2026 | THE HANS INDIA | HYDERABAD



Prof V Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education, releases the Prime Minister Internship Scheme (PMIS)-Round III Pilot Project Extension brochure in Hyderabad on Wednesday

# TGCHE chairman releases PMIS Round III brochure

- **Brochure launched by Prof V Balakista Reddy, Chairman, TGCHE**
- **The scheme bridges the gap between education and industry**
- **Monthly review meetings to monitor progress and maximise benefits**

HANS NEWS SERVICE
HYDERABAD

THE Prime Minister Internship Scheme (PMIS) – Round III Pilot Project Extension brochure was officially released by Prof V Balakista Reddy, Chairman of the Telangana State Council of Higher Education (TGCHE), on Wednesday. The scheme, implemented under the Ministry of Corporate Affairs (MCA), Government of India, aims to provide structured internship opportunities to students across the country.

The launch event was organised in coordination with Satyapal Singh, Registrar of Companies, MCA, and J. Nikhil Chakravarthy (IAAS), Commissioner of Industries, Government of Telangana. Several dignitaries, including J. Rajeswar Reddy, Joint Director (Industries) and Director of the Digital Employment Exchange of Telangana (DEET), G. Harini, Dr Chandrasekhar, Vamsidhar Reddy, DEET officials, and Madhurani Shikhare, Head of the Telangana Logistics Sector Skill Council, were present. The MCA's Deputy Director, Srikar Anumula, also participated in the meeting.

Speaking on the occasion, Prof. Reddy emphasised that the PMIS scheme plays a crucial role in offering students real-world industry exposure and strengthening practical learning. He highlighted that the initiative would help reduce the gap between academia and industry, thereby enhancing employment opportunities and skill development among youth. He urged students to make full use of the scheme to gain maximum benefit.

Prof. Reddy assured that the Higher Education Council would extend complete support for internships, experiential learning, and industry linkages. He further announced that monthly review meetings would be held to monitor the scheme's progress and ensure that students derive the greatest benefit. The PMIS scheme is expected to provide valuable internship opportunities, enabling students to gain direct experience and professional skills and to prepare for future employment. A committee comprising stakeholders will also be formed to review the progress of industry–academia partnerships.

వార్త, హైదరాబాద్, గురువారం 2, ఏప్రిల్ 2026

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం మూడోవిడత పైలట్ ప్రాజెక్ట్ విస్తరణ బ్రోచర్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆవిష్కరించారు. ఈ పథకం భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో అమలులో ఉందన్నారు. ఈ పథకం విద్యార్థులకు పరిశ్రమ అనుభవాన్ని అందించడం లో, ప్రాయోగిక విద్యను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యా రంగం, పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి, యువతలో ఉపాధి అవకాశాలు, నైపుణ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. విద్యార్థులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యా మండలి తరఫున ఇంటర్న్‌షిప్‌లు, అనుభవాధారిత అభ్యాసం, పరిశ్రమ అనుసంధానానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ పథకం అమలుపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించి, పురోగతిని పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# లాసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (నమస్తే తెలంగాణ): టీజీ లాసెట్-2026కు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు గడువును పొడిగించినట్టు కన్వీనర్ బీ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.